వారంపై (మ్యాగజైన్) గత సంచికలోని ఫీచర్లు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 159, పేజీలు : 10+6 వెల : 8.00

కేదార్‌నాథ్‌లో ఇక మొబైల్స్ బంద్

అలసిపోను.. వెనకడుగు వేయను: శరద్ పవార్



శనివారం హన్మకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో తెలంగాణ గవర్నర్ తమిళిసై, కేంద్రమంత్రి గడ్కరీ, కిషన్ రెడ్డి ఉన్నారు.

## కెసిఆర్‌పై 'నిఘా' గురి

● తొమ్మిదేళ్లుగా నియంత పాలనలో మగ్గుతున్న తెలంగాణ ● బిఆర్‌ఎస్, కాంగ్రెస్ జూటా పార్టీలు ● దళితులకు మూడెకరాల భూమి ఏదీ? ● రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ ఇళ్లు.. అన్నీ హుళక్కి ● వరంగల్లు విజయోత్సవ సంకల్ప సభలో ప్రధాని మోడీ

**హన్మకొండ, జులై 8, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబం చేసిన అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు గురిపెట్టాయని ప్రధాని నరేంద్ర మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. చేసిన స్కాంల నుండి బయటపడేందుకే కెసిఆర్ కొత్త నాటకాలను తెరపైకి తెస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. వరంగల్ పర్యటనలో భాగంగా శనివారం హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభ వేదికగా రూ.6100 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ప్రధాని అనంతరం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో కెసిఆర్ టార్గెట్‌గా కీలక వ్యాఖ్యలు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు మోడీని తిట్టడం.. కుటుంబ పార్టీని పోషించడం.. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడం.. రాష్ట్రాన్ని అవినీతిలో కూరుకుపోయేలా చేయడమే నాలుగు ప్రధాన పనులని విమర్శించారు. దేశంలో అందరికంటే అతిపెద్ద అవినీతి సర్కార్ కెసిఆర్‌దేనని దుయ్యబట్టారు. తెలంగాణలో ఆరంభమైన బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి ఢిల్లీ వరకు చేరిందన్న ఆయన అందుకే కేంద్ర నిఘా సంస్థలు తెలంగాణపై గురిపెట్టాయని అన్నారు.

చారిత్రాత్మకమైన నేపథ్యం కలిగిన వీరవనితలు సమ్మక్క, సారక్కలు ఏలిన, కాకతీయ వంశీయులైన రాణిరుద్రమదేవి పరిపాలించిన ప్రాంతాన్ని సందర్శించడం గొప్పవరంగా ఆ అవకాశాన్ని కల్పించిన ఓరుగల్లు ప్రజానీకానికి మొదటగా అభినందనలు తెలుపుతున్నానని ప్రధాని మోడీ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ విస్మరించిందన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం దగా చేసిందని, కేసీఆర్ తన కుటుంబానికి మాత్రం ఉపాధి కల్పించుకున్నారని ఎద్దేవా చేశారు. మిగులు రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణ ≫2



శనివారం హర్యానాలోని సోనిపట్‌లో దుక్కిదున్ని నాట్లువేస్తున్న రాహుల్ 2లో

### ట్రాక్టర్‌తో దుక్కి దున్ని.. నాట్లు వేసిన రాహుల్

# వచ్చేది కురుక్షేత్ర యుద్ధమే



శనివారం కళ్యాణదుర్గంలో బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో నగదును జమచేస్తున్న సిఎం జగన్

## ప్రజలంతా సైనికులు కావాలి

### ప్రపంచానికే ఆదర్శంగా ఆర్‌బికెల రూపకల్పన

### రైతు సంక్షేమమే సర్కార్ లక్ష్యం

### వైఎస్సార్ రైతు దినోత్సవ సభలో సిఎం జగన్

**అనంతపురం, జులై 8 ప్రభాతవార్త బ్యూరో :** రానున్నది మహాకురుక్షేత్ర సంగ్రామం అని మీ బిడ్డమీకు మేలు చేసిఉంటే సైనికుల్లా మీరే అండగా నిలబడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్‌ఆర్ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గంలో నిర్వహించిన వైఎస్‌ఆర్ రైతు దినోత్సవంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శనివారం పాల్గొన్నారు. తొలుత వేదికపై దివంగత నేత వైఎస్‌ఆర్ విగ్రహానికి ముఖ్యమంత్రి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రైతులందరికీ మేలు చేయాలన్నదే వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ విధానం అన్నారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి రైతుల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. నాన్న గుర్తుకువస్తే రైతులు గుర్తుకు వస్తారని, ఉచిత విద్యుత్ గుర్తుకు వస్తుందని, జలయజ్ఞం గుర్తుకు వస్తుందని, ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇళ్ల నిర్మాణాలు వంటి ప్రతి పథకంలోనూ మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి గుర్తుకు వస్తారన్నారు. దివంగతనేత వైఎస్‌ఆర్ భౌతికంగా లేకున్నప్పటికీ ఆయన కొనసాగించిన సంక్షేమ పథకాలు ఎప్పటికీ ప్రజలు మర్చిపోరని, మహానేత జ్ఞాపకార్థమై నేడు అనేక పథకాలకు వైఎస్‌ఆర్ పేరును పెడుతున్నామన్నారు. రైతులను ఆదుకోవాలన్న లక్ష్యంతో ఏ సీజన్‌లో నష్టపోయిన పంటలకు ఆసీజన్‌లోనే భీమాపరిహారాన్ని అందిస్తున్నామన్నారు. గత ఏడాది నష్టపోయిన పంటకు నేడు రూ.1117 కోట్లు భీమా పరిహారాన్ని 10.2 లక్షల మంది రైతులకు అందించడం జరుగుతోందన్నారు. అంతేకాకుండా గతనాలుగేళ్లలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీపాలనలో మీబిడ్డ రూ.7802 కోట్లు రైతుసంక్షేమానికిభీమాను అందిస్తే.. ≫5

## సంక్షేమానికి ప్రతిరూపం వైఎస్

### సిఎం జగన్‌లో ప్రజలు వైఎస్‌ను చూస్తున్నారు..

### రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ 74వ జయంతి వేడుకలు

### డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించిన కార్యకర్తలు



శనివారం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సభలో ప్రసంగిస్తున్న సజ్జల

**విజయవాడ, జూలై8, ప్రభాతవార్త ప్రతినిధి :** సిఎం జగన్‌లో రాష్ట్ర ప్రజలు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని చూసుకుంటున్నారన్నారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జలరామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. తండ్రి ఆశించిన ప్రజాసంక్షేమాన్ని సిఎం జగన్ అమలుచేస్తున్నారన్నారు. సంక్షేమానికి పర్యాయ పదంగా నిలిచిన నాయకుడు దివంగత వైయస్ రాజశేఖరరెడ్డి అన్నారు. తెలుగు ప్రజలకు ఆయన ఆదర్శంగా నిలిచారన్నారు.ఉభయ తెలుగురాష్ట్రాల చరిత్రలో నిలిచిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. ప్రజల మధ్య నుంచి వచ్చిన నాయకునిగా రాబోయే తరాలుకూడా వైఎస్సార్‌స్మరించుకుంటూనే ఉంటారన్నారు. ఆయన హయాంలో రైతులకు అనేక సంక్షేమ ఫలాలు అందాయి. రైతులకు వ్యవసాయాన్ని పండుగ చేసిన మహానేత వైయస్ఆర్. వైయస్ఆర్ జయంతిని రైతు దినోత్సవంగా సిఎం జగన్ ప్రకటించారన్నారు.తండ్రి స్ఫూర్తితోనే సిఎం జగన్ రైతులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్ర ప్రజలకు సిఎం జగన్ సుపరిపాలన అందిస్తున్నారన్నారు.

గత నాలుగేళ్ల సిఎం జగన్ తన పరిపాలనలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాయన్నారు.ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సిఎం జగన్ పాలనకు నిదర్శనంగా జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతమైందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలు పూర్తి సంతృప్తి స్థాయిలో ఉన్నారన్నారు. సిఎం జగన్ పరిపాలనను ప్రకృతి కూడా దీవించడంతో సకాలంలో వర్షాలు పడుతున్నాయి. దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యవహారాల సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మెరుగ నాగర్జున, ఎంపీ నందిగం సురేష్,శాసనమండలి చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వరరావు తదితరులతోకలిసి భారీకేక్‌ను కట్ చేసారు.అనంతరం ≫2



### రోజుకో ఘోరం ప్రతిచోట ప్రభుత్వ

## టెర్రరిజం

### ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయం: చంద్రబాబు

**అమరావతి, జులై 8, ప్రభాతవార్త ప్రతినిధి:** బకాయిలు చెల్లించాలని కోరినందుకు ధర్మవరంకు చెందిన చేనేతల వర్గ వస్త్ర వ్యాపారులపై విజయవాడలో వైఎస్సార్సీ గూండాలు అమానుష దాడికి పాల్పడ్డారని, బాధితులను నగ్నంగా వీడియోలు తీసి వికృతానందం పొందరని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు విమర్శిస్తూ ట్వీట్ చేశారు. రోడ్డువేయమని డిప్యూటీ సిఎంను అడిగిన దానికి చిత్తూరు జిల్లాలో దళిత వర్గానికి చెందిన కానిస్టేబుల్‌పై కేసు పెట్టి, సస్పెండ్ చేశారన్నారు. ప్రకాశం జిల్లాలో పింఛన్ డబ్బు అడిగిన వితంతు మహిళపై కేసు పెట్టారన్నారు. రోజుకో ఘోరం, ప్రతి చోటా ప్రభుత్వ టెర్రరిజం ఇదీ రాష్ట్రంలో ≫2



## 10 నుంచి ఫీవర్ సర్వే

### డెంగ్యూ, మలేరియా, ఇతర విషజ్వరాల నియంత్రణకు చర్యలు: మంత్రి రజని

**విజయవాడ, జులై8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తరుణ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని తెలిపారు.ఈ నెల 10 నుంచి ఫీవర్ సర్వే ప్రారంభించే విధంగా అధికార యంత్రంగాన్ని సంసిద్ధం చేసామన్నారు. డెంగీ,మలేరియా వంటి విషజ్వరాల నియంత్రణకు ఇప్పటికి కార్యాచరణ చేపట్టామన్నారు. గతంలో జ్వరాలు ప్రబలిన ప్రాంతాలను హాట్ స్పాట్లుగా గుర్తించి, నియంత్రణ చర్యలు ప్రాంభించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు. రాష్ట్రంలో తరుణం(సీజన్) మారుతున్న పరిస్థితి అన్నారు. వర్షాలు కురుస్తున్న క్రమంలో పారిశుద్ధ్య నియంత్రణ చర్యలను తీసుకుంటామన్నారు.దోమలు నివారణకు ఫాగింగ్, దోమ తెరల పంపిణీ కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. మందుల కొరత రానీయకూడదన్నారు. డెంగీ, మలేరియా జ్వరాల నిర్ధారణ కిట్లు సబ్ ≫2

## జెసి, కేతిరెడ్డి మధ్య సవాళ్ల పర్వం

### తాడిపత్రిలో వేడెక్కిన వాతావరణం

### జెసి వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించిన ఎమ్మెల్యేలు

**తాడిపత్రి,జులై8,ప్రభాతవార్త:** తాడిపత్రిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డిల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు తీవ్రస్థాయికి చేరుకోవడంతో వాతావరణం వేడెక్కింది. తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డిని ఉచిత పంట బీమా విషయంలోనూ, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిని ఆహార్యం, శుభోదయం విషయంలోనూ జెసి ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం విమర్శించడంతో వారిద్దరూ శనివారం ఘాటుగా స్పందించారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలోని పెన్నానది వంతెన సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కును, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి భారీ విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. ఎమ్మెల్యే అయినంత మాత్రాన వ్యవసాయం చేయకూడదని చట్టం లేదని, అందరి రైతుల్లాగా మా కుటుంబ సభ్యులకు కూడా పంటల బీమా మంజూరైందని ఆయన తెలిపారు. మార్కెట్ ధరలకు తక్కువకాకుండా తాము ఇతరులతో భూములు కొనుగోలు చేశామని, జెసి కుటుంబంలా ఇతరుల భూములను దౌర్జన్యంగా లాక్కునే సంస్కృతి మాది కాదని ఆయన అన్నారు. గత రెండు నెలలుగా జెసి ప్రభాకర్‌రెడ్డి వైఎస్సార్సీ నాయకులను విమర్శించడమే పనిగా పెట్టుకున్నాడని, తన వద్ద ఉన్న సాధారణ వ్యక్తులతో పనికిరాని విమర్శలు చేయిస్తూ తన ఉనికిని చాటుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. రాజకీయంగా తన ఉనికిని కోల్పోతున్నాననే భయంతో ఏది పడితే అది మాట్లాడుతున్నాడని, వ్యవసాయంపై నాకున్న మక్కువతోనే పండ్లతోటలను పెంచుకుంటున్నాని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయంలేని జేసీకి ఎలా వ్యవసాయం చేయాలో నేర్పిస్తానని, ప్రజలపై పడి దోచుకుంటూ, వారిని మభ్యపెడుతూ మళ్లీ అధికారం చేజిక్కించుకోవాలని చూస్తున్నాడని ఎద్దేవా చేశారు. మున్సిపల్ అభివృద్ధికి తాము పనిచేస్తుంటే అడ్డుకునేది జెసియేనని, పోలీసు అధికారులను ఎదిరించే బెదిరించే సంస్కృతి జెసిదేనని ఎమ్మెల్యే విమర్శించారు. దమ్ముంటే నీవు గాని, నీకు చెందిన వ్యక్తులు గాని నా తోటలో అడుగుపెట్టి చూడాలని, వైఎస్ జగన్ పెట్టిన బిక్షగా భావిస్తున్న ఎమ్మెల్యే పదవి లేకపోతే నీ కారుకూతలకు తాడిపత్రి వీధుల్లో మెట్టుతో కొడుతూ తిప్పేవాడినని ఎమ్మెల్యే ఘాటుగా మాట్లాడారు.

నేను పెద్దపప్పూరుకు వచ్చి ఒకసారి మాట్లాడితేనే ఏడుస్తున్నావ్, రెండోసారి వచ్చి మాట్లాడితే రక్తం కక్కుకొని చస్తావంటూ జెసి ప్రభాకర్‌రెడ్డిని ఉద్దేశించి ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఘాటుగా విమర్శించారు.తన కటింగ్ గురించి, వాడే వాహనం గురించి మాట్లాడిన జెసిపై ఆయన తీవ్ర వ్యక్తిగత విమర్శలు గుప్పించారు. నడవడం చేతగాని జేసీకి రాజకీయాలు ఎందుకని, తాడిపత్రిని సంకనాకిచ్చిందని జెసినే కదా అని ఆయన విమర్శించారు.తాను విదేశాల్లో చదువుకున్నప్పుడు వెయిటర్‌గా పని చేశానంటూ తప్పుడు మాటలు మాట్లాడుతున్న జెసి తన కొడుకును విదేశాల్లో చదివిస్తున్నప్పుడు మసాజ్‌లు చేసేవాడా అంటూ వ్యంగంగా మాట్లాడారు. తెలంగాణా నుంచి వలసవచ్చిన జెసి కుటుంబం అడ్డదారుల్లో సంపాదించి ప్రజలను దోచుకున్నారని ఆయన విమర్శించారు. సిమెంట్ ఫ్యాక్టరీల వద్ద, గ్రానైట్ ఫ్యాక్టరీల వద్ద దోచుకొనే మీరా నన్ను విమర్శించేదని పేర్కొన్నారు.

### సోము వీర్రాజు సహా 10మందితో బిజెపి జాతీయ కార్యవర్గం 2లో


### వచ్చే ఎన్నికల్లో 'వారాహి' యాత్ర

## ప్రభావం అధికం

### జనసేన అధినేత పవన్

### నేటినుంచి మలివిడత యాత్ర

**విజయవాడ,జులై8,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలను తన వాదనతో ఏకీభవిస్తున్నారనే బలీయమైన నమ్మకం తనకుందని జెఎస్పీ నేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.ఆయన జనసేన ముఖ్యనేతలు,పార్టీ కీలక నేతలు, ముఖ్య కార్యకర్తలతోను, వారాహి యాత్రపై తన అవగాహన అంశాన్ని వెల్లడించారు. శనివారం పవన్ ఇక్కడి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సమీక్షించారు.ఈ సందర్భంగా పదేళ్లుగా మనం చేస్తున్న రాజకీయ పోరాటాన్ని ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. మనచిత్తశుద్ధిని నమ్ముతున్నారన్నారు. అధికారంముఖ్యంగా మనం ఉద్యమించడం లేదు. ప్రజలు అధికారపార్టీ ట్రిక్కులకు, జిమ్మిక్కులకు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రజలు మన వాదన వింటున్నారు. తొలి విడుత వారాహియాత్ర సార్వత్రిక ఎన్నికల్లో గట్టి ముద్ర వేస్తుందన్నారు. వారాహి యాత్రకోసం పడిన కష్టం వృథాకాదన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన అధికార పార్టీ గట్టి ప్రతిఘటనను ఇస్తుందన్నారు. మలి విడుత యాత్రను కుడా ఇదే విధంగా పట్టుదలతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మనం ఎంత బలంగా ముందుకెళ్తే, రాష్ట్రానికి అంత మేలు జరుగుతుందన్నారు. ఈ నెల9వ తేది ఆదివారం నుంచి రెండో దశ వారాహి విజయయాత్ర ప్రారంభమవుతుంది. ఏలూరు నుంచి ఈ యాత్రను



ప్రారంభిస్తారు. ఆదివారం సాయంత్రం 5గంటలకు ఏలూరులో పాత బస్‌స్టాండ్ అంబేద్కర్ కూడలిలో బహిరంసభ నిర్వహించనున్నారు.

10వ తేదిన మధ్యాహ్నం 12 గంటలకు ఏలూరు జనవాణి నిర్వహించనున్నారు.సాయంత్రం ఆరు గంటలకు ముఖ్యనాయకులు, వీర మహిళలతో పవన్ సమావేశం అవుతారు. 11వ తేదిన మధ్యాహ్నం 12 గంటలకు దెందులూరు నియోజకవర్గ ముఖ్యనాయకులు, వీరమహిళలతో జనసేనాని భేటీ అవుతారు. సాయంత్ర 5గంటలకు తాడేపల్లి గూడెం చేరుకుంటారు. 12వ తేదిన సాయంత్రం 5గంటలకు తాడేపల్లిగూడెంలో బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగిస్తారు.



శనివారం వైఎస్ఆర్ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పిస్తున్న సీఎం వైఎస్ జగన్

# తండ్రికి తనయుడి నివాళులు

## ఇడుపులపాయలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

వేంపల్లె, జూలై 8, ప్రభాతవార్త : తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్ద ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనంగా నివాళు లర్పించారు. డాక్టర్ వైఎస్ఆర్ 74వ జయంతి సందర్భంగా శనివారం ఇడుపులపాయకు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేరుకున్నారు. ముందుగా హెలిప్యాడ్ వద్ద జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయరామరాజు, జేసీ గణేష్ కుమార్, డీఐజీ సెంథిల్‌కుమార్, ఎస్పీ అన్బు రాజన్, తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వైఎస్ఆర్ సమాధి వద్దకు చేరుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి సమాధి వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. మౌనం పాటించి ప్రార్థనలు చేశారు. అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. వైఎస్ భారతి, వైఎస్ విజయమ్మ, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. అలాగే ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు గోవిందరెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డి, పోతుల సునీత, రమేష్‌యాదవ్, ఎమ్మెల్యేలు రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, డాక్టర్ సుధ రఘురామిరెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, మేడా మల్లికార్జునరెడ్డి, పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, డిప్యూటీ మేయర్ బజిబాఖాన, ఆర్టీసీ ఛైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, పరిశ్రమల సలహాదారు రాజోలి వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే కలెక్టర్లు విజయరామరాజు, ఎస్పీ అన్బురాజన్, జేసీ గణేష్‌కుమార్, ఆర్డీవో వెంకటేశ్వర్లు, పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఇడుపులపాయలో సింహాద్రిపురం మండల ప్రజా ప్రతినిధులు, నాయకులతో సీఎం సమావేశమై పలు అంశాలపై చర్చించారు.

# కేసిఆర్‌పై 'నిఘా' గురి

≫రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దించారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఉన్న గిరిజనులకు, దళితులను, బడుగు బలహీన వర్గాలను దగా చేశారన్నారు. ఎన్నికల సమయంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన మాట విస్మరించారని తెలిపారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కట్టిస్తానన్న మాటలు నీటి మూటలయ్యాయని తెలిపారు. నిరుద్యోగులకు భృతి నెలకు మూడు వేల రూపాయలు ఇస్తానని నిరుద్యోగులను సైతం మోసం చేశారని కేసిఆర్‌పై నిప్పులు చెరిగారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు పార్టీలు జుట్టా పార్టీలని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ సుదీర్ఘ పరిపాలనలో దేశ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేదని గత పది సంవత్సరాలుగా కేంద్రంలో తమ ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రపంచ దేశాల్లో అతిపెద్ద ఐదవ ఆర్థిక శక్తిగా ఎదగడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అవినీతి లేని పరిపాలనను అందిస్తున్నామని తెలంగాణలో సైతం అవినీతి లేని పాలన కావాలంటే రాబోయే రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో బిజెపి పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అన్ని రకాలుగా సహకరిస్తూ నిధులు మంజూరి చేస్తుంటే ఆ నిధులు తామే ఇస్తున్నట్టు కేసిఆర్ ప్రభుత్వం ముఖ్య పెడుతున్నదన్నారు. కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలతో అనుసంధానం చేస్తూ అనేక జాతీయ రహదారులను వేల కోట్ల రూపాయలతో నిర్మించామన్నారు. తెలంగాణ ఇతర రాష్ట్రాలకు సౌకర్యవంతమైన నాలుగు లైన్ల రోడ్లను నిర్మించడంతో ఇతర రాష్ట్రాలకు రవాణా ఎగుమతులు, దిగుమతులకు రహదారులు కేంద్రబిందువుగా నిలిచాయన్నారు. తెలంగాణ బిజెపి అధ్యక్షులు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బిజెపి రాష్ట్ర అధ్యక్ష స్థానాన్ని ఇచ్చినందుకు మొదటగా ప్రధాని మోడి, కేంద్రపార్టీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తేవడానికి రాష్ట్ర నాయకుల సమన్వయం చేసుకొని తన శక్తివంచనలు లేకుండా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే కలుస్తాయని తాము ఏ పార్టీతో కలువబోమని స్పష్టం చేశారు.

## బిజెపి జాతీయ కార్యవర్గంలోకి సోము వీర్రాజు, బండి సంజయ్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై8: బిజెపి అధిష్ఠానం నూతనంగా బిజెపి జాతీయ కార్యవర్గంలో 10 మంది నేతలకు చోటు కల్పించింది. ఏపీ, తెలంగాణ బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు సోము వీర్రాజులను జాతీయ కార్యవర్గంలోకి తీసుకుంది.వీరితో పాటు హిమాచల్ ప్రదేశ్ మాజీ అధ్యక్షుడు సురేశ్ కశ్యప్, బీహార్ మాజీ అధ్యక్షుడు సంజయ్ జైశ్వాల్, ఛత్తీస్‌గఢ్ సీనియర్ నేత విష్ణుదేవ్ సాయి, పంజాబ్ మాజీ అధ్యక్షుడు అశ్వని శర్మ, జార్ఖండ్ మాజీ అధ్యక్షుడు దీపక్ ప్రకాశ్, రాజస్థాన్ సీనియర్ నాయకుడు కిరోడీ లాల్ మీనా, రాజస్థాన్ మాజీ అధ్యక్షుడు సతీష్ పూనియాలకు కూడా బిజెపి జాతీయ కార్యవర్గంలో చోటు లభించింది.



శనివారం హరిద్వార్‌లో గంగా స్నానంకోసం అధికసంఖ్యలో వచ్చిన కన్వరియాలు

# దేశ రాజకీయాల్లో వైఎస్సార్సీ స్వతంత్రంగా ఉంటుంది

## ఇండిపెండెంట్‌గా ఉండే సిఎం జగన్ కేంద్రం నుంచి నిధులు తీసుకుని వస్తున్నారు:సజ్జల

విజయవాడ, జులై8, ప్రభాతవార్తప్రతినిధి: దేశ రాజకీయాల్లో తమ పార్టీ స్వతంత్రంగానే వ్యవహ రిస్తుందని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏపీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జ ల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.సీఎం జగన్మోహన రెడ్డి తమ ప్రభుత్వం కేంద్రంతో సహకారించే వైఖరినే అవలంభిస్తుందని వెల్లడించిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.
శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రంతో తమ ప్రభుత్వం స్నేహపూర్వకంగా వ్యవహరిస్తోందన్నారు. పేదరికాన్ని నిర్మూలించే రీతిలో రా ష్ట్రాభివృద్ధి జరగాలన్నదే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు. స్వతంత్రంగాను ఉంటూ కేంద్రంతో సీఎం జగన్ సఖ్యతను కలిగి ఉంటున్నా రన్నారు. చంద్రబాబు ఎన్ని కారుకూతలు కూసినా, సీఎం జగన్ కేంద్రంతో సమన్వయంతో ఉంటూ రాష్ట్రాభివృద్దికి నిధులు తీసుకుని వస్తున్నారన్నారు. రాజకీయ విధానాల విషయంలో తమ పార్టీ వైఖరి తమకు ఉందన్నారు. ఎన్డీఏతో కలవాలని తెలుగు దేశం పార్టీ ఆరాటపడుతుందన్నారు. ఎన్డీఏ మీటింగ్‌కు టిడిపిని పిలుస్తారా?, చంద్రబాబు వెళ్తారా! అన్నది భారతీయ జనతాపార్టీకి, తెలుగు దేశం పార్టీకి సంబంధించిన విషయమన్నారు. అధికారం కోసమే కలిసే ప్రయత్నం చేస్తే ఆ కూటమికి రంగు, రుచి, వాసన ఉండదన్నారు. మోడీని ఇష్టం వచ్చినట్లు తిట్టింది చంద్రబాబునేని అన్నారు. బీజేపీకి "పార్ట్‌నర్‌గా ఉండి కుడా చంద్ర బాబు కేంద్రం నుంచి ఒక్కటి కుడా సాధించకు రాలేకపోయారన్నారు. జగన్ ఇండిపెండెంట్‌గా ఉండి కుడా కేంద్రం నుంచిఇ నిధులు తీసుకుని రాగలుగుతున్నారన్నారు. అవసరం అయినప్పుడు ఏ అంశంపైనైనా అభిప్రాయాలను నిర్భయంగా చెప్పగలుగుతున్నారన్నారు.
2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే చంద్రబాబు మళ్ళీ ఇప్పుడు వల్లె వేస్తున్నారన్నారు. ఆ హామీలు నేరవేర్చకుండా ప్రజలను ఆయన ఘోరంగా మోసం చేసిన విషయం స్పష్టమైందన్నారు. ప్రజలకు జ్ఞాపక శక్తి తకువని చంద్రబాబు అనుకుంటున్నారన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిత్వ హననం చేసిందే చంద్రబాబేనన్నారు. దుర్మార్గపు ఆలోచన లతో వ్యవహరించే నైజం చంద్రబాబు దన్నారు. పవన్ కల్యాణ్‌కుడా ఆతాను ముక్కేనన్నారు.

# ఫీవర్ సర్వే

≫ సెంటర్లు, విలేజీ,అర్బన్ క్లినిక్‌ల్లో అందు బాటులో ఉంచామన్నారు. పారిశుద్ధ్యం విషయంలో పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు సమన్వ యంతో చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు. సురక్షిత మంచినీరు, వ్యక్తిగత పరిసరాల శుభ్రతపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు 15 రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు. ప్రజలకు అందుతున్న మంచినీరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. సురక్షిత మైన మంచినీరు ప్రజలకు అందించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులతో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది కలిసి పని చేయాలన్నారు. ప్రజలు ఆరోగ్యం విషయంలో అందరు బాధ్యతగా ఉండా లని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖముఖ్యకార్యదర్శి ముప్వ తిరుమల కృష్ణప్రసాద్, కార్యదర్శి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్‌తో దుక్కి దున్ని.. నాట్లు వేసిన రాహుల్

సోనిపట్, జులై 8: కాంగ్రెస్‌లో అగ్రనేత రాహుల్ గాంధీ రైతుగా మారారు. శనివారం ఉదయం హర్యానాలోని సోనిపట్‌లో ఆకస్మికంగా పర్యటించిన ఆయన, పొలంలోకి దిగి ట్రాక్టర్‌తో దుక్కిదున్నారు. నాట్లేశారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను కాంగ్రెస్ తమ ట్విట్టర్ ఖాతాలో పంచుకొగా, ప్రస్తుతం ఇవి వైరల్‌గా మారాయి. ఢిల్లీ నుంచి సిమ్లా వెళ్తున్న ఆయన మార్గమధ్యంలో సోనిపట్‌లో ఆగారు. బరోదా, మదీనాలోని పలు గ్రామాల్లో తిరిగిన ఆయన, పొలం పనుల్లో ఉన్న రైతులతో ముచ్చటించారు. ఆ తర్వాత పొలంలోకి దిగి ట్రాక్టర్ నడిపారు. రైతులతో కలిసి వరి నాట్లేశారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారత్ జోడో యాత్ర చేపట్టిన తర్వాత నుంచి రాహుల్ ఈ మధ్యకాలంలో అనేక రంగాలకు చెందిన ప్రజలతో మమేకమవుతున్నారు. ఇటీవల ఢిల్లీ-ఛండీగఢ్ హైవేపై ట్రక్కు నడిపి లారీ డ్రైవర్ల సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఆయన, ఆ తర్వాత ఓ మెకానిక్ దుకాణంగా బండిని రిపేర్ చేస్తూ కనిపించారు. ఇటీవల అమెరికాలో పర్యటించిన సమయంలోనూ రాహుల్ ట్రక్కులో ప్రయాణించిన విషయం విదితమే.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:08/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 774281
2nd Prize Rs.7000/- 30143
3rd Prize Rs.3500/-
05181 08982 09013 12605 16560
21919 58339 62849 73331 78590
4th Prize Rs.200/-
0576 2689 3182 3828 7256 8138 8174
8959 9076 9639
5th Prize Rs.100/-
3410 5182 5849 7094 7696 7735 8611
9294 9546 9671
6th Prize Rs.50/-
0053 1314 2466 3936 6306 7784 9197
0092 1359 2572 4200 6347 7845 9349
0230 1547 2654 4256 6495 8008 9456
0244 1571 2746 4310 6571 8094 9507
0268 1619 2765 4468 6632 8115 9531
0446 1647 2915 4519 6850 8253 9577
0511 1692 3109 4549 6892 8255 9703
0531 1825 3130 4668 7128 8269 9746
0573 1838 3158 4786 7143 8449 9844
0666 1843 3179 5151 7235 8592 9890
0676 1943 3396 5337 7319 8715
0843 2021 3470 5705 7423 8849
0968 2050 3489 5977 7427 8919
1131 2062 3695 6009 7477 9120
1167 2260 3902 6243 7627 9146

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 132546
2nd Prize Rs.7000/- 49298
3rd Prize Rs.3500/-
03794 19102 35596 36110 36359
44002 49365 59866 67935 72951
4th Prize Rs.200/-
0318 0503 1039 1212 5278 6422 6994
7614 8828 9983
5th Prize Rs.100/-
0929 2879 4177 4560 5671 7104 8123
8634 8961 9092
6th Prize Rs.50/-
0082 1157 2473 4296 5873 6960 8765
0096 1323 2653 4297 5883 7171 8774
0106 1399 2671 4450 5951 7421 9058
0169 1636 2675 4628 6019 7430 9059
0188 1654 2804 4669 6064 7733 9261
0227 1660 2953 4860 6164 7936 9572
0338 1733 3250 4885 6168 7937 9683
0599 1743 3265 5245 6227 7946 9734
0664 1865 3430 5361 6364 8110 9851
0674 1895 3796 5384 6378 8113 9854
0881 1971 3891 5570 6382 8115
0927 2139 4048 5621 6411 8429
1004 2254 4065 5628 6429 8618
1008 2287 4112 5812 6437 8661
1124 2400 4145 5849 6459 8731

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:08/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 452138
2nd Prize Rs.7000/- 28473
3rd Prize Rs.3500/-
17170 21997 44637 47155 54122
57250 79640 82125 85285 94873
4th Prize Rs.200/-
2702 3135 3979 4170 5626 5983 6647
7000 7116 7357
5th Prize Rs.100/-
1445 1667 3895 6030 7864 8006 8056
8064 9164 9854
6th Prize Rs.50/-
0022 1753 2825 4756 5885 7269 9281
0065 1754 2993 4758 5929 7348 9326
0137 1839 3093 4799 6072 7391 9383
0206 1939 3115 4859 6114 7395 9514
0434 2024 3157 4892 6147 7440 9577
0465 2127 3559 5142 6231 7525 9628
0468 2229 3720 5200 6320 7776 9802
0575 2390 3729 5352 6325 7898 9831
0749 2437 3810 5401 6491 7933 9881
0991 2461 3858 5458 6512 7941 9888
1003 2562 3871 5636 6770 7995
1116 2587 3877 5743 6799 8181
1214 2591 3950 5755 6801 8316
1223 2769 4150 5760 7046 8395
1583 2790 4492 5792 7068 9049

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 539423
2nd Prize Rs.7000/- 55568
3rd Prize Rs.3500/-
02508 30525 37286 45991 58664
62458 70200 81716 93739 98263
4th Prize Rs.200/-
0987 3097 4111 4882 8090 8134 8558
8993 9199 9207
5th Prize Rs.100/-
1168 3784 4546 4680 5709 5769 7950
8408 8884 9523
6th Prize Rs.50/-
0028 1031 2873 4362 6002 7782 9253
0041 1080 2892 4696 6181 7802 9257
0059 1135 3091 4853 6319 7939 9266
0138 1240 3100 4855 6399 8027 9400
0155 1481 3131 4869 6411 8441 9431
0224 1611 3190 4959 6419 8590 9695
0274 1650 3230 4975 6702 8603 9781
0304 1765 3533 5080 6779 8914 9895
0633 1889 3787 5150 7127 8923 9953
0694 1919 3953 5388 7268 9032 9982
0734 1936 4033 5397 7517 9089
0745 2085 4039 5427 7539 9095
0751 2177 4044 5750 7586 9163
0878 2439 4101 5957 7602 9170
1021 2654 4191 5999 7748 9240

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:08/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 775779
2nd Prize Rs.7000/- 35082
3rd Prize Rs.3500/-
00390 12005 34415 37608 46711
70635 83496 91892 98450 98843
4th Prize Rs.200/-
0058 1698 2111 4239 4244 5466 5514
6172 8508 8639
5th Prize Rs.100/-
0275 0825 2084 2441 2565 5035 5426
6044 6646 6740
6th Prize Rs.50/-
0119 1305 2550 4274 5206 7252 8605
0374 1415 2586 4288 5429 7316 8653
0443 1569 2610 4300 5511 7329 8871
0587 1650 2651 4371 5674 7368 8916
0657 1730 2968 4394 5681 7615 9065
0737 1748 3383 4490 5915 7729 9103
0781 1791 3397 4583 5953 7837 9377
0784 1816 3410 4602 5982 7970 9418
0786 1843 3882 4658 6017 7983 9588
0898 1949 3902 4720 6143 8106 9737
0992 2037 3913 4887 6453 8132
1079 2041 3955 4943 6967 8169
1120 2079 4055 5016 7040 8259
1173 2165 4124 5055 7157 8390
1301 2180 4171 5125 7227 8457

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 256890
2nd Prize Rs.7000/- 22461
3rd Prize Rs.3500/-
13875 20399 21682 35143 38140
39710 45081 48679 66567 73722
4th Prize Rs.200/-
0066 1004 3771 4651 5229 5861 8410
8445 8753 9995
5th Prize Rs.100/-
0743 2046 2386 2776 3232 4162 7491
7968 8453 8711
6th Prize Rs.50/-
0060 1883 3149 5179 6958 7799 8890
0074 1947 3227 5335 7025 7991 8947
0265 2124 3262 5368 7058 8030 9134
0301 2125 3300 5432 7080 8174 9140
0811 2261 3541 5433 7093 8177 9204
0859 2295 3653 5751 7117 8316 9273
1123 2394 3672 5768 7265 8328 9696
1133 2641 3690 5899 7295 8401 9794
1138 2644 4039 5929 7528 8606 9860
1171 2692 4171 5933 7552 8607 9987
1248 2807 4323 5947 7571 8727
1276 2889 4400 5970 7652 8740
1339 2956 4850 6219 7721 8744
1451 3043 5033 6309 7723 8763
1644 3133 5077 6852 7757 8794

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:08/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 862208
2nd Prize Rs.7000/- 97067
3rd Prize Rs.3500/-
07960 17117 17694 21534 24416
25328 27842 29960 54188 57101
4th Prize Rs.200/-
0848 2285 2479 3464 4062 4265 4947
7000 7315 7872
5th Prize Rs.100/-
0037 0829 2862 3479 3853 4566 6331
8716 8854 9452
6th Prize Rs.50/-
0248 1609 2519 4039 5695 7462 9049
0281 1731 2646 4191 5759 7935 9061
0367 1850 2700 4231 5793 7999 9078
0462 1890 2739 4365 5936 8044 9409
0493 1970 2882 4498 6031 8121 9414
0791 1998 2893 4694 6060 8178 9455
0853 2034 3060 4744 6063 8211 9657
0874 2103 3119 4879 6246 8251 9790
0935 2254 3217 4890 6463 8341 9835
1045 2332 3515 4910 6563 8606 9865
1364 2339 3573 4928 6767 8622
1413 2450 3627 5470 6898 8676
1438 2481 3761 5474 7120 8702
1544 2517 3912 5478 7229 8796
1602 2518 3954 5626 7231 8979

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 178637
2nd Prize Rs.7000/- 93652
3rd Prize Rs.3500/-
10416 32371 38573 41897 46641
48701 54615 60452 61439 63434
4th Prize Rs.200/-
0406 0768 1070 1303 2893 2974 3933
6249 7001 8300
5th Prize Rs.100/-
1392 2183 3513 4411 4716 5168 7348
9592 9636 9789
6th Prize Rs.50/-
0117 2885 4251 5556 6948 8117 9126
0364 3079 4337 5626 7033 8127 9156
0370 3204 4389 5753 7076 8130 9224
0462 3339 4443 5877 7107 8139 9365
0559 3439 4510 5889 7283 8251 9385
0640 3460 4693 6169 7373 8370 9494
0888 3560 4784 6328 7453 8431 9496
1164 3749 4846 6345 7588 8443 9561
1203 3769 4967 6426 7594 8537 9741
1280 3805 5034 6472 7718 8596 9792
1671 3821 5181 6494 7812 8597
2053 3882 5276 6584 7850 8650
2817 3923 5314 6748 7906 8730
2825 4030 5325 6909 7950 8765
2834 4172 5447 6923 8073 9053

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:08/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 938295
2nd Prize Rs.7000/- 62303
3rd Prize Rs.3500/-
10893 27201 34990 39631 47234
74522 81565 83058 92674 94329
4th Prize Rs.200/-
1607 2179 2788 3165 4157 4556 4977
5193 5888 7142
5th Prize Rs.100/-
1562 1959 3370 3432 3459 3802 5922
5964 7978 9355
6th Prize Rs.50/-
0001 2004 3270 4805 6448 7512 9164
0048 2040 3405 5124 6452 7573 9214
0645 2060 3444 5241 6591 7633 9231
0798 2117 3518 5515 6680 7801 9304
0919 2385 3549 5577 6859 7834 9422
0979 2430 3648 5634 7006 7959 9501
1056 2468 3997 5714 7029 8087 9537
1138 2519 4133 5801 7067 8109 9597
1170 2569 4154 5867 7213 8226 9676
1180 2816 4231 5878 7228 8418 9966
1302 2873 4292 6009 7279 8456
1343 2952 4529 6051 7313 8650
1536 2967 4581 6091 7338 8961
1590 3100 4667 6202 7369 9037
1899 3186 4801 6228 7449 9120

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 938135
2nd Prize Rs.7000/- 57968
3rd Prize Rs.3500/-
07694 14149 21803 36981 41412
50106 63316 67555 69584 93383
4th Prize Rs.200/-
0088 0654 0778 1276 3465 5242 8161
8230 8836 9617
5th Prize Rs.100/-
1243 1371 5509 5546 6323 7668 7681
8535 8675 8904
6th Prize Rs.50/-
0058 1669 2245 3758 5788 6912 8442
0116 1686 2261 3788 5865 7074 8663
0128 1691 2444 3885 5924 7167 8713
0170 1730 2674 3946 6233 7177 8889
0208 1809 3048 4013 6283 7263 8939
0262 1826 3063 4190 6578 7327 9035
0569 1881 3077 4536 6593 7379 9326
0686 1894 3132 4552 6648 7618 9717
0799 1903 3161 4961 6653 7725 9769
0835 1948 3235 5002 6709 7801 9861
1052 1951 3303 5005 6741 7917
1232 1964 3438 5068 6746 7978
1314 2048 3519 5204 6803 8171
1595 2071 3588 5205 6805 8210
1601 2088 3697 5627 6806 8290

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:08/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 454610
2nd Prize Rs.7000/- 98961
3rd Prize Rs.3500/-
19656 21429 32327 32667 43862
65222 65741 76371 76817 87746
4th Prize Rs.200/-
1041 2279 3587 5383 6265 6396 6657
7661 8185 9020
5th Prize Rs.100/-
2653 2951 2963 4658 4810 6099 6601
8441 9111 9239
6th Prize Rs.50/-
0050 1413 2685 4813 6926 8238 9253
0137 1464 3227 4909 7161 8436 9415
0192 1551 3378 4928 7240 8526 9447
0208 1600 3513 5022 7328 8574 9538
0451 1624 3814 5162 7432 8625 9587
0587 1737 3856 5164 7480 8636 9644
0590 1759 3864 5361 7515 8637 9657
0609 1812 3878 5461 7560 8720 9915
0707 2080 3920 5615 7713 8774 9958
0779 2249 3974 5630 7769 8884 9998
1127 2289 4030 5635 7777 8888
1138 2359 4231 5664 7951 8929
1318 2562 4311 5897 8013 8985
1355 2577 4322 5980 8208 9094
1361 2668 4692 6019 8215 9204

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 742754
2nd Prize Rs.7000/- 64746
3rd Prize Rs.3500/-
18162 29636 31449 42384 53810
64301 75645 86176 97206 97629
4th Prize Rs.200/-
0597 0966 1262 1992 3846 4480 6061
6481 6923 7441
5th Prize Rs.100/-
0202 3920 5270 6574 7287 7677 7758
8309 9540 9812
6th Prize Rs.50/-
0007 1260 2817 4255 5975 7686 9551
0119 1277 2855 4291 6005 7687 9619
0218 1344 3041 4494 6113 7752 9639
0241 1542 3217 4572 6135 8062 9680
0474 1685 3327 4786 6350 8224 9760
0491 1789 3373 4915 6721 8473 9810
0551 1875 3499 5001 6776 8514 9849
0566 1887 3515 5096 6793 8544 9963
0635 1967 3652 5376 6844 8676 9970
0658 2121 3700 5412 6872 8801 9979
0724 2288 3744 5604 6926 8920
0816 2405 3816 5649 7126 8948
0877 2452 3829 5728 7414 9024
0956 2608 3921 5772 7608 9215
1089 2733 3956 5819 7658 9403

# ఎసి చైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లలో 25% డిస్కౌంట్

## రైల్వే బోర్డు కొత్తనిర్ణయం.. తక్షణమే అమల్లోకి..

న్యూఢిల్లీ,జులై 8: ఎసీ చైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్‌దరలపై రైల్వేశాఖ కీలకనిర్ణయం తీసుకుంది. ఈ తరగతులు ఉన్న అన్ని రైళ్లలో టికెట్‌ధరపై 25 శాతం వరకూ డిస్కౌంట్ ఇచ్చేందుకు నిర్ణయించింది. వందేభారత్ సహా అనుభూతి, విస్టాడోమ్‌కోచ్‌లు ఉన్న రైళ్లకు కూడా ఇది వర్తిస్తుంది. ఆక్యుపెన్సీ ఆధారంగా టికెట్‌ధరలపై ఈ డిసౌంట్ ఇస్తారు. ఆక్యుపెన్సీ పెంచే లక్ష్యంతోరైల్వేబోర్డు ఈనిర్ణయం తీసుకుంది. టికెట్‌ధరలను నిర్ణయించే అధికారి ఆయా రైల్వేజోన్లలో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్‌మేనేజర్లకు అధికారాలు దఖలుపరిచింది. దేశవ్యాప్తంగా వందేభారత్ రైళ్లు విరివిగా అందుబాటులోకి వస్తున్నాయి. కొన్ని రూట్లలో ఆదరణ బాగానే ఉన్నప్పటికీ మరికొన్ని రూట్లలోమాత్రం టికెట్‌ధరలు అధికంగా ఉన్న కారణంగా ఆక్యుపెన్సీ తక్కువగా ఉంటోంది. ఈనేపథ్యంలో రైల్వేబోర్డు కొత్త పథకంతో ముందుకువచ్చింది. అనునభూతి, విస్టా డోమ్ కోచ్‌లున్న రైళ్లసహా ఏసి చైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లున్న అన్నిరైళ్లకు ఈస్కీం వర్తిస్తుందని రైల్వేబోర్డు ప్రకటించింది. డిస్కౌంట్ మొత్తం మూలధరలో గరిష్టంగా 25శాతంవరకూ ఇస్తారు. రిజర్వేషన్, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జి, జీఎస్టీ వంటి ఇతర చార్జీలు అదనంగాఉంటాయి. గడచిన 30 రోజుల్లో 50శాతంకన్నా తక్కువ ఆక్యుపెన్సీ కలిగిన రైళ్లను పరిగణనలోనికి తీసుకోవచ్చని పేర్కొంది. డిస్కౌంట్‌నిర్ణయించే ముందు ప్రత్యామ్నాయ రవాణా సదుపాయాలను కూడా పరిగణనలోనికి తీసుకుంటారు.

# సంక్షేమానికి ప్రతిరూపం వైఎస్

≫ సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎంతోమంది నాయకులు వచ్చినా అరుదైన నాయకుడిగా డా.వైయస్.రాజశేఖరరెడ్డి నిలిచిపోయారన్నారు. మహానేత వైఎస్సా ఆర్ చనిపోయి ఇప్పటికి 10 సంవత్సరాలు దాటినా, ఇంకా దశాబ్దాలు దాటినా ప్రజలు ఆయనను మరిచిపోలేరని పేర్కొన్నారు. చరిత్రను ఒక మేలి మలుపు తిప్పి ప్రజల సంక్షేమం కోసం పాటుపడే నిజమైన పాలకుడు ఎలా ఉండాలో ప్రపంచానికి చాటిచెప్పిన మహానాయకుడు డా.వైయస్ఆర్ అన్న విషయం ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదన్నారు. చరిత్రలో యుద్ధాలు చేసారని, అశోకుడు చెట్లు నాటించెను అని పుస్తకాల్లో చదివామని సజ్జల పేర్కొన్నారు. అయితే ఆ రోజుల్లో ప్రజలకు ఏది అవసరమో, పాలకుడు ఏది చేసారో అలాంటి వారిని ప్రజారంజక పాలకులని, మహానాయకుడని, ప్రజల మనిషని, మహామనిషి అని సజ్జల కీర్తించారు. అయితే ఇప్పుడు రాచరికం పోయి ప్రజాస్వామ్యం వచ్చిందన్నారు. విధానపరంగా నిర్ణయాలు తీసుకుని పనులు చేసిన నాయకులు ఉండవచ్చు అని సజ్జల తెలిపారు. అయితే పార్టీల పరిమితులు ఉన్నప్పటికీ ఒక వ్యక్తిగా ఉమ్మడి రాష్ట్రంలో 8కోట్లమంది ప్రజల భాగ్యవిధాతగా చరిత్రలో మరచిపోలేని మహామనిషిగా నిలిచిపోయిన ఘనతను వైయస్ఆర్ సాధించారని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. డా.వైయస్ఆర్ నాయకునిగా కోట్ల మందికి బంగారు భవిష్యత్తుకు నాంది పలికారని, భవిష్యత్ తరాలు కూడా చెప్పుకుంటారని సజ్జల తెలిపారుఒక వ్యక్తిగా డా.వైయస్ఆర్ తన కుటుంబాన్ని ప్రేమించారని, రాష్ట్రాన్ని తన కుటుంబమని అనుకున్నారని తెలిపారు. దేశానికి నేత అయితే దేశాన్ని కూడా తనకుటుంబమే అని డా.వైయస్ఆర్ అనుకునే వారని సజ్జల పేర్కొన్నారు. ఒక వ్యక్తి నుండి సమాజంలో మనిషిని ఎలా తీసుకువెళ్లవచ్చో డా.వైయస్ఆర్ చూపించారన్నారు. అలాంటి మహానేత వైఎస్సా ఆర్ మనమధ్య లేకపోవడం, రాష్ట్రం విడిపోవడం మన దురదృష్టమని సజ్జల ఆవేదన వ్యక్తం చేసారు. అయితే దివంగత వైయస్ఆర్ తనయుడు వై.యస్. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా పరిపాలించడం మనం చేసుకున్న అదృష్టమని సజ్జల పేర్కొన్నారు. టిడిపి హయాంలోని గత ఐదేళ్ల చీకటి రోజులు తీసేస్తే సిఎం జగన్ బాధ్యతలు చేపట్టిన తరువాత ఈ నాలుగేళ్లలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజానీకం చూస్తున్నారన్నారు. జగన్ ముఖ్యమంత్రి పీఠం అధిష్టించినప్పటినుండి రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయన్నారు. అలాగే వైయస్ఆర్ అధికారంలో రాష్ట్రం ఎంత పచ్చగా ఉందో, ఈ రోజు జగన్ పాలనలో కూడా రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ఎప్పుడూ చరిత్రలో ఊహించని విధంగా రాయలసీమకు వరదనీరు పంపించడం జరిగిందని సజ్జల తెలిపారు. రాష్ట్ర మంతా చెరువులు, డ్యామ్‌లు నిండాయని, ఇప్పుడు ముందస్తుగా వర్షాలు పడ్డాయని, ముఖ్యమంత్రి జగన్ పాలనను ప్రకృతి దీవించిందని సజ్జల శ్లాఘించారు. ఒక నాయకుడిగా, పాలకుడిగా, ముఖ్యమంత్రిగా తిరుగులేని మెజారిటీతో అధికారంలోకి వచ్చిన వైయస్ జగన్మోహనరెడ్డి ఏమి చేస్తున్నారో ఎన్నిసార్లు చెప్పినా కూడా తనివితీరదని సజ్జల అన్నారు. ఇప్పటికే ఏడాది కాలంలో మేనిఫెస్టోలో చెప్పినవన్నీ పూర్తి చేసారని, సంక్షేమ క్యార్యక్రమాలపై క్యాలెండర్లు కూడా విడుదల చేసారని సజ్జల తెలిపారు.

**వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోను వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి ఉత్సవాలు రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించారు. పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో వైఎస్ జయంతి ఉత్సవాలు అన్ని జిల్లాల్లో జరిగాయి. రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా నివాళులర్పిస్తూ ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ట్విట్ చేసారు. వైఎస్సార్ తన చివరి శ్వాస వరకు ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేసారు. ప్రజలంటే ఎనలేని ప్రేమ కలిగిన నాయకుడు వైఎస్సార్, ప్రజలు, కాంగ్రెస్‌కు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేనిదని ఖర్గే వ్యాఖ్యానించారు.

# టెర్రరిజం

≫పరిస్థితి అని పేర్కొన్నారు. ప్రజలకు రక్షణగా ఉండాల్సి న పోలీసుశాఖను వైఎస్సార్సీ అనుబంధ విభాగంగా మార్చిన దుస్థితే ఈ పరిస్థితికి కారణమని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి తమ పోకడలపై ప్రజలు ఏమనుకుంటారో అని లేదన, సమాజం గమనిస్తోందని కూడ లేదన్నారు.. ఈ వైకాపా ప్రభుత్వ పాపాలకు ప్రజలు తిరుగులేని గుణపాఠం చెప్పటం మాత్రం ఖాయం అన్నారు.

## వారం - వర్జ్యం

9-7-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తె పునర్వసు
సప్తమి రా.12-04; ఉత్తరాభాద్ర రా.12-59
వర్జ్యం ఉ.11-23 ల 12-53
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. శ్రమ అధికం. విద్యార్థులకు విజయం.

**వృషభం:** ప్రశాంతత కరువవుతుంది. వృథా కాలక్షేపం చేస్తారు.

**మిథునం:** సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**కర్కాటకం:** వాహన యోగం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కీర్తి ప్రతిష్ఠలు సాగుతాయి.

**కన్య:** వ్యతిరేకతలున్నా పనులు పూర్తి. సామాన్య ధన లాభం.

**తుల:** గృహ సౌఖ్యం. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం మంచిది కాదు.

**వృశ్చికం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సహనం అవసరం.

**ధనుస్సు:** సామాన్య ధన లాభం. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**మకరం:** క్రయ-విక్రయాలు సామాన్యం. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**కుంభం:** బంధు, మిత్రులతో మనస్పర్థలకు అవకాశం. సంయమనం పాటించండి.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబంలో సమస్యలుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని మోసుకెళ్లేది

# మన బాహుబలి రాకెట్టే




చంద్రయాన్-3ని మోసుకెళ్లే రాకెట్ నిర్మాణ దృశ్యం

## షార్‌లో చంద్రయాన్ ప్రయోగంపై ఆసక్తి

## గంటల్లోనే 9వేలమంది వీక్షకుల దరఖాస్తులు

**శ్రీహరికోట (తడ), జూలై 8 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఈ నెల 14న జరగనున్న చంద్రయాన్-3 ప్రయోగంపై దేశ ప్రజలు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా ఈ ప్రయోగ వీక్షణ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు క్షణాల్లోనే పూర్తయిపోయాయి. శుక్రవారం మధ్యాహ్నం 1.30కు ఇస్రో వెబ్‌సైట్ ఓపెన్ చేస్తే సాయంత్రం 5.30కే తొమ్మిది వేల మందికి పైగా వీక్షకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులుచేసుకున్నారు. ఇది ఇప్పటికి షార్ వీక్షకుల గ్యాలరీ తెరిచిన తర్వాత ఒక రికార్డు. చంద్రయాన్-3పై ఉన్న ఆసక్తి, మధ్యాహ్నం ప్రయోగం, ఎండలు తగ్గుముఖం పట్టడంతో ఈ సారి దగ్గరగా రాకెట్ ప్రయోగాన్ని వీక్షించడానికి ఉత్సాహం చూపుతున్నట్లు తెలుస్తోంది.

**మన బాహుబలి రాకెట్‌తోనే..**

భారత బాహుబలి రాకెట్ జిఎస్ఎల్‌వి మార్క్3 ద్వారా మరోసారి చంద్రయాన్ ఉపగ్రహాన్ని జాబిల్లిపై పరిశోధనలకు పంపిస్తున్నారు. ఈ సారి ఈ రాకెట్ పేరు ఎల్‌విఎం3-ఎం4గా ఉంది. శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్న రాకెట్లలో ఇది అత్యంత బరువైనది, శక్తివంతమైనది. అంతరిక్షంలోకి ఎక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను అలవోకగా చేర్చగలిగిన శక్తి దీనికి ఉంది. అందుకనే విదేశీ శాస్త్రవేత్తలు సైతం ఈ రాకెట్‌పై ఆధారపడుతున్నారు. ఇటీవల వన్‌వెబ్ సంస్థ వారు ఏకంగా 36 చొప్పున రెండుమార్లు 72 ఉపగ్రహాలను ఈ రాకెట్ ద్వారా విజయవంతంగా ప్రయోగించడానికి ముందుకువచ్చారు. ఆ నమ్మకాన్ని భారత శాస్త్రవేత్తలు వమ్ము చేయలేదు. 2019లో చంద్రయాన్-2 ఉపగ్రహాన్ని కూడా ఇదే రాకెట్ ద్వారా ప్రయోగించారు. అప్పట్లో కొన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ రాకెట్ ప్రయాణం మాత్రం ఫెయిల్ కాలేదు. సాఫ్ట్ ల్యాండింగ్ జరగకపోవడం వల్ల ఆ ప్రయోగం విజయవంతం కాలేకపోయింది. మన మార్క్3 రాకెట్ మరో సారి చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని అనుకున్నమేర అంతరిక్షంలోకి తీసుకెళుతుందని శాస్త్రవేత్తలు నమ్మకంగా ఉన్నారు. ప్రస్తుతం శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్‌ప్యాడ్‌పై ఉపగ్రహంతో కూడిన ఈ రాకెట్ ప్రయోగానికి సిద్ధంగా ఉండగా, దీని నిర్మాణంలోని వివిధ దశల వివరాలను ఇస్రో ఇప్పటికే విడుదల చేసింది.

# నిరుపేదల డాక్టర్ వైఎస్సార్



వైయస్ఆర్ జయంతి సందర్భంగా అన్నదానం జరుపుతున్న అంజూరు శ్రీనివాసులు

## జయంతి సందర్భంగా ఘనంగా అన్నదానాలు

**శ్రీకాళహస్తి,జూలై 8 ప్రభాతవార్త:** దివంగత నేత పేదల గుండె చప్పుడు,రైతు బాంధవుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతోత్సవాలను శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైయస్ఆర్ సర్కిల్ వద్ద వైయస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం జరిపారు.విశేష అలంకారాలు నిర్వహించారు. వేలాది మందికి అన్నదానం జరిపారు.ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ నిజాయితి, నిస్వార్థనికి నిలువెత్తు రూపం డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆయన పరిపాలన నిరుపేదలకు స్వర్ణయుగంగా అభివర్ణించారు. ముఖ్యంగా పేద ముస్లిం మైనారిటీలకు ఆయన కల్పించిన ప్రత్యేక రిజర్వేషన్ అవకాశంతో వారి పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారన్నారు. ఆయన పంచకట్టు మన సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనం, ఆయన నడకలో రాజసం మన తెలుగువారి కీర్తికి చాటి చెబుతుంది ఢిల్లీ దర్బారుకే ఆంధ్ర ప్రదేశ్ తెలుగువాడి రాజసం చూపిన ఏకైక నాయకుడుడాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని వివరించారు. విద్య, వైద్య,వ్యవసాయ, పరిశ్రమల రంగంలో ఆయన సాధించిన ప్రగతి ఆయనకు ఆయనే సాటి అన్నారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు మంజూరు అయినా ఒకే భారీపరిశ్రమ మన్నవరం ప్రాజెక్టును ఎక్కడైనాఏర్పాటుచేసి ఉండవచ్చు కానీ శ్రీకాళహస్తిలో ఏర్పాటుకు అనుమతించారంటే ఈ ప్రాంతంపై ఇక్కడి ప్రజలపై డాక్టర్ రాజశేఖర్‌రెడ్డికి గల గుర్తింపుకు నిదర్శనం అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డికి శ్రీకాళహస్తితో ఎనలేని అనుబంధం ఉందన్నారు. ముఖ్యమంత్రిగా శ్రీకాళహస్తిలోని నిరుపేదలు 7వేల మందికి గూడు సదుపాయం కోసం 300 ఎకరాల్లో రాజీవ్‌నగర్ నిర్మాణం ఆయన చలువే అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి 50వేల ఇళ్లు మంజూరు చేసిన ఘనత ఆయనదే అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ంరైతుల సంక్షేమానికి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఎస్ఎస్ కాలువకు రూ.432కోట్లు బడ్జెట్ మంజూరు ఇచ్చిన రైతు బాంధవుడు అన్నారు.ఇలా ఒకటేమిటి శ్రీకాళహస్తికి విడదీయరాని అనుబంధం డాక్టర్ రాజశేఖర్‌రెడ్డికి ఉండేదని అంజూరు శ్రీనివాసులు అన్నారు.

# శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో అగ్ని ప్రమాదం



**శ్రీకాళహస్తి,జూలై 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటి ఆవరణలో శనివారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అగ్నిమాపక దళ శాఖ సకాలంలో స్పందించడంతో భారీ ప్రమాదం తృటిలో తప్పింది.అగ్నిప్రమాదం జరిగిన చోటుకు సమీపంలోని గోదాములో శ్రీకాళహస్తి,తొట్టంబేడు రైతులు సుమారు 2వేల బస్తాల వరిధాన్యం నిల్వ చేసుకొని ఉన్నారు. రైతు బంధు పథకం ద్వారా ఇక్కడ రైతులు గిట్టుబాటు ధరలు లభించేవరకు దాచుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇక్కడ నిల్వచేసారు.ఈ వరిధాన్యానికి ఇన్సు రెన్సు, మార్కెట్‌కమిటికి బాడుగ చెల్లించి నిల్వ ఉంచుకుంటున్నారు. ఇలా మూడు నెలల పాటు నిల్వ చేసుకునే అవకాశం ఉంది.

**ప్రమాదం ఎలా జరిగింది?**

శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి ఆవరణ సుమారు 11 ఎకరాల్లో ఉంది. ఇక్కడ నాలుగు గోదాములు ఉన్నాయి. ఇవి రైతు బంధు పథకం, సివిల్ సప్లైస్‌కు సంబంధించిన సరకులు నిల్వలు చేసుకునే అవకాశం ఉంది. అయితే గతంలో ఇక్కడ సంత నిర్వహించే వారు. సుమారు 3 సంవత్సరాలుగా ఇక్కడ సంతను రద్దు చేసారు. అయితే ఇటీవల నాయకులు రాజకీయ లబ్ధికోసం మళ్లీ సంతను ప్రారంభించారు. సంత ఏర్పాటు చేయటంతో చెత్తాచెదారాలు ఇక్కడ పడేస్తున్నారు. వేస్ట్ అంతా మార్కెటింగ్ కమిటియార్డువెనుకనే వేసారు. రెండు వారాలుగా ఇక్కడ సంత నిర్వహించటంతో చెత్తా చెదారాలు కూడా ఇక్కడే పడేసినట్లు తెలుస్తుంది. శనివారం ఎవరో గుర్తుతెలియని ఆకతాయిలు పొగతాగి నిప్పును పడేసినట్లు దాంతో ప్రమాదం జరిగినట్లు తెలిసింది.

శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటికి జిల్లాలో మరే మార్కెట్ కమిటికి రానంత ఆదాయాలు సెస్సుల ద్వారా వస్తున్నాయి.అయితే ఇక్కడ ప్రభుత్వాలు నియమిస్తున్న కమిటిల్లోని పాలకులను గమనిస్తే కేవలం రాజకీయ పలుకుబడికి పదవుల అవకాశం కల్పిస్తున్నారు తప్ప రైతు సంక్షేమానికి పథకాలురచించే వారికి అవకాశంకల్పించటం లేదు. దాంతో ఇక్కడ నామినేట్‌చేసే నాయకులు 'పదవుల అలంకారానికి' పరిమితమౌతున్నారు. ఇక మార్కెట్ కమిటి ఆవరణలో 'సంత' నిర్వహణ అనాలోచితమైనదిగా పరిశీలకులు భావిస్తున్నారు.ఈ సంత ఏర్పాటుతో మున్సిపల్ ఆదాయాలకు భారీగా గండిపడుతుంది.

**కార్యదర్శి వివరణ:**

శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటిలో శనివారం చోటు చేసుకున్న భారీ అగ్ని ప్రమాదానికి సంబంధించి మార్కెటింగ్ కార్యదర్శి సెల్వకుమారిని వివరణ కోరగా తాము ఇక్కడ పారిశుద్ధ్యానికి సంబంధించి మున్సిపల్‌శాఖతో సమన్వయం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నామని ఇంతలో ప్రమాదం .జరిగిందని వివరణ ఇచ్చారు.

# శనీశ్వరునికి విశేషాభిషేకాలు



## కన్నులు మిరుమిట్లుగొల్పే అలంకరణలు, శివనామస్మరణతో పునీతం

**శ్రీకాళహస్తి, జూలై 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు, మరో వైపు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు.సుమారు 25వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా.

**అభయవెంకటేశ్వరునికి విశేషాలంకారం:**

కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేద పండితులు,అర్చకులు స్వామిసన్నిధిలోవేద మంత్రాలనుపఠిస్తూ షోడషాభిషేకాలుజరిపారు. ఇక రాహు కేతుదోష నివారణ పూజలుకూడా రికార్డు స్థాయిలో జరిగాయి. శనివారం ఓవైపు సామాన్య భక్తుల తాకిడి మరోవైపు అతిథులతో కళకళ లాడింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేసవి సెలవుల ప్రభావం కనబడుతుంది. శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 25వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.మరో వైపు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగా షోఢశాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు.

ఈ నేపథ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల అట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తతీసుకున్నారు.



# టిటిడి ఆలయాల్లో ఇక యుపిఐ చెల్లింపులు

**తిరుమల,జులై 8ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని అన్ని ఆలయాల్లో ఇకపై భక్తులు నగదుతో పనిలేకుండా యుపిఐ చెల్లింపులు అనుమతించనుంది. టిటిడి స్థానిక ఆలయాలతోబాటు ఉప ఆలయాల్లోనూ యుపిఐ చెల్లింపులకు తగిన ఏర్పాట్లు చేస్తోంది. ఆలయాల్లో ప్రతిరోజూ నిర్వహించే సేవలకు సంబంధించి సేవాటిక్కెట్లు, ప్రసాదాలు, అగరబత్తీలు, పంచగవ్య ఉత్పత్తులు, డైరీలు, క్యాలెండర్లు కొనుగోలుచేసే భక్తుల సౌకర్యార్థం ఫోన్‌పే, క్యూఆర్‌కోడ్ స్కానర్ ద్వారా యుపిఐ ,డెబిట్‌కార్డు ఆన్‌లైన్‌ద్వారా చెల్లించేందుకు చర్యలు చేపట్టింది. టిటిడి అనుబంధ ఆలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా ఆలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా యుపిఐ చెల్లింపులు జరిగేలా చూస్తారు. టిటిడి ఆలయాల గురించి, సేవల గురించి తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు, అన్ని ఆలయాల్లో కల్యాణోత్సవంతోబాటు ఆర్జితసేవలు నిర్వహించేలా చూస్తారు.



# నేడు అయోధ్యకాండ అఖండపారాయణం

**తిరుమల,జులై 8ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణార్థం ఏడుకొండల వేంకటేశ్వరస్వామినిప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనంవేదికపై (నేడు) ఆదివారం ఉదయం అయోధ్యకాండ తొలివిడత అఖండ పారాయణం చేపడుతున్నారు. ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు జరగనున్న ఈ కార్యక్రమంలో అయోధ్యకాండలోని 1,2,3 సర్గలు కలిపి 156 శ్లోకాలను పారాయణం చేస్తారు. ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం పండితులు రామానుజాచార్యులు ప్రతి శ్లోకం ప్రాముఖ్యతను వివరిస్తారు. అనంత వేణుగోపాల్ శ్లోక పారాయణం చేస్తారు.

# ప్రత్యేక రైళ్లు సెప్టెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, జులై 8 ప్రభాతవార్త :**తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబర్ వరకు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి గురువారం సికింద్రాబాద్ నుంచి అరిసికెర బయల్దేరే నెంబర్ 07233 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 28 వరకు పొడిగించారు. అలాగే ప్రతి శుక్రవారం అరిసికెర నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07234 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు, ప్రతి మంగళవారం హైదరాబాద్ నుంచి అరిసికెరకు బయల్దేరే నెంబర్ 07265 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 26 వరకు, ప్రతి బుధవారం అరిసికెర నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07266 సెప్టెంబర్ 27 వరకు, బెల్గాం నుంచి మణుగూరుకు వెళ్లే నెంబర్ 07335 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 30వరకు, మణుగూరు నుంచి బెల్గాంకు వెళ్లే నెంబర్ 07336 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 1 వరకు పొడిగించారు. ప్రతి శనివారం కాచిగూడ నుంచి బికనీర్‌కు బయల్దేరే నెంబర్ 07053 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 26 వరకు, ప్రతి మంగళవారం బికినీర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07054 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 29 వరకు పొడిగించారు.

ప్రతి బుధవారం దాణాపూర్ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 03245 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 16 వరకు, ప్రతి శుక్రవారం బెంగ ళూరు నుంచి దాణాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03246 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 18 వరకు, ప్రతి బుధవారం ఖాజీపేట నుంచి దాదర్ వెళ్లే నెంబర్ 07195 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 30 వరకు, ప్రతి గురువారం దాదర్ నుంచి ఖాజీపేట వెళ్లే నెంబర్ 07196 వీక్లీ ఎక్స్‌ను ఆగస్టు 31 వరకు, ప్రతి శనివారం ఖాజీపేట నుంచి దాదర్ వెళ్లే నెంబర్ 07197 ఆగస్టు 26 వరకు, ప్రతి ఆదివారం దాదర్ నుంచి ఖాజీపేట వెళ్లే నెంబర్ 07198 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 27 వరకు, ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సాయినగర్ షిర్డికు బయల్దేరే నెంబర్ 07637 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 27 వరకు, ప్రతి సోమవారం సాయి షిర్డి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07638 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 28 వరకు పొడిగించారు. హైదరాబాద్ నుంచి షోలాపూర్ వెళ్లే నెంబర్ 07003 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 31 వరకు, షోలాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07004 డైలీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆగస్టు 31 వరకు పొడిగించారు. గుంతకల్లు నుంచి మంత్రాలయ రోడ్ వెళ్లే నెంబర్ 07411 రోజు వారి ప్రత్యేక పాసింజర్ రైలును జులై 10 వరకు, మంత్రాలయం రోడ్ నుంచి గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07412 రోజువారి ప్రత్యేక పాసింజర్ రైలును జులై 11 వరకు పొడిగించారు.



వైయస్ఆర్ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పిస్తున్న వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ, కుటుంబ సభ్యులు.

# పథకాలు అమలు చేయడం వైఎస్ఆర్‌కే సాధ్యం

## వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు షర్మిల

**వేంపల్లె, జూలై 8, ప్రభాతవార్త:** పేద ప్రజల కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే సాధ్యమైందని తెలంగాణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ 74వ జయంతి సందర్భంగా శనివారం వేంపల్లె మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్దకు ఉదయం 8.00గంటలకు వైఎస్ షర్మిల, తన తల్లి విజయమ్మ, కుమార్తె అంజలి, కుమారుడు రాజా రెడ్డితో కలిసివిచ్చేశారు. అనంతరం దాదాపు గంట పాటు వైఎస్ఆర్ ఘాట్‌వద్ద కూర్చుని చర్చి ఫాదర్లచే ప్రత్యేక ప్రార్థనలుచేశారు.

అనంతరం తల్లి విజయమ్మతో కలిసి తన తండ్రి వైఎస్ఆర్ సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేశారు. అక్కడికి వచ్చిన వైఎస్సార్సీ నాయకులతో ఆమె కాసేపు ముచ్చటించారు. అనంతరం వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ దివంగతనేత వైఎస్ఆర్ గొప్పనాయకుడు అన్నారు. వైఎస్ఆర్‌ను గుర్తుకు తెచ్చుకునే అవకాశం మరోసారి వచ్చిందన్నారు. ఆయన గురించి ప్రత్యేకంగా చెప్పా ల్సిన అవసరం లేదని, ఎందుకంటే రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్ లాంటి పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో ఆయన శాశ్వ తంగా నిలిచిపోయారని షర్మిల అన్నారు. అధికారం చేపట్టిన ఐదేళ్లలో 46 లక్షల పేదలకు ఇళ్లు కట్టించి ఇచ్చిన ఘనత ఆయనకే సాధ్యం అయిందన్నారు. వైఎస్ఆర్‌ను అభిమానించే ప్రతి ఒక్కరికీ మన స్ఫూర్తిగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సిఎం వైఎస్ జగన్ బాబాయ్ వైఎస్ సుధీకర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, ఏపీఐఐసి డైరెక్టరు చంద్ర ఓబుళరెడ్డి, సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్‌వలి, మాజీసర్పంచి ఆర్ఎల్‌వి ప్రసాద్‌రెడ్డి, అయ్యవారి పల్లె సర్పంచి రామగంగిరెడ్డి, ఎంపీటీసీలు భారతి, శ్రీనివాసులు, వైఎస్సార్సీ నేత కృష్ణయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన మీ అడుగు జాడల్లోనే నాన్న!

## తండ్రి జయంతి సందర్భంగా సిఎం జగన్ భావోద్వేగ ట్వీట్

**విజయవాడ.జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఆయన కుమారుడు సిఎం జగన్మోహన రెడ్డి తన తండ్రే తనకు మార్గదర్శకుడని వ్యాఖ్యానించారు.నాన్న చూపిన బాటలోనే ప్రజల సంక్షేమం కోసం అంకితమై పని చేస్తానని స్పష్టం చేసారు.రాజశేఖరరెడ్డి 74వ జయంతిని సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భావోద్వేగ ట్వీట్ చేశారు.ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలని, ప్రతి ఇంట్లో గొప్ప చదువులు చదవాలని, సుఖ సంతోషాలతో ప్రతి ఒక్కరూ ఉండాలని మీరు నిరంతరం తపించారునాన్న. అదే ప్రజలందరి హృదయాల్లో మీ స్థానాన్ని సుస్థిరం చేసింది. ఆ ఆశయాల సాధనల మీ స్ఫూర్తిని నన్ను ప్రతి క్షణం చేయిపట్టి నడిపిస్తోంది.మీ జయంతి మాకు పండుగ రోజని జగన్" వ్యాఖ్యానించారు. చెదరని చిరునవ్వే నువ్వు పంచిన ఆయుధం... పోరాడే గుణమే నువ్వు ఇచ్చిన బలం. మాట తప్పని నైజం నువ్వు నేర్పిన గుణం. నీ ఆశయాలే నాకు వారసత్వం. ప్రజల ముఖాల్లో విరిసే సంతోషంలో నిను చూస్తున్నా... పాలనలో ప్రతిక్షణం నీ అడుగుజాడను స్మరిస్తూనే ఉన్నా.. జన్మదిన శుభాకాంక్షలు నాన్నా" అంటూ సిఎం జగన్ తన తండ్రిని స్మరించుకున్నారు. సిఎంవో నుంచి విడుదలైన ప్రకటనలో పేద ప్రజలకు విద్యా,వైద్యం ఉపాధిని అందించేందుకు రాజశేఖరరెడ్డి అనితర సాధ్యంగా శ్రమించారన్నారు. ఆయన చూపిన మార్గంలో తమ ప్రభుత్వం పేదరిక నిర్మూలనలో ముందుకు సాగుతుందన్నారు.వైఎస్ జగన్ తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా రాష్ట్ర మంతటా జరుగుతున్న రైతు దినోత్సవం సందర్భంగాను ఆయన రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో తొలుత ఆయన రైతు దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఖరీఫ్-2022 రైతు బీమా మొత్తాలను విడుదల చేసారు.

# వైఎస్ రాజశేఖరరెడ్డికి రాహుల్ గాంధీ నివాళి

**విజయవాడ,జూలై 8,ప్రభాతవార్తప్రతినిధి:** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి ట్విటర్ వేదికగా ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నివాళిని అర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు అని శ్లాఘించారు. ఆయన చిరస్మరణీయ నేతని వ్యాఖ్యానించారు. ఆయన నాయకత్వ పటిమ మరువలేనిదన్నారు,రాహుల్ ట్వీట్‌కు వైఎస్సార్ తెలంగాణా పార్టీ అధినేత వైఎస్ షర్మిల రీట్వీట్ చేసారు. ప్రజా సేవ కోసం నిబద్ధతతో పనిచేసిన కాంగ్రెస్ నేత వైఎస్సార్ చివరి క్షణం వరకు ఆయన ప్రజా సేవలోనే గడిపారు,రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వైఎస్సార్ విశ్వసించారు.నాడు ఆయన అమలు చేసినయ పథకాలే ఈ రోజు దేశవ్యాప్తంగా సంక్షేమ పాలనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నాని షర్మిల తన రీట్వీట్‌లో పేర్కొన్నారు,ఆయన పట్ల ఎంతో ప్రేమాభిమానాలతో స్పందించిన రాహుల్ గాంధీకి తమ కృతజ్ఞతలు తెలిపారు.ఆయన జయంతి సందర్భంగా వైఎస్సార్‌ను స్మరించుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు షర్మిల.ఆయన్ను ఇంకా మీ గుండెల్లో పెట్టుకున్నందుకు ధ్యాంక్యూ సార్ అని రాహుల్ గాంధీకి షర్మిల కృతజ్ఞతలు తెలిపారు.

# కిడ్నీమార్పిడి చికిత్స కోసం జనసేన రూ.10లక్షల సాయం

## కొడుక్కి కిడ్నీ ఇచ్చేందుకు ముందుకొచ్చిన కన్నతల్లి



శనివారం గుంటూరులో మూత్రపిండాల మార్పిడి చికిత్స నిమిత్తం చందు సాయికుమార్‌కు 'జనసేన' తరపున రూ.10లక్షల ఆర్థిక సాయం అందిస్తున్న నాదెండ్ల మనోహర్

**అమరావతి, జూలై 8, ప్రభాతవార్త ప్రతినిధి:** వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా అద్భుత పాలన అందిస్తున్నామని చెబుతున్న వైఎస్సార్సీ ప్రభుత్వం పేదలకు సమస్య వచ్చినా స్పందించే పరిస్థితులు లేవని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. పేదలకు ఆరోగ్యపరమైన ఆపద వచ్చిన వైఎస్సార్సీ పాలకులు పట్టించుకోవటం లేదన్నారు.. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకే ఎపుడూ ముందుండే పార్టీ జనసేన మాత్రమేనని మనోహర్ పునరుద్ఘాటించారు.. శనివారం ఉదయం గుంటూరులోని వేదాంత ఆసుపత్రిలో మూత్రపిండాల సమస్యతో చికిత్స పొందుతున్న తెనాలి నియోజకవర్గం చక్రాయపాలెంకు చెందిన చందు సాయికుమార్‌ను ఆయన పరామర్శించారు. వైద్యుడు డాక్టర్ చింతా రామకృష్ణతోమాట్లాడి సమస్య తీవ్రత, చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. మూత్రపిండాల మార్పిడి చికిత్స నిమిత్తం పార్టీ తరపున రూ.10లక్షల ఆర్థికసాయాన్ని అందజేశారు. సాయికుమార్ తల్లిదండ్రులు రామారావు, దుర్గ దంపతులకు ధైర్యం చెప్పారు.. ఈసందర్భంగా మనోహర్ మాట్లాడుతూ, కోవిడ్ తదనంతర చికిత్స సందర్భంగా సాయికుమార్‌కు రెండు మూత్రపిండాలు దెబ్బతిన్నాయని గుర్తించారని, తెనాలి పర్యటన సందర్భంగా చక్రాయపాలెం వెళ్లనపుడు విషయం మా దృష్టికి వచ్చిందన్నారు.ఆ కుటుంబ దయనీయ స్థితి చూపి జనసేన తరపున అండగా నిలబడాలని నిర్ణయించామన్నారు. సమస్యను అధినేత పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా ఆదుకుందామని భరోసా ఇచ్చారని, సాయికుమార్ తల్లి కిడ్నీ ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు. ఆసుపత్రి వైద్యులు సానుకూలంగా స్పందించారని, శనివారం మూత్రపిండాల మార్పిడినిమిత్తం రూ.10 లక్షల ఆర్థిక సాయం చేసినట్టు తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణ శ్రీనివాస్, గుంటూరు నగర అధ్యక్షుడు నేరెళ్ల సురేష్, రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బందారు రవికాంత్, పార్టీ నేతలు ఆళ్లహరి తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికలను దృష్టిలోఉంచుందుకు కమలనేతలుముందుకు వెళ్తున్నారు. బిజెపి అధికారంలోకి రావాలంటే అధికార పార్టీతో పాటు, ఇతర పార్టీలను సైతం ధీటుగా ఎదుర్కొవాల్సి న పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలు అధికారంలోకి రావాలంటేచాలా శ్రమించాల్సి న పరిస్థితులు. అధికారపార్టీ బిఆర్ఎస్‌తో నువ్వానేనా అన్న రీతిలో ఎదుర్కొవాల్సి ఉంటుంది. ఏమాత్రం తేడా వచ్చిన వచ్చే ఎన్నికలలో నేతలు ఓడిపోవడంతోపాటుడిపా జిట్లు గల్లంతుఅయ్యే అవకాశాలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో నేతలను కలుపుకుపోవడంతో ప్రచారాలను ముమ్మకరంగా ఎదుర్కొవాల్సి ఉంటుంది. పార్టీలో కొత్తవారిని చేర్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నంలో అతిగా విశ్వసిస్తే, పార్టీని నమ్ముకున్న వారి నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుంది.



కాంగ్రెస్, బిజెపి పార్టీలు కదనానికి కాలుదూవుతున్నాయి, ఈక్రమంలో పార్టీ గెలిపించేందుకు కింది స్థాయి కార్యకర్తకు సైతం ప్రాధాన్యత ఇస్తే తప్ప మనుగడ సాధించే పరిస్థితి లేదు. ఎన్నికలు సమయం సమీపిస్తుండడంతో కాంగ్రెస్, బిజెపి పార్టీలో నేతలు తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేయగా, అధిష్టానాలసై తమ వంతు రాష్ట్రాలపై దృష్టిసారిం చారు. ఇలాంటి పరిస్థితులలో బిజెపి, కాంగ్రెస్‌లలో వచ్చిన మార్పులను ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అధికార బిఆర్ఎస్‌పై నువ్వు ఒక్కటి వేస్తే, నేను పదివేస్తా అన్న రీతిలో బిజెపి, కాంగ్రెస్‌లు పోటాపోటీ పడుతున్నాయి.

# బిఆర్ఎస్‌తో పోటీలో కాంగ్రెస్, బిజెపి నువ్వానేనా!

**తిరుమలరావు**

రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైంది. ఎన్నికల వేడి మొదల వ్వడంతో కిందిస్థాయి కార్యకర్తల మొదలు పోటీ చేసే అభ్యర్థులు, పోటీచేసిన అభ్యర్థులు, గతంలో ఓడిపోయిన వారు పరిస్థితులను తమవైపుకు మార్చుకోవడానికి తమతమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. అందులో భాగంగానే ఈ సారి పోటీ చేసేందుకు సై అంటున్నారు. కార్యకర్తలను తమవైపు తిప్పుకునేందుకు కసరత్తు మొదలు పెట్టారు. ఈక్రమంలో పార్టీలలో కదలికలు మొదలయ్యాయి. పలు పార్టీలలో ఇతర పార్టీ నుంచి వచ్చిన వారు చేరడంతో పాత వారికి ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలోనప్రధాన పార్టీలలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఏనేత ఎప్పుడు పార్టీ మారుతాడో, ఎలాంటి వ్యాఖ్యలు చేస్తాడేమోనన్న టెన్షన్ మొదలైంది. అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీ నేతలు, కార్యకర్తలు ఎప్పుడు ఎక్కడ ఉంటారో, ఎక్కడికి పోతారో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో పార్టీ బలంగా ఉందని భావించిన స్థానాల్లో బలహీనపడటం, దీంతో అక్కడ గెలుస్తామని అనుకునే క్రమంలో ఓడిపోయే పరిస్థితులు కనిపిస్తున్నారు. అధికార పార్టీని మినహాయిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలలో పోటాపోటీగా చేరికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో పార్టీలో కీలక పరిణామాలు కనిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో కాంగ్రెస్‌లో, బిజెపిలో నేతలు చేరుతున్నారు. అధికార పార్టీ నుంచి బయటకు వచ్చిన వారితో పాటు గతంలో వివిధ పార్టీలు మారినవారు చేరుతున్నారు. పార్టీలలో కొత్తగా చేరుతున్న నేతల కారణంగా ఇప్పటికే పార్టీలో ఉన్నవారికి తలనొప్పిగా మారుతున్నాయి. కానీ పార్టీల అధిష్టానాలు మాత్రం ఇవేది పట్టించుకోకుండా కొత్త చేరికలను ప్రోత్సహిస్తున్నారన్న వాదన వినిపిస్తున్నాయి. అంతేకాకుండా స్థానిక పరిస్థితుల నేపథ్యంలో చేరికలను ప్రోత్సాహిస్తున్నామని అంటున్నారు. తాజాగా ఇటీవల కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సమక్షంలో పొంగులేటి చేరడం స్థానికంగా ఉండే నేతలకు ఏ మాత్రం ఇష్టం లేదు.కానీ ఏమి అనలేకపోయారు. ఖమ్మం ఇప్పటికే పార్టీ పటిష్టంగా ఉందని, కొత్తగా వచ్చినంత మాత్రాన ఏ మాత్రం ప్రభావం ఉంటుందన్నదానిపై పలు సార్లు రహస్య సమావేశాలు నిర్వహించుకుని చర్చించినా, చివరకు పొంగులేటి చేరడం అయిష్టంగానే ఒప్పుకున్నారు. స్థానిక జిల్లాకు సంబంధించి సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, మాజీ మంత్రి రేణుకా చౌదరితో పాటుచాలా మంది నేతలు కొత్తవారి కంటే ఇప్పటికే ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పార్టీ మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అంటున్నారు. పార్టీ జెండాలు



మోసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారికి అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు. మరో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి వి.హనుమంతరావు సైతం పలు రకాల వ్యాఖ్యలు చేశారు. కొత్తగా వచ్చిన వారికి తక్షణమే ప్రాధాన్యత ఇవ్వోద్దని కనీసం ఐదు సంవత్సరాల తరువాత పదవులు ఇస్తే బాగుంటుందన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వండి, తమకు న్యాయం చేయాలన్న డిమాండ్ రోజురోజుకు పెరుగుతుంది. గత కొంత కాలంగా కాంగ్రెస్‌ను వీడిని వారే ఎక్కువ మంది ఉన్నారు. ఎమ్మెల్యేలతో పాటు మంత్రులుగా చేసిన వారు కూడాపార్టీని వీడారు. వీరందరు అధికార పార్టీలో ఉన్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందని చెప్పినప్పటికీ పార్టీని ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. పార్టీని వీడే వారు ఎక్కువయ్యారు. తాజాగా ఎన్నికల నామసంవత్సరం కావడంతో పార్టీలోకి టికెట్‌లు ఆశించిచేరే వారి సంఖ్యపెరుగుతుంది. ఇప్పుడిప్పుడే చేరికలు మొదలవుతుండడంతో నేతల మధ్య విభేదాలు మొదలయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో సయోధ్య లేకపోతే ఎన్నికల సమయంలో బోల్తా పడటం ఖాయం అన్న వాదన వినిపిస్తుంది. అంతేకాకుండా పార్టీలో ఒక వర్గానికి ప్రాధాన్యత ఇస్తున్నారని అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నేతల మధ్య విభేదాలు వస్తే పార్టీ పరిస్థితి మొదటికొచ్చే పరిస్థి తులు నెలకొన్నాయి. అంతేకాకుండా పార్టీకి సంబంధించి మేనిఫెస్టోలను ఒక్కొక్కటికి ప్రకటిస్తున్నారు. పార్టీ అధికారంలో వస్తే ఎలాంటి తాము ఏం చేస్తామో పేర్కొంటున్నారు. రైతు డిక్లరే షన్, యూత్ డిక్లరేష న్ ఇలా డిక్లరేషన్‌ను ప్రకటిస్తూ ముందుకు వెళ్తున్నారు. అంతేకాకుండా రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీల పర్యటనలు, నేతలు యాత్రలు చేస్తూ ముందుకు పోతున్నారు. మరోవైపు రాష్ట్రంలో బిజెపిసైతం తన స్థానాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో జిహెచ్ఎంసి ఎన్నికల తరువాత బిజెపి ఓటు బ్యాంకు పెరిగింది. ఒకటి, రెండు స్థానాలకు పరిమితమైన స్థానాలు రెండు అంకెలకు చేరుకున్నారు. అధికార పార్టీతో నువ్వంటే, నువ్వు అన్న రీతిలో గతంలో ఉన్న అధ్యక్షులు బండి సంజయ్ పార్టీని తీసుకుని రావడంలో విజయవంతం సాధించారని చెప్పొచ్చు. ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాలు పార్టీ ఒక స్థాయికి తీసుకుని వెళ్లాయన్నారు. జిహెచ్ఎంసి, ప్రజసంగ్రామ యాత్ర కీలకంగా మారాయి. దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికలతో పార్టీ విజయం సాధించడంతో బిజెపి నువ్వానేనా అంటూ పోటీ జరిగింది. అంతేకాకుండా పార్టీలోకి ఈటల రాజేందర్, కొమటిరెడ్డి రాజగోపాల్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు నేతలు సైతం చేరడంతో పార్టీకి కొత్తనీరు చేరింది. అంతేకాకుండా కాంగ్రెస్ అగ్రనేతలు సైతం తరుచుగా పర్యటనలు చేస్తున్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోడితో పాటు హోంమంత్రి అమిత్‌షా, కేంద్ర మంత్రులు తరుచుగా పర్యటనలు చేస్తూ కార్యకర్తలల్లో ఉత్సాహం నింపుతున్నారు. గత రెండు రోజులక్రితం అనుకోని పరిణామం ఒక్కసారి షాక్‌నిచ్చింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా విధులు నిర్వహించిన బండి సంజయ్‌స్థానంలో కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత ముందుకు తీసుకుని వెళ్తానని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. వచ్చేది బిజెపి ప్రభుత్వం అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్‌ను దించి బిజెపి అధికారంలోకి తీసుకుని వస్తామన్నారు. మరోసారి మోడి, తెలంగాణలో బిజెపి అన్న నినాదంతో ముందుకు వెళ్తున్నామని అంటున్నారు. బిజెపి అధికారంలోకి మాటల కాదు, పోటీ చేసేందుకు అభ్యర్థుల లేరంటూ ఇతర పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నారు. వచ్చే ఎన్నికలను దృష్టిలోఉంచుందుకు కమలనేతలుముందుకు వెళ్తున్నారు.బిజెపి అధికారంలోకి రావాలంటే అధికార పార్టీతో పాటు, ఇతర పార్టీలను సైతం ధీటుగా ఎదుర్కొవాల్సి న పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలు అధికారంలోకి రావాలంటేచాలా శ్రమించాల్సి న పరిస్థితులు. అధికారపార్టీ బిఆర్ఎస్‌తో నువ్వానేనా అన్న రీతిలో ఎదుర్కొవాల్సి ఉంటుంది. ఏమాత్రం తేడా వచ్చిన వచ్చే ఎన్నికలలో నేతలు ఓడిపోవడంతోపాటుడిపా జిట్లు గల్లంతు అయ్యే అవకాశాలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో నేతలను కలుపుకుపోవడంతో ప్రచారాలను ముమ్మకరంగా ఎదుర్కొవాల్సి ఉంటుంది.పార్టీలో కొత్తవారిని చేర్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నంలో అతిగా విశ్వసిస్తే, పార్టీని నమ్ముకున్న వారి నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుంది. కాంగ్రెస్, బిజెపి పార్టీలు కదనానికి కాలుదూవుతున్నాయి, ఈక్రమంలో పార్టీ గెలిపించేందుకు కింది స్థాయి కార్యకర్తకు సైతం ప్రాధాన్యత ఇస్తే తప్ప మనుగడ సాధించే పరిస్థితి లేదు. ఎన్నికలు సమయం సమీపిస్తుండడంతో కాంగ్రెస్, బిజెపి పార్టీలో నేతలు తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేయగా, అధిష్టానాలసై తమ వంతు రాష్ట్రాలపై దృష్టిసారించారు. ఇలాంటి పరిస్థితులలో బిజెపి, కాంగ్రెస్‌లలో వచ్చిన మార్పులను ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అధికార బిఆర్ఎస్‌పై నువ్వు ఒక్కటి వేస్తే, నేను పదివేస్తా అన్న రీతిలో బిజెపి, కాంగ్రెస్‌లు పోటాపోటీ పడుతున్నాయి. ●

# ఎత్తులు..పైఎత్తులు

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

రాజకీయాలలో అంతా ప్రశాంతంగానే ఉందని ఎవరైనా అంటే, కాదు ఏదో జరుగుతోందనే అంతరార్థం. మహారాష్ట్రలో సంభవిస్తున్న పరిణామాలను గమనిస్తే అదే అనిపిస్తుంది. కొద్ది నెలల క్రితం ఎన్సీపి అధినేత శరద్‌పవార్ తాను పదవికిరాజీనామా చేస్తానన్నప్పుడు అదో పెద్ద సంచనల వార్త అయింది. ఆ నిర్ణయానికి పార్టీ కార్యకర్తల నుండి భారీగానే వ్యతిరేకత రావడంతో దానికి ఆయన కట్టుబడి ఆలోచన నుండి తప్పుకున్నారు. అప్పట్లో అజిత్‌పవార్ కూడా 'మీరే మా దేవుడు, మీరు కొనసాగాలి' అంటే శరద్ కూడా సరేనన్నారు. అంతటితో అది సర్దుమణిగింది. కానీ చాపకింద నీరులా కథ అజిత్ చుట్టూ తిరుగుతూనే ఉంది. అజిత్ వల్లే శరద్ ఆ నిర్ణయం తీసుకున్నారని కూడా అంతా అనుకున్నారు. 'మేం ఎప్పటికి మీ విధేయులమే. మీ వెంటే ఉంటాం' అన్న అజిత్ ఆ తర్వాత సందర్భం వచ్చినప్పుడల్లా కథను మలుపు తిప్పుదామనే అనుకొన్నారు కానీ పండు పక్వానికి రాలేదనుకున్నారోఏమో! కాలయాపన చేశారు. అంతలో ఎన్సీపీలోనే మరో పరిణామం సంభవించింది. పవార్ కుమార్తె ఎంపీ అయిన సుప్రియాసూలెను పార్టీలో 'నంబర్-2' చేస్తూ, కార్యనిర్వాహక అధ్యక్ష పదవి అప్పగించిన పరిణామం కూడా సంచలనమే సృష్టించింది. ఆ పదవి అజిత్‌కు లభించవచ్చనే ప్రచారం జరగడంతో అది హఠాత్పరిణామమే అయింది. అప్పుడు కూడా అజిత్ తన ఇష్టంతోనే పవార్ ఆ నియామకం జరిపారనీ,పవార్ ఏ నిర్ణయం తీసుకొన్నా దానికి తానుకట్టుబడి ఉంటాననీ అన్నారు. కానీ అంతర్లీనంగా చాపకింద నీరుచాలావేగంగా కదులుతున్నదని ఎవరూ ఊహించ లేకపోయారు. కొందరికి తెలిసిఉండవచ్చు. కాదనలేం. ప్రఫుల్‌పటేల్, దిలీప్‌వాల్సే-పాటిల్, ఛగన్ భుజబల్ వంటి సీనియర్ నేతలు, పవార్ అనుయాయులు అజిత్‌కు మద్దతు పలికారంటే అదిఏదో ఒక నిముషంలో జరిగిందికాదనే అనిపిస్తుంది. చాలా రోజులుగా లేదా నెలలుగా ఏదో జరుగుతోంది కానీ ఏమీఎరుగనట్లే అంతా కనిపించారు. కానీ మూడు నెలల క్రితంసుప్రియ ఓ మాట అన్నారు. అతిత్వరలో మూడు షాకింగ్ విషయాలు అంతా వినబోతున్నారని, అది ఇప్పుడు మరోసారి గుర్తుచేసుకోవాలి.మొదటిది పవార్ రాజీనామా నిర్ణయం అనుకుంటే, రెండోది ఆమెకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తూ పవార్ తీసుకున్న మరోనిర్ణయం. అక్కడితో రెండు అయిపోయాయి. మూడోది ఏంకావచ్చని అంతా ఆలోచిస్తుండ గానే అజిత్ తన తిరుగుబాటు ప్రకటించారు.ఒట్టి ప్రకటనకాదు.అదేరోజుఅంటే గత ఆదివారం(2, జులై) ప్రభుత్వంలోకి ప్రవే శించి



అజిత్‌కుమార్

డిప్యూటీసి ఎంగా ప్రమాణం చేసేశారు. ఆయనతో పాటు మరో ఎనిమిది మందిఎమ్మెల్యేలుమంత్రులుగా ప్రమాణం చేయడం కూడా జరిగిపోయింది.'అంతా ప్రశాంతంగానే ఉంది' అంటూనే వారంతా ఇంత వ్యవహారం నడిపారు. అజిత్‌పవార్ జితుడుకాదు,అజితుడే అనిపించుకొన్నా రు. ఆయన శరద్‌పవార్‌కుఅన్నకొడుకు. అజిత్‌కు కూడా బాబాయే అంటే చాలా అభిమానమే. పవార్ అడుగుజాడల్లో నడిచి అంతవాడు కావాలనుకొన్నారు. పవార్ కుమార్తె చాలాకాలం సింగపూర్‌లోనే ఉండడంతో ఆమె భారత్ రాజకీయాల్లోకి రాకపోవచ్చనీ, ఎన్సీపిలోశరద్‌తర్వాత తానేకింగ్ అనీ అజిత్ భావించారు.అది సహజమే కూడా. కానీ ఆమె దేశంలోకివచ్చి, రాజకీయ ప్రవేశం కూడా చేసినతర్వాత 'సుప్రియ రాష్ట్ర రాజకీయాల్లోకి రాదు, ఎంపిగానే ఉంటుం'దని పవార్ చెప్పడంతో తనకుదక్కగల రాజ మకుటానికి ఇబ్బంది ఏమీ ఉండదని అజిత్ భావిం చారు. కానీ దాదాపు రెండేళ్ల నుంచి సుప్రియ శరద్ పవార్ కుమార్తె హోదాలో, ఎంపిహోదాలో రాష్ట్రంలో కూడా నెమ్మదిగా కీలక పాత్ర పోషిస్తుండడంతో తన భవిష్యత్తు గురించి అజిత్ ఆలోచించడం ప్రారంభించారు.పవార్ ఎప్పటికప్పుడు భరోసా ఇస్తున్నా అజిత్‌కు అనుమానంగానే ఉంది.తాను పార్టీ అధ్యక్షు డైతే కుమారుడు పార్థుకు కూడా పార్టీలో సముచిత స్థానం ఇచ్చి తనస్థానం పదిలం చేసుకోవాలని అజిత్ భావించారుగానీ,కిందటి నెల సుప్రియకు వర్కింగ్‌ప్రెసిడెంట్ పదవి ఇచ్చేయడంతో అజిత్ నీరుగారిపోయారు.పైకి గంభీరంగా మాట్లాడుతున్నా,ఇక తిరుగుబాటు చేయకతప్పదనేనిర్ణయానికి వచ్చేశారు.సరిగ్గా ఆ సమయానికి ప్రభుత్వంలో కూడా 'అవసరం' కనిపించింది. అజిత్ గ్రూపుపై వలవిసిరిన బిజెపికి తేలిక గానే ఫలితం లభించింది.అజిత్‌కుకూడా గట్టిఆసరా దొరికినట్లయింది.అందుకే హఠాత్తుగా తన వర్గం ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ లను వెంటబెట్టుకొని ఆలస్యం చేయకుండా శివసేన-షిండే,బిజెపి కూటమిలోకి దూకేశారు.అక్కడ షిండే గ్రూపు ప్రస్తుతంప్రమాదానికి దగ్గరలోఉంది. ఆ గ్రూపు ఎమ్మెల్యేలపై ఏక్షణంలోనైనా అనర్హత వేటుపడవచ్చు. అది జరిగితే ప్రభుత్వం పడిపోకుండా కాపుకాయడానికి వారికి అజిత్ గ్రూపు అవసరం ఏర్పడింది. ఆ గ్రూపు గాలానికి చిక్కగానే మంత్రి పదవులిచ్చేసి రాచమర్యాదలు చేశారు.ఇక శరద్‌పవార్ వైపు ఉన్నది ఓ డజనుమంది ఎమ్మెల్యేలే అని వినిపి స్తోంది.అయినా తన గాంభీర్యంతగ్గకుండా 'నేనేఎన్సీపి అధ్యక్షుడిని.అజిత్ గ్రూపు బహిష్కరిస్తా' అంటున్నారు.అసలు శరద్‌కు ఇదంతా తెలియకుండానే జరుగుతున్నదా?అని ప్రశ్నిస్తున్నవారు కూడాఉన్నారు. ఇడి వలలో చిక్కకుండా ఉండేందుకు ఆయన రెండేళ్లగా బిజెపివైపు మొగ్గచూపుతున్నారనీ, అంతటి 'పెద్ద మనిషి' బిజెపిలో చేరడంభావ్యం కాదుగనుక,అజిత్‌కు ఓ మూడు డజన్ల మంది ఎమ్మెల్యేలను కూడా ఇచ్చి ఎన్డీయెలోకి పంపారనిభావిస్తున్నవారు కూడాఉన్నారు. నిజం ఏమిటో మరికొద్దిరోజులలోతెలుస్తుంది. అజిత్ సిఎం కూడా అవుతారనీ, ఆయన కల కూడా అదే గనుక కొద్దిరోజులలోనే ఆ ముచ్చటా తీరుతుం దనీ అంటున్నారు.అదికూడా జరిగితే ఈ మొత్తం వ్యూహంలో పవార్‌పాత్రలేదని కూడా చెప్పలేం.చూడాలి.●

# ఎన్నికల బరిలోకి కంప్యూటర్ ఇంజినీర్

మెక్సికో

**గన్ని మోహన్**

లాటిన్ అమెరికా దేశం, ఉత్తరఅమెరికా దేశాల్లో భాగంగా ఉన్న మెక్సికో ఇపుడు అధ్యక్ష ఎన్నికలకు సమాయత్తం అవుతోంది. ప్రస్తుత అధ్యక్షుడు ఆండ్రెజ్ మాన్యుయేల్ లోపెజ్ ఒబ్రెడార్ పదవీ కాలం పూర్తి కావస్తుండటంతో ఇపుడు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఒక పారిశ్రామిక వేత్త, కంప్యూటర్ ఇంజనీర్ అధ్యక్షపదవి రేసులోకి వచ్చింది. మెక్సికో చరిత్రలోనే మొదటిసారిగా ఇపుడు దేశ ప్రథమ మహిళగా ఎన్నికయ్యేందుకు తానుసైతం పోటీలో ఉన్నట్లు గ్జోచిట్లె గాల్వెజ్ ప్రకటించింది. ప్రస్తుతం ప్రతిపక్ష సెనేటర్‌గా ఉన్న గాల్వెజ్ మెక్సికో మూలాలున్న మహిళగా వివిధ కార్యక్రమాల్లో పేరు గాంచింది. వచ్చే ఏడాదిజరిగే ఎన్నికలకుగాను ఈ 60యేళ్ల కంప్యూటర్ ఇంజినీర్, టెక్నాలజీ కంపెనీ యజమాని ఇపుడు వార్తల్లోకి వచ్చింది. మెక్సికో మొత్తంగా ఇపుడు ఈమె పేరు మారుమోగుతోంది. అధికారపార్టీని ఓడించేందుకు ఆమెకు అన్ని అర్హతలు సామర్థ్యం ఉందని ప్రతిపక్షం భావిస్తోంది. వచ్చే ఏడాదిజరిగే ఎన్నికల్లో గాల్వెజ్‌కనుక గెలిస్తే లాటిన్ అమెరికా దేశంలో మొదటిసారి మహిళ దేశ అధ్యక్షపదవిని చేపట్టిన రికార్డును గాల్వెజ్ సాధిస్తుంది. ఆమెకున్న తెరవెనుక నేపథ్యమే ఆమెపేరును ప్రతిపక్షం వెలుగులోకి తెచ్చిందని మెక్సికో అధికారపక్ష నేతలు పేర్కొంటున్నారు. సాధారణ మెక్సికన్లపై సామాన్య,మధ్యతరగతిపై ప్రస్తుత అధ్యక్షుడు ఎంత మాత్రం ఫోకస్ పెట్టలేదన్నది ప్రతిపక్ష సభ్యులవాదన. సంపన్నులు, వర్ణవివక్ష, శ్వేతజాతి టైకూన్లు వంటి వారికి మాత్రమే ఎక్కువప్రాధాన్యత లభించిందని అందువల్లనే ఈసారి లోపెజ్ ఒబ్రేడార్‌కు ఎన్నికల్లో వ్యతిరేకత పెరుగుతుందన్న అంచనాలు కూడా లేకపోలేదు. ప్రస్తుతం ఆమె కన్సర్వేటివ్ ప్రతిపక్షం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ ఆమె అబార్షన్ హక్కులకు మద్దతిచ్చారు. ఎల్జీబిటిక్యూ హక్కులు, అధ్యక్షుడి సాంఘిక సంక్షేమ పథకాలు సైతం అమలు చేయాల్సి న అవసరం ఉందంటూ ఆమె గళమెత్తి పార్లమెంటులో తన వాణిని సమర్థవంతంగా వినిపించారు. ప్రస్తుతం ప్రజల్లో ఉన్న ఆదరణను చూస్తే అధ్యక్షుడు లోపెజ్ఒబ్రెడార్‌కు 68శాతంరేటింగ్ లభిస్తోంది. ఎలాంటి ప్రయోజనాలు పొందలేని మెక్సికన్లను దగ్గరకు తీసుకునేందుకు ఇపుడు లోపెజ్ చేస్తున్న ప్రణాళికలే రేటింగ్‌పెరగడానికి దోహదంచేసాయి. ఆరేళ్ల కాలపరిమితి తర్వాత వామపక్ష కూటమి ఏకస్వామ్య విధానాలున్న అధ్యక్షుడి స్థానంలో మరొకరికి ప్రాధాన్యతనిస్తేనే మెక్సికో అన్నిరంగాల అభివృద్ధికి దోహదంచేసినట్లవుతుందని అక్కడిప్రజలు కూడా భావిస్తున్నారు.అందువల్లనే కంప్యూటర్ ఇంజినీర్



గ్జోచిట్లె గాల్వెజ్

మహిళ గాల్వెజ్ ఈ అధ్యక్షపదవికి రేసులోకి వచ్చారు. అంతేకాకుండా ఎన్నికలకుముందు తన అభ్యర్థిత్వం రిజిస్ట్రేషన్‌కు ఆమె ఎంతోనిరాడంబరంగా ఒక సైకిల్‌పై వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారంటే ప్రజల్లోకి వెళ్లేందుకు అవసరమైన ఆకర్షణీయ మార్గాలన్నింటిపైనా ఆమెకు అవగాహన ఉన్నట్లు స్పష్టం అవుతోంది. ప్రస్తుత మూడుపార్టీల సంకీర్ణ కూటమి ప్రభుత్వంలో ఆమెప్రధాన ప్రత్యర్థి వృద్ధ చట్టసభ ప్రతినిధి శాంటియాగో క్రీల్. ఇపుడున్న మెక్సికో రాజకీయ వాతావరణంలో ప్రస్తుత అధ్యక్షుడు ఇప్పటికే ప్రత్యర్థులపై విమర్శల బాణాలు సంధించడం ప్రారంభించారు. గాల్వెజ్‌ను ఒక మాఫియాగా అభివర్ణించడం ప్రారంభించి ఆదిలోనే విమర్శల పాలయ్యారు. ఒక మహిళ, వాణిజ్యవేత్తపై ఇలాంటి విమర్శలు చేయడం చూస్తుంటే లోపెజ్ఒబ్రెడార్‌కు ఓటమి భయం మొదలయిందని తెలుస్తోందని విపక్షాలు ధనుమాడుతున్నాయి. లాటిన్ అమెరికా దేశాల్లోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా ఉన్న మెక్సికో అమెరికాతో సరిహద్దులు పంచుకుంటున్నది. డ్రగ్స్ మాఫియా మూలాలు కూడా ఇక్కడే ఎక్కువ. తరచూ తుపాకుల మోతలతో దద్దరిల్లే సరిహద్దుప్రాంతంలో అమెరికా నిత్యం మెక్సికోనుంచి వస్తున్న అక్రమ వలసలపై పటిష్టమైన నిఘా వ్యవస్థను అమలు చేస్తోంది. మెక్సికోకు చుట్టూ కూడా అమెరికాలోని కాలిఫోర్నియా, ఆరిజోనా, న్యూమెక్సికో, టెక్సాస్‌లు సరిహద్దును కలిగి ఉన్నాయి. మొత్తం మూడుదేశాలతో సరిహద్దు ఉన్నప్పటికీ అత్యధికంగా అమెరికాతోనే 3141 కిలోమీటర్ల సరిహద్దును కలిగి ఉండటంతో మెక్సికో ఎన్నికల్లో అమెరికా ప్రభావం కూడా భారీగా ఉంటుందనడంలో సందేహంలేదు. ప్రపంచ ఆర్థిక వేదిక అధ్యయనంలోనే గాల్వెజ్‌ను భవిష్యత్తు వంద మంది వాణిజ్య, పారిశ్రామిక వేత్తల్లో ఒకరిగా గుర్తించింది. ఎలాంటి సమస్యపైన అయినా సరే నిష్కర్షగా మాట్లాడే గాల్వెజ్‌కు ప్రజల్లో కూడా ఇప్పటినుంచే ఆదరణ పెరుగుతోందని అక్కడ పత్రికలే ఘోషిస్తున్నాయి. 2000 సంవత్సరం నుంచి రాజకీయంగా కెరీర్‌ప్రారంభించిన గాల్వెజ్ వెనుదిరిగి చూడలేదు. మెక్సికో సిటీకి మూడేళ్లపాటు మేయర్‌గా పనిచేసిన ఆమెకు క్రియాశీల రాజకీయాల్లో ఆరితేరిన అనుభవం ఉన్నదృష్ట్యా ఇపుడు మహిళా అధ్యక్షురాలిని ఎన్నుకునేందుకు మెక్సికోప్రజలు ఆసక్తి చూపిస్తున్నట్లు సర్వేలు చెపుతున్నాయి. ప్రస్తుత అధ్యక్షుడు లోపెజ్ ఒబ్రెడార్‌పై ఇప్పటికే విమర్శలు సంధించారు. తనపై అనుకోని విధంగా అప్రజాస్వామిక విమర్శలు సంధిస్తున్నాడని అయినా తనను గౌరవిస్తే చాలని, ముందు మహిళలను గౌరవించడం నేర్చుకోవాలంటూ గాల్వెజ్ తన రాజకీయ ప్రచారం షురూ చేసింది. ఇపుడు అధ్యక్ష ఎన్నికలకు రిజిస్ట్రేషన్‌ప్రక్రియ మాత్రమే ముగిసింది. తదనంతరం ఇక ప్రచారంలో ఇరువురునేతలు పోటాపోటీగా కత్తులు దూసేందుకు తమతమ అస్త్రశస్త్రాలను సిద్ధంచేసుకుంటున్నారు. ఎన్నికల్లో కనుక గాల్వెజ్ గెలుపు ఖాయం అయితే మెక్సికో చరిత్రలోనే మొదటిసారి ఒక మహిళ లాటిన్ అమెరికా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టినట్లవుతుంది. ●

# ఆధునిక నాగరికత నేర్పిన అవలక్షణమే మద్యపానం!



సుంకవల్లి సత్తిరాజు

మంచి కంటే చెడుకు ఆకర్షణ ఎక్కువ. వ్యసనాలకు దూరంగా ఉంటూ సక్రమమైన పద్ధతిలో జీవించమని ఉద్బోదిస్తే అది ఎవరికీ నచ్చదు. చెడును ఆస్వాదిస్తూ, జీవితాలను ఆర్థికంగానూ, ఆరోగ్య పరంగానూ నాశనం చేసుకుంటూ రేపటి సంగతి మనకెందుకులే ఈ రోజు ఆనందంగా బతికేద్దాం అనే తాత్కాలిక మానసికానందం కోసం వ్యసనాల్లో మునిగి తేలుతూ ఆ వ్యసనాలలోనే సుఖాలను అన్వేషించే నూతన తరం రూపొందింది. వ్యసనాలతో యువత నాశనమైపోతున్నది. జూద క్రీడతోపాటు మద్యం కూడా అతిపెద్ద వ్యసనంగా జనబాహుళ్యంలోకి చొచ్చుకువచ్చింది. మాదకద్రవ్యాలు కూడా అందుబాటులోకి రావడం అత్యంత ఆందోళనకరం.తాగుడు అనే ఒక అలవాటు పలురకాలుగా రూపాంతరం చెంది,పాశ్చాత్య నాగరిక భాషలో 'ఆల్కహాలిజం'గా స్థిరపడింది. దీనినే స్థూలంగా మద్యంపానం అంటారు. మన ప్రాచీన గ్రంథాల్లోను, చరిత్రలోను మద్యం గురించిన ప్రస్తావన గమనించవచ్చు.ప్రాచీన సంస్కృతికి, సమాజానికి మద్యానికి మధ్య అవినాభావ సంబంధమున్న మాట వాస్తవం. సురాపానం దానవ సంస్కృతిలో ఒక భాగంగా మారి, అదొక వ్యసనంలా తయారై, దేవదానవ సంగ్రామంలో అసురుల పతనానికి దారితీసింది. మద్యంమత్తులో పడి, పరాక్రమవంతులైన దానవులు పరాజితులుగా మారిన సంఘటనలు మత్తుకు దూరంగా ఉండవలసిన బాధ్యతను, నీతిని మనకు చాటిచెబుతున్నాయి.మానవ మస్తిష్కాన్ని చల్లబరిచి,శారీరక అలసటనుదూరం చేసి,మరుసటి రోజు పనులకు బలాన్ని చేకూర్చే సహజ సిద్ధమైన ప్రక్రియ నిద్ర. శారీరక శ్రమ చేసిన వారికి ఎలాంటి ఔషధాల సహాయం లేకుండా హాయిగా నిద్రపడుతుంది. మానసికంగా నలిగిపోయి, జీవితంలో అలసిపోయి,ప్రశాంతత కోల్పోయి, నిద్ర కూడా కరవైన వారు గతంలో అరుదుగా మద్యాన్ని ఆశ్రయించే వారు.'కల్లు' మత్తును కలిగించే సహజసిద్ధమైన హానిరహిత పానీయంగా మన పూర్వీకుల కాలం నుండి ప్రతీతి. కల్లుగీత ఒక వృత్తిగా ఈనాటికీ కొనసాగుతున్నది. సారా కూడా ఒకప్పుడు హానిరహితంగా ఉండేది. దురదృష్టవశాత్తూ 'సారా' కూడా నేడొక పెద్ద వ్యాపార సామ్రాజ్యంగా మారింది. విపరీతమైన కల్తీ కారకాలతో నింపబడి, ప్రాణాలకు ప్రమాదంగా తయారైనది. నీరు, యూరియా,అమ్మోనియా, బ్యాటరీపొడి, కుళ్లిన పళ్లు, నల్లబెల్లం, ఇతర పదార్థాలతో సారా తయారు చేసి, చౌక ధరతో ప్రజలకు అందుబాటులో ఉంచడంవలన ఎక్కువమంది ప్రజలు సారా లేదా గుడుంబాకు అలవాటుపడుతున్నారు. హానికారకమైన రసాయనాలు సారాలో చేరడంవలన అనేక మంది మృత్యువాతపడుతున్నారు.ఆల్కహాల్ మత్తును కలిగించే ఒక గమ్మత్తయిన పానీయం. ఆల్కహాలిజం ఒక అనారోగ్యకరమైన వ్యసనం. ప్రపంచంలో కొన్ని దేశాల ప్రజలకు అక్కడి వాతావరణ పరిస్థితులను బట్టి మద్యాన్ని సేవించడం అలవాటుగా మారింది. అలాంటి దేశాలను చూసి మనం కూడా మద్యపానాన్ని ఒక ట్రెండ్‌గా మార్చుకోవడం దురదృష్టకరం. కాలప్రవాహంలో ఎన్నెన్నో కొత్త మార్పులు వచ్చాయి.మున్ముందు మరిన్ని మార్పులతో కొత్తప్రపంచం మన ముంగిటకు రానున్నమాట వాస్తవం. కాలానికి అనుగుణంగా మనం కూడా మారడం సహజం.అయితే ఈ మార్పు సక్రమంగా సజావుగా ఉండాలి. కాలప్రవహంలో ఎన్నో సంస్కృతులు, అలవాట్లు, వ్యసనాలు కొట్టుకువస్తుంటాయి. చెడును వదిలేసి మంచిని స్వీకరించి, విజ్ఞతతో ప్రవర్తించి, దేశ భవిష్యత్తును దృష్టిలోఉంచుకొని, నిర్మాణాత్మక ఆలోచనలతో సహేతుకమైన మార్పును స్వీకరించి ముందుకు సాగడం మనకర్తవ్యం. భారతీయ సంస్కృతిలో పాశ్చాత్యనాగరికత విస్తృతంగా పెనవేసుకుపోయింది. ఇదే సందర్భంలో పాశ్చాత్య నాగరికతా ప్రవాహంలో భారతీయ విలువలు కూడా కొట్టుకుపోతున్నాయి. మంచి జీవన శైలిని, ఆహారపుఅలవాట్లను మనం కూడా వదిలేసాం. ఆధునికత్వం పెరుగుతున్నది. ఇదే సందర్భంలో విదేశీవ్యసనాలు కూడా స్వదేశంలో ఒక నాగరికతలా, ఆధునికతలా వచ్చి చేరాయి. ఈ నేపథ్యంలో మనదేశంలో మద్యం సేవించడం ఒక ఫ్యాషన్‌గా మారి, చివరికి మానుకోలేని వ్యసనంగా రూపాంతరం చెందింది.మద్యం వలన దేశ నిర్మాణంలో కీలకభూమిక పోషించవలసిన యువతరం శక్తి సన్నగిల్లుతున్నది. మద్యాన్ని ఏరూపంలో సేవించినా అది వ్యక్తిగత నష్టంతో



పాటు, కుటుంబాలకు, సమాజానికి ప్రమాదకరంగా మారుతున్నది.సరదాకోసమో, స్నేహితుల బలవంతం వల్లనో చిన్న మోతాదులో చిన్నఅలవాటుగా మొదలై అదొక పెద్ద వ్యసనమై మానసిక, బలహీనతగా మారి, మెదడును విధ్వంసం చేసి, శరీరాన్ని ఛిద్రం చేసి,చావును తుది బహుమతిగా అందిస్తున్నది. 'ఆల్కహాల్ సేవించడం సమాజాన్నితిరోగామి పథంలో నడిపించడమే. ఎన్నో కుటుంబాలు మద్యం మహమ్మారికి సర్వనాశనమైపోతున్నాయి. పగలంతా కాయకష్టం చేసి చిందించిన చెమట చుక్కల ప్రతిఫలమంతా పొద్దుపోయే సరికి మద్యం దుకాణాల్లో నోట్ల కట్టల రూపంలో నింపబడుతున్నది.తాగిన మత్తులో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. తప్పతాగి మద్యంమత్తులో అసభ్యంగా ప్రవర్తిస్తూ,రోడ్లపైపడి దొర్లడం, తోటివారికి ఇబ్బంది కలిగించడం వంటి ఒక మానసిక రుగ్మతలకు మద్యం ఒక కారణంగా మారింది. మద్యం తాగి కుటుంబంలోని భార్యాబిడ్డలను శారీరకంగా, మానసికంగా వేధించి చిత్రహింసలు పెట్టడం,నరకాన్ని చవిచూపించడం మద్యపాన ప్రియుల దానవత్వ లక్షణాలకు నిదర్శనం. స్త్రీలను హింసించి కుటుంబాల ఆర్థిక స్థితిని చిన్నాభిన్నం చేయడం తాచెడిన కోతి వనమంతా చెరిపిన చందంగా తాము చెడిపోవడమే కాకుండా ఇతరులను చెడగొట్టిమద్యం మత్తులోకి దింపి తాము ప్రశాంతతను కోల్పోయి ఇతరులకు మానసిక ప్రశాంతత లేకుండాచేయడం క్షంతవ్యమా? మద్యం మత్తులో పడి ఇల్లూ,ఒళ్లూ గుల్ల చేసుకొని కుటుంబ సభ్యులనుకూడా రోడ్డుకీడ్చడం మానవత్వమా?కుటుంబ బాధ్యతలు భుజాన వేసుకొని పెద్ద దిక్కుగా పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజానికి ఉత్తమపౌరులను అందించవలసిన పెద్దలు మద్యానికి దాసోహమై, తమ బాధ్యతను విస్మరించి, వారిముందే మద్యాన్ని సేవిస్తూ, అసభ్యంగా ప్రవర్తించడం వలన పిల్లలు కూడా చిన్న వయసులోనే మద్యపానానికి అలవాటుపడి భ్రష్టులుగా మారిపోతున్నారు. మద్యం దొరక్కపోతే నాటుసారావైపు దృష్టి మరల్చి భయంకరమైన విషపదార్థాలతో నిండిన సారాతాగి మరణించడం,మానసిక రుగ్మతలను తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకోవడం సమాజవికాసమా? వినాశనమా? ఆల్కహాల్ వినియోగం నేటి ప్రపంచంలో విస్తృతంగా ఉంది. భారతదేశంలో మద్యాన్ని నిషేధించాలన్న డిమాండ్ స్వాతంత్ర్య పోరాట కాలంలోనే మొదలైంది. 1977లో అప్పటి ప్రధాని మొరార్జీదేశాయ్ నాయకత్వంలోని జనతాప్రభుత్వం మద్యనిషేధానికి ప్రయత్నం చేసింది. జాతీయ మద్యపాన నిషేధానికై విధివిధానాలు రూపొందించింది. ఆ సమయంలో జనతాపార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మద్యనిషేధం కొంతమేరకు అమలైంది. లక్షద్వీప్, గుజరాత్, బీహార్, నాగాలాండ్, మిజోరాం లాంటి రాష్ట్రాలుసంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు రాష్ట్రాలు పాక్షిక నిషేధ చట్టాలను తీసుకువచ్చాయి. కొన్ని సందర్భాల్లో చట్టాలను సడలించాయి.హర్యానా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు మద్యనిషేధ చట్టాన్ని తీసుకువచ్చి అమలుచేయలేక ఉపసంహరించుకున్నాయి. 1991సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు జిల్లాలో దూబగుంటకు చెందిన రోశమ్మ మద్యపాన నిషేధ ఉద్యమాన్ని ప్రారంభించింది. ఒకేఒక మహిళ పట్టుదలతో ఆ గ్రామంలో మొదలైన మద్యపాన నిషేధ ఉద్యమం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతటా ఉవ్వెత్తున లేచి 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధానికి దారితీసింది. అయితే కల్తీసారా విచ్చలవిడిగా తయారు కావడం, ఇతరరాష్ట్రాల నుండి మద్యం అక్రమంగా రాష్ట్రానికి రావడంతోపాటు పలు ఆకస్మిక రాజకీయ పరిణామాల నేపథ్యంలో మద్యనిషేధం చివరకు ఎత్తివేయబడింది. గాంధీ పుట్టినరాష్ట్రం కాబట్టి గుజరాత్‌లో మద్యనిషేధం తప్పనిసరిగా అమలు చేస్తున్నారు. ఇక బీహార్‌లో 2016 ఏప్రిల్ 5నుంచి నిషేధం అమలవుతోంది. నాగాలాండ్, మిజోరం, లక్షద్వీప్‌లో కూడా మద్యనిషేధం ఉన్నాఅమలుతీరు ఆశాజనకంగా లేదు.మద్యనిషేధం వల్లప్రభుత్వాల ఆదాయం తగ్గినా కుటుంబాల ఆదాయం పెరుగుతుంది. జీవనప్రమాణాల స్థాయి పెరుగుతుంది. ఎక్కడైతే మానవమేధస్సును మత్తుఆవహిస్తుందో అక్కడఅభివృద్ధికి ఆస్కారముండదు. భవిష్యత్తుకు చోటుండదు.పొరపాటో, గ్రహపాటో తెలియని సందిగ్ధంలో ఆవహించి అలవాటు వ్యసనంగా మారితే మానవ మస్తిష్కాన్ని వశపరుచుకుని మన ఆలోచనా విధానాన్ని తప్పుదారి వైపుమళ్లిస్తే సమాజం వినాశనంవైపు పయనిస్తుంది. మద్యం సమాజానికి పెనుశాపం. మద్యం మత్తును వదిలించుకుంటేనే సమాజం సుఖశాంతులతో వర్థిల్లగలదు. ●

# వచ్చేది కురుక్షేత్ర యుద్ధమే

చంద్రబాబునాయుడు ఐదేళ్ల పాలనలో రూ.3,411 కోట్లు మాత్రమే భీమా చెల్లించారని పేర్కొన్నారు. అయితే గతంలో రాష్ట్రమంతా కరువు జిల్లాలు ఉండేవని, నాడు పంట నష్ట పరిహారం కూడా అధికరంగా ఉండేదని, అరకొరగానే రైతులకు పరిహారం అందించేవారని విమర్శించారు. నేడు నాలుగేళ్ల పాలనలో దేవుడి దయతో వర్షాలు సంమృద్ధిగా కురిసి ఒక్క కరువు మండలం కూడా లేకపోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అయినప్పటికీ అధిక వర్షాల వల్ల, ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన పంట నష్టాలకు ఆర్‌బికెల ద్వారా నష్టాలను అంచనావేసి ఏ ఒక్క రైతు నష్టపోకుండా భీమాను అందిస్తున్నామన్నారు. నాలుగేళ్ల పాలనలో కోటిన్నర మంది రైతులకు రూ.30వేల985 కోట్లు రైతు భరోసా అందించామన్నారు. నేడు రైతులకు మేలు చేస్తుంటే ప్రతిపక్షాలు ముసలి కన్నీరు కారుస్తున్నాయని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా రైతులపై భారం పడకుండా ప్రభుత్వమే 100 శాతం భీమాను చెల్లిస్తూ రైతులకు ఒక్క రూపాయి కూడా భారం పడకుండా అండగా నిలుస్తోందన్నారు. తమది రైతు పక్షపాతి ప్రభుత్వం అని రైతుల కోసం విప్లవాత్మక పథకాలను అమలు చేస్తున్నామన్నారు. వైఎస్ఆర్ రైతు భరసా ద్వారా ప్రతియేటా రూ.13,500 సాయాన్ని రైతులకు పెట్టుబడి సాయంగా అందిస్తున్నామని, రైతు భరోసా రైతులకు సంజీవిని లాంటిదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి రైతులకు ఆధునిక వ్యవసాయంతోపాటు పనిముట్లను అందించడంతోపాటు రైతులకు పంటలకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తున్నామని, రానున్న రోజుల్లో దేశానికే కాకుండా ఇతర దేశాలు కూడా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగంపై మన గ్రామాలకు వచ్చే పరిస్థితిని కల్పిస్తామని పేర్కొన్నారు. అదే విధంగా ఈక్రాప్ విధానం ద్వారా నిజమైన రైతులకు మేలు జరిగేలా పారదర్శకంగా భీమా, ఇన్‌పుట్ సబ్సిడి అందేలా చూస్తామని పేర్కొన్నారు. ఏ సీజన్‌లో పంట నష్టపోయిన అదే సీజన్‌లో పంట నష్ట పరిహారం దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ సాయం నేరుగా రైతుల ఖాతాల్లోకి జమా చేస్తున్నామన్నారు. సున్నా వడ్డీ పథకం ద్వారా సకాలంలో రుణాలు చెల్లిస్తూ రైతులకు ప్రోత్సాహంగా సున్నా వడ్డీ పథకాన్ని అందిస్తున్నామన్నారు. గత టిడిపి పాలనలో సున్నా వడ్డీ పథకాన్ని గాలికి వదిలేసి రైతులను అధ్వాన్నంగా చంద్రబాబు ముంచేశారని విమర్శించారు. అదే విధంగా ధరల వ్యవస్థను తుడిచి పెట్టేందుకై రూ.3వేలకోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరలు అన్ని పంటలకు అందిస్తున్నామన్నారు. అదే విధంగా పగటి పూట 9 గంటల విద్యుత్‌ను రైతాంగానికి అందిస్తున్నామని, రూ.1700 కోట్లతో ఫీడర్ల వ్యవస్థను పెంచామని పేర్కొన్నారు. ఆక్వారైతులకు కూడా ఒక్క రూపాయికే యూనిట్ విద్యుత్‌ను అందించి అండగా నిలుస్తున్నామన్నారు. ఆర్‌బికెలలో వైఎస్ఆర్ యంత్ర సేవా పథకంలో వ్యవసాయ పనిముట్లను తక్కువ ధరకే అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న చుక్కల భూములను పరిష్కారం చూపి సంపూర్ణ భూ హక్కును రైతులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. పశుసంపదను పెంపొందించేందుకై 340 అంబులెన్స్‌లను పశువుల కోసం కేటాయించినట్లు గుర్తు చేశారు. వ్యవసాయ రంగంతోపాటు ప్రత్యామ్నాయంగా రైతులను ఆదుకునేందుకై ప్రైవేట్ డైరీలకు పోటీగా అమూల్ డెయిరీని తీసుకొచ్చామని, జగనన్న పాలవెల్లువతో రైతులకు పాల ధరలు కూడా అనూహ్యంగా పెరిగి పెద్ద ఎత్తున లబ్ది చేకూరుతోందని పేర్కొన్నారు. మిల్లెట్‌లను ప్రోత్సహించడంలో భాగంగా చిరుధాన్యాలను రేషన్ దుఖానాల ద్వారా అందిస్తూ చిన్న, సన్నకారు రైతాంగానికి తోడుగా నిలుస్తున్నామన్నారు. వందేళ్ల తర్వాత సమగ్ర భూ సర్వే చేపడుతూ భూ వివాదాలకు తావు లేకుండా రైతులకు మేలు చేస్తున్నామని పేర్కొన్నారు. సచివాలయాలలోనే సబ్ రిజిస్ట్రార్‌చేసే ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. ఆర్‌బికెలను పటిష్ఠపరిచి రానున్న రోజుల్లో భూసార పరీక్షలను చేపట్టి రైతులు అనవసరంగా ఫెర్టిలైజర్ మందుల వాడకాన్ని తగ్గించేందుకు ప్లాంట్ డాక్టర్ విధానంతోపాటు డ్రోన్ల వినియోగాన్ని వ్యవసాయంలో తీసుకొస్తామన్నారు. ప్రణాళిక బద్ధంగా ప్రాధాన్యత క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసే ప్రక్రియను చేపడుతున్నామన్నారు. అనంతపురం జిల్లాలో బిటిపి ప్రాజెక్టు గత టిడిపి పాలనలో కేవలం టెంకాయ కొట్టి వదిలేశారని, తాము అలా కాకుండా రూ.542 కోట్లు బిటిపి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కేటాయించబోతున్నామన్నారు. ఇందులో భూ సేకరణకు రూ.208 కోట్లను మంజూరు చేస్తున్నామన్నారు. బిటిపి ప్రాజెక్టు ద్వారా కళ్యాణదుర్గం, రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గ వారికి మేలు చేకూరుతోందన్నారు. రైతులను మోసం చేయకూడదు, వారిని ఆదుకోవాలన్నదే తమ విధానం అన్నారు. రైతుల విషయంలో నైతికత, నిబద్ధత ఉన్నది దివంగత నేత వైఎస్ఆర్‌కు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలకు మాత్రమే అని అన్నారు. రైతుపై నిబద్ధత లేని వ్యక్తి ఎవరైనా ఉన్నారా అంటే అది చంద్రబాబునాయుడు అన్నారు. రైతు రాజ్యం కావాలంటే వైసీపీ రావాలని, రైతు రాజ్యం, ఆర్‌బికెలు, మాట తప్పని పాలన, బటన్ నొక్కే పరిపాలన కావాలంటే తమకు అండగా ఉండాలని, మోసం చేసే పాలన దళారి వ్యవస్థ ఉండే పాలన, పెత్తందారి ప్రభుత్వ పాలన, వెన్నుపోటు ప్రభుత్వం, ఐరన్ లెగ్ పాలన, దోచుకునే ప్రభుత్వం రావాలంటే చంద్రబాబునాయుడు రావాలని ఏ ప్రభుత్వం మంచి చేసిందో మీరే ఆలోచించుకోవాలని వివరించారు. ప్రజలకు మేలు చేస్తుంటే తోడేళ్లు, గుంట నక్కలు ఏకమై కుట్రలు చేస్తున్నాయని, మీ బిడ్డ మంచి చేశాడని ఉంటే మీరంతా తమ ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలనను కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని పలు వరాలను కురిపించారు. ఈ సందర్భంగా రైతుల పంటల భీమాను బటన్ నొక్కి రైతు ఖాతాల్లోకి నగదును జమా చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున ప్రజలు తరలి రావడంతో సభా ప్రాంగణంతోపాటు కళ్యాణదుర్గం వీధులన్నీ జన సందోహంతో నిండిపోయాయి. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎంపిలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, ఎమ్మెల్సీలు తలసీల రఘురామ్, వై.శివరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ గౌతమి, మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వర్‌రెడ్డి, గురునాథ్‌రెడ్డిలతోపాటు పలు కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ జీవితం అందరికి మార్గదర్శనం :మంత్రి రోజా


నగరిలో శనివారం ర్యాలీ నిర్వహిస్తున్న మంత్రి రోజా, నాయకులు

**నగరి, జూలై 8 ప్రభాతవార్త:** మహానేత వైఎస్ఆర్ ఘనతను చరిత మరవదని పేదలకు సేవ చేయడానికి పుట్టి వారికి సేవ చేసే భాగంలోనే ప్రాణాలు కోల్పోయిన త్యాగమూర్తి అని మంత్రి రోజా కొనియాడారు. మహానేత 74వ జయంతిని పురస్కరించుకుని మండలంలోని బుగ్గ అగ్రహారం గ్రామంలో సంద్రంలా కదలివచ్చిన జనంతో కలసి భారీ ర్యాలీ నిర్వహించిన ఆమె బుగ్గ అగ్రహారం కూడలి వద్ద మహానేత నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒక నేత చనిపోతే రాష్ట్రమంతా కన్నీరు పెట్టిందంటే అది ఒక్క వైఎస్ఆర్‌కు మాత్రమేనన్నారు. ఆయన చేసిన మంచి పనులు అందరిచేత కన్నీరు పెట్టించిందన్నారు. వైఎస్ఆర్ భౌతికంగా దూరమైనా ప్రజల మనసుల్లో చిరంజీవిగా ఉన్నారన్నారు. ఆయన జీవితం మార్గదర్శకమన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవం తెచ్చి రైతుకు ఊపిరి పోసిన నాయకుడు కనుకే ఆయన జన్మదినం రైతు దినోత్సవం అయిందన్నారు. వైఎస్ఆర్ తను లేకున్నా తనయుడైన జగనన్న రూపంలో ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. 14 ఏళ్ళ పాలనలో ఏమీ చేయని చంద్రబాబు నేడు ఎన్నికల్లో మాయమాటలు చెప్పి ఎలాగైనా గెలిచి పోవాలంటూ పగటి కలలు కంటున్నారన్నారు. గతంలో 600 బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన ఆయన ఈ ఎన్నికల్లో 6 వేల హామీలు ఇచ్చేందుకైనా సిద్ధమన్నారు. ప్రజలకు బూటకపు మాటలు చెప్పి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఓడిస్తా, ఓడిస్తా అనడానికి ఆంధ్రప్రదేశ్ని గడ్డకాదు బిడ్డ ఇది జగనన్న అడ్డా అంటూ చంద్రబాబుకు దీటైన మాధానమిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మధుసూదన్‌రెడ్డి, మంత్రి సోదరులు రామ్‌ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నీలమేఘం, నగరి, నింద్ర, ఎంపీపీలు భార్గవి, ధీప, వైస్ ఎంపీపీలు ఢిల్లీ, కన్నియప్ప, పీఏసీఎస్‌చైర్మన్ తిరుమలరెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాలన్, బుగ్గ అగ్రహారం సర్పంచ్ రవికుమార్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు అయ్యప్పన్, మున్సిపల్, మండలసచివాలయ కన్వీనర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నగరి, నింద్ర, విజయపురం మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానం కొనసాగించకుంటే పోరాటం

## కలెక్టరేట్ ఎదుట సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిఘటన



కలెక్టరేట్ ఎదుట ప్రతిఘటన నిర్వహిస్తున్న సిపిఎస్ ఉద్యోగులు.

**చిత్తూరు, జులై 8 ప్రభాతవార్త:** పాత పెన్షన్ విధానంను పునరుద్ధరించకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, పెన్షన్‌దారులు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఎపి రాష్ట్ర సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు స్పష్టం చేశారు. కలెక్టరేట్ ఎదుట శనివారం ఎపి రాష్ట్ర సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ప్రతిఘటన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి చిత్తూరు ఉమ్మడి జిల్లా పరిధిలోని సిపిఎస్ ఉద్యోగులు భారీగా హాజరయ్యారు. ఈ ధర్నాను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న సిపిఎస్‌ను రద్దు చేయడంతో పాటు ప్రతిపాదించి అమలుకు సిద్ధమైన జిపిఎస్ విధనంను రద్దు చేసి పాత పెన్షన్ విధానం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ విషయంపై చిత్తశుద్ధితో వ్యవహరించకుంటే పోరాటంను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎపి రాష్ట్ర సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీర్ల కిరణ్, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పచర్ల సుధాకర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, తిరుపతి జిల్లా సిపిఎస్ నాయకులు సునీల్‌కుమార్, శ్రీహరి, వంకిపురం పవన్, మణికంఠ, ధరణికుమార్, జల్లా శివప్రసాద్, ఈశ్వర్‌నాయక్, నాగరాజు, బార్గవ్ ప్రసాద్, భరత్, సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# శ్రీశైలం నుండి దుర్గమ్మకు పవిత్ర సారె



అమ్మవారికి ఆషాడమాసం సారె సమర్పిస్తున్న శ్రీశైలం దేవస్థానం సిబ్బంది, పవిత్ర సారె సమర్పిస్తున్న ఇంద్రకీలాద్రి ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగస్తులు

**ఇంద్రకీలాద్రి, జులై 8, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు, ఆషాడ మాసం పవిత్ర సారె సమర్పించుటకు శనివారం శ్రీశైలం శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి వారి దేవస్థానం నుండి ఆలయ చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి దంపతులు, ఆలయ ఈవో ఎస్ లవన్న దంపతులు మరియు ట్రస్టు బోర్డు సభ్యులు అమ్మవారికి సారె సమర్పణకు రాగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో వారిని స్వాగతించి, ఆషాడం సారె సమర్పించి అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం వేదపండితుల ఆశీర్వచనాలు, ప్రసాదము, అమ్మవారి చిత్రపటము అందచేశారు. వీరితో ఆలయ ఉప ఈవో పి.గురుప్రసాద్, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ట్రస్టుబోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, సహాయ ఈవో పి.చంద్రశేఖర్, శ్రీశైలం దేవస్థాన అర్చకులు, అధికారులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు. వీరికి సారె సమర్పణ, అమ్మవారి పూజలు అనంతరం వారికి వేద పండితుల ఆశీర్వచనం, అమ్మవారి ప్రసాదము అందచేశారు.

**ఇంద్రకీలాద్రి ఇంజనీరింగ్ విభాగం పవిత్ర సారె :**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు శనివారం ఇంద్రకీలాద్రిపై ఉద్యోగ సేవలందిస్తున్న ఇంజనీరింగ్ సిబ్బంది ఆషాడ మాసం పవిత్ర సారె సమర్పించుటకు ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబను ఆహ్వానించగా, ఆలయ ఈవో మరియు ఇంజనీరింగ్ విభాగం వారు జమ్మిదొడ్డిలోని దేవతా మూర్తుల వద్ద ఆలయ వైదిక సిబ్బందిచే పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి సారె సమర్పణ కార్యక్రమంలో ఊరేగింపుగా కనకదుర్గానగర్ మీదుగా ఆలయమునకు చేరుకోగా అమ్మవారి పూజలు, సారె సమర్పణ అనంతరం వేద పండితుల వేదాశీర్వచనం అందచేయగా, ఆలయ ఈవో ఇంజనీరింగ్ విభాగము అందరికి శేషవస్త్రము, ప్రసాదము అందచేశారు.

కార్యక్రమంలో ఆలయ ఉప ఈవో పి.గురుప్రసాద్, ఇంజనీరింగ్ విభాగంలో ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, డిఈ'లు, ఏఈ'లు ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రాద శర్మ, వైదిక సిబ్బంది, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సారె సమర్పణలో విజయవాడ పటమట శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం బృందం 120 మంది, కాట్రాయనపాడు నుండి కృష్ణభారతి బృందం 70 మంది, విజయవాడ కె.అనురాధ బృందం 70మంది, డి.రంగవల్లి బృందం 80మంది, పి.సూర్యకుమారి బృందం 70మంది, లక్ష్మి బృందం 50మంది, కృష్ణలంక డి.కృష్ణవేణి బృందం 50మంది, శ్రీనివాసరావు బృందం 50మంది, కెవి లక్ష్మి బృందం 50 మంది మరియు ఇతర బృందములు 1700 మంది భక్తులు అమ్మవారికి సారె సమర్పించుకున్నారు.

**నేటి నుండి దుర్గా ఘాట్ నుండి 2 ఉచిత బస్సులు**

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రికి ఆదివారం ఉదయం గం.9.45లకు భక్తుల సౌకర్యార్థం రెండు (2) ఉచిత బస్సులు ప్రారంభిస్తున్నామని ప్రకటనలో తెలపడమైనది.

# చల్లా కుటుంబంలో మళ్లీ విభేదాలు

## అవుకు పట్టణంలో ఉద్రిక్తత

## పోలీసుల చొరవతో సద్దుమణిగిన గొడవలు


వైఎస్సార్సీ కార్యాలయం ఎదుట ఘర్షణ పడుతున్న చల్లా శ్రీలక్ష్మి, ఎంపిపి చల్లా రాశేఖర్‌రెడ్డి వర్గీయులు

**అవుకు,జూలై8,ప్రభాతవార్త:** దివంగత మాజీ ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి కుటుంబంలో మళ్లీ విబేధాలు నెలకొన్నాయి. శనివారం చల్లా పార్టీ కార్యాలయం నందు అవుకు జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి మరియు అవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డిల వర్గాలు ఒకరి పై మరొకరు దాడులు చేసుకున్నారు.రెండు వర్గాల అనుచరులు పరస్పరం వ్యతిరేకంగా గొడవలకు దిగారు.దీంతో అవుకు పట్టణంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టి శాంతిభద్రతలకు భంగం కలగకుండా పరిస్థితిని పోలీసులు అదుపు చేశారు.చల్లా చిన్న కుమారుడు చల్లా భగీరథరెడ్డి అనారోగ్యంతో మరణించిన సంగతి తెలిసిందే.అప్పటి నుంచి చల్లా కుటుంబంలో విబేధాలు మొదలయ్యాయి.చల్లా వర్గం రెండు వర్గాలుగా విడిపోయి చల్లా శ్రీలక్ష్మికి మరియు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తూ వచ్చారు.దీంతో రెండు వర్గాలుగా విడిపోయి చల్లా కుటుంబం వేరు వేరుగా వైసీపీ పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేసుకున్నారు.అయితే వీరి మధ్య గొడవ మరింత పెరిగి పరస్పరం కొట్టుకునే విధంగా ఏర్పడింది.చల్లా కుటుంబంలో చాలా రోజుల తరువాత మళ్లీ గొడవలు రావడంతో అవుకు మండలంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.ఈ గొడవలకు కారణం గత రెండు రోజుల క్రితం ఉప్పలపాడు గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో చల్లా కుటుంబాన్ని కించపరిచే విధంగా మాట్లాడినట్లు అవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి తెలియజేశారు.దీంతో చల్లా శ్రీలక్ష్మి వర్గీయులు కుటుంబాన్ని కించపరిచే విధంగా మాట్లాడలేదని ప్రజల తరుపున ప్రజా సమస్యలను ప్రశ్నించామని వారు తెలియజేశారు.దీంతో శనివారం చల్లా పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ జయంతి సందర్భంగా ఇరువర్గాలు జయంతి వేడుకలలో పాల్గొంటుండగా ఇరువర్గాల మధ్య గొడవలు ఏర్పడి కుటుంబంలో విబేధాలు తలెత్తాయి.ఉమ్మడి కర్నూలు జిల్లాలో చల్లా కుటుంబం ఎంతో ప్రఖ్యాతి గాంచింది.కాని ఇప్పుడు చల్లా కుటుంబంలో విబేధాలు తలెత్తడంతో జిల్లా మొత్తం చర్చనీయాంశమైంది.గత కొద్ది కాలం నుండి ఇరువర్గాల మధ్య ఆధిపత్యపోరు కొనసాగుతుంది. అయితే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో చల్లా కుటుంబానికి కాకుండా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరొకరికి సీటు కేటాయించారు. ఈ క్రమంలోనే చల్లా శ్రీలక్ష్మి ఇంటి ఎదురుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.అలాగే చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి కూడా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.దీంతో ఇరువర్గాలు నిత్యం గొడవలకు దిగుతూ ఉన్నాయి.

# గంజాయి రవాణా గ్యాంగ్ అరెస్ట్

## రెండు కిలోల గంజాయి స్వాధీనం

**జగ్గయ్యపేట, జూలై 8, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో గంజాయి బారినపడి దానికి బానిసలవుతున్న వారి గురించిన సమాచారం విస్తరిస్తున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక దృష్టిసారించారు. శనివారం ఒక చోట గంజాయి కలిగివున్న యువకులు ఉన్నారని, గంజాయిని రవాణా చేస్తున్నారని జగ్గయ్యపేట సిఐ ఎం జానకీరామ్‌కు రహస్య సమాచారం రావటంతో ఎస్ఐ బివి రామారావుతో పాటు సిబ్బంది మెరుపు దాడిచేసి ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకుని వారి నుండి రెండు కిలోల గంజాయి ఎండు ఆకుల పొట్లాలను స్వాధీన పర్చుకున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా సిటి పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాలతో రూరల్ డిసిపి వి అజిత, నందిగామ ఏసిపి కె జనార్ధన్ నాయుడు పర్యవేక్షణలో జగ్గయ్యపేట సిఐ ఎం జానకీరామ్, పట్టణ ఎస్ఐ బివి రామారావు సిబ్బంది మధ్యవర్తులతో కలిసి స్థానిక క్రిష్టియన్‌పేట సమాధుల వద్ద గంజాయి పొట్లాలు కలిగివుండి, గంజాయి సేవిస్తున్న ఐదుగురు యువకులను అరెస్ట్‌చేశారు. డిప్యూటీ తహసీల్దార్‌ను నేరస్థలానికి పిలిపించి వారి సమక్షంలో విచారణ జరిపారు. అన్నవరం గ్రామానికి చెందిన దోరేపల్లి గోపి, కందుకూరి వెంకటేష్, కోదాడ మండలం దోరకుంటకు చెందిన బండ్ల సాయికుమార్, జగ్గయ్యపేట నకాశిబజార్‌కు చెందిన షేక్ సాయితుల్లా, జగ్గయ్యపేట చెరుకూరి వారి వీధిలో నివసిస్తున్న వేముల హర్షవర్ధన్‌సాయిలను అరెస్ట్‌చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఏసిపి జనార్ధన్ నాయుడు వివరించారు. అసాంఘిక కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని తమ పోలీసులకు తెలియజేస్తే వారి పేర్లు బయటకు రానివ్వకుండా నేరాలు నియంత్రించటం మరింత సులువు అవుతుందని, అందుకు పౌరులు సహకరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. జగ్గయ్యపేట ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు శాఖాపరంగా తీసుకోవాల్సిన చర్యలపై కసరత్తుచేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.


పట్టుబడిన గంజాయి వివరాలు వెల్లడిస్తున్న నందిగామ ఏసిపి కె జనార్ధనాయుడు, జగ్గయ్యపేట సిఐ ఎం జానకిరామ్, ఎస్ఐ బివి రామారావు

# జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

## రెండు బైకులు ఢీ, వ్యక్తి సజీవ దహనం, మరో వ్యక్తికి తీవ్ర గాయాలు



**శంఖవరం, జూలై 8,ప్రభాతవార్త :** జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి సజీవ దహనం కాగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. దీనికి సంబంధించి స్థానికులు తొండంగి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. తొండంగి మండలం పరిధిలోని తమ్మయ్యపేట జాతీయ రహదారిపై గల పెట్రోల్ బంకులో, టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై గల టిన్నెల్లోకి ఆయిల్ కొట్టించుకుని రోడ్డు దాటుతుండగా అన్నవరం వైపు పల్సర్ బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తి టీవీఎస్ ఎక్సెల్ బండిని బలంగా ఢీకొని, కొంతమేరకు ఈడ్చుకు వెళ్లడంతో ఎక్సెల్ వాహనంపై ఉన్న ఉన్న ఆయిల్ ఫైర్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఎక్సెల్ వాహనంపై ఉన్న వ్యక్తి మంటల్లో సజీవ దహన మయ్యాడు. పల్సర్ బైక్‌పై ఉన్న వ్యక్తి కూడా మంటల్లో ఇరుక్కుని ఉండగా పెట్రోల్ బంకుల్లో నైట్రోజన్ సిలిండర్లు తెచ్చి అతనిపై స్ప్రే చేసి తుని ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. సజీవ దహనమైన వ్యక్తి తొండంగి మండలం ఏ.కొత్తపల్లి గ్రామానికి చెందిన వెలుగుల చక్కర్రావు (61) కాగా పల్సర్ బైక్ పై ఉన్న వ్యక్తి గొల్ల ప్రోలు మండలం కె ఓ మల్లవరం గ్రామానికి చెందిన పైనుముల గంగిరెడ్డిగా పేర్కొన్నారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే తొండంగి ఎస్సై రవికుమార్ సంఘటనా ప్రాంతానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# వ్యాగన్ వర్క్‌షాప్‌కు శంకుస్థాపన తెలంగాణ ప్రజలను మోసగించడమే

## ప్రధాని ప్రసంగంలో విభజన హామీల ప్రస్తావనే లేదు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** విభజన చట్టం హామీల మేరకు కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి ఉండగా.. తొమ్మిదేళ్ల తరువాత శనివారం వరంగల్‌లో వ్యాగన్ వర్క్‌షాప్‌కు శంఖుస్థాపన చేయడం తెలంగాణ ప్రజలను మోసగించడమేనని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమరిర్శంచారు. ప్రధాని మోడీ పర్యటన రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసమే తప్ప తెలంగాణకు ఉపయోగం లేదన్నారు. మోడీ పర్యటన సందర్భంగా విభజన చట్టం హామీల గురించి ప్రస్థావిస్తారని రాష్ట్ర ప్రజుల ఆశించారని.. కానీ వరంగల్‌లో ఏర్పాటు చేయాల్సిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌కు తరలించి తెలంగాణకు తీరని అన్యాయం చేసిన ఘనుడు ప్రధాని మోడీ అని తమ్మినేని మండిపడ్డారు.

# ఉప్పు రైతుల్ని కోలుకోలేని దెబ్బతీసిన జగన్‌రెడ్డి

## రానున్న టిడిపి పాలనలో ఉప్పు రైతులకు పెద్దపీట వేస్తాం

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

**నెల్లూరు (కావలి,) జులై 8 ప్రభాతవార్త:** సైకో జగన్‌రెడ్డి పాలనలో ఉప్పు రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలిందని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉప్పు రైతుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. కావలి నియోజకవర్గం అల్లూరు మండలంలోని ఇస్కపల్లిలో శనివారం నారా లోకేష్ బస చేసిన క్యాంప్ వద్ద ఉప్పు సాగు రైతులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉప్పు సాగు రైతులు ఈ పాలనలో పడుతున్న కష్టాల్ని నారా లోకేష్‌కు మొరపెట్టుకున్నారు. స్పందించిన నారా లోకేష్ తనదైన శైలిలో ఉప్పు సాగు రైతులకు భరోసానిస్తూ మాట్లాడారు. 150వ రోజు ఉప్పు సాగు రైతులతో సమావేశం జరగడం తనకెంతో సంతోషంగా వుందన్నారు. ఉప్పు లేనిదే కూర రుచి వుండదన్నారు. ఉప్పు సత్యాగ్రహ సమయంలో గాంధీజీ ఈ ప్రాంతానికి రావడం జరిగిందన్నారు. గాంధీజీ అడుగుపెట్టిన ఈ ప్రాంతం ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా వున్న పాలనలో తక్కువ ధరకే ఉప్పు సాగు రైతులకు విద్యుత్ అందజేశామన్నారు. తాను పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా వున్నప్పుడు ఉప్పు సాగుచేసే పొలాలకు రోడ్లు వేశామన్నారు. ఈ జగన్ పాలనలో ఉప్పు సాగు



రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి ఈ రైతుల్ని కోలుకోలేని దెబ్బతీశారన్నారు. రానున్న ఎన్నికలలో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో ఇచ్చిన ధరకే విద్యుత్‌ను అందిస్తామన్నారు. జగన్ పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గిస్తామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉప్పు రైతులు పొలాల వద్దే ఉప్పును నిల్వ చేసుకునే విధంగా షెడ్లను నిర్మిస్తామన్నారు. వరదలు, వర్షాలు వచ్చి ఉప్పు రైతులు నష్టపోయినప్పుడు ఇన్స్యూరెన్స్ కల్పించే అంశంపై నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రానున్న తమ పాలనలో వెంటనే రోడ్లు వేసి మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఇతర రైతులకు ఇచ్చినట్లే సబ్సిడీలు ఇస్తామన్నారు. ట్రాక్టర్లు, ఇతర పనిముట్లు అందజేస్తామన్నారు. ఉప్పు సాగు రైతులకు పట్టాలు ఇచ్చే అంశంపై పార్టీలో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన భూమి కూడా వుందని చెబుతున్నారని పూర్తి వివరాలు తీసుకొని తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. లోకేష్ హామీలతో ఉప్పు సాగు రైతుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. ఈ సమావేశంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు,యువపారిశ్రామికవేత్త, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, అల్లూరు మండల టిడిపి నాయకుడు బీద గిరిధర్, ఉప్పు సాగు రైతులు పాల్గొన్నారు. ఉప్పు సాగు రైతులు నారా లోకేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

## హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం

మాధవధార, జూలై 8, ప్రభాతవార్త

హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు మాట్లాడుతూ పోర్టు పింఛన్‌దారులకు మూడు శాతం డిఏ పెరిగినట్లు తెలిపారు. అదేవిధంగా కోర్టు ఆదేశాల ప్రకారం పింఛన్‌దారులకు రావలసిన డ్రాప్ ఇన్ పెన్షన్‌పై మినిస్ట్రీ ఆఫ్ షిప్పింగ్ ఉత్తర్వులు అందిన వెంటనే ఏరియల్ చెల్లించాలని కోరారు. అదేవిధంగా పోర్టు పింఛన్‌దారులకి మెరుగైన వైద్య సదుపాయాలు అందించడంతోపాటు వైద్య పరీక్షలు అందించాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్‌తో చర్చలు జరిపామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి.ప్రకాష్‌రావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి



యలమంచిలి, జూలై 8, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా యలమంచిలి పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం పేదలకు చీరలు ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే యూవి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ పేదలకు కోసం ప్రత్యేక చట్టాలను తెచ్చి 108 ద్వారా సత్వర వైద్య సహాయాన్ని అందించే బృహత్తర పథకాన్ని ప్రవేశపెట్టిన మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు, దేశంలోనే తొలిసారి ఆరోగ్యశ్రీ, రియంబర్స్‌మెంట్, 108, 104 ఉచిత కరెంటు జలయజ్ఞం పొదుపు సంఘాలకు పావలా వడ్డీ లాంటి పథకాలు ద్వారా ఆయన ప్రజల మనసు గెలుచుకున్నారన్నారు. రాష్ట్రం విడిపోయిన ప్రభుత్వాలు మారిన ఈ పథకాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త కౌన్సిలర్లు, ఎలమంచిలి వైసిపి పట్టణ అధ్యక్షుడు దొర మండల అధ్యక్షుడు త్రినాథ్, కస్పా రవికుమార్, మున్సిపల్ కో–ఆప్షన్ నెంబర్ దూది నరసింహమూర్తి బాలిక ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

యలమంచిలి, జూలై 8, ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సేనాపతి సంధ్యారాణి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవల్ని గుర్తు చేశారు. పేదలకు గొప్ప నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని తెలుగు ప్రజలు మర్చిపోలేక పోతున్నారని అన్నారు. సేనాపతి రాము, సచివాలయం మండల ఇన్‌చార్జ్ వీసం వాసు ప్రతాప్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కర్నూల్ రవి నానేపల్లి వెంకి నాయుడు దిమిలి రమణబాబు జడ్పీ స్కూల్ చైర్మన్ దేవరపు రమణ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో ఘనంగా వైఎస్సార్ జయంతి... పాల్గొన్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



చింతపల్లి, జూన్ 8, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కేక్ కట్ చేసి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలందరూ హృదయాలలో జరిగిన ముద్ర వేశారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా లోతు గడ్డ పంచాయితీ పరిధిలోని వివిధ పార్టీల నాయకులు వైఎస్ఆర్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పారిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోతురాజు బాలయ్య ఎంపీపీ అనూష దేవి సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత మండల పార్టీ అధ్యక్షులు మోరి రవి జగనన్న సురక్ష కన్వీనర్ గణబాబు, కో–ఆప్షన్ మెంబర్ నాజర్ వల్లి, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహంలో వైఎస్సార్ జయంతిని నిర్వహించిన మాజీ ఏఎంసి చైర్ పర్సన్ హలియారాణి



చింతపల్లి, జూన్ 8, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉన్న వెనుకబడిన బాలికల వసతి గృహంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరిం చుకొని చింతపల్లి మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ అధ్యక్షురాలు, అరకు పార్లమెంటరీ నియోజక వర్గం ప్రధాన కార్యదర్శి జల్లు సుధాకర్ కేక్ కట్ చేసి పిల్లలకు చాక్లెట్లు బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## వ్యవసాయ అగ్రికల్చర్ ల్యాబ్ ఆక్వా వెటర్నరీ ల్యాబ్ ప్రారంభం



యలమంచిలి, జూలై 8, ప్రభాతవార్త

యలమంచిలి మండలం శేషకొండ కాలనీలో రూ.82 లక్షలతో నిర్మించిన వ్యవసాయ అగ్రికల్చర్ ల్యాబ్ ఆక్వా వెటర్నరీ ల్యాబ్‌ను యలమంచిలి శాసనసభ్యులు యువి రమణ మూర్తి రాజు శనివారం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు పురుగుల మందులు ఎరువులు ల్యాబ్లో టెస్ట్ చేసి తదుపరి రైతులకు సరఫరా చేయడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం ఎలమంచిలి మండలంలో ఏటుకప్పాక గ్రామానికి 515 మంది రైతులకు రూ.38.97 లక్షలు రైతు ఖాతాల్లో దిగుబడి ఆధారిత ఇన్సూరెన్స్ నగదు జమ చెక్కును రైతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ ఎంపీపీ గోవింద్ వైస్ ఎంపీపీ శేషు, జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి యలమంచిలి మండల కౌన్సిలర్లు సర్పంచులు ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షులు కూక్రపల్లి లక్కవరం ఎంపీటీసీలు నాలుగు మండలాల రైతులు అధికారులు వ్యవసాయ సహాయ సంచాలకులు రవి ప్రకాష్ మండల వ్యవసాయ అధికారులు ఎలమంచిలి అచ్యుతాపురం మోహన్‌రావు శంకర్ గోవింద్ ఏఈఓ దేవుడు నూకరాజు వ్యవసాయ ఉద్యానవన సహాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ జయంతి సందర్భంగా పూలమాలలేసిన సర్పంచ్ తుర్రం రమాదేవీ



దేవిపట్నం, జూలై 8, ప్రభాతవార్త

మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పూలమాలలతో నివాళులర్పించామని సర్పంచ్ తుర్రం రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమం అల్లూరి సీతారామరాజు జిల్లా, రంప చోడవరం నియోజక వర్గం, దేవీపట్నం మండలం, దేవారం గ్రామ పంచాయితీ, పోతవరం గ్రామం శ్రీ కోదండ రామాల యం ఉన్న డా.వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జరిగింది. ఈ కార్యక్రమాని ఉద్దేశించి దేవారం గ్రామపంచాయితీ సర్పంచ్ తుర్రం రమాదేవి మాట్లాడుతూ స్వర్గీయ మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రయాణం జగతి మరువని ప్రయాణం అన్నారు. ఈ సందర్భంగా ఇందుకూరుపేట సొసైటీ మాజీ చైర్మన్ తుర్రం రామకృష్ణ దొర మాట్లాడుతూ రైతు సంక్షేమమే దేశ సంక్షేమం అని రైతు విప్లవం తీసుకొచ్చిన మహానేత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లం కామన్న దొర, కొమరం వెంకటేశ్వర్లు దొర, చవలం వెంకన్న దొర, మడకం కృష్ణ దొర, తుర్రం రమేష్ దొర, తుర్రం సాంబశివ రావు దొర, ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, సతీష్, తుర్రం రామ కృష్ణ దొర, పాతాళ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన 10వ వైఎస్సార్ కప్-2023 బాక్సింగ్ పోటీలు



పీఎం పాలెం, జూలై 8, ప్రభాతవార్త

జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ పర్యవేక్షణలో మారుతి బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో 10వ వైఎస్ఆర్ కప్–2023 జిల్లా స్థాయి సీనియర్స్ మేన్ అండ్ వుమెన్ బాక్సింగ్ పోటీలు శుక్రవారం చంద్రం పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ మధురవాడలో ఘనంగా ప్రారంభమయ్యాయి. దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి పేరిట ఆయన జయంతి సందర్భంగా బాక్సింగ్ పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని నిర్వాహకులు వంకాయలు మారుతి ప్రసాద్ అన్నారు. నేటి నుండి నుండి 9వ తేదీ వరకు మూడు రోజులపాటు పోటీలు నిర్వహిస్తున్నారు. జిల్లా నలుమూలల నుండి సుమారు 40 క్లబ్బులకు చెందిన 200మంది బాక్సర్లు ఈపోటీల్లో తలపడుతున్నారు. మొదటిరోజు 40 బౌట్లు జరగగా 80మంది బాక్సర్లు తలబడ్డారు. ముఖ్య అతిథులుగా ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి, ఏపీ ఎలక్ట్రానిక్ అండ్ ఐటి ఏజెన్సీస్ జనరల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఎన్.ఐ.ఎఫ్.ఎస్ సిఇఓ, విశాఖ డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ అధ్యక్షులు సునీల్ మహంతి, నగరాల కార్పొరేషన్ చైర్ పర్సన్ పిల్లా సుజాత సత్యనారాయణ, 7వ వైకాపా అధ్యక్షులు పోతిన శ్రీనివాస్, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు దల్లి రామకృష్ణారెడ్డి, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు, టైక్వాండో రాష్ట్ర ఉపాధ్యక్షులు బసనబోయిన ఆనందరావు, ప్రముఖ కళాకారులు కురిటి సత్యంనాయుడు, ఉప్పాడ అప్పారావు,తిరుపతి నాయుడు పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల వలన శారీరక దృఢత్వంతో పాటు మానసిక పరివర్తన వస్తుందని, రాష్ట్రస్థాయి జాతీయస్థాయి గుర్తింపుతో పాటు మంచి భవిష్యత్తు చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచే ఆటల పట్ల ఆసక్తిని పెంపొందించుకొని, నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలన్నారు. విశాఖ డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ అధ్యక్షులు సునీల్ మహంతి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఆటల పట్ల ఆసక్తిని పెంపొందించుకొని, నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు, మానసిక ఉల్లాసం వృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు దండు నాగేశ్వరరావు, కే నూకరాజు, ఐ.సాయిప్రసాద్, వైకాపా నాయకులు అల్లాడ వెంకట్రావు, బంగారు ప్రకాష్, పసుపులేటి గోపి, బంక అప్పారావు, మగ్గురి వెంకట్రావు, టిడిపి నాయకులు వాండ్రాసి సత్యనారాయణ (జపాన్) జే.వై.అకాడమీ నిర్వాహకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.5.10 కోట్లతో రహదారుల నిర్మాణ పనులకు పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శంఖుస్థాపన

### చింతగున్నాల నుండి గుంజిగెడ్డ వరకు 9 కిలోమీటర్ల వరకూ రూ.2.70 కోట్లతో నిర్మాణం

### -బంగారు మెట్ట నుంచి వంతల వరకు 8 కిలోమీటర్ల మేర రూ.2.40కోట్లతో పనులు ప్రారంభం



పాడేరు, జూలై 8, ప్రభాతవార్త

జి.మాడుగుల మండలం వంతల పంచాయితీలో రూ.5.40 కోట్లతో చేపట్టనున్న రహదారుల నిర్మాణాలకు పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శనివారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. వంతల పంచాయితీ పరిధిలోని చింత గున్నాల నుండి గుంజుగెడ్డ వరకు రూ.270కోట్లతో 9 కిలో మీటర్ల మేర రహదారి నిర్మించనున్నారు. అదే పంచాయితీ పరిధిలో బంగారు మెట్ట నుండి వంతల వరకు 8 కిలోమీటర్ల మేర రూ.2.40 లక్షలతో మరో రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పనులకు భాగ్యలక్ష్మి శంకుస్థాపన చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. పాడేరు మండలంలోని వంట్లమామిడి పంచాయితీకి ఆనుకొని ఉన్న సుమారు 10 గ్రామాల వారికి ఈ రహదారుల నిర్మాణం పూర్తయితే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మొట్టమొదటిసారిగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఈ రహదారుల నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ రహదారి నిర్మాణం కోసం వంట్లమామిడి, వంతల సర్పంచ్‌లు ఆయా గ్రామాల ప్రజలతో అనేకసార్లు తనను కలిసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ప్రమాదాల జరుగుతున్నా ప్రత్యామ్నాయ మార్గాలు లేక అదే రహదారిపై ప్రయాణం చేస్తున్న విషయాన్ని అనేకమంది తమ దృష్టికి తీసుకు వచ్చారని భాగ్యలక్ష్మి చెప్పారు. మిషన్ కనెక్ట్ పాడేరులో భాగంగా పాడేరు పరిధిలో ఉన్న ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. స్వతంత్రం వచ్చి ఇన్నేళ్లు అయినా రహదారి లేని గ్రామాలు ఉండడం బాధాకరమని ప్రతి గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రహదారి సౌకర్యం లేక డోలీ మోతల్లో తీసుకెళ్లాల్సినటువంటి పరిస్థితులను కూడా ఆమె వివరించారు. రైతుల పండించినటువంటి వ్యవసాయ ఉత్పత్తులు కూడా సరైన ధరకు అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడిందని ఈ అన్ని సమస్యల పరి ష్కారానికి రహదారి ఒక్కటే మార్గమని ప్రభుత్వం ఆలోచించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ న్ రెడ్డి వంతల పంచాయితీ ఒక్కదానికే రూ.5.10 కోట్లు రహదారుల కోసం మంజూరు చేశారని తెలి పారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే సుమారు 10 గ్రామాల ప్రజలకు రహదారి సౌకర్యం ఏర్పడు తుందని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మారుమూల ప్రాంతానికి కూడా సంక్షేమం గాని, అభివృద్ధి గాని అందు తుందని అంటే అది కేవలం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వల్లేనని భాగ్యలక్ష్మి పునరుద్ఘాటించారు. అది వాస్త వం కాకపోతే ఇంత మారుమూల పంచాయితీ గ్రామాలలో వాలంటీర్ వ్యవస్థ లేకపోతే ఇంతమంది ప్రభుత్వ పథకాల పొంది ఉండేవారని ఆమె ప్రశ్నించారు. ఈరోజు మీ గడప వద్దకే వాలంటీర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ వచ్చి ప్రభుత్వ సేవలను అందించగలుగుతున్నారంటే అది కేవలం ప్రభుత్వం తీసుకున్నటువంటి వినూత్న నిర్ణయాలే కారణమన్నారు. మళ్లీ ప్రతి ఒక్కరూ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి ఈ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకునేలా కృషి చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై తెలుగుదేశం గాని, జనసేన గాని ఇతర పార్టీల వారు ఎవరైనా సరే మీ తరఫున పోరాటం చేసిన వాళ్ళు ఎవరైనా ఉన్నారా? అని ఆమె ప్రశ్నించారు. అందుకే రాజకీయ ప్రయోజనాల కోసం వచ్చే విపక్షాలను నిలదీయాలని అన్నారు. ప్రజలను ఓటు అడిగే హక్కు కేవలం వైఎస్ఆర్సిపికి వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులకు మాత్రమే ఉందన్నారు. ప్రజలతోనే నిత్యం ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసమే అనేక కార్యక్రమాలు తీసుకొస్తూ ఒకపక్క సంక్షేమ మరోపక్క అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, జి.మాడుగుల జడ్పిటిసి డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, జి.మాడుగుల మండల కన్వీనర్ లంకెల కళ్యాణ్, జి.మాడుగుల మండల ప్రెసిడెంట్ నుర్మని మత్స్యకొండం నాయుడు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మరిబంది రామకృష్ణ, లువ్వాసింగి ఎంపిటిసి గబ్బాడి సన్యాసిదొర, గేమిలి సర్పంచ్ సీదరి కొండబాబు, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, సలుగు సర్పంచ్ రాంబాబు, సలగు ఎంపిటిసి మీనా, ఏఎంసీ మాజీ చైర్మన్ రాంబాబు, గెమ్మిలి కన్వీనర్ బోనంగి బాలయ్య పడాల్, దేముడు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సింహాచలం పాల్గొన్నారు.

## అవగాహన, ఆసక్తితో వ్యవసాయాభివృద్ధి

### రూ.2.51కోట్ల బీమా పరిహారం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




పాడేరు, జూలై8,ప్రభాతవార్త

కరువు ప్రాంతాలలో వర్షా భావ పరిస్థితులలో పంట నష్ట పోవడం జరుగుతుందని, అలాంటప్పుడు డా.వై.ఎస్. ఆర్ ఉచిత పంట భీమా ద్వారా రైతు పంటకు బీమా కల్పించి, పంటకు నష్ట పరిహారం చెల్లించడం జరుగుతున్నదని, ఇది ముఖ్యమంత్రికి రైతులపై ఉన్న అభిమానానికి నిదర్శనమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కాఫీ హౌస్‌లో జరిగిన రైతు దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కలక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం మరింత అభివృద్ధి చెందాలని, అది రైతుల అవగాహన, ఆసక్తి వల్లనే సాధ్యమని అభిప్రాయం వ్యక్త పరిచారు. జిల్లాలో కాఫీ, మిరియాలు, పసుపు, రాజ్మా ప్రధాన పంటలని, మిగిలిన పంటలపై రైతులు ఆసక్తి పెంపొందించుకొని అవగాహనతో పంటలు పండించాలని సూచించారు. మార్కెటింగ్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. మధ్య దళారీలు లేకుండా రైతు ఉత్పత్తి సంఘాలు ఏర్పాటు చేసుకోవటం ద్వారా మంచి ధరకు పంటలను అమ్ముకోవచ్చాన్నారు. జిల్లాలో సుమారు మూడు లక్షల ఎకరాలలో పంటలు పండిస్తుండగా, రూ.1.46 లక్షల ఎకరాలకు రైతు భారోశా అందిస్తున్నామన్నారు. గత ఏడాది రూ.2.75 లక్షల ఎకరాలకు ఈ–క్రాప్ చేయటం జరిగిందని మిగిలిన 25 వేల ఎకరాలకు కూడా ఈ ఏడాది ఇ–క్రాప్ చేయాలని సూచించారు. అవసరమైన చెక్ డ్యాముల నిర్మాణానికి ప్రతిపాదిస్తే మంజూరు చేస్తామని కలక్టర్ వెల్లడించారు. డా.వై.ఎస్.ఆర్ ఉచిత పంట బీమా క్రింద జిల్లాలోని 1,623 మంది రైతులకు రూ.2,50,97,036 ముఖ్యమంత్రి డిబిటి పద్ధతి ద్వారా రైతుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 4,802 మంది రైతులకు రూ.6.97 కోట్లు లబ్ధి చేకూరిందని వివరించారు.

### రైతు బాంధవుడు దివంగత నేత డా.వై.ఎస్.ఆర్.శాసన సభ్యురాలు భాగ్యలక్ష్మి

దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్. రాజశేఖర్ రెడ్డి రైతు బాంధవుడని, అదే బాటలో తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులకు అండగా నిలుస్తున్నారని స్థానిక పాడేరు శాసన సభ్యురాలు కె.భాగ్య లక్ష్మి పేర్కొన్నారు. వైఎస్ఆర్ జన్మ దినాన్ని రైతు దినోత్సవంగా జరుపుకోవటం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి వ్యవసాయానికి పెద్ద పీట వేసి రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నారని, వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నారని, విత్తనాలు, ఎరువులు రాయితీపై అందిస్తున్నారని వివరించారు. సచివాలయ వ్యవస్థ ద్వారా రైతు భరోసా కేంద్రాలు, వ్యవసాయ, ఉద్యాన సహాయకులను నియమించి రైతుకు అన్ని విధాల అండగా ఉన్నారని వివరించారు. రైతులందరూ తప్పనిసరిగా ఈ–క్రాప్ చేయించు కోవాలని, తీసుకున్న రుణాలు తిరిగి సకాలంలో చెల్లించి వడ్డీ రాయితీలు పొందాలని సూచించారు. వైఎస్సార్ హయాంలో ఎన్నో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూప కల్పన చేసారని గుర్తు చేసిన ఎంఎల్ఏ జిల్లాలో అవసరమైన చెక్ డ్యాములు నిర్మించాలని కోరారు. ముందుగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కలక్టర్, ఎంఎల్ఏ, ఇతర అతిథులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మ దినాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం పంట నష్ట పరిహారం చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా ఆవరణలో ఏర్పాటు చేసిన వ్యవసాయ స్టాళ్లను వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ సరస్వతి, ఎంపిటిసి విజయలక్ష్మి, సర్పంచ్, ఎక్స్ ఎంపిపి మంగన్నదొర, జిల్లా వ్యవసాయాధికారి బిఎస్ఎస్ నందు, జిల్లా ఉద్యాన అధికారి రమేష్, పలువురు ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ బోకేలకు ఫిదా అయిన కలెక్టర్



పాడేరు, జూలై8, ప్రభాతవార్త

సాంప్రదాయ బోకేలను అందుకున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బోకేలను చూసి ఆనంద పారవశమయ్యారు. శనివారం రైతు దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కాఫీ హౌస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కలక్టర్‌ను వేదిక మీదకు ఆహ్వానించిన సందర్భంలో కమ్యూనిటి బేస్డ్ నేచుర్ ఫార్మింగ్ సభ్యులు అందించిన ప్రకృతిసిద్ధమైన ఫల పుష్పాలతో తయారు చేసిన బోకేలను అందజేశారు. వాటిని పరిశీలించిన కలెక్టర్ ఫిదా అయ్యారు. వాటి గూర్చి శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మితో, తయారీదారులైన నేచుర్ ఫార్మింగ్ సభ్యులతో కాసేపు ముచ్చటించి తయారీ విధానాన్ని అడిగి తెలుసు కున్నారు. శాసన సభ్యురాలు వాటి గురించి వివరిస్తూ నిజానికి ఒకటి పైనాఫిల్ పండును బొకే మాదిరి ఆకులతో అలంకరించారని, రెండోది పసుపు పువ్వును బోకే మాదిరి ఆకులతో అలంకరించారని, వాటిని వెదురు బొంగులో ఉంచి అందజేశారని వివరించారు. దానికి ముచ్చట పడిన కలక్టర్ బోకేలను ఆ విధంగా అందజేసిన ఎం.జానకమ్మ, ఎం.కల్యాణంలను అభినందించారు.

## బడుగుల ఆశాజ్యోతి వైఎస్సార్

### ముంచంగిపుట్టులో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు -ఆసుపత్రిలో రోగులకు పాలు రొట్టెలు బిస్కెట్లు పంపిణీ చేసిన వైఎస్ఆర్సిపి శ్రేణులు



ముంచంగిపుట్టు, జూలై 8, ప్రభాతవార్త

దివంగత నేత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి బడుగు బల హీన వర్గాల ఆశాజ్యోతి అని ముంచంగిపుట్టు మండల ఎంపీపీ అరి సెల సీతమ్మ అన్నారు. మండల కేంద్రంలో వైసీపీ నేతలు కార్య కర్తలు అభిమానుల సమక్షంలో వైఎస్సార్ జయంతి వేడుకలను శనివారం మండల పార్టీ అధ్యక్షులు పాంగి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం పేద గిరిజన మహి ళలకు చీరలు పంపిణీ చేశారు. స్థానిక సిహెచ్‌సీలో రోగులకు పాలు రొట్టెలు బిస్కెట్లు పంపిణీ చేసి నేతలు అభిమానాన్ని చాటుకున్నారు. మండలంలో అన్ని సచివాల య కేంద్రాల్లో వైఎస్సార్ జయంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు. వైస్ ఎంపీపీ భాగ్యవతి సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంకట రమేష్, వైఎస్సార్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు సుబ్బలక్ష్మి కమల, మండల సీనియర్ నేతలు అరబీరు జగ బంధు కూడా మచ్చలింగం సునియ తిరుపతిరావు కొండలరావు సన్యాసిరావు జయదేవ్ రాజారావు పులి రాజు వెంకట నానిబాబు వెచ్చంగి సుభాష్ చంద్ర జగన్నాథం దామోదరంతో పాటు పలువురు వైసీపీ నేతలు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆషాఢ మాసం మూడవ శుక్రవారం భక్తులతో కిటకిట లాడిన శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం



పీఎం పాలెం, జూలై 8, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసం మూడవ శుక్రవారం ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై ప్రత్యేక కుంకుమార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు జరిపించడం జరిగింది. సాయంత్రం అమ్మవారికి సుగంధ ద్రవ్య పంచామృత జలాభిషేకములు ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, హరిప్రసాద్ శర్మ, మూర్తి శర్మ, శాస్త్రోక్తంగా జరిపించి అలంకరణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నీరాజన మంత్రపుష్పం సమర్పించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరి బాబు, ఉపాధ్యక్షులు పి.వి.జి.అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, ఉప కోశాధికారి దుక్క వరం, ఆర్గనైజింగ్ సెక్రటరీ పీస రమణ, కమిటీ సభ్యులు పోతిన పైడిరాజు, ఎస్.ఆర్.బాబు, కేశనకుర్తి అప్పారావు, పిళ్లా మోహన్ శివ కృష్ణ, పిళ్లా రమణ, ముఖ్య సభ్యులు పి.వెంకటరమణ, పిళ్లా అప్పన్న, యమ్.వెంకటరావు, ఎస్.రమేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి ఆరోగ్యంపై విద్యార్థులకు ప్రత్యేక కళా పోటీలు



పీఎం పాలెం, జూలై 8, ప్రభాతవార్త

పాఠశాల విద్యార్థులకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్యశాల, మధురవాడ బ్రాంచ్ ఆధ్వర్యంలో శనివారం మధురవాడ బ్రాంచ్లో వివిధ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక కళాపోటీలు నిర్వహించారు. రంగులు వేయడానికి కళ్ళజోడుతో పాటు వచ్చే డమ్మీ ఫ్రేమ్ లెన్స్ను విద్యార్థులకు అందించారు. మధురవాడలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఇన్‌చార్జ్ ఉషా ఆత్మకూరి ఆధ్వర్యంలో ఈ కళా పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తమ వినూత్న ఉత్సాహంతో చురుకుగా పాల్గొని కొన్ని ఆసక్తికరమైన కళాకృతులను చేశారు. శంకర్ ఫౌండేషన్కు చెందిన డా.సౌజన్య, డా.శ్రావ్య మాట్లాడుతూ ఆధునిక విద్యార్థులు తమ దైనందిన జీవితంలో కంప్యూ టర్‌పై దృష్టి సారించి నందున వారి కళ్ళు, కంటి ఆరోగ్యాన్ని ఎలా చూసుకోవాలో కొన్ని ముఖ్యమైన సూచనలు విద్యార్థులకు వివరించారు. జయ నరసింహ విద్యార్థుల కళాకృతులకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు, చిత్రలేఖన రూపాలలో ఒకటైన జెంటాంగిల్‌తో ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలో వివరించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

## రాయిగూడెం క్రికెట్ టోర్నిలో విజేతగా నిలిచిన ములకపల్లి జట్టు



వి.ఆర్.పురం, జూలై 8, ప్రభాతవార్త

మండల పరిదిలోని మారుమూల ప్రాంతమైన జీడిగుప్ప గ్రామ పంచాయితీ పరిధిలోని, రాయిగూడెం గ్రామంలో గత పది రోజులుగా జరిగిన జేఆర్ మెగా క్రికెట్ పోటీల్లో ములకపల్లి జట్టు విజేతగా నిలిచింది. పోటీలు చివరి రోజైన శనివారం ఏలూరు జిల్లా, వెలేరుపాడు మండలం, టేకుపల్లి, జట్టు, వి.ఆర్.పురం మండలం ములకపల్లి జట్టు ఫైనల్లో తలపడగా, ములకపల్లి జట్టు విజేతగా నిలిచింది. విజేతలకు మొదటి బహుమతి రూ.15వేలు, తృతీయ బహుమతి రూ.10వేల నగదు బహుమతులను ఇరు జట్ల కెప్టెన్లు గోవర్దన్, వేట్ల అబ్బాయిలకు, జీడిగుప్ప ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, జీడిగుప్ప సర్పంచ్ మూట్ల బాలరాజుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడారు. గత మూడు సంవత్సరాలుగా జీడి గుప్ప పంచాయితీలో క్రీడా పోటీలు నిర్వహిస్తూ యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయటం జరుగు తుందన్నారు. గ్రామాల్లోని యువత చెడు వ్యసనాలకు దరిచేరనీయ కుండా క్రీడలపట్ల అసక్తి పెంచుకొని, ఆరోగ్యంగా జీవిస్తు సన్మార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో నిర్వాహకులు నూప మహేష్, ఎన్.కన్నారావు, ఎస్ రాజేశ్, పి.మురళీకృష్ణ, ఎన్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



వి.ఆర్.పురం, జూలై 8, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డా.వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం రేఖపల్లిలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ నాయకులు కేక్ కత్తిరించి, ఒకరికొకరు మిఠాయిలు పంచుకొని ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర నాయకులు ముత్యాల శ్రీనివాసరావు, మాచర్ల గంగయ్యలు మాట్లాడారు. వై.ఎస్.ఆర్. తన పదవీ కాలంలో ప్రవేశపెట్టి, అమలుచేసిన ప్రజా సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. వైఎస్ఆర్ అని తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎన్నటికి మరవబోరన్నారు. ఈ కార్యక్రమంలో రేఖపల్లి ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, చిన్నమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు, వైసిపి నాయకులు బొడ్డు సత్యనారాయణ, చిక్కాల బాలు, రేవు బాలరాజు, మాచర్ల వెంగళరావు, చీమల కాంతారావు, మాదిరెడ్డి సత్తిబాబు తదితర నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## పేదలకు అన్న సమారాధన, మహిళలకు చీరల పంపిణీ



అరకులోయ, జూలై 8, ప్రభాతవార్త

అరకులోయలో శనివారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పేదలకు అన్న సమారాధన, మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం జరిగింది. అలాగే కిరసాని శ్యాంసుందర్ సేవా ఆర్గనైజింగ్ ఆధ్వర్యంలో ఏఎంసి డైరెక్టర్ కిరసాని రామ దాసు అధ్యక్షతన పేదలకు రగ్గులు గొడుగులను పంపిణీ చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పేదలకు అన్న సమారాధన, రగ్గులు గొడుగులు పంపిణీ, మహిళలకు చీరల పంపిణీ కార్యక్ర మాన్ని చేపట్టినట్టు వారు తెలిపారు. పెదలబుడు మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్‌లు, వైసిపి సీనియర్ నాయకులు సమర్ధి రఘునాథ్, పాంగి చిన్నారావు, పద్మాపురం మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టలి సుస్మిత, వైసిపి సీనియర్ నాయకుడు పెట్టలి సుక్ర, విజయ్ కుమార్ పాల్గొన్నారు.


## సుంకరమెట్ట దోపిడీ కేసులో ఐదుగురు అరెస్టు.. పాడేరు ఏఎస్పి కే.ధీరజ్



అరకులోయ, జూలై 8, ప్రభాతవార్త

అరకులోయ పోలీస్ సర్కిల్ పరిధిలో తీవ్ర భయాందోళనలు కలిగించిన మండలంలోని సుంకరమెట్ట గ్రామంలో గత నెలలో జరిగిన దోపిడి కేసుకు సంబంధించిన ఐదుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. తనదైన శైలిలో దర్యాప్తు జరిపి దోపిడీ కేసును పోలీసులు చేదించారు. ఈ మేరకు శనివారం స్థానిక సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాడేరు ఏఎస్పి కే ధీరజ్ విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అరకులోయ సర్కిల్ పరిధిలోని సుంకరమెట్ట గ్రామంలో గత నెలలో పాంగి సురేంద్ర ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి, ఇంటి యజమానిని కుటుంబ సభ్యులను కొట్టి, భయభ్రాంతులకు గురిచేసి దోపిడీకి పాల్పడి, నగదు బంగారం తీసుకుపోయారు. ఈ సంఘటనపై పాంగి సురేంద్ర పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వివిధ కోణాల్లో దర్యాప్తు చేసి చోరీకి పాల్పడిన ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. దోపిడీ కేసులో ముద్దాయిల కోసం పోలీసులు వెతుకుతున్న సమయంలో దోపిడీ సంఘటనకు పాల్పడిన కొంతమంది వ్యక్తులు పద్మాపురం పంచాయతీ రాజధాని జంక్షన్ వద్ద ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే స్థానిక సీఐ సిహెచ్ రుద్రశేఖర్ నేతృత్వంలో ఎస్ఐఆర్ సంతోష్ తమ సిబ్బందితో కలిసి రాజధాని జంక్షన్‌కు వెళ్లి అక్కడ పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీస్తున్నారు. వారిని పోలీసులు విచారించగా సుంకరమెట్ట గ్రామంలో జరిగిన దోపిడీ సంఘటనకు స్థానికంగా ఉన్న ఇద్దరు వ్యక్తులు, ఒడిశాకు చెందిన రంగిలాతో పాటు మరో పదకొండు మంది ఒడిశా రాష్ట్రం వ్యక్తుల తో కలిసి ప్రణాళిక రూపొందించినట్లు అరెస్టు అయిన సుంకరమెట్ట పంచాయితీకి చెందిన నందుల గంగులు తెలియజేశారు. కాగా పాంగి సురేంద్ర ఇంటిలో కోట్ల రూపాయలు డబ్బులు ఉన్నాయని, వాటిని దొంగలిస్తే జీవితంలో సంతోషంగా ఉండవచ్చునని నందుల గంగులు ఇతర ముద్దాయిలకు చెప్పి దోపిడీకి పాల్పడినట్లు ఏఎస్పి ధీరజ్ విలేకరులకు తెలియజేశారు. ఈ సంఘటనకు 15 మంది పాల్పడ్డారని, వారిలో ఐదుగురిని అరెస్టు చేశామని, మిగిలిన వారిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని చెప్పారు. అదుపులోకి తీసుకున్న ఐదుగురు వ్యక్తుల నుండి ఐదువేల రూపాయల నగదును, అరతులం బంగారం చైన్‌ను, రెండు సెల్‌ఫోన్‌లను, ఒక బొలోరా జీప్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పి తెలిపారు. అరెస్టు చేసిన ఐదుగురిని రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ సమావేశంలో సిఐ సిహెచ్ రుద్ర శేఖర్, ఎస్ఐఆర్ సంతోష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే జీడి మొక్కలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ అరిసెల సీతమ్మ



ముంచంగిపుట్టు, జూలై 8, ప్రభాతవార్త

ప్రభుత్వం గిరిజన రైతులు ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతో గిరిజన రైతులకు పంపిణీ చేస్తున్న జీడి మొక్కలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ముంచంగిపుట్టు ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. మండలంలో గల జర్రెల పంచాయితీ బాపన పుట్టు గ్రామంలో ఎకరానికి 70 మొక్కలు చొప్పున ఉపాధి హామీ పథకం కింద శనివారం ఎంపీపీ అరిసెల సీతమ్మ చేతులు మీదుగా జీడి మొక్కలను గిరిజన రైతులకు పంపిణీ చేశారు. ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ గిరిజన రైతులు జీడి పంటపై దృష్టి పెట్టి మంచిగా సాగు చేసుకోవాలని సాగు చేసుకున్నాక ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమె కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన రైతులు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. రైతులకు ప్రభుత్వాలు రాయితీలు కల్పిస్తున్నాయని కాలానికి అనుగుణంగా పంటలు వేసుకుని మంచి దిగుబడిని సాధించు కోవాలని ఆమె ఆకాంక్షించారు. వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారుల సూచనలు తప్పక పాటించాల న్నారు. సర్పంచ్ నాయకం భాగ్యవతి, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు పాంగి మల్లికార్జునరావు ఏపీవో సూరిబాబు వీఆర్వో రమేష్ మండల వైసీపీ నేతలు అరబీరు జగబంధు కొండలరావు సురేష్, ఉపాధి హామీ పథకం అధికారులు కేజీయరాణి ఆనందరావు, గిరిజన రైతులు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం, 9 జూలై 2023




## వైఎస్‌కు అహ్మాదాబాద్‌లో మేయర్ నివాళి

మేయర్ సదస్సులో వైఎస్ సేవలు కొనియాడిన మేయర్ గొలగాని

11లో

## రుషికొండ బీచ్‌కు ఎంట్రీ టిక్కెట్ పెట్టడంపై గంటా శ్రీనివాసరావు ఆగ్రహం



విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

వైజాగ్‌లో తాకట్టు పెట్టాలనుకున్నవన్నీ పెట్టేశారు అమ్మాలనుకున్నవన్నీ అమ్మేశారు... కూల్చాలనుకున్నవన్నీ కూల్చేశారు. వెయ్యాలనుకున్న పనులన్నీ వేసేశారు.... వెయ్యాలనుకున్న పన్నులనీన వేసేశారు. ఇప్పుడేమో బీచ్‌ల వద్ద పార్కింగ్ ఫీజులు, ఎంట్రీ ఫీజులు.... వైజాగ్ ఎంట్రీ ఫీజులు... వైజాగ్ అంటే అందమైన బీచ్‌లు గుర్తుకొస్తాయి. సముద్రతీరంలో కాసేపు సేదదీరితే ఒత్తిడి తగ్గుతోందని విశాఖ వాసులు సాయంత్రం అలా బీచ్‌కు వెళ్తుంటారు ఐతే ఇకపై బ్లూ ఫాగ్‌గా గుర్తింపు ఉన్న రుషికొండ బీచ్‌కు వెళ్లాంటే 20 రూపాయల ఎంట్రీ ఫీజు పెట్టడంతో ప్రకృతి ప్రేమికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే బీచ్‌ల వద్ద పార్కింగ్ రుసుం కింద ద్విచక్ర వాహనాలకు రూ.10, కార్లకు రూ. 30, బస్సులకు రూ. 50 వసూలు చేస్తున్నారు. ఇప్పుడేమో బీచ్‌లోకి వెళ్లాంటే ఎంట్రీ ఫీజు....తీరం అందాలు ఆస్వాదించడానికి ప్రభుత్వమే అధునాతన హంగులతో బీచ్‌లను అభివృద్ధి చేసి పర్యాటకులను నగరవాసులను ఆకట్టుకోవాల్సింది మిగతా 11లో

## జగన్ ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత

- గత ఆర్థిక సంవత్సరంలో 20.72 శాతం వృద్ధి సాధించిన వ్యవసాయ రంగం : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇసో_ందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. 2019 నుంచి రైతు భరోసా పీఎం కిషాన్ రకింద రూ. 30,985 కోట్లు ధాన్యం కొనుగోలు కింద రూ. 58,773 కోట్లు రైతులకు ఉచిత విద్యుత్ కింద రూ. 41,226 కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతుల కోసం రూ. 1.7 కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న ప్రొత్సాహంతో రాష్ట్రంలో వ్యవసాయ రంగం గత ఆర్థిక సంవత్సరంలో 20.72 శాతం వృద్ధి సాధించిందని అన్నారు.

**రైతు దినోత్సవంగా వైఎస్సార్ జయంతి**

మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ రైతు దినోత్సవం నిర్వహిస్తోందని విజయసాయిరెడ్డి అన్నారు. రైతు బంధవుడుగా మిగతా 11లో

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన డిప్యూటీ సీఎం బూడి, కలెక్టర్ రవి పట్టంశెట్టి





11లో

## ప్రపంచ తెలుగు ఐటి మహాసభలో పాల్గొనవలసిందిగా మంత్రి అమర్నాథ్‌కు ఆహ్వానం



11లో



## ఘనంగా వైఎస్ఆర్ రైతు దినోత్సవం

-వరుసగా నాలుగో ఏడాది 2022 ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన రైతన్నలకు డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పరిహారం విడుదల చేసిన ముఖ్యమంత్రి
-జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



11లో

## సీఐ స్వర్ణలత కేసులో సినిమా ట్విస్టులు

-డాన్సులతో సోషల్ మీడియాలో హల్చల్ - సినిమాలపై ఆసక్తి కారణంతోనే మోసాలు -నిందితులకు 14 రోజుల రిమాండ్ - సిఐ స్వర్ణలతతో పాటుగా ఏఆర్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసిన విశాఖ పోలీస్ శాఖ



11లో

## మహానేతకు ఘననివాళులు





11లో

## దివంగత నేత ప్రియతమ నాయకులు రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమాల్లో ముత్తంశెట్టి



11లో



## వైఎస్ జన్మదిన వేడుకలకు దూరంగా ఉన్న 86వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు

- టిడిపి కార్పొరేటర్ వ్యవహార శైలికి నిరసనగా..
- కష్టపడిన కార్యకర్తకు విలువ లేకుండా చేయడం పట్ల నిరసన
- వైసీపీ పెద్దలు దృష్టి పెట్టకపోతే పార్టీకే నష్టం

విశాఖపట్నం జూలై 8, ప్రభాతవార్త

వైసీపీ పార్టీకి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి అంటే కార్యకర్తలు ఒక పండుగ. అయితే గాజువాక నియోజకవర్గం సంబంధించి 86వ వార్డులో ఎక్కడ కూడా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వేడుకలు నిర్వహించలేదు, వార్డులో టిడిపికి చెందిన వార్డ్ కార్పొరేటర్ ఒక పక్కన నేను వైసీపీ అంటూ తిరుగుతూ తన పని తాను చేసుకుంటున్నాడు. జెండా మోసిన కార్యకర్తకు విలువ లేకపోవడంతో పండగ లాంటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు వార్డులో ఉన్న నాయకులు కార్యకర్తలు, నిర్వహించలేదు. దీంతో వార్డులో కరుడి గట్టిన వైసిపి కార్యకర్తలు పార్టీ పెద్దాయనకే వేడుకలు నిర్వహించి కూడా ఉండడం పట్ల ఆవేదనకు గురవుతున్నారు. కొంతమంది స్వార్థపరుల వల్ల పార్టీ నష్టపోతుందని, ఎప్పటికైనా పార్టీ పెద్దలు దృష్టి సారించాలని, వైసిపి అంటూ చెప్పుకుంటున్న కార్పొరేటర్ వ్యవహార శైలిపై బహిరంగ మన పార్టీ కాదని 86వ వార్డులో సభ నిర్వహించి కార్యకర్తలకు మనోధైర్యాన్ని కల్పిస్తేనే తప్ప రానున్న ఎన్నికల్లో పార్టీ పుంజు కుంటుందని రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు. ఇప్పటికైనా 86వ వార్డులో ఉన్న మిగతా 11లో

## నన్ను ఎదుర్కోలేక తప్పుడు ప్రచారం

- అసత్య పోస్టులు మానుకోండి ....
- వర్ర రవీందర్ రెడ్డిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయండి
: రాష్ట్ర టిడిపి మహిళ నేత అనిత పోలీసులకు ఫిర్యాదు



11లో

## కార్యకర్తలే పార్టీకి బలం

- పార్టీ నమ్ముకున్న వారికి ఎప్పుడూ అన్యాయం జరగదు - జయంతి సందర్భంగా వైసీపీలో చేరిన వివిధ పార్టీ నాయకులు - జీవీఎంసీ పరిధి 58వ వార్డు వంగ శ్రీను, మాతా రాజు ఆధ్వర్యంలో 25 మంది నాయకులు చేరిక





విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

విశాఖ డైయిరి చైర్మన్ ఏపిఎంఎస్ఎంఈడిసి, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలం పార్టీ నమ్ముకున్న వారికి ఎప్పుడూ అన్యాయం జరగదు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురుస్కరించుకుని వైసీపీలో చేరిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు చేరారు. జీవీఎంసీ పరిధి 58వ వార్డు వంగ శ్రీను, మాతా రాజు ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 25మంది నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శనివారం నాడు చేరారు. ఈమేరకు శ్రీహరిపురంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరిని పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్యకర్తలే పార్టీకి బలమని ఆయన మిగతా 11లో

# వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి-పేదలకు పండుగరోజు



## ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

పాయకరావుపేట, జూలై 8 ప్రభాతవార్త

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలో నిరుపేదలు ఒకపండుగరోజుగా జరుపుకుంటున్నారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు రాజశేఖర్‌రెడ్డిని కొనియాడారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని స్థానిక పంచాయితీ ఆఫీస్‌సమీపంలో గల రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే గొల్లబాబూరావు నివాళులు అర్పించారు. అనంతరం కేక్‌కట్‌చేసి పులిహోరపంపిణీ కార్యక్రమం చేపట్టారు. అంతకు ముందు అంభేద్కర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గొల్లబాబూరావు మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమంకోసం వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి చేసిన కృషి అభినందనీయమని అందుకే ఆయన అందరివాడుగా మిగిలిపోయారని అన్నారు. రాజశేఖర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఒక ఆంధ్రప్రదేశ్‌లోనే కాదని యావత్ భారతదేశం అంతా జరుపుకుంటున్నారనిఅన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పుట్టినరోజు రైతు దినోత్సవంగా ప్రకటించడం అభినందనీయమని అన్నారు. గతంలో ఏప్రభుత్వం చేయని విధంగా రాజశేఖర్‌రెడ్డి అధికారంలోనికి వచ్చిన తర్వాతే రైతులకు అన్నిరకాల పథకాలు అందించారన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత రాజశేఖర్‌రెడ్డికే దక్కిందన్నారు. రైతులకోసం అనేక ఇరిగేషన్‌ప్రాజెక్టులు నిర్మించారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కూడా తండ్రిబాటలోనే ప్రయణిస్తూ రైతులకోసం అనేకసంక్షేమ పథకాలు నిర్వహిస్తున్నారన్నారు. 1లక్షా 70వేల కోట్లు రైతులకు వివిధపథకాలు ద్వారా అందించారన్నారు. అందుకే ఆయన రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి అభివృద్ధిచైర్మన్ చిక్కాల రామారావు, జెడ్పీటిసి లంకసూరిబాబు, అనకాపల్లి జిల్లాప్రచారవింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు గూటూరుశ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, వైసిపి నియోజకవర్గ సోషల్‌మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ, పేట పిఎసిఎస్ అధ్యక్షులు రాజేష్‌ఖన్నా, వైసిపి నాయకులు గారాప్రసాద్, జగతాశ్రీను, ఇసరపు తాతారావు, ధనిశెట్టిబుజ్జి, సుందరీలత, కేశనకుర్తి సత్తిబాబు. దోమాడ సుందరరావు, పులిసీతారత్నం తదితరులు పాల్గొన్నారు.

# పేట మెయిన్‌రోడ్‌పై వైసిపికి టిడిపి డెడ్‌లైన్

## 18వ తేదీ లోపు రోడ్డుపనులు చేయకపోతే మేంచేసి చూపిస్తాం

## టిడిపి రాష్ట్రమహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత



పాయకరావుపేట, జూలై 8 ప్రభాతవార్త

పాయకరావుపేట మెయిన్‌రోడ్‌పై తెలుగుదేశం పార్టీ నడుం బిగించేందుకు సిద్ధపడింది. సుమారు 6నెలల క్రితం ఈ మెయిన్‌రోడ్ విస్తరణ పనులు చేపట్టాలని రాష్ట్రటిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాదయాత్ర చేసిన విషయం తెలిసిందే. అప్పటికే 6కోట్లరుపాయల నిదులు మెయిన్‌రోడ్ విస్తరణకు మంజూరయ్యాయి. వైసిపి ఎమ్మెల్యే ఈరోడ్డు విస్తరణ విషయంలో చురుకైన పాత్రపోషించకపోవడంవల్ల నిదులు వెనక్కి పోయాయనే విమర్శలు వెల్లువెత్తాయి. అధికారం చేపట్టిన ఎమ్మెల్యే చిల్లర వర్తకులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తే బాగుండును. సమస్య కోర్టులో ఉందని చెప్పి తీర్పుచెప్పిన తర్వాతకూడా సమస్య పరిష్కరించకుండా వైసిపి నిర్లక్ష్యం చేసిందని వైసిపిపై తీవ్రవిమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతుకుల మయమైన ఈరోడ్డులో ప్రయాణికులు రోజూఏదో ఒకమూలన పడి కాళ్ళూచేతులు విరగొట్టుకుంటున్నారు. ఎమ్మెల్యే అనేకసార్లు ఈ రోడ్డుమీద ప్రయాణం చేసినా ఈరోడ్డు త్వరితగతిన బాగుచేయాలన్న ఆలోచన రాకపోవడంపై పట్నంలో ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మాజీఎమ్మెల్యే వంగలపూడి అనిత శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి పాయకరావుపేట మెయిన్‌రోడ్ అధ్వాన్నంగా ఉన్నప్పటికీ రోడ్డు వేయకపోవడంపై ఎమ్మెల్యేపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసారు. పాయకరావుపేట మెయిన్‌రోడ్ స్విమ్మింగ్‌పూల్‌ను తలపిస్తుందని ఎక్కడ గొయ్యఉందో తెలియని అయోమయ పరిస్థితి రోడ్డుమీద కనిపిస్తుందని అన్నారు. వైఎస్సార్‌సిపి ప్రభుత్వం వచ్చి నాలుగేళ్ళు అయినా కనీసం మెయిన్‌రోడ్ మీద కంకర కూడా వేయించకపోవడం వైసిపి ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనంగా చెప్పారు. అసలు పాయకరావుపేట ఎమ్మెల్యే ఇంతఅధ్వాన్నంగా ఉన్న ఈరోడ్డు గురించి ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజల కష్టాలు అవసరాలు వాళ్ళ ప్రభుత్వానికి అవసరం లేదా అని ప్రశ్నించారు. ఈ రోడ్డు నిర్మాణపనులు వారం పది రోజుల్లోగా చేపట్టకపోతే ఈనెల 18వ తేదీ తర్వాత మేమే ఈ రోడ్డు బాగుచేసే కార్యక్రమం చేపడతామని వెసిపికి అనిత డెడ్‌లైన్ విధించారు. ప్రజలనుంచి విరాళాలు సేకరించడం ద్వారా లేదా తమ డబ్బులతోనైనా రోడ్డు నిర్మించి ప్రజలకష్టాలు తీరుస్థామని అన్నారు. 6కోట్ల రూపాయల నిదులతో ఈరోడ్డుపనులు మొదలుపెట్టకపోవడానికి వైసిపికి సిగ్గుగా లేదా అని అన్నారు. 6నెలల క్రితం ఈరోడ్డు నిర్మించాలని పాదయాత్రచేస్తే వైసిపి నాయకులు ఇదిగో వేస్తాం.. అదిగోవేస్తామని ఛాలెంజ్‌లు చేశారని ఆ మాటలన్నీ ఇప్పుడేమయ్యాయని ప్రశ్నించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, కంకిపాటి వెంకటేశ్వరరావు, పల్లా విలియంకేరి, చిరుకూరిపేర్రాజు, వేములపూడి అప్పారావు, పెదిరెడ్డిపండు, దువ్విశ్రీను, మలిపెద్ది వెంకటరమణ, కీర్తిసీతారామ్, గిరిధర్ పాల్గొన్నారు.



మండలంలోని దేవవరం గ్రామంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు ఉన్న దృశ్యం. ఆయనతో పాటుగా పలువురు నాయకులు సర్పంచ్ గొర్ల రాఘవకుమారి తదితరులు (ప్రభాతవార్త, నక్కపల్లి)

# అట్టహాసంగా వైఎస్సార్ జన్మదినోత్సవ వేడుక

## సంబరాలు చేసుకున్న కార్యకర్తలు



నక్కపల్లి, జూలై 8 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ పుట్టిన రోజు వేడుకలు మండలంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు నాయకులు శనివారం పట్టణ, మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ ప్రభుత్వ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగింది. ముందుగా పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పుట్టిన రోజు కేక్ ను కట్ చేసి రాజశేఖర్ రెడ్డి అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి గుండె చప్పుడు రాజశేఖర్ రెడ్డిని ఈ రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరచి పోరని ఆయన ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ గా నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, డిసిఎంఎస్ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజు, పార్టీ మండల శాఖాధ్యక్షులు పొదగొట్ల పాపారావు, పార్టీ సర్పంచ్, ఎంపీటీసీ పార్టీ నాయకులు సాదిరెడ్డి శ్రీను, పి.వెంకటేశ్వరరావు, అయినంపూడి సురేష్ రాజు, కె.సురేష్ వర్మ, తళ్ల భార్గవ్, పెదపూడి శంకర్రావు, వెదుళ్ళ వెంకటలక్ష్మి, వెలగ పాపారావు, వెదుళ్ల వెంకట సత్తియ్య, అల్లాడ కొండబాబు, గంటా తిరుపతిరావు, పి.రమణ, దేశెట్టి గంగానాగేశ్వరరావు, దేవవరపు శివ, సతిరు రమణ, వంపన బోయిన సూరిబాబు, గింజాల నాగేశ్వరరావు, ముద్దా శ్రీను, ఎల్లెటి సత్యనారాయణ, చిన్ని, నవర సూరిబాబు శర్మ, పోతంశెట్టి బాబ్జీ, మనబాల తాతారావు, వెదుళ్ళ రమణ కర్రి బాబ్జీ, కొల్నాటి తాతాజీ నానాజీ, కర్రి నానాజీ, గొడుగుల బంగార్రాజు, విద్యార్థి విభాగపు జిల్లా కన్వీనర్ కొపిశెట్టి హరిబాబు, ఉపసర్పంచ్ వీసం రాజు, కర్రిరాజుబాబు, టైలర్స్ బుజ్జి తదితరులు ఉన్నారు.

# వైఎస్సార్‌కు ఘన నివాళులు



నక్కపల్లి, జూలై 8, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కొత్తపేటలో (నక్కపల్లి) దివంగత నేత, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ పుట్టినరోజు సందర్భంగా చిత్రపటానికి పువ్వుల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం తో పాటు పార్టీ కార్యకర్తలు అమరపల్లి శ్రీహరి, అల్లాడ రమణబాబు, కె.బాబ్జీ, తంగెళ్ల హనుమంతు, చిన్నా (సింహాచలం), గోవింద, కొంకోట రాములమ్మ, మల్లేశ్వరం, మాస్టార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ... అభిమాని అభిమానాన్ని చాటుకున్నాడు...



నక్కపల్లి, జూలై 8, ప్రభాతవార్త

దివంగత నేత వైఎస్సార్ అంటే ప్రాణం ఆటువంటి మహోన్నత వ్యక్తి పుట్టినరోజు అంటే ఉదయాన్నే ఆక్టివ్ కాంప్లెక్స్ వద్ద ఉన్న ఆయన విగ్రహం వద్దకు చేరుకుని పువ్వుల మాలలు వేసి విగ్రహానికి పాలాభిషేకాలు చేసి మా రాజువయ్య అంటూ నినాదాలు చేశారు. ఈ అభిమాని ఎవ్వరో కాదు నక్కపల్లి మాజీ సర్పంచ్ భర్త ఎల్లెటి సత్యనారాయణ ఆయన అభిమానాన్ని చాటుకున్నారు.

# 67వ వార్డులో వైఎస్సార్ జయంతి వేడుకలు



గాజువాక, జులై8, ప్రభాతవార్త

పాత గాజువాక జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో జరిగిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలకు గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత కేక్ కటింగ్ చేసి అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజాన వెంకటరావు, గౌస్, రెడ్డి జగన్నాధరావు, సూర్యనారాయణ, అచ్చినాయుడు, అన్నపూర్ణ, మీరా, లక్ష్మి, రాజేష్, కామునాయుడు, అలీ మహిళలు పాల్గొన్నారు.

# మహోన్నత నేతకు ఘన నివాళులు-పేదలకు చీరల పంపిణీ

## ఈ పేదవాడిని ఎమ్మెల్యేని చేశారు... ఎన్నటికీ మరచిపోలేను... ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



నక్కపల్లి, జూలై 8, ప్రభాతవార్త

ఒక ఉద్యోగిగా ఉన్న ఈ పేదవాడిని గుర్తించి పేద ప్రజలకు సేవ చేయి అని చెప్పి ఎమ్మెల్యేని చేసిన మహోన్నతవ్యక్తి, ప్రతి ఒక్కరి గుండెల్లో గూడు కట్టుకున్న దివంగత నేత, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఎన్నటికి మరచిపోలేనని ఎన్ని జన్మలెత్తినా ఆయన కుటుంబసభ్యుల రుణం తీర్చుకోలేనని శాసన సభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు అన్నారు. ఒకానొక సమయంలో ఆయనకు నివాళ్లు అర్పిస్తుండగా కన్నీరు పర్యంతమయ్యారు. వైకాపా మండల సీనియర్ పార్టీ నాయకులు శీరం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో తన తోట వద్ద జరిగిన స్వర్గీయ వైఎస్ఆర్ జన్మదినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. చిత్రపటానికి పువ్వుల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. వైఎస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ పేదవాడి కోసమైతే నిత్యం తపి ంచే వారో ఆ విధంగా వైఎస్ జగనన్న కూడా అదే బాటలో పేదవాడు పస్తులుండకూడదు అందరితో సమానంగా కనిపించాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నారని అన్నారు. 2024లో మరో మారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రడెడ్డి చేయాల్సినఅవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం 100 మంది పేద మహిళలకు ఆయన చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండలి జిల్లా చైర్మన్ చిక్కాల రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, సూరకాసుల గోవిందు, మత్స్యకార సొసైటీ జిల్లా అధ్యక్షులు మతాగురునాధరావు, సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, సర్పంచ్, ఎంపిటీసీ, కన్వీనర్లు, పార్టీ నాయకులు లొడగల చంద్రరావు,కి ల్లాడ కృష్ణ, కర్రి శ్రీను, బేగం, గొర్ల నాగఅప్పలరాజు, గొర్ల నర్సింహమూర్తి, పల్లా చిన్నబ్బాయి, ఎరిపల్లి ముసలయ్య, అల్లు రమణి, గోసల రమణ, పెద ఈశ్వరరావు, మల్లే లోవరాజు, చేకూరి శ్రీరామచంద్రరావు, ఎరిపల్లి నగేష్, కురందాసు నానాజీ, గొర్ల బాబూరావు, లొడగల సత్యనారాయణ, కర్రి చిన్నబ్బాయి, బ్యాంకు మోహన్, కరణం ఈశ్వరరావు, నల్లల రామకృష్ణ, వియ్యపుశ్రీను, ఎరిపల్లి శ్రీనువాసరావు, తదితరులు ఉన్నారు.



మండలంలోని ఉపమాక శివారు సారిపల్లివానిపాలెం వద్ద జరిగిన మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మ దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ శాసనసభ్యులు ఎస్సీ, ఎస్టీ, అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు మాట్లాడుతున్న దృశ్యం...పార్టీ నాయకులు చిక్కాల రామారావు, శీరం నర్సింహమూర్తి, లొడగల చంద్రరావు, సూరకాసుల గోవిందు, యలమంచిలి తాతబాబు, జనపరెడ్డి శేషారత్నం తదితరులు ఉన్నారు. (నక్కపల్లి - ప్రభాతవార్త)

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

నక్కపల్లి, జూలై 8, ప్రభాతవార్త



మండలంలోని అంగన్వాడీ రైతు భరోసా కేంద్రాలను, కమ్యూనిటీ భవనాలకు శుక్రవారం సాయంత్రం పాయకరావుపేట శాసన సభ్యులు, గొల్ల బాబూరావు చేతుల మీదుగా శంకుస్థాపనలు చేశారు. ఆ గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు ఆ సర్పంచ్, పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మండలంలోని దేవవరం, గునుపూడి, నెల్లిపూడి, డొంకాడ వెదుళ్ల పాలెం, చిన్న దొడ్డిగల్లు, గ్రామాల్లో ఈ శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి అంటే ఈ విధంగా ఉంటుందని, ఎంపీ డా.సత్యవతి సహకారాన్ని మరచిపోలేమని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ చిక్కాల రామారావు, పట్టణ, మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత న్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, మాజీ డిసిఎంఎస్ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజు, పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచ్‌లు అయినంపూడి పేర్రాజు (బాబు), గొర్ల రాఘవకుమారి, వెదుళ్ల వరలక్ష్మి, జి.చంద్రరావు, కొలుకులూరి సురేష్ వర్మ, కొండలరావు, శీరం నర్సింహమూర్తి, యలమంచిలి తాతబాబు, సూరకాసుల గోవిందు, దండు బలరాంరాజు, చంటిరాజు, జనపరెడ్డి శేషారత్నం, అయినంపూడి కురందాసు నానాజీ, సురేష్ రాజు, గొర్ల నర్సింహమూర్తి ఉన్నారు.

# దళిత బహుజన పార్టీ రాష్ట్ర సదస్సు కరపత్రం విడుదల



పాయకరావుపేటరూరల్, జూలై 8 ప్రభాతవార్త

దళిత సియంసాధనకోసం జూలై 29న విజయవాడప్రెస్‌క్లబ్‌లో జరిగే దళితబహుజనపార్టీ పార్టీరాష్ట్రసదస్సుకు సంభందించి కరపత్రంను ఆపార్టీ జాతీయఅధ్యక్షులు వడ్లమూరికృష్ణస్వరూప్ శనివారం పేట అంభేధ్కర్ పరివర్తనాకార్యాలయంలో విడుదల చేసారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడుప్రధాన కులాలే పొలిటికల్ ఫవర్‌కోసం సియం పదవిసాధనకోసం ప్రజల ముందు నాటకీయ రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని మెజార్టీ ఎస్సీ, ఎస్టీ,బిసి మైనారిటీ ప్రజలను నమ్మించేందుకు కుటిల ఎత్తుగడలు ఆడుతున్నారని తెలిపారు. వీరిన్యాయకత్వంలో దళితబహుజన సమాజానికి అన్యాయం ద్రోహం జరుగుతుందని రక్షణలేదని ఆరోపించారు. ఈనేపధ్యంలో భాదిత దళిత సమాజం న్యాయకత్వంలో రాజ్యాధికారసాధన ద్వారానే నిమ్మజాతులకు సామాజికన్యాయం విముక్తి ఉంటుందన్నారు. ఈక్రమంలో రానున్న అసెంబ్లీఎన్నికలలో సియం పదవిని దళితజాతి సాధించుకోవడానిరి రాష్ట్రచైతన్య సదస్సును దళితబహుజనపార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈరాజ్యాధికారం సాధన సదస్సును విజయవంతం చేయాలని దళితబహుజన ప్రజలకు విజ్ఞప్తిచేసారు. ఈకార్యక్రమంలో పార్టీఅనకాపల్లి జిల్లాఅధ్యక్షులు దువ్వాడ చంటిబాబు (దావీదు) పేటపట్టణ పార్టీఅధ్యక్షులు జెక్కలసూరిబాబు, మాలమహానాడు జిల్లావర్కింగ్ ప్రెసిడెంటు తట్టాశ్రీనివాసరావు, పట్టణనాయకులు గారావిజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో వైఎస్ఆర్ 74వ జయంతి

రాజవొమ్మంగి, జూలై 8, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వైయస్.రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి కార్యక్రమం శనివారం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గాంధీబొమ్మసెంటర్ వద్ద ఉన్న వైయస్ఆర్ విగ్రహానికి చీడిపల్లి అప్పారావు, చీడిపల్లి శాంతకుమారిలు పూలమాలలను వేసారు. ఈసందర్భంగా వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి అమలు చేసిన అనేక సంక్షేమ పధకాలను నేటి అతని తనయుడు, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ వైయస్.జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. పార్టీశ్రేణులు స్వీట్లను పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, యంపిటిసి కనిగిరి గంగదుర్గ, యువజన అద్యక్షులు నాగులపల్లి కుశరాజు, వైసిపి మండల మహిళా అద్యక్షురాలు చీడిపల్లి శాంతకుమారి, మాజీ సర్పంచ్ చీడిపల్లి అప్పారావు, బంటుపల్లి చంద్రరావు, కనిగిరి దుర్గాప్రసాద్, నానిశెట్టి శ్రీరామ్మూర్తి, కనిగిరి వీరబాబు, మూర్తి, పండూరి బుజ్జి, ఇందిర రాణిమహేశ్వరి పార్టీ శ్రేణులు బారీ ఎత్తున పాల్గొన్నారు.

# గడుఓకుర్తి పంచాయతీలో సమగ్ర భూసర్వే



రాజవొమ్మంగి, జూలై 8, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీలో గల గడుఓకుర్తి, బూసిలిపాలెం, చీడిపాలెం గ్రామాల్లో సమగ్ర భూసర్వే జరుగుతుందని మండల తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి తెలిపారు. మూడు గ్రామాల్లో 200 మంది రైతులకు చెందిన 775 ఎకరాల భూమి ఉన్నట్లు సర్పంచ్ సవిరాల చంద్రుడు అన్నారు. సమగ్ర భూసర్వే కార్యక్రమంలో ప్రతీ ఒక్కరైతు పాల్గొని తమ పొలాల సరిహద్దులను చూపించాలని తహాశీల్దారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, విఆర్వో సరస్వతి, ఉపసర్పంచ్ పొత్తూరి రమాదేవి, వార్డుమెంబరు వీరబాబు, సర్వేయర్ శ్రీధర్, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బడిబయట విద్యార్ధులు సర్వే వేగంగా పూర్తి అవ్వాలి : యంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, జూలై 8, ప్రభాతవార్త



బడిబయట విద్యార్ధులు ఉండకూడదని రాజవొమ్మంగి యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు సిఆర్పీలకు సూచించారు. రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో యంఇఒ.2 సూరయ్యరెడ్డి అద్యక్షతన బడిబయట విద్యార్ధులు సర్వేపై సిఆర్పీలతో సమావేశం జరిగింది. మండల సమాచారం ప్రకారం ప్రాధమిక విద్య పూర్తయి ఉన్నత పాఠశాలలో చేరని విద్యార్ధులు 133 మంది, బడిబయట ఉన్నవారు 115 మంది కలిపి 258 మంది ఉన్నట్లుగా తెలుస్తోందన్నారు. వారి సర్వే రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. శరభవరం యంపియుపి స్కూల్‌ను కూడా యంపిడిఓ ఆకస్మిక తనిఖీ చేసి బడిబయట విద్యార్ధులు ఉంటే గుర్తించి పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు పి.రాంబాబుకు సూచించారు. ఈకార్యక్రమంలో యంఇఒ .2 టి.సూరయ్యరెడ్డి, సిఆర్పీలు విష్ణు, ఆదినారాయణరెడ్డి, , డి.శ్రీనివాస్, సిహెచ్.సతీష్, మంగరాజు, సిబ్బంది సుజాత, ఉష పాల్గొన్నారు.

# 13న పీడీఎస్ బియ్యం 34.495 క్వింటాళ్ళ వేలం

చోడవరం, జూలై 8, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం మండలానికి సంబంధించి వివిధ 6ఏ కేసులలో స్వాధీనం చేసుకున్న పీడీఎస్ బియ్యం 34.495క్వింటాళ్ళ ఎంఎల్ఎస్ పాయింట్, చోడవరం వద్ద భద్రపరిచి వుంచడం జరిగిందని తహసీల్దారు ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాల మేరకు 34.495 క్వింటాళ్ల బియ్యాన్ని వేలం వేసేందుకు నిర్ణయించారు. కావున ఆసక్తి వున్న వారు అనకాపల్లి మాల్స్‌పాయింట్ వద్దకు వెళ్లి బియ్యం నిలువలను చూసుకోవచ్చు. మరియు జూలై 13వ తేదీ ఉదయం 11గంటలకు ఎంఎల్ఎస్ పాయింట్ చోడవరం నందు జరగబోయే వేలానికి హాజరు కావచ్చన్నారు. దీనికి సంబంధించిన వివరాలు జిల్లా పౌరసరఫరాల అధికారి వారి కార్యాలయంలో మండల తహసీల్దారు వారి కార్యాలయంలో అలాగే ఎంపీడీవో వారి కార్యాలయంలో నోటీసు బోర్డు నందు వుంచడమైందన్నారు. సంబంధిత వివరాల కోసం ఉప తహసీల్దారు (పౌర సరఫరా) వారిని ఫోను ద్వారా 9618784301 ద్వారా తెలుసుకోవచ్చును. ఈ వేలంలో ఏ మండలం, జిల్లా వారైన పాల్గొనవచ్చుని ఆ ప్రకటనలో తహసీల్దారు తెలిపారు.

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నేత వైఎస్సార్

మాకవరపాలెం జూలై 8 ప్రభాతవార్త



తెలుగు ప్రజల హృదయాలో ్ల నిలిచి బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసిన వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జన్మదినం జరుపుకోవడం మనం చేసుకున్న అదృష్టంగా భావించాలని ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ అన్నారు. శనివారం మండలంలో తామరం ప్రధాన రహదారి సమీపంలో ఉన్న వైఎస్సార్ జన్మదినం సందర్భంగా అయన విగ్రహానికి పూలమాళలు వేసి ఘణనివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ పాలనలోనే అట్టడుగు వర్గాలు వారు జీవన స్థితిగతులు మారాయన్నారు. తామరం వైసిపి నాయకులు గొంతిన హరిబాబు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సిపి అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు మాట్లాడుతూ వైఎస్సార్ సంక్షేమ పధకాలతో ప్రజలకు ఊరట కలిగిందన్నారు. దీనికి కొనసాగింపుగా రాజశేఖర్‌రెడ్డి తనయుడు ప్రస్తుత ముఖ్యమ ంత్రి జగన్మోహన్‌రెడ్డి తండ్రిని మించిన తనయుడుగా ప్రజలకు మరిన్ని సంక్షేపథకాలు ప్రవేశపెట్టి పారదర్శికంగా నేరుగా లబ్ధిదారులకు ఇంటికే పధకాలు వెళ్లే విధంగా పాలన సాగిస్తున్న విషయం మనందరికి తెలుసన్నారు. కార్యక్రమంలో హరిబాబు మాట్లాడుతూ దివంగత రాజశేఖరెడ్డి పాలనతోనే ప్రజలకు పాలకులపై నమ్మకం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో వైస్.ఎంపిపిలు తుల్లి రాజారావు రుత్తల లక్ష్మి మండల వైసిపియూత్ అధ్యక్షులు పిల్లా శ్రీను పిఎసిఎస్ అధ్యక్షులు పాసెపు నాగేశ్వరరావు రాష్ట్ర మహిళాభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ గొర్లిబాల వరలక్ష్మి వాసుదేవనాయుడు వైసిపి నాయకులు పెట్లబద్రాచలం చిటికిల వెంకటరమణ రుత్తల సర్వేశ్వరరావు (సర్వం)వెలగా రమణ రుత్తలరాజు గాంధీ చింతకాయల వాసు రుత్తల శీరంరెడ్డి నూకన్ననాయుడు శ్రీను తామరం ఉపసర్పంచ్ ప్రసాద్ స్థానిక నాయకులు అయ్యన్న రుత్తల శ్రీధర్ అధిక సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి



గొలుగొండ జూలై 8, ప్రభాతవార్త

దివంగత నేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి వేడుకలు మండలంలో వాడవాడలా పార్టీ నాయుకులు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణనాయుడుతో కలిసి జోగంపేట కూడిలిలో వైఎస్అర్ విగ్రహానికి పూమావేశారు. ఎఎంసి చైర్మెన్ చిటికెల బాస్కరనాయుడు, జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షురాలు లోచుల సుజాతతో కలసి ఎఎల్‌పురంలో వైఎస్అర్ విగ్రహానికి పూలమాల వేసి పేదలకు వస్త్రాలు పంచారు. జెడ్పిటీసి సుర్ల వెంటకగిరిబాబు సినీనటుడు జోగినాయుడుతో కలిసి చీడిగుమ్మలలో వైఎస్అర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్‌కట్ చేసి పార్టీ నాయకులతో కలిసి పంచారు. సిహెచ్ నాగాపురంలో ఎంపిపి గజ్జలపు మణికుమారి, సర్పంచ్ రఘురాచంద్రరావుతో కలిసి గ్రామంలో ఉన్న వైఎస్అర్ విగ్రహానికి పూలమాల వేశారు. గొలుగొండలో గండెం ఈశ్వరరావు,చోద్యంలో చెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బోండల రాజు, వైస్ ఎంపిపి సుర్ల ఆదినారాయణతో కలిసి వైఎస్ విగ్రహలకు పూలమాలలు వేసి కోనియాడారు. రైతు పక్షపాతిగా,రైతు బందుగా పాటు పడ్డారని అన్నారు. రైతు తన గ్రామంలోనే సేవలు పొందేలా అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం చేసిందన్నారు. రైతులకు అందే సేవలుపై ఆన్‌లైన్ వివరాలు పొందిపరచిన వివరాలను రైతలకు తెలియజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, ఇటంశెట్టి రామకృష్ణ, ఎఎంసి చైర్మన్ కోల్లు సత్యనారాయణ, ఎంపిటీసి లెక్కల లప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి పత్తి రమణ, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేచే 'బూదరాళ్ల' సచివాలయ భవనం ప్రారంభం

## పలు వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్‌లకు కూడా ముహూర్తం రేపు



కొయ్యూరు, జూలై8, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల బూదరాళ్ల గ్రామసచివాలయ భవనాన్ని ఈనెల10న సోమవారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు ఎంపిడిఒ లాలంసీతయ్య శనివారం ఒకప్రకటనలో తెలిపారు. అలాగే అంతాడ గ్రామసచివాలయం పరిధిలోని, బంగారంపేట-1 గ్రామసచివాలయం పరిధిలోని వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్‌లు కూడా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు ఎంపిడిఒ లాలంసీతయ్య వివరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు మండలంలోని పలుశాఖల అధికారులు హాజరవనున్నట్లు ఆయన తెలిపారు.

# జనం గుండె చప్పుడు జననేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి



## 74వ జయంతి వేడుకల్లో రాష్ట్ర మంత్రి అమర్‌నాథ్

గాజువాక, జులై8, ప్రభాతవార్త

జనం గుండెల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిరస్థాయిగా నిలిచిపోయారని నిరుపేదల నుండి విద్యార్ధులకు ఉన్నత విద్య అందించడంలో ఆయన పాత్ర మరువలేనిదని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కొనియాడారు. 68వ వార్డు మింది గ్రామంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం రాజశేఖర్‌రెడ్డి పరితపించేవారిని ఉమ్మడి రాష్ట్రంలో ఆయన ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, విద్యార్ధులకు ఉన్న విద్యలు అభ్యసించడానికి ఫీజు రీయంబర్స్‌మెంట్ తదితర కార్యక్రమాలతో ఎప్పటికి ప్రజల గుండెల్లో నిలిచిపోతారని మంత్రి కొనియాడారు. ఉమ్మడి తెలుగు ప్రజలు రాజశేఖర్‌రెడ్డిని ఎప్పటికీ మరువలేరని అమర్‌నాథ్ అన్నారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, వైసీపీ సీఈసీ మెంబర్ గుడివాడ అప్పలరామ్మూర్తి, వైసీపీ వార్డు ఇంచార్జి గుడివాడ లతీష్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు

గాజువాక, జులై8, ప్రభాతవార్త.



జీవీఎంసీ 72వ వార్డులో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు వార్డు ఇంచార్జి సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి హాజరయ్యారు. తొలుత కేక్ కటింగ్ చేసి అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి చేసినటువంటి అనేక సంక్షేమ పథకాల జ్ఞాపకం చేసుకుంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ విద్య, వైద్య వ్యవస్థను ఉన్నత స్థాయిలో తీసుకెళ్తూ అలాగే శ్రామికులను, వ్యవసాయక రైతులను అలా ఎంతో మందికి ఆదర్శంగా నిలిచినటువంటి వ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో గౌస్, రామిరెడ్డి, రామారావు, సత్యనారాయణ, ఉరుకూటి అప్పారావు, వాసవి నాయుడు, మధుసూదన్‌రెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్, శ్రీరాములు, జగన్, మధు, కృష్ణ, నర్సింహరావు, ధనలక్ష్మి, విజయ, నాగమణి, ఆదిలక్ష్మి, దీప్త, వరలక్ష్మి, సాయి వరలక్ష్మి, ఇందిర, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శాఖాంబరి అవతారంలో భక్తులకు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారు దర్శనం



పాడేరు,జూలై 8,ప్రభాతవార్త

అషాడమాసం పురష్కరించుకుని ఈనెల 9వతేదీ ఆదివారం ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొ ండమ్మ అమ్మవారు భక్తులకు శాఖాంబరి అవతారంలో దర్శనం ఇవ్వనున్నారని పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయ కమిటీచైర్‌పర్సన్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు పేర్కొన్నారు. వార్షిక శాఖాంబరి మహక్షత్సవాల్లో భాగంగా శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని అన్ని రకాల కూరగాయలతో శాఖాంబరి అలకంరణ చేయనున్నామన్నారు. అలాగే ఆలయంలోపట బయట ఆలయ ప్రాంగణాన్ని అన్ని రకాల కూరగాయలతో అలకంరించనున్నామన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ఆదివారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నామన్నారు. అలాగే అమ్మవారి ఆలయం ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నామని కావునా భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశిస్సులు పొందాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు కోరారు. శాఖాంబరి అమ్మవారి అలంకరణ ఏర్పాటుల్లను శనివారం రాత్రి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తనరసింగరావు, కార్యదర్శి సింహాచలం నాయుడు, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. అలాగే భక్తులు ప్రవేశం వద్ద ఆకర్షణీయంగా రంగులతో ముగ్గులను వేసారు.



## వైసీపీలోకి చేరిన 25 టిడిపి కుటుంబాలు

మాడుగుల, జూలై 8, ప్రభాతవార్త



చీడికాడ మండలంలోని జి.కొత్తపల్లి గ్రామ కల్లలైన పిట్టపనుకు కల్లలు, పేటం వారి కల్లలు చెందిన 25 కుటుంబాలు కొల్లి శ్రీనివాస్, కొల్లి రామునాయుడు, కొల్లి నాగమణి ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు. కొల్లి అప్పలనాయుడు, కొల్లి సంతోష్, కరక నాగరాజు, కొల్లి ఈశ్వరరావు, అచ్చిబాబు సోమునాయుడు, సన్నిబాబు తదితరులు గతంలో టిడిపిలో బలమైన కార్యకర్తలుగా వీరు సేవలందించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సమక్షంలో వైసీపీలో చేరగా వారికి వైసీపీ కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎల్లవేళలా వారికి అండగా ఉంటూ, ఏ సమస్య వచ్చినా శక్తివంచన లేకుండా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నో ఏళ్లగా టిడిపి పార్టీకి కొమ్ము కాచిన మొండి చేయి చూపించారని, ఆ పార్టీ నాయకులు ఉన్నత పదవులు అనుభవించి కాలయాపన చేశారని, తమ సమస్యలు పట్టించుకోలేదని, కానీ ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలతో పాటు కళ్లాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్న బూడి ముత్యాలనాయుడు నాయకత్వంపై తమకు ఎనలేని నమ్మకం ఉందని నూతనంగా చేరిన వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజబాబు, గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ హాయాంలోని శిష్టకరణాలకు ఓబీసీ

### -రాష్ట్ర బీసీ కమిషన్ సిఫార్స్ లెటర్ని పరిశీలించిన ఎంపి బెల్లాన్

### -శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ అనూష

విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త



శిష్టికరణాలనుచ ఓబీసీ జాబితాలో చేర్చేవిధంగా వైసీపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఓబీసీ సాధన దిశగా మరో కీలక అడుగు పడిందని ఏపీ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పపర్సన్ అనూష శశిధర్ పట్నాయక్ అన్నారు. లోక్‌సభ సభ్యులు ఓబీసీ కమిటీ సభ్యులు బెల్లాన్ చంద్రశేఖర్ ను శుక్రవారం ఆయన నివాసంలో కలిసి ఓబీసీ విషయంపై వినతిపత్రం సమర్పించిన మేరకు ఆమె పై విధంగ వ్యాఖ్యానించారు. శిష్టకరణ రాష్ట్ర వివిధ సంఘాల నాయకులు ప్రతినిధులు ఆయనను కలిసి శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చాల్సిన ఆవశ్యకత ను తెలియజేశారు. ఇంత వరకు జరిగిన ప్రక్రియ ను రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహకారాన్ని వివరించారు. శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చేందుకు వీలుగా వైసీపీ ప్రభుత్వం పూర్తిస్థాయి లో భరోసా ఇస్తూ ఓబీసీ సాకారం అయ్యేవిధంగా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తుందన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో ఓబీసీని సాకారం చేసే విధంగా పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎ పి శిష్టకరణ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జయంతి ఉమామహేశ్వరరావు జయంతి శశిధర్ జల్లో అధ్యఓ కార్యదర్శిలు ఎం పి గౌరీశ్వరరావు, రేగ సురేష్ కోశాధికారి బి వి రమణ ఉపాధ్యక్షులు కుదమ పరమేశ్వర రావు, గొట్టుపల్లి జగన్నాధరావు స్వాతి ఇతర సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత మహానేత డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి

### -ఢిల్లీ ఆంధ్రాభవన్‌లో ఆల్ ఇండియా బీసీ అసోసియేషన్ పోతుల ప్రసాద్

విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త




మహానేత ప్రజల మనిషి అపరభగీరదుడు జనహృదనేత డాక్టర్ వైఎస్‌ఆర్ జయంతి సందర్భంగా ఢిల్లీ ఆంధ్రా భవన్‌లో ఆల్ ఇండియా బీసీ అసోసియేషన్ తరపున పోతుల ప్రసాద్ నాయుడు జయంతి కార్యక్ర మంలో ఆదిలీలా ఫౌండేషన్ ఫౌండర్ ఆదినారాయణ, శంబంగి రమేష్ సామాజిక వేత్త రమేష్ చౌహాన్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## 9న గీతం డిగ్రీ, పిజీ కోర్సుల ప్రవేశాలకు కౌన్సెలింగ్

రుషికొండ, జూలై 8, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న డిగ్రీ మరియు పిజీ కోర్సులలో ప్రవేశాలకు గాను జూలై 9వ తేదీన గీతం విశాఖ ప్రాంగణంలో అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి ఎస్‌రావు తెలిపారు. గీతంలో ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్, లా, ఆర్కిటెక్చర్, మెడికల్, పారామెడికల్, ఫార్మశీ, నర్సింగ్ ఫిజియోథెరిపి వంటి వృత్తి విద్యాకోర్సులతో పాటు బిఎస్సి, బిఎ, బికామ్ వంటి డిగ్రీ కోర్సులకు ఈ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఇంటర్మీడియట్ తత్సమాన కోర్సులు పూర్తి తత్సమాన కోర్సులు పూర్తి చేసిన బిఎస్సి ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, స్టాటిస్టిక్స్ బిఎస్, ఫిజియోథెరిపి, బిఫార్మశీ తో పాటు బిఎ ఎల్ఎల్‌బి, బిబిఎ, బిఎలో ఎకనామిక్స్, హిస్టరి, ఇంగ్లీష్, పొలిటికల్ సైన్స్ సోషియాలజి కోర్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. వీటితో పాటు పారా మెడికల్ కోర్సులైన ఆప్టోమెట్రి మెడికల్ ల్యాబ్‌టెక్నాలజీ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నాలజీ, రీనల్ డయాలసిస్ టెక్నాలజీ కోర్సులకు ప్రవేశాలు కల్పిస్తున్నామన్నారు. డిగ్రీ తత్సమాన అర్హత గల వారికి ఎమ్మెస్సీ డేటా సైన్స్, బయోటెక్నాలజీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మైక్రోబయాలజీ కెమిస్ట్రీ కోర్సులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని కార్పొరేషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేసిన దివ్యాంగులు

విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త



రాష్ట్ర దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని కార్పొరేషన్ చైర్మన్ ముంతాజ్ పఠాన్ అనకాపల్లి జిల్లా విచ్చేసిన సందర్భంగా అనకాపల్లి వికలాంగుల ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పొతల్లి, వీరు దువ్వ అనకాపల్లి జిల్లా విజ్జపల్లి చాలెంజర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోడుగుల వెంకటేశ్వర మాస్టార్ ఆధ్వర్యంలో జిల్లా లో దివ్యాంగుల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడమైనది ఈ సందర్భంగా వీరు దువ్వ మాట్లాడుతూ అసత్య శాతం లో రాష్ట్రంలో తెలంగాణ లో 90వేల కు పైగా దివ్యాంగులకు పెన్షన్లు పునరుద్ధరించాలని అనకాపల్లి జిల్లాగా ప్రకటించినప్పటికీ జిల్లాలో దివ్యాంగులకు ఇప్పటి వరకు దివ్యాంగుల సంక్షేమ శాఖ సొంత కార్యాలయం ఏర్పాటు చేయలేదని విజయనగరం జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఎ డి నే ఇక్కడ కూడా కొనసాగిస్తున్నారని తక్షణమే జిల్లా దివ్యాంగుల కొరకు అనకాపల్లి ప్రధాన కూడలిలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖను ఏర్పాటు చేయాలని దివ్యాంగుల రైల్వే పాస్ విషయంలో గతంలో లాగే మాన్యువల్ విధానాన్నే కొనసాగించాలని నూతనంగా ప్రవేశపెట్టినటువంటి ఆన్లైన్ వెబ్సైట్ విధానం ద్వారా దరఖాస్తు చేసుకున్నే ప్రక్రియను పూర్తిగా రద్దు చేయాలని ఒక కన్ను పూర్తిగా పోయి మొరక కన్ను కూడా వ్యాధికి గురైన రద్దు చేయాలని ఒక కన్ను పూర్తిగా పోయి మరొక కన్ను కూడా వ్యాధికి గురైన సదరం సర్టిఫికేట్ తప్పక మంజూరు ఉన్నటువంటి అందులకు బదిరులకు బస్సు పాస్ తప్పనిసరిగా మంజూరు చేయాలని ఈ కార్యక్రమంలో వికలాంగుల ప్రతిభావంతుల సంక్షేమ సంఘం సభ్యులు కరణం శివ, వచ్చాకుల శ్రీనాథ్, ముల్లా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జయంతి వేడుకల్లో పలు సేవా కార్యక్రమాలు

ఆరిలోవ, జూలై 8, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు తూర్పులో ఘనంగా నిర్వహించారు. 9వ వార్డు పరిధిలోగల జోడుగుళ్ళ పాలెంలో వార్డు కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్నం స్వాతిదాసు ఆధ్వర్యంలో దివంగతనేత వైఎస్సార్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విఎంఆర్‌డిఏ చైర్‌పర్సన్, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు బర్త్‌డే కేక్ చేసి ఉచిత వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించారు. పేదలకు, వృద్ధులకు ఆమె చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన సాగింపు

### మహానేత దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమాలు

విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త



ప్రజాసంక్షేమం రాష్ట్ర అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన సాగించిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి అనానరు. మద్దిలపాలెం కృష్ణ కాలేజ్ రోడ్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా కేక్ కటింగ్ రక్తదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పరితపించిన గొప్పవక్తి ప్రజల జీవన ప్రమాణాలు



పెరగాలని ప్రతి ఇంట్లో గొప్ప చదువులు చదవాలని ప్రనతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని తపించిన మహానేత వైస్సార్ అన్నారు. స్వర్గీయ వైఎస్సార్ ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచారన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ తండ్రి బాటలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు మించి నవరత్నాల పేరిట సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. విశాఖ జిల్లా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బోని శివరామకృష్ణ నిర్వహణలో చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు రవీంద్రబాబు, వరుదు కళా ్యణీ, శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్‌రావు, తిప్పల నాగిరెడ్డి, మాజీ మంత్రిలు పసుపులేటీ బాలరాజు, మాజీ శాసనసభ్యులు ఎస్ ఎ రహ్మాన్, కుంభా రవిబాబు, తైనాల విజయకుమార్, చైర్మన్లు, కోలా గురువులు సీతంరాజు సుధాకర్, సుజాత సత్యనారాయణ, సుజాత నూకరాజు, మాధవి వర్మ, పళ్ళ చిన్న తల్లి, జోనల్ ఇన్‌చార్జి అల్లంపల్లి రాజబాబు, పిలా వెంకటలక్ష్మీ జానికిరామ్, బొల్లవరపు జాన్‌వెస్లీ, చొక్కాకుల లక్ష్మి వెంకట్రావు సన్నీ కృష్ణ, కొల్లి సింహాచలం జోన్ అనుబంధ ఇన్ చార్జ్ చొక్కాకుల వెంకటరావు పీలా వెంకటలక్ష్మి, అల్లంపల్లి రాజబాబు, డా.తుల్లిచంద్రశేఖర్‌రావు, కలిదిండి బద్రీనాధ్ జిల్లా అనుబంధ విభాగాలు తిప్పల వంశీరెడ్డి, అడ్డాల కృపా జ్యోతి మాన్యాల శ్రీనివాస్, పార్టీ మహిళా నాయకులు రాష్ట్ర జిల్లా వార్డు మండలం వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు కార్యవర్గం సభ్యులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గీతంలో స్మార్ట్ నానోటెక్నాలజీ సదస్సు ముగింపు

రుషికొండ, జూలై 8, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా గత రెండు రోజులుగా స్మార్ట్ నానో టెక్నాలజీపై నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు శనివారం ముగిసింది కార్యక్రమానకి ముఖ్యఅతిధిగా హాజరైన గీతం ప్రొవైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు మాట్లాడుతూ పరిశోధకులు సమాజహిత సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. గీతం విశ్వవిద్యాలయాన్ని పరిశోధనల విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దడానికి ఆధునాతన ప్రయోగశాలల ఏర్పాటు జరుగుతోందన్నారు. ఇంజనీరింగ్ సైన్స్ వైద్యవిభాగాల మధ్య సంయుక్త అధ్యయనాలు నానో టెక్నాలజీ వంటి నూతన పరిజ్ఞాన విస్తరణలో అవసరమన్నారు. దక్షిణ కొరియాకు చెందిన ఇన్హా విశ్వ విద్యాలయం క్రియెటివ్ రీసెర్చి సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ జోవాన్ కిమ్ స్మార్ట్ నానో టెక్నాలజీ పై జరిగే పరిశోధనలో భారతీయ పరిశోధకులతో కలిసి పనిచేయడానికి తాము ఆసక్తితో ఉన్నామన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయనిక విభాగం అధిపతి ప్రొఫెసర్ బి శ్రీనివాసరావు అధ్యక్షతను జరిగిన ఈ సమావేశంలో మలేషియా విశ్వవిద్యాలయం పరిశోధకుడు డాక్టర్ మహధీర్, సదస్సు కన్వీనర్లు డాక్టర్ కిషోర్, డాక్టర్ దీపలక్ష్మి కోకన్వీనర్ ప్రొఫెసర్ అనిమా దధచి, గీతం ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ జి వి ఆర్ శర్మ, సీనియర్ ప్రొఫెసర్లు, వివిధ దేశాల పరిశోధకులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతను పెంచే గ్రంధాలు మరిన్ని రావాలి

### టీటీడీ చైర్మన్ వై వీ సుబ్బారెడ్డి



విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

ఆధ్యాత్మికతను పెంచే గ్రంధాలు మరిన్ని రావాలని వైసీపీ మూడు జిల్లాల కోఆర్డినేటర్ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ డాక్టర్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఆంధ్ర విశ్వవిద్యాలయం లోని హిందీభవన్‌లో జరిగిన గ్రంధావిష్కరణ సభకు ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ముందుగా ఆచార్య సూర్యదేవర సత్యనారాయణ రచించిన ఓం నమో వెంకటేశాయ-మోక్షదాయక, గోవిందా హరి గోవిందా పుణ్యాదాయకం గ్రంధాలను ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రాముఖ్యతను తెలియజేయడానికి రాష్ట్రంలోనే కాకుండా దేశ విదేశాల్లో అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవడానికి ఇటువంటి గ్రంధాల రచయిత సూర్యదేవర సత్యనారాయణ ఆయన అభినందించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం సభాధ్యక్షులు పద్మభూషన్ సత్కార గ్రహిత, మాజీ రాజ్యసభ సభ్యులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో ఏయూ వీసీ పివిజిడి ప్రసాదరెడ్డి,ఏయూ రిజిస్ట్రార్ కృష్ణమోహన్, ఎన్ బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరం

ఆరిలోవ, జూలై 8, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డు రామకృష్ణాపురంలో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడకను పురష్కరించుకొని శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం వైఎస్సాఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వైద్యశిబిరంలో 120 మంది వృద్దులకు, పేదలకు కంటి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు వి.బాబురావు, కాకర గోవింద్, కె. శిరీషా, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు డాక్టర్ వైఎస్ఆర్



జగదాంబ, జూలై 8, ప్రభాతవార్త

దివంగత నేత వైయస్సార్ చేసిన రాష్ట్రసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించారని 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, వైసిపి సీనియర్ నాయకులు కోడిగుడ్ల శ్రీధర్ అన్నారు. నగర వైసిపి పార్టీ కార్యాలయంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. విశాఖదక్షిణ నియోజకవర్గ శాసనసభ సభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో ఏరా ్పటు చేసిన రక్తదాన శిబిరంలో 41వ వార్డ వైసిపి సైన్యంతో కలిసి రక్తదానం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదేకోవలో తండ్రికిమించిన తనయుడిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చరిత్రలో నిలిచిపోయే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందిస్తూఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారనిఅన్నారు. వచ్చేఎన్నికల్లో మళ్ళీ వైసిపి ప్రభుత్వం అఖండ మెజార్టీతో అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. రక్తదాన శిబిరంలో అత్యధికంగా 41వ వార్డు తరుపున అధిక సంఖ్యలో యువకులు రక్తదానం చేసారని వారిని ప్రోత్సహించిన 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్లపూర్ణిమ, శ్రీధర్‌కి వైఎస్సార్సీపిపార్టీ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు అభినందించి జ్ఞాపిక అందచేసారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి 41వ వార్డు నాయకులు వేలంగినిరావు, కుమార్,చిన్ని, ప్రభాత్, రమేష్, చరణ్, మనోజ్, గోవింద్, శ్రీను మహిళా కార్యకర్తలు అన్నపూర్ణ, దేవి తదితరులు పాల్గొన్నారు.


## టౌన్‌ప్లానింగ్ ఓపెన్ ఫోరంలో 19 ఫిర్యాదులు

జగదాంబ, జూలై 8, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక పరిధిలో ఎనిమిది జోన్లలో సిఎం సాయికాంత్ వర్మ టౌన్‌ప్లానింగ్ ఫిర్యాదుల కోసం ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా టౌన్‌ప్లానింగ్ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడంలో భాగంగాఅధికంగా పట్టణ ప్రణాళిక విభాగపు ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత ఆధ్వర్యంలో 'టౌన్‌ప్లానింగ్ ఒపెన్‌ఫోరం కార్యక్రమం నిర్వహించారు.మొత్తం 19 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అందిన ఫిర్యాదులను కమిషనర్ సూచనల మేరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థపరిధిలో ఉన్నటువంటి ఎనిమిది జోన్లల్లో ఎలాంటి అనధికార నిర్మాణాలుజరుగుతున్నా, నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించినా తమకు తెలియచేయాలన్నా టోల్‌ఫ్రీ ఫోన్ నెం.180042500009కు ఫోన్‌చేసి నేరుగా తమ సమస్యను తెలియచేయవచ్చున్నారు.జివిఎంసి టౌన్‌ప్లానింగ్ విభాగం వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాట్సాప్ నెంబర్ 8187897569కు వారి మొబైల్ నుండి తమ ఫిర్యాదులను పూర్తివివరాలతో వార్డు నెం.తదితర వివరాలతో సమస్యల వివరాలు వాట్సాప్ పంపినట్టయితేవాటిని సంబంధిత జోన్ అసిస్టెంట్ సిటీప్లానర్ ద్వారా పై అధికారులకు నివేదించి ఆ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి పద్మజ, ఎసిపిలు తదితరులు పాల్గొన్నారు.

## రుషికొండ బీచ్‌కు రూ. 20 ఎంట్రీ టికెట్

విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త



విశాఖపట్నంలోని ప్రఖ్యాత రుషికొండ బీచ్‌కు వెళ్లాలంటే ఇక నుంచి ఎంట్రీ టికెట్ తీసుకోవాలని అధికారులు తెలిపారు. జూలై 11 నుంచి రూ. 20 వసూలు చేస్తామని 10ఏళ్ల లోపు పిల్లలకు రుసుము తీసుకోమని చెప్పారు. ఈ టికెట్‌తో పర్యాటకులు తాగునీరు, టాయిలెట్లు, స్విమ్మింగ్ జోన్, ఆటస్థలం వినియోగించుకోవచ్చని అయితే పార్కింగ్ కోసం అదనంగా ఫీజు వుంటుందన్నారు.

## ఘనంగా వైఎస్సాఆర్ 74వ జయంతి వేడుకలు



ఆరిలోవ, జూలై 8, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను స్థానిక పదో వార్డులో వార్డు ఇంచార్జు, మాజీ కార్పొరేటర్ జగుపిల్ల అప్పలరాజు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పార్టీ సీనియర్ నాయకులు అక్కరమాని వెంకటరావు హాజరయ్యారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి వైఎస్‌ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. వెంకటరావు చేతుల మీదుగా బర్త్‌డే కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం వృద్ధులకు, పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొల్లి అప్పారావు, పార్టీ సీనియర్ నాయకులు ఒమ్మి శ్రీను, భీజపు పైడిరాజు, జనపాన రజనీ తదితరులు పాల్గొన్నారు.



11వ వార్డులో.. వైఎస్సాఆర్ 74వ జయంతి వేడుకలను ఆరిలోవ, బాలాజీనగర్ పార్టీ కార్యలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి వైఎస్సాఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి బర్త్‌డే కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు బీసీ సెల్ అధ్యక్షులు బోని శ్రీను, మోహన్‌రావు, షాకినా, సూరిబాబు, మూర్తి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణయుగాన్ని తలపించిన రాజశేఖర్‌రెడ్డి పాలన

### ప్రజల హృదయాల్లో నిలిచిన మహానేత వైఎస్సార్

### -రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్



అనకాపల్లి, జూలై 8, ప్రభాతవార్త

వైయస్ రాజశేఖర్‌రెడ్డి పరిపాలన స్వర్ణయుగంలా సాగిందని మహానేతగా ప్రజల గుండెల్లో ఆయన సుస్థిర స్థానం సంపాదించుకున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ అన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి కార్యక్రమాలు అనకాపల్లి నియోజకవర్గంలో శనివారం ఘనంగా జరిగాయి. స్థానిక పూడి మడక రోడ్ లోని బైపాస్ జంక్షన్ వద్ద ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మంత్రి అమర్నాధ్ పార్టీ అధ్యక్షుడు ప్రసాద్ ఎంపీ బీశెట్టి వెంకటసత్యవతి జడ్పీ వైస్ చైర ్పర్సన్ బీశెట్టి సత్యవతి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, ఎంపీపీ గొర్ల సూరిబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ముఖ్యఅతిధిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి మరణించిన వార్త విని రాష్ట్ర వ్యాప్తంగా 800మంది గుండెలు ఆగిపోయాయి. అంటే ప్రజల హృదయాల్లో ఆన ఎటువంటి చెరగని ముద్రవేశారో అర్థం చేసోవచ్చని అన్నారు. వైయస్సార్ జన్మదిన వేడుకలను మన రాష్ట్రంలోనే కాకుండా దేశ విదేశాల్లో కూడా జరుపుకుంటున్నారని అమర్నాధ్ చెప్పారు. వైయస్‌రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి అనేక వర్గాల వారికి సహాయ సహకారాలు అందించారని చెప్పారు. రాజశేఖర్‌రెడ్డి పేరు చెప్తే ఆరోగ్య శ్రీ 108రైతులకు ఉచిత కరెంటు పేదలకు సొంత ఇల్లు వంటి అనేక సంక్షేమ పథకాలు గుర్తుకు వస్తాయని అమర్నాధ్ చెప్పారు. రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల మన న్నలు అందుకుంటున్నారని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి సోనియాగాంధీ ని ఎదుర్కొని దమ్మున్న నాయకుడిగా గుర్తింపు పొంది 2014లో 51శాతం ఓట్లతో గెలిచి సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. 2024లో అధికారంలో ఉంటూ రాజశేఖర్‌రెడ్డి జయంతిని జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలోని 175స్థానాల్లో ఎలా పోటీ చేయాలో తెలియక ప్రతిపక్షాలు ఉంటే వైసీపీ 175స్థానాలను దక్కించుకునే వ్యూహంతో ముందుకు సాగుతోందని అమర్నాధ్ చెప్పారు. పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రా ష్ట్ర చరిత్రను తిరగ రాశారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని అప్పుడే పేదలకు గౌరవం లభిస్తుందని ప్రసాద్ అన్నారు. అనకాపల్లి ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి పాలనలో రాష్ట్ర సుభిక్షంగా ఉందని అన్నారు పోలవరం ప్రాజెక్టును తీసుకొచ్చిన ఘనత రాజశేఖర్‌రెడ్డి కి దక్కిందన్నారు రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం విషయంలో రాజశేఖర్‌రెడ్డి ఆశయాలు కొనసాగాలంటే తిరిగి జగన్మోహన్‌రెడ్డిని అధికారంలోకి తసీఉకురావాని ఆమె విజ్ఞప్తి చేశారు. ఉచిత విద్యుత్ రైతులకు, అందించే ఫైలుపై తొలిసంతకం చేసారంటే రైతుల పట్ల ఆయనకున్న గౌరవం ఏమిటో అర్థం అవుతుందని అందుకే ఆయన జయంతిని రైతు దినోత్సవంగా జరుపుకొంటున్నామని చెప్పారు.వైఎస్‌ఆర్ జయంతిని పురష్కరించుకుని మంత్రి అమర్నాధ్ ఎంపీ సత్యవతమ్మ పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ తదితరులు కేక్‌లు కట్ చేశారు.

### వైస్సార్సీపీ కార్యాలయం, రింగ్ రోడ్డు

ఇదిలా ఉండగా అనకాపల్లి వైఎస్‌ఆర్సిపీ కార్యాలయంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ నేతృత్వంలో రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యాలయం ఆవరణలో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి అమర్నాధ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు రాజశేఖర్‌రెరడ్డి సేవలను గుర్తు చేసుకున్నారు.

### పెరుగు బజార్

అలాగే స్థానిక పెరుగు బజార్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి సచివాలయం ల జెసిఎస్ కన్వీనర్ కొణతాల మురళీకృష్ణ, యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్ ఆధ్వర్యంలో చిన నాలుగు రోడ్ల జంక్షన్ లో పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## పేదలకు బియ్యం పంపిణీ

ఆరిలోవ, జూలై 8, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు చినగదిలి ప్రాంతంలో దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా జన్మదినం కేక్‌ను కట్ చేసి అందిరికీ పంచిపెట్టారు. అనంతరం నిరుపేదలకు, వృద్ధులకు బియ్యం పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సత్తిమందారెడ్డి, కన్నెటి సుబ్బారెడ్డి, దూళి రఘు, బాలరాజు, ముద్దాడ పాపారావు, ఈగల బుజ్జి, మురళి, కనకరాజు, మీనాక్షి, శ్రావణి, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు

## వైఎస్సార్ చిరస్మరనీయుడు - వైసిపి సీనియర్ నాయకులు రమణ

### వైఎస్సార్ జయంతోత్సవంలో చీరలు పంపిణీ చేసిన కేడర్



జ్ఞానాపురం, జూలై 8, ప్రభాతవార్త

వైఎస్సార్ జయంతిని జ్ఞానాపురం బాబుకాలనీలో ఘనంగా నిర్వహించి, దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అందజేశారు. వైఎస్సార్‌సీపి సీనియర్ నాయకులు గవర రమణ ఆధ్వర్యంలో బాబు కాలనీలో పార్టీ ఆదేశానుసారం రాజశేఖర రెడ్డి జయంతిని నిర్వహించినట్టు రమణ తెలిపారు. శనివారం ఉదయం బాబుకాలనీలో రాజశేఖర్ జయంతిలో భాగంగా కేక్ కట్ చేసి ఘన నివాళులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనేక మంది మహిళలు, వైఎస్సార్‌పార్టీ నాయకులు పాల్గొని రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా చేసిన సేవలను కొనియాడారు. పేద, మధ్య , దళిత వర్గాలకు రాజశేఖర రెడ్డి చేసిన సేవలు చిరస్మరనీయమని గవర రమణ అన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞానాపురం, బాబుకాలనీ, జె.ఎన్.ఎన్.యుఆర్.ఎం కాలనీ, సెబాస్టియన్ కాలనీలకు చెందిన దనలక్ష్మి, మచ్చ జ్యోబు, దుపాడదాసు, వెలంగిని, జోజిబాబు, భారతి, కనక, భవానీ, గౌరి, తెలుగు పద్మ, కుమారి, విజయలక్ష్మి, లీలా, కళావతి, దివ్య, వరలక్ష్మి, రమణమ్మ తదితరులు బారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పేదలకు చీరలను పంపిణీ చేశారు. అలాగే పండ్లు కూడా వచ్చినవారికి అందజేశారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



హుకుంపేట, జూలై 8, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉండిపోయారని జడ్పిటిసి రేగం మత్య లింగం తెలిపారు. శనివారం మండల కేంద్రంలో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతిగా ఎల్లవేళలా పేద ప్రజల అభివృద్ధికి పాటుపడిన ఏకైక వ్యక్తి అని తెలిపారు. పేద ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన పథకాలే ప్రస్తుత ప్రభుత్వానికి శ్రీ రామ రక్షగా నిలిచిందని తెలిపారు. ఆయన లేని లోటును అతని తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇంటింటా సంక్షేమ పథకాలు అందించేటట్టు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఆయన చేస్తున్న సంక్షేమ పాలనే విజయం చేకూరుస్తుందని మరల సీఎంగా కూర్చోబెట్టడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. అనంతరం స్థానిక ఆరోగ్య కేంద్రంలో గల రోగులకు పాలు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కిలిగాడ సింహాచలం, పి లింగేశ్వరరావు, సర్పంచ్ వెంకట్ పూర్ణిమ, వైసిపి మండల అధ్యక్షులు గెమ్మెలి కొండబాబు, నాయకులు గండేరి చిన్న సత్యం, విశ్వేశ్వరరావు, నైని సత్తిబాబు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

భీమునిపట్నం, జూలై 8, ప్రభాతవార్త



దివంగత ముఖ్యమంత్రి, ప్రియతమ నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా జీవీఎంసీ 2వ వార్డులో అర్పించిన నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా జీవీఎంసీ 2వ వార్డు ఇంచార్జి శిల్లా సరళ రాణి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తగరపువలస బైపాస్ రోడ్డు వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం రెండో వార్డ్ నాయకుల, కార్యకర్తలు సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించారు. జోహార్ వైయస్సార్, జై జగన్, జై అవంతి నినాదాలతో ప్రజాప్రతినిధులు అంతా ఏకమై కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చెట్ల ఎల్లయ్య రెడ్డి, వార్డ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి, బీసీ సెల్ ప్రెసిడెంట్ పీతల వెంకటప్పారావు, సీనియర్ నాయకులు చిల్లా సూర్యనారాయణ, మహిళ అధ్యక్షురాలు చిల్లా ప్రమీల, యువ నాయకులు చెట్ల కొత్తయ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రూ.20వేలు విలువ గల స్టీల్ పాత్రలు పంపిణీ

భీమునిపట్నం, జూలై 8, ప్రభాతవార్త

జనసేనపార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇంఛార్జ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పరుచూరి భాస్కర్ రావు డిసిఆర్ సేవారథం ద్వారా ఫంక్షన్‌లో మిగిలిన భోజనం తీసుకుని వెళ్ళడానికి రూ.20వేలు గల స్టీల్ పాత్రలు ఏర్పాటు చేసినట్లు వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు వెంపాడ శ్రీనివాస రెడ్డి, బిఎన్‌డబ్ల్యు అధ్యక్షులు కైతపల్లి శ్రీనివాసరావులు చెప్పారు. స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ తగరపువలస వివిఎస్ ఆర్ కలెక్షన్ దగ్గర ఉన్న బిఎన్‌డబ్ల్యు ఫుడ్ బ్యాంకు ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఇక్కడ పేదవారు వచ్చి ఆహారం తీసుకుని వెళ్ళడం ఆనందంగా ఉందనీ అన్నారు. అయితే ఇంకా మిగిలిన ఆహారం తీసుకుని ఇంకా కొందరికి తీసుకుని వెళ్ళడానికి పాత్రలు లేకపోవడంతో పరుచూరి భాస్కరరావు ఈ విషయం తెలుసుకుని ఆయన స్వంత నిధులుతో పాత్రలు ఏర్పాటు చేసినందుకు వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అండ్ బిఎన్ డబ్ల్యు తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన రాజన్న వైఎస్సార్



భీమునిపట్నం, జూలై 8, ప్రభాతవార్త

రైతు బాంధవుడు, ఆరోగ్యశ్రీ దాత, పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే మా రాజన్న వైఎస్సార్ జయంతి సందర్భంగా శనివారం భీమిలి జోన్ జీవీఎంసీ 2వ వార్డు జీరుపేట వైసిపి కార్యాలయంలో జీరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో చిల్ల బాబాయి రెడ్డి, చిల్ల గణేష్ రెడ్డి, జీరు శ్రీనివాస్ రెడ్డి, వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేసినివాళులర్పించారు. అనంతరం గృహ నిర్మాణ కార్మికులకు పళ్ళు పంచి జోహార్ వైఎస్సార్ జోహార్ జోహార్ అని నినాదాలు చేశారు.

## మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి

భీమునిపట్నం, జూలై 8, ప్రభాతవార్త



మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా భీమిలి పాత బస్టాండ్, చిన్న బజారు, తోట వీధిలో ఉన్నటువంటి వైఎస్సార్ విగ్రహాలకి భీమిలి జీవీఎంసీ 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నరసింగరావు ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా నివాళులర్పించి తదుపరి భీమిలి గవర్నమెంట్ హాస్పిటల్లో రోగులకు రొట్టెలు, పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమిలి 3వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు కన్వీనర్ల ఇన్‌చార్జి గుండాసు మధు నాయుడు, శ్రీ నూకాలమ్మ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వాసుపల్లి కొండబాబు, మాజీ కౌన్సిలర్ కదిరి ఎల్లాజి, మైలపల్లి లక్ష్మణరావు, పాసిస్వర్ణలత, ప్రధాన కార్యదర్శులు పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, ఎర్నింటి అచ్చిబాబు, యువజన, బీసీ సెల్, ఎస్సీ సెల్, దివ్యాంగులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ముక్కి కృష్ణ, కోండ్రు రామసూరప్పుడు,బోని శ్రీను, షేక్ బషీర్, నాయకులు బాకి రమణారెడ్డి, గోరపల్లి సన్యాసిరావు, వాసుపల్లి ఎల్లాజీరావు, చెల్లూరి గౌరీ నాయుడు, కర్రోతు నాగేంద్ర కుమార్, బోర సంజీవరావు, కంటుభుక్త ముత్యాలరావు, వాడమొదల జగ్గారావు, ప్రగడ చంటి, ఎర్ర హరి, రాకేశ్ నర్సింగ్, గేదెల సత్యనారాయణ, మహమ్మద్ అస్లాం, భాష, వాసుపల్లి ఎల్లాజీ, పీతల శంకర్రావు, వాసుపల్లి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి తీరని లోటు - అప్పలకొండ మరణం

### రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత



కోటవురట్ల, జూలై 8, ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో కొడవటిపూడి టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎలమంచిలి అప్పల కొండ మరణించిన కారణంగా రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ప్రస్తుత ఎంపీటీసీ ప్రకాష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జనార్దన్, లింగన్న నాయుడు, సుంకర బాబ్జి, తిరుమలరావు, కోటవురట్ల ఎంపీటీసీ బాబు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు - వేడుకల్లో గ్రూపుల గోల



కోటవురట్ల, జూలై 8 ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ డివి సూర్య నారాయణ రాజు, జడ్పిటిసి సిద్దాబత్తుల ఉమాదేవి ఆధ్వర్యంలో కోటవురట్ల బస్ స్టేషన్ వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దీనికి ముందుగా వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి, మండల ఉపాధ్యక్షులు దత్తుడు సీతబాబు ఆధ్వర్యంలో వారి గ్రూపు సభ్యులతో కలిసి ఇదే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేసి పంచారు. మండలంలోని వివిధ గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలను సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ డివిఎస్ఎన్ రాజు ఆయన కుమారుడు రాజగోపాల్ రాజు వారి గ్రూప్ ఆధ్వర్యంలో మండలంలో చిన్న బొడ్డేపల్లి గ్రామం అనుబంధ గ్రామలైన ఆర్.కొత్తూరు, కే.కొత్తూరు గ్రామాల్లో పేదలకు చీరలు పంపిణీ చేశారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పైల రమేష్, వైసిపి నాయకులు సిద్దాబత్తుల సత్యనారాయణ, ఆర్ఎస్ సత్తిబాబు రాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అభిమానులు పాల్గొన్నారు.

## అరకు ఎంపీని విశాఖ కార్యాలయంలో కలిసిన దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ

### మండలంలో పంచాయితీల అభివృద్ధికి ఎంపీ నిధులు కేటాయించాలని అభ్యర్థన

గూడెంకొత్తవీధి, జూలై 8, ప్రభాతవార్త



మండలంలో పంచాయితీలలో అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీ నిధులను కేటాయించి అభివృద్ధికి సహకరించాలని విశాఖ పట్నం ఎంపీ కార్యాలయంలో దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఎంపీ గొడ్డేటి మాధవిని మర్యాదపూర్వకంగా కలసి అభ్యర్థించారు. ఈ సందర్భంలో మండలంలో పలు సమస్యలపై చర్చించారు. సాను కూలంగా స్పందించిన ఎంపీ మాధవి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మండలంలో పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులందరూ పటిష్టంగా కృషి చేయాలని అన్నారు. మండలంలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా స్థానిక మండల ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రజలకు అవగాహన కల్పించి మరో మారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డికి పట్టం కట్టాలని అందుకు కార్యకర్తల కృషి ఎంతో అవసరమని తెలిపారు. మండలంలోని గృహ సారధులు కన్వీనర్లు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీ గొడ్డేటి మాధవి అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కార్యాలయంలో మహానేత మనసున్న మహారాజు ప్రజల గుండెల్లో నిలిచిన రారాజు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు.

## కోటవురట్ల కేజీబీవీలో వైఎస్సార్ జయంతి వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు



కోటవురట్ల, జూలై 8, ప్రభాతవార్త

మండలంలో కేజీబీవీ స్కూల్లో మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివి సూర్యనారాయణ రాజు పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి వైఎస్సార్‌కి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కొనియాడారు. ఈ సందర్భంగా డివి యువసేన అధ్యక్షుడు చామంతుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు వైఎస్సార్ జయంతి పురస్కరించుకొని గిఫ్ట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సిద్ధ బత్తుల ఉమాదేవి, అనకాపల్లి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పైల రమేష్, కోటవురట్ల జడ్పిటిసి సిద్ధబత్తుల ఉమాదేవి, కోటవురట్ల సర్పంచ్ అనిల్, కైలాస పట్నం సర్పంచ్ పెన్నాడ నూక రత్నం, మాజీ జడ్పిటిసి సభ్యురాలు వంతర వెంకటలక్ష్మి, వైసిపి సీనియర్ నాయకులు సిద్ధ బత్తుల సత్తిబాబు, కేజీబీవీ సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## 24 కేజీల గంజాయితో ముగ్గురు అరెస్టు



నర్సీపట్నం, జూలై 8, ప్రభాతవార్త

అక్రమంగా తరలిస్తున్న 24 కేజీల గంజాయిని పట్టుకొని ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నర్సీపట్నం ఏఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా తెలిపారు. నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గొలుగొండ ఏఎస్సై ఎస్. పూర్ణచంద్రకు వచ్చిన సమాచారం మేరకు ఏటిగైరంపేట వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా చింతపల్లి మండలం బైలుకించంగి గ్రామానికి చెందిన బాపని రవి కుమార్(27) ఒరిస్సా రాష్ట్రం రాళ్లగెడ్డ గ్రామం వద్ద తనకి తెలిసిన వారి పాడు భూముల్లో గంజాయి పండించి తానే అమ్ముతూ ఉండేవాడు. అదే గా ఈ నెల 7న సత్యసాయి జిల్లా బసవన్నపురం గ్రామానికి చెందిన ఎన్నికగారి చైతన్యకుమార్, కురువ శంకరయ్యలకు గంజాయి అమ్మి ఆ గంజాయిని తన మోటారు సైకిల్ పై అక్రమంగా రవాణా చేస్తుండగా ఏటిగైరంపేట వద్ద అరెస్టు చేశామన్నారు. గంజాయిని స్వాధీనం చేసుకొని ముగ్గురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని, వారి వద్ద ద్విచక్ర వాహనాన్ని, రెండు సెల్ ఫోన్లు సీజ్ చేయడం జరిగిందన్నారు. యువత మాదక ద్రవ్యాల వైపు, గంజాయి వైపు వెళ్లకుండా ఉండాలని, అలా వెళితే వారిపై పిడి యాక్టు కేసులు పెడతామని హెచ్చరించారు. నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలో గంజాయి నిర్మూలనకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. గంజాయి బానిస అయిన వారికి ప్రభుత్వం డి అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేశారన్నారు. మరింత నిఘా పెంచుతామన్నారు. రూరల్ సిఐ రమణయ్య, గొలుగొండ ఎస్సై నారాయణరావు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, జూలై 8, ప్రభాతవార్త



అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ 1వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు చెల్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా, అవినీతి రహితంగా నేరుగా లబ్దిదారుల అకౌంట్లోకి నగదు బదిలీ చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారులంతా సీఎం జగన్‌ను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ ఈ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, టౌన్ వైసిపి అధ్యక్షుడు ఏకా శివ 1వ వార్డు ఇన్‌చార్జ్ నల్లబెల్లి రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, బయపురెడ్డి చినబాబు, శిరసపల్లి నాని, కోటప్షన్ మెంబర్ షేక్ రోజా, మహిళ విభాగం మున్సిపాలిటీ అధ్యక్షురాలు గణమ్మ, వైసిపి నాయకులు యాదగిరి శేషు, మున్సిపల్ కమిషనర్ కనకారావు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో ఘనంగా వైఎస్సార్ జయంతి

నర్సీపట్నం, జూలై 8, ప్రభాతవార్త



వైఎస్సార్ జయంతి వేడుకల్లో భాగంగా శనివారం నర్సీపట్నం తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా గల వైఎస్సార్ విగ్రహానికి నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత మహానేత వైఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను దేశవ్యాప్తంగానే కాకుండా విదేశాల్లో సైతం తెలుగువారు ఘనంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఆనాడు రాజశేఖర్ రెడ్డి సుమారు 1475కిలో మీటర్లు పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకొని ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, పావలావడ్డీ రుణాలు, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, 108 వంటి ఎన్నో కార్యక్రమాలు చేశారన్నారు. తండ్రి తగ్గ తనయుడిగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అర్హులకు రాజకీయాలు, పార్టీలు చూడకుండా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ తమరాన అప్పలనాయుడు, 1వ వార్డు ఇన్‌చార్జ్ నల్లబెల్లి రామకృష్ణ మున్సిపల్ కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, బయపురెడ్డి చినబాబు, కరసపల్లి నాని, షేక్ రోజు, టౌన్ వైసిపి అధ్యక్షుడు ఏకా శివ, మహిళ విభాగం మున్సిపాలిటీ అధ్యక్షురాలు గణమ్మ, కార్యదర్శి గంటా లలిత, వైసిపి నాయకులు యాదగిరి శేషు, అన్నపూర్ణ, వరలక్ష్మి, శారద తదితరులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో అపర భగీరథుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

### మనసున్న మహానేత మనషుల హృదయాలు గెలుచుకున్న జననేత భౌతికంగా లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారు : అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్

గూడెంకొత్తవీధి, జూలై 8 ప్రభాతవార్త



మండలంలో స్వర్గీయ ముఖ్యమంత్రి జనహృదయాలు గెలుచుకున్న మహానుభావుడు, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజల మదిలో నిలిచిపోయే మహారాజు మనసున్న మహానేత చిత్రపటానికి పూలమాలవేసి స్మరించారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజలు మెచ్చిన నేత ప్రజల గుండెల్లో చిరాస్థాయిగా నిలిచిన నేత భౌతికంగా దూరమైన ప్రజల మనసుల్లో చిరస్థాయిగా ఉంటారని అన్నారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి రూపంలో ఆయన అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తూ బడుగు బలహీన వర్గాల వారికి న్యాయం చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రి పాలించిన పాలనను సమర్థవంతంగా సాహౌసపేతమైన నిర్ణయాలతో నడిపిస్తు తండ్రికి తగ్గ తనయుడిగా నిరూపించుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోత దేముడు, స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర, రింతాడ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, ఎంపీటీసీ కృష్ణమూర్తి, వైస్ సర్పంచ్ రాంబాబు, వైసీపీ సీనియర్ నాయకులు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి జన్మదిన వేడుకలు

కూనవరం, జూలై 8, ప్రభాతవార్త



దివంగత నేత ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో కూనవరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సెంటర్లో ఉన్న వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఆవుల మరియాదాస్, ఎంపీపీ పాయం రంగమ్మ, జడ్పిటిసి గుజ్జా విజయలు మాట్లాడారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, 108, పావలా వడ్డీ కే రుణాలు లాంటి పథకాలు అమలుపరచి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆ పథకాలను తన తనయుడు వెఎస్ జగన్మోహన్ రెడ్డి కొనసాగిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ ఆలూరి కోటయ్య, గంగాధర్ రావు, వెంకట రామారావు, పూర్ణయ్య, కొండలరావు, అనంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్‌తో విడదీయరాని బంధం.. ఆప్యాయత పలకరింపు మరువరానిది



చోడవరం, జూలై 8, ప్రభాతవార్త

ఆ మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డితో తన అనుబంధం విడదీయరానిదని ఆయన ఆత్మీయ పలకరింపు మరువలేనిదని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. వైయస్ జయంతి సందర్భంగా ఆయనతో తనకున్న అనుబంధాన్ని కొద్దిసేపు పంచుకున్నారు. మొదటిసారిగా మాడుగుల ఎమ్మెల్యేగా గెలుపొంది వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఆయన నాయకత్వంలో పనిచేశానని చెప్పారు. ఎంత బిజీగా ఉన్నా తాను కనపడితే రా అన్నమయ్య అంటూ ఆప్యాయంగా దగ్గర తీసుకునేవారని చెప్పారు. పని మీద వచ్చేవా ఏం కావాలో చెప్పు అని ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ నేనున్నానంటూ నాకు ఒక భరోసా ఇచ్చేవారని ఆ క్రమంలోనే అప్పట్లో మాడుగుల నియోజవర్గ అభివృద్ధికి 400 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని ఇది మహానేత ఇచ్చిన సహకారమనిని చెప్పారు. ఆయన ఆశయాలు సిద్ధాంతాలు ఏనాటికైనా సరే ఆచరణీయమని చెబుతూ అదే బాటలో తండ్రిని మించిన తనయుడుగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదర్శ పాలన ముందుకు సాగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వైఎస్‌కు నివాళులు అర్పించారు.

## నేడు కూనవరంలో జరగనున్న అనంతబాబు బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి

కూనవరం, జూలై 8, ప్రభాతవార్త

కూనవరంలో ఆదివారం వైఎస్ఆర్సిపి నాయకులు ఎమ్మెల్సీ అనంత బాబు, స్థానిక శాసనసభ్యురాలు ధనలక్ష్మిల భారీ బహిరంగ సభ జరగనుంది. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. గ్రామం మొత్తం ఫ్లెక్సీలు, జెండాలతో స్వాగత బోర్డులు ఏర్పాటు చేశారు. విలీన మండలాలైన కూనవరం, విఆర్ పురం, చింతూరు, ఎటపాక మండలాల నుండి భారీ ఎత్తున ప్రజలు హాజరుకానున్నారని పార్టీ వర్గాలు తెలిపారు. ఈ బహిరంగ సభలో పోలవరం నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి నాయకులు పలు హామీలు ఇస్తారో అని ప్రజలంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

**నిరసన ప్రదర్శన..**

అనంతబాబు బహిరంగ సభను నిరసిస్తూ టిడిపి ఆదివాసి జేఏసీ, బిజెపి ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

## దోపిడీ కేసులో ఐదుగురు నిందితుల అరెస్టు

ఎస్.రాయవరం, జూలై 8 ప్రభాతవార్త



దోపిడీ కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు నర్సీపట్నం ఏఎస్పి ఆదిరాజ్ ఎస్ రానా తెలిపారు. శనివారం సాయంత్రం అడ్డురోడ్డులోని నక్కపల్లి సర్కిల్ కార్యాలయంలో ఈ మేరకు పత్రికా సమావేశంను నిర్వహించారు. ఈ నెల 7న నక్కపల్లి గ్రామానికి చెందిన కర్రి రాజేష్ అను వ్యక్తి ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదులో ఎస్.రాయవరం మండలం దార్లపూడి గ్రామానికి చెందిన ఒక యువకుడితో తనకు ఒక యాప్ ద్వారా పరిచయమైందని, ఆ పరిచయంతో ఈ నెల ఒకటవ తేదీన చెల్లాపురం వద్దకు రమ్మనడంతో రాత్రి పదకొండు గంటల సమయంలో వెళ్ళినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడన్నారు. అయితే ఆ యువకుడితో పాటు మరో నలుగురు యువకులు సదరు రాజేష్ మెడపై కత్తిపెట్టి చంపుతామని బెదిరించి అతని నుండి రెండువేల రూపాయల నగదుతో పాటు సెల్ ఫోన్ లాక్కున్నారన్నారు. దీనిపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసినట్లు ఏఎస్పీ తెలిపారు. ఈయన వెంట సిఐ నారాయణరావు, ఎస్ఐ ప్రసాదరావు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్సార్ జన్మదిన వేడుకలు

ఎస్.రాయవరం, జూలై 8, ప్రభాతవార్త

రైతుల గుండెల్లో నిలిచిపోయిన మహా నేత వైఎస్సార్ అని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు అన్నారు. శనివారం వైయస్సార్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రమైన ఎస్.రాయవరం గ్రామ కూడలిలో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన పేదల పెన్నిధి వైయస్సార్ అని వైయస్సార్ అని రైతులకు, వ్యవసాయానికి ఒక గుర్తింపుని తీసుకువచ్చారని, వైయస్సార్ రైతన్నలా ఆలోచించారు కాబట్టే వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పావలా వడ్డీకి రుణాలు, పంటలకు గిట్టుబాటు ధరలు తదితర సంక్షేమ పథకాలను అమలు చేసారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కాకర దేవి, ఎంపిపి కోన లోవలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు కొణతాల శ్రీనివాస్, పోలిశెట్టి పెద ఈశ్వర్రావు, మాతా గురునాధరావు, అల్లాడ నాగరాజు, మల్లె లోవరాజు, వెలగా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



చోడవరం, జూలై 8, ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు శనివారం చోడవరం నియోజవర్గంలో ఘనంగా జరిగాయి. చోడవరంతోపాటు మండలంలోని నియోజకవర్గంలోని వివిధ మండలంలోని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీనిలో భాగంగా చోడవరం కొత్తూరు జంక్షన్‌లోగల వైఎస్ఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ధర్మశ్రీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైయస్సార్ ఈ రాష్ట్రానికి అందించిన సేవలను 108, 104 వాహనాల గురించి వివరించారు. ముఖ్యంగా దివంగత నేతతో తనకున్న అనుబంధాన్ని అన్నమయ్య అంటూ తను ఆప్యాయంగా పలకరించే విధానాన్ని మర్చిపోలేక పోతున్నానని ఆయన అన్నారు. ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికి ఆచరణీయమని ఆయన బాటలోనే ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుకు సాగుతూ రాష్ట్ర సర్వతో అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యరావు, ఎంపీపీ గాడి కాసులమ్మ, సర్పంచ్ బండి నూకలమ్మ శ్రీనివాస్, ఆ పార్టీ నాయకులు బి.సూర్యనారాయణ, నెహ్రూ, పలువురు ప్రజాప్రతినిధులు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే అంకుపాలెం గాంధీ గ్రామం రోలుగుంట గ్రామంలో జరిగిన వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొని నివాళులర్పించారు.



## జాతీయస్థాయి యోగ ఆన్‌లైన్ పోటీలు

మాడుగుల, జూలై 8, ప్రభాతవార్త

చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్రం బెంగళూరు శివ జ్యోతి యోగ కేంద్రం ఆధ్వర్యంలో జాతీయస్థాయి యోగ ఆన్‌లైన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగా కమిటీ డైరెక్టర్ పుల్లేటి సతీష్ శనివారం తెలిపారు. ఈ పోటీలలో 8సం.ల బాల బాలికలు నుండి 80సం.ల స్త్రీలు పురుషులు పెద్దవారు వరకు పాల్గొనవచ్చని తెలిపారు. అలాగే ఈ పోటీలలో పాల్గొనాలని ఆసక్తి కనబరిచేవారు నేటి నుంచి ఈ నెల జూలై 31 లోపు మీ యోగ వీడియోలు పంపించాలని తెలియజేస్తూ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆగస్టు ఫోటో దిగిన మెమొంటోస్ సర్టిఫికెట్స్ అందజేస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9291276900 మొబైల్ నెంబర్‌ను సంప్రదించవలసిందిగా పతంజలి యోగా శిక్షణ కేంద్ర యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు.

## కళ్ళజోళ్ళు పంపిణీ చేసిన సిడివిఎం కమ్యూనిటీ

చోడవరం, జూలై 8, ప్రభాతవార్త



సిడివిఎం కమ్యూనిటీ తరుపున 69 మంది నేత్ర రోగులకు శనివారం ఉచిత కళ్ళజోళ్లు పంపిణీ చేశారు. గత నెల. 20న చోడవరం మండలం అంకుపాలంలో జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరం ద్వారా ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల వైద్యులు సూచించిన పేషంట్స్‌కి శాస్త్ర చికిత్సలు నిర్వహించి వారితో పాటు అవసరమైన వారికి కూడా ఉచిత కళ్ళజోళ్లు పంపిణీ చేసినట్టు సిడీవీఎం కమ్యూనిటీ ఫౌండర్ కొప్పాక రాజేష్ తెలిపారు. పొట్నూరు కిరణ్ కుమార్, అనపర్తి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన డిప్యూటీ సీఎం

మాడుగుల, జూలై 8, ప్రభాతవార్త

మాడుగుల మండలంలో కోట్లాది రూపాయలతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కోటి 25 లక్షల రూపాయలతో నిర్మాణంలో ఉన్న పంచాయతీరాజ్ అతిధి గృహాన్ని జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి కలిసి పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు. అలాగే అస్తవ్యస్తంగా ఉన్న మాడుగుల వడ్డాది రోడ్డును కూడా ఆయన పరిశీలించారు. ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయినప్పటికీ కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభం కావడం లేదని ఈ నేపథ్యంలో త్వరలో పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. అలాగే ఘాటి రోడ్డు కింతలి రహదారిని కూడా మంత్రి పరిశీలించారు ఈ రోడ్డు కూడా మరమ్మతుకు గురవడంతో నిర్మాణాలు చేపట్టాలని స్థానికులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీవీ రామధర్మజ, సచివాలయ కన్వీనర్ బి శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## కానిస్టేబుళ్ళకు రివార్డు

ఎస్.రాయవరం, జూలై 8, ప్రభాతవార్త

ధీర్ఘకాలంగా పోలీసుల నుండి తప్పించుకు తిరుగుతున్న నిందితుడి పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఇద్దరు కానిస్టేబుళ్ళకు ఏఎస్పీ ఆదిరాజ్ యస్ రానా రివార్డు అందించారు. శనివారం సాయంత్రం నక్కపల్లి సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ అనంతరం యస్ రాయవరం కానిస్టేబుల్ ఆర్ శివప్రసాద్ నక్కపల్లి కానిస్టేబుల్ యమ్ మహేష్ లకు నగదు రివార్డులను అందచేశారు. సుధీర్ఘ కాలంగా గంజాయి కేసులో తప్పించుకు తిరుగుతున్న కోన అప్పలరాజు అను ముద్దాయిని చాకచక్యంగా పట్టుకున్నందుకు ఈ రివార్డులను అందచేసినట్లు ఏఎస్పీ తెలిపారు.

## యువత చెడు వ్యసనాలకు బానిస కారాదు : ఏఎస్పీ ఆదిరాజ్ ఎస్ రానా

ఎస్.రాయవరం, జూలై 8, ప్రభాతవార్త

యువత చెడు వ్యసనాలకు బానిస కారాదని నర్సీపట్నం ఏఎస్పీ ఆదిరాజ్ ఎస్ రానా సూచించారు. శనివారం సాయంత్రం అడ్డురోడ్డులోని నక్కపల్లి సర్కిల్ కార్యాలయంలో స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కావడం వలన నేరప్రవృత్తి పెరుగుతుందన్నారు. దీనివలన పోలీసు కేసుల్లో ఇరుక్కోవడమే కాక కుటుంబ పరువు ప్రతిష్టలు దిగజార్చిన వారవుతారన్నారు. నియోజకవర్గ పరిధిలోని హైవే దాభాలలో అనుమతి లేకుండా మద్యం సేవించడం, బెట్టింగులు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అసాంఘిక, చట్టవ్యతిరేఖ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. జూదం, కోడి పందాలు, గంజాయి, హెరాయిన్ వంటి మత్తు పదార్ధాల విషయమై సమాచారం ఉంటే నేరుగా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈయన వెంట నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నారాయణరావు, ఎస్.రాయవరం ఎస్ఐ ప్రసాదరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక లారీ పట్టివేత

చోడవరం, జూలై 8, ప్రభాతవార్త

చోడవరం మండలం ముద్దుర్తి శారద నది నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని పట్టుకున్నట్టు చోడవరం సీఐ బి.శ్రీనివాసరావు శనివారం సాయంత్రం తెలిపారు. అందిన సమాచారం మేరకు రూట్ వాచింగ్‌లో భాగంగా ఈ లారీని పట్టుకుని పోలీస్ స్టేషన్ తరలించినట్టు చెప్పారు. ఎవరైనా ఎక్కడి నుంచి అయినా సరే అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

# వైఎస్‌కు అహ్మదాబాద్‌లో మేయర్ నివాళి

విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి ఏపీ సీఎం జగన్ తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమాలు శనివారం వాడవాడలా ఘనంగా జరిగాయి. గుజరాత్ రాష్ట్రంలోని అహ మ్మదాబాద్‌లో జరగుతున్న జాతీయ, అంతర్జాతీయ మేయర్ల సదస్సులోనూ వైఎస్ సేవలు మరువలేనివని పలు దేశాల మేయర్లు కొనియాడడం గమనార్హం. జీ-20, అర్బన్ 20 సమావేశాల్లో భాగంగా విశాఖ మేయర్ గొలగాని హరివెంకటకుమారి ఈ సదస్సుకు హాజరైన విషయం తెల్సిందే ఈ నేపధ్యంలో వైఎస్ జయంతి వేడుకల్ని అహ్మదాబాద్‌లో మన మేయర్ ఆధ్వర్యంలోనూ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి తిరుపతి మేయర్ శిరీష సహ భూటాన్ జపాన్ మేయర్లు కూడా ఘనంగా నివాళులర్పించారు. వైఎస్ మరణానంతరం పరిణామాల్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సీఎంగా వైఎస్‌తో తమకున్న జ్ఞాపకాల్ని అందరికీ తెలియజేసి పదిలపర్చుకున్నారు.

## జగన్ ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత

7వ పేజీ తరువాయి

గుర్తింపు పొందిన వైఎస్సార్ స్ఫూర్తితో జగన్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా ఉంటోందని అన్నారు. వైఎస్సార్ రైతు దినోత్సవం పురస్కరించుకొని పంట నష్టపోయిన రైతులకు బీమా పంపిణీ డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్ ప్రారంభం వంటి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు.

**పేదల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు వైఎస్సార్**

పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించారు. రాష్ట్ర ప్రజలకు ఆయన సేవలు కలకాలం గుర్తుండిపోతామని అన్నారు.

**రైల్వే నిబంధనల కఠినంగా పాటించాలి**

ట్రైన్లలో ప్రయాణీకులు పేలుడు పదార్థాలు మండే స్వభావం గల పదార్థాలు తీసువెళ్లకుండా కఠిన చర్యలు చేపట్టాలని అప్పుడే అగ్ని ప్రమాదాలు నిరోధించవచ్చని విజయసాయిరెడ్డి అన్నారు. ట్రైన్లలో సిగరెట్ బీడీలు వంటివి కాల్చకుండా కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎయిర్ పోర్టులో ప్రయాణీకులు సామాన్లు తనిఖీచేసే విధంగా ట్రైన్లలోనూ తనిఖీ చేయాలని అన్నారు. రైల్వే నిబంధనలు కఠినంగా పాటించాలని ప్రయాణీకులపై ఒత్తిడి పెంచినప్పుడే ప్రమాదాలు అరికట్టబడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# మహానేతకు ఘననివాళులు

గాజువాక, జులై 8, ప్రభాతవార్త

పెదగంట్యాడ కూడలి వద్ద మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయ్యారు. తొలుత కేక్ కటింగ్ చేసి అనంతరం 100మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి 2004లో ముఖ్యమంత్రి అయిన తర్వాత రెండు రాష్ట్రాలు కలిసి ఉండేటప్పుడు ఈ రాష్ట్ర ప్రజల హృదయాల్లో నిలిచే విధంగా అనేక సంక్షేమ పథకాలు పెట్టారన్నారు. అలాగే ప్రతిపక్ష నాయకుడిగా రంగారెడ్డి జిల్లా నుండి ఇచ్చాపురం వరకు పాదయాత్ర చేసి పాదయాత్రలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని ఒక సారి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించండి అని ప్రజలును కోరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, గొందేశి శ్రీనివాసరెడ్డి, గొందేశి మహేశ్‌రెడ్డి, కొయ్య భారతి, గంట్యాడ గురుమూర్తి, నక్క వెంకటరమణ, అండిబోయిన అప్పారావు, వై.అప్పారావు, గొందేశి రమణారెడ్డి, ములకలపల్లి వెంకటేష్, పిట్టారెడ్డి, పెద్దరెడ్డి, నమ్మిన నూకరాజు, గొందేశి రాము, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, ముల్లు ఆనంద్, జెర్రిపోతుల సురేష్, వానపిల్లి ప్రసాద్, మారిటపూడి ప్రదీప్‌చంద్, గొందేశి అప్పలరెడ్డి, వానపల్లి రెడ్డి, ఫైడరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత ప్రియతమ నాయకులు రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమాల్లో ముత్తంశెట్టి

విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత మన ప్రియతమ నాయకులు కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 6వ వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక శ్రావణ్‌కుమార్ యువజన విభాగం మూడు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ ముత్తంశెట్టి శివనందీష్, భీమిలీ నియోజకవర్గంలో 6వ వార్డు పీఎం పాలెం వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు వస్త్రాలు పళ్ళు పంపిణీ చేశారు. సేవానగర్ సిసిరోడ్లు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కొమ్మాది విలేజ్ చెరువు ఆధునీకరణలో భాగంగా 3కోట్ల 15లోల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కె 1 కాలనీలో కమ్యూనిటీ హాలు సన్ రైస్ పార్క్ నందు ఓపెన్ జిమ్ చిన్న పిల్లలు కోసం ఆటలు పరికరాలు, వాకింగ్ ట్రాక్ కొరకు శంకుస్థాపన ఆర్‌హెచ్ కాలనీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన అనంతరం వేయులవలస జంక్షన్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ నివాళులర్పించారు. అనంతరం బీమిలి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జీవిఎంసీ 1 నుంచి 4 నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న 200 పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కా ంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## రుషికొండ బీచ్‌కు ఎంట్రీ టిక్కెట్లు పెట్టడంపై గంటా శ్రీనివాసరావు ఆగ్రహం

7వ పేజీ తరువాయి

పోయి ఎంట్రీ ఫీజులు పెట్టి పర్యాటకుల నడ్డి విరుస్తున్నారు. ప్రభుత్వం ఈ ఎంట్రీ టిక్కెట్లపై వెంటనే పునరాలోచన చేయ్యాలి అని వివరించారు.

# కార్యకర్తలే పార్టీకి బలం

7వ పేజీ తరువాయి

అన్నారు. పార్టీని నమ్ముకొని పని చేసిన వారికి ఇప్పుడు అన్యాయం జరగదని పార్టీలో ఉన్నత స్థానం లభిస్తుందని ఆయన ఈ సందర్భంగా వారికి సూచించారు. జగన్మోహన్‌రెడ్డిపై నమ్మకం అభిమానం తగ్గలేదు అన్నదానికి పార్టీలో ఈ చేరికలే ఉదాహరణ అని అభిప్రాయపడ్డారు. ముందుగా రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకు కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. పేద మహిళలకు చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ రైతు దినోత్సవం

జగదాంబ, జూలై 8, ప్రభాతవార్త

ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఖరీఫ్ 2022లో పంట నష్టపోయిన రైతులకు లబ్ధికార్యక్రమాలన్ని సిఎం ప్రారంభించారు. శనివారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో రాష్ట్రస్థాయి రైతు దినోత్సవం కార్యక్రమంలో 2022 ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన 10.20 లక్షల మంది రైతన్నలకు చెప్పినమాట ప్రకారం ఈ ఖరీఫ్ ప్రారంభంలోనే రూ.1,117,21 కోట్ల బీమా పరిహారాన్ని బటన్ నొక్కి రైతన్నల ఖాతాల్లో నేరుగా సిఎం జమ చేసారు. వ్యవసాయ ఉత్పాదకాల నాణ్యత నిర్ధారణ కోసం రూ.63.96 కోట్ల వ్యయంతో నిర్మించిన డా.వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లను సిఎం జగన్మోహనరెడ్డి ప్రారంభించారు. ఈ కారక్రమాన్ని రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, జిల్లాస్థాయిలో కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాలులో జిల్లాకలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్, అధికారులు ఈ కార్య క్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అప్పలస్వామి, పశుసంవర్ధకశాఖ అధికారి రామకృష్ణ, జిల్లా మత్స్యశాఖ అధికారి విజయ, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నన్ను ఎదుర్కోలేక తప్పుడు ప్రచారం

నక్కపల్లి జూలై 8, ప్రభాతవార్త

వైసిపిపై చేస్తున్న ఎదురుదాడికి ఎదుర్కొనే దమ్ము లేక నాపై తప్పుడు పోస్టులు పెట్టి కించిపరచాలని చూస్తే ఊరుకోనని, తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు, రాష్ట్రమహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత కోరారు. తనపై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టిన కడప జిల్లా పులివెందులకు చెందిన వర్ర రవీందర్ రెడ్డి పైన ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరుతూ శనివారం సాయంత్రం నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.నారాయణరావుకు నక్కపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ముందుగా అనిత పార్టీ నాయకులతో కలిసి పోలీస్ స్టేషన్ చేరుకొని వర్ర రవీందర్ రెడ్డి పాల్పడిన అనుచితమైన సోషల్ మీడియాలో పోస్టులకు సంబంధించి సీఐ నారాయణరావు ఎస్సై శిరీషలకు వివరించారు. అనంతరం స్థానిక విలేకరులతో అనిత మాట్టాడుతూ వైఎస్సార్ పేటీఎం బ్యాచ్ పనికట్టుకొని భారతిరెడ్డి పిఏ అయినా వర్ర రవీందర్ రెడ్డి తన లెటర్ యాడ్‌పై పార్టీ కార్యకర్తలకు ఖర్చు చేసినట్టు తప్పుడు బిల్లు సృష్టించి సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపిలో పార్టీ కోసం రూపాయల ఖర్చు పెట్టే వాళ్ళు ఉన్నారు తప్ప పార్టీ నుంచి ఏది ఆశించే వారు లేరని ఆ విధంగా 45 సంవత్సరాలు తిరుగులేని విధంగా పార్టీ నడుస్తుందని అనిత అన్నారు. 23 సీట్లు అనుకున్న టీడీపీ ఈనాడు అధికారులకు వస్తదనే అంచనాలకు రావడంతో ఇటువంటి తప్పుడు కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇటువంటి తప్పుడు పోస్టులు పెట్టిన రవీందర్ రెడ్డిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయమని కోరడం జరిగిందని అన్నారు. ఈ రవీందర్ రెడ్డి తనపైనే కాకుండా పవన్ కళ్యాణ్ భార్యపైన భువనేశ్వర్ పైన ఇలా తప్పుడు పోస్టులు పెడుతూ ఆనందం పొందుతున్నారని, సిగ్గు లేదా అని విమర్శించారు. మహిళలపైనా ఇటువంటి చర్యలు పాల్పడుతున్న రవీందర్ రెడ్డిపై ఎందుకు చర్య తీసుకోవట్లేదని మహిళా కమిషన్ చైర్పర్సన్ వాసిరెడ్డి పద్మను, హోం మంత్రి వనితను ప్రశ్నించారు. దమ్ముంటే సెమినార్కు సిద్ధంగా ఉన్నానని సెమినార్ పెట్టండి అక్కడే తేల్చుకుందామని, అంతేతప్ప, ఇటువంటి పోస్టులు పెట్టి కించి పరచాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తక్షణమే పులివెందులకు చెందిన వర్ర రవీందర్ రెడ్డిని అరెస్ట్ చేసే దమ్ము పోలీసులు లేదని ఒక వేశ చేస్తే డీజీపీ నుంచి కిందస్థాయి వరకు ఉన్న పోలీస్ అధికారులను సన్మానం చేస్తానని అన్నారు. ఆమెతో పాటు మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, రాష్ట్ర, జిల్లా, మండల పార్టీ నాయకులు కురం దాసు నూకరాజు, గింజల లక్ష్మణరావు, గోసల చిన్న తాతారావు, నానేపల్లి రాఘవులు, గుర్రం రామకృష్ణ, అమలకంటి అబద్ధం, అయిరంపూడి అప్పలరాజు, గింజల శ్రీనివాసరావు, పిక్కిరాంబాబు, కోదండరావ్, గంగరాజు, కర్రి వెంకట సత్యనారాయణ, కోసూరు శీను, కక్కిరాల సురేష్, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, గిడుతూరి బాబ్జి, పిక్క సత్తయ్య, బొందు బాబురావు, మీసాల (బాబులు) ఉమామహేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ప్రపంచ తెలుగు ఐటి మహాసభలో పాల్గొనవలసిందిగా మంత్రి అమర్నాధ్‌కు ఆహ్వానం

విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

సింగపూర్‌లో ఆగస్టు 6వ తేదీన సింగపూర్లోలో ఆగస్టు 6వ తేదీన సింగపూర్లో జరగనున్న సింగపూర్ ఎక్స్ పోలో పాల్గొనవలసిందిగా ప్రపంచ తెలుగు ఐటీ మహాసభల ప్రతినిధులు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్‌ను ఆహ్వానించారు. మంత్రి అమర్నాధ్‌ను ఆహ్వానించారు. మంత్రి అమర్నాధ్‌ను వీరు శనివారం సర్క్యూట్స్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆహ్వాన పత్రం అందించడంతో పాటు ఎక్స్పో పోస్టర్ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు మంత్రి అమర్నాధ్‌ను కలిసి వారిలో ప్రపంచ తెలుగు ఐటీ కౌన్సిల్ ఛైర్మన్ ఎం సందీప్‌కుమార్ కౌన్సిల్ మెంబర్ జి రాకేష్, తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె పవన్ తులసి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె సోమశేఖర్‌రెడ్డి ఏపీఐటి ఏ జనరల్ మేనేజర్ సి హేమచంద్ర రెడ్డి ఉన్నారు.

# సీఐ స్వర్ణలత కేసులో సినిమా ట్విస్టులు

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

విశాఖకు చెందిన మహిళా రిజర్వు ఎన్స్పెక్టర్ స్వర్ణలత కేసులో సినిమా ట్విస్టులు వెలుగులోకి వస్తున్నాయి. నోట్ల మార్పిడి కేసులో ఆమె అరెస్టు కావడం పోలీసు శాఖలో సంచలనంగా మారింది. రూ.2 వేల మార్పిడి వ్యవహారంలో దొరికిపోయిన సీఐ స్వర్ణలతకు సంబంధించి కీలక విషయాలు బయటపడ్డాయి. వృత్తిలో అనేక రకాల ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె ప్రవృత్తి పరంగా వెండితెరపై మక్కువ ఏర్పర్చుకున్నారు. తాను నటిస్తున్న ఏపీ 31 చిత్ర నిర్మాణ వ్యవహారాల పర్యవేక్షణలోనూ స్వర్ణలత భాగస్వామి అయినట్లు సమాచారం. అందుకు అవసరమైన డబ్బుల కోసమే నోట్ల మార్పిడిలో కీలకంగా వ్యవహరించారా అనే విమర్శలు వస్తున్నాయి. కొందరు రియల్టర్లతోనూ ఆమెకు పరిచయాలు ఉన్నాయి. వారి నుంచి కమీషన్ నోట్ల మార్పిడిలో కీలకంగా వ్యవహరించారా అనే విమర్శలు వస్తున్నాయి. కొందరు రియల్టర్లతోనూ ఆమెకు పరిచయాలు ఉన్నాయి. వారి నుంచి కమీషన్ తీసుకున్న సీఐ స్వర్ణలత నోట్ల మార్పిడి చేసుకోవాలని చూసేవారికి కొన్ని ప్లాట్లు కూడా బుక్ చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.

**సినిమాలపై ఆసక్తి...**

నోట్ల మార్పిడి వ్యవహారంలో బెదిరించి డబ్బులు గుంజిన కేసులో ఏఆర్ సీఐ స్వర్ణలత అరెస్టు కావడం సంచలనం సృష్టిస్తోంది. ఇది పక్కన పెడితే మేడం గారికి సినిమాలపై ఎంతో ఆసక్తి... దాంతోనే కొంత కాలంగా ఓ పాటకు డ్యాన్స్ చేశారు... ఆ సాంగ్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో హల్చల్ చేస్తుంది. సినిమాల్లో నటించాలనే మోజుతోనే తప్పులు చేసి చివరకు అరెస్ట్ అయ్యి జైలు పాలైనట్టు సంభందిత శాఖలోనే చర్చించుకొంటున్నారు.

**సిఐ స్వర్ణలతకు రిమాండ్ : విశాఖ పోలీస్ శాఖ**

నగర ఆర్మడ్ రిజర్వు మహిళా ఆర్.ఐ (హోంగార్డ్స్) బి.స్వర్ణలతతో పాటుగా ఆర్మడ్ రిజర్వు కానిస్టేబుల్ ఎం.హేమ సుందర్ శుక్రవారం అరెస్టు అయిన విషయం విధితమే. క్రైమ్ కేసులో అరెస్టు చేసిన సదరు మహిళా ఆర్.ఐ, ఆర్మడ్ రిజర్వు కానిస్టేబుల్‌ను రిమాండ్‌కు తరలించడం జరిగిందని విశాఖ పోలీస్ శాఖ ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం పోలీసు శాఖా క్రమ శిక్షణా చర్యలలో భాగంగా ఇరువురిని సస్పెండ్ చేసినట్టు పేర్కొన్నారు.. నగర పోలీసు శాఖ చట్టప్రకారం తన విధులు నిర్వర్తిస్తుందనీ, కేసులు పరిష్కరించే క్రమంలో అందరితోనూ పారదర్శకంగా వ్యవహరిస్తూ, చట్ట వ్యతిరేక చర్యలు ఎవరు చేపట్టినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా ప్రజలకు నగర పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

## వైఎస్ జన్మదిన వేడుకలకు దూరంగా ఉన్న 86వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు

7వ పేజీ తరువాయి

వైసీపీ శ్రేణులను ఉత్తేజ పరిచేందుకు నియోజవర్గం పెద్దలు, మూడు జిల్లాలకు కోఆర్డినేటర్, పార్టీ అధ్యక్షులు, దృష్టి పెట్టకపోతే పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదు, కార్యకర్తలను కాపాడుకుంటారు, షాడో వైసిపి కార్పొరేటర్ కాపాడుకుంటారా పార్టీ పెద్దలు తెలుసుకోవలసిన సమయం ఆసన్నమైంది. కార్యకర్తల విలువలు తెలుసుకుంటే పార్టీకి జవసత్వాలు వస్తాయని రాజకీయ విశ్లేషకులు ప్రజాసంఘాలు అభిప్రాయం పడుతున్నాయి.

# ఎస్సీ, ఎస్టీ, బిసిలు రాజ్యపాలకులుగా ఉండాలన్నదే అంబేద్కర్ లక్ష్యం

## ముఖ్యఅతిథి అంబేద్కర్ వాది జె.బి.రాజు



జగదాంబ, జూలై 8, ప్రభాతవార్త

ఎస్సీ,ఎస్టీ,బిసిలకోసం సింహగర్జన చేసిన డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ అని అంబేద్కర్ అవార్డుగ్రహీత ఐఎఎస్ ఆఫీసర్ జె.బి.రాజు కొనియాడారు. రామాటాకీస్ సమీపంలో గల అంబేద్కర్ భవన్‌లో జరిగిన అంబేద్కర్ ఆలోచనా ఫౌండేషన్ (అ.ఆ ఫౌండేషన్) దశాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తు ప్రతి ఒక్కరు అంబేద్కర్ స్ఫూర్తితో పనిచేయాలన్నారు. తాను గ్రామ గ్రామం తిరిగి బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి బుర్రకథలు, పాటలు పాడుతూ అంబేద్కర్ భావాలను, ఆశయాలను ప్రతి ఒక్కరికి తెలియచేసేవాడినన్నారు. బావుల్లో, చెరువుల్లో నీరు పట్టుకోవడానికి అడ్డుపడేవారికి సింహస్వప్నంలా మారి అదే బావుల్లో, అదే చెరువులో నీళ్ళు తాగి సవాల్ విసిరిన సింహస్వప్నం డా .అంబేద్కర్ అని కొనియాడారు.ఎస్సీ,ఎస్టీ,బిసి ప్రజలు ఈ దేశానికి పాలకులుగా ఉండాలని అంబేద్కర్ నిర్ణయించుకున్నారని తెలిపారు. అంబేద్కర్‌పై తన ప్రాణం ఉన్నంతవరకు అంబేద్కరిజంను పలు ప్రాంతాల్లో వ్యాపింపచేస్తానన్నారు. సమాజంలో ఉన్న దుర్మార్గపు వ్యవస్థవైపు మనం చూడకూడదని, మన విజ్ఞానంతో పైకి రావడానికి కృషిచేయాలని, అంబేద్కర్ ఆశయసాధనే లక్ష్యంగా పనిచేయాలన్నారు.రానున్న ఎన్నికల్లో కుతంత్ర, మతోన్మాద పార్టీ బిజెపిని గద్దె మీద నుంచి కూలదోయాలని పిలుపునిచ్చారు.సభాధ్యక్షతవహించిన రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయసాధనకు ఎంతో కృషిచేస్తున్న జెబిరాజును 2023 సంవత్సరానికిగాను 'అంబేద్కర్' పురస్కారంతో ఘనంగా సన్మానిస్తున్నామన్నారు. అ.ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పినిపె వెంకటరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోను అంబేద్కరిజంపై పూర్తి అవగాహన కల్గిస్తున్నామన్నారు. అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు.ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన ఎస్సీ న్యాయవాదులందరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ అవార్డు గ్రహీత, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ , అంబేద్కర్ వాది జెబిరాజును ఘనంగాసన్మానించారు. ఈకార్యక్రమంలో అఆ ఫౌండేషన్ పార్లమెంటరీ కన్వీనర్ డా.తిగురుపల్లిబోసుబాబు, నగర అధ్యక్షుడు వాగుపల్లిచిన్నారావు,పాయకరావుపేట నియోజకవర్గం ఎంపిటిసి కుంచేమధు,హైకోర్టు న్యాయవాది ఐ.ఎం.అహ్మద్, అంబేద్కర్ భవన్ బొడ్డుకళ్యాణరావు,జయప్రకాష్,హైకోర్టు న్యాయవాది సుధాకర్, మహిళా నా ్యయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ వికాస్ పరిషత్ ప్రగతికి సభ్యులు కృషిచేయాలి



జగదాంబ, జూలై 8, ప్రభాతవార్త

వన్‌టౌన్‌లో గల ఆర్యవైశ్య యువజన సంఘం భవన్‌లో భారత్‌వికాష్ పరిషత్ విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో బివిపి శాఖలు చేపట్టవలసిన భాధ్యతలుఅనే అంశంపై సభ్యులందరికోసం వర్ క్షాప్ నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ప్రాంత అధ్యక్షులు వంకాయలసన్యాసిరాజు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన సభ్యులు ఉద్దేశించి ప్రసంగిస్తూ భారత్ వికాష్‌పరిషత్ ప్రగతికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థిని విద్యార్థులకు దేశభక్తిని పెంపొందించేందుకు భారతదేశ స్థాయిలో ఏర్పాటైన ఏకైక సంస్థ భారత్‌వికాస్‌పరిషత్ అని తెలిపారు. బివిపి విశాఖపట్నం శాఖ అధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు జాతీయస్థాయి ప్రతినిధులు ధూళిపాల శాస్త్రీ, రమేష్‌చంద్‌జైన్, ప్రాంతీయస్తాయి ప్రతినిధులు ఎంవివి సత్యనారాయణ, డాక్టర్ అనూరాధ, రాష్ట్ర సంస్కార్ ప్రముఖ్ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ పాల్గొని భారత్ వికాస్ పరిషత్ జాతీయస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపడుతున సేవాకార్యక్రమాలను తమ ప్రసంగాల ద్వారా తెలిపారు. అధేవిధంగా సేవా అనే అంశంపై పిఎస్ అవధాని, శాఖల కార్యవర్గ సభ్యులు వారి భాధ్యతలు అనే అంశంపై డిఎస్ఎస్ వర్మ సంపర్క్ అనే అంశంపై ఎస్.గోపాలరావు , మహిళా సాధికారకత అనే అంశంపై తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ లక్ష్మీబాయిశాఖ ప్రతినిధులు ఎంఎస్ఎల్ శౌలజ, సత్యశ్రీ విశాఖపట్నం శాఖ కార్యదర్శి జీఎస్‌వి మాణిక్యాలరావు,సీనియర్ సభ్యులు కొణతాలరాజు, సిహెచ్‌వి సత్యనారాయణ, ఎస్.సోమరాజు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కోలాగురువులు

జగదాంబ, జూలై 8, ప్రభాతవార్త



విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని పలు వార్డుల్లో నిర్వహించిన మహానేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకల్లో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ విశాఖ దక్షిణ నియోజకవర్గ మాజీ సమన్వయకర్త కోలా గురువులు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా39వ వార్డు ముఖ్యనాయకులు బి.అచ్చిబాబు, ఎం.నల్లబాబు, డి.తాతారావు ఆధ్వర్యంలో అక్షిటాకీస్ వద్ద నిర్వహించిన వేడుకల్లో గురువులు పాల్గొని దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. 31వ వార్డులో పార్టీ సీనియర్ నాయకులు రమణారెడ్డి ఆధ్వర్యంలో భీమ్‌నగర్ వద్దఉన్ననిరాశ్రయుల వసతి గృహంలో నిర్వహించిన వేడుకల్లో గురువులు పాల్గొని వృద్ధులకు టిఫిన్లు అందచేసారు. 34వ వార్డు పార్టీ ముఖ్య నాయకులు జి.అప్పన్న, రమేష్, సురేష్ ఆధ్వర్యంలో అచ్చియ్యమ్మపేటలో నిర్వహించిన వేడుకల్లో గురువులు పాల్గొని రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్య నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# స్టీల్‌ప్లాంట్ రక్షణకు పోరాటాలు ఉధృతం చేయాలి

## యుపిఎస్‌సి మాజీ సభ్యుడు,ప్రొ.కెఎస్ చలం -ముగిసిన 24 గంటల దీక్షా శిబిరం

జగదాంబ, జూలై 8, ప్రభాతవార్త

ప్రజల సంపద అయిన వైజాగ్‌స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే ఉండేలా కాపాడుకోవడానికి ప్రజలు పోరాటాలు ఉదృతం చేయాలని యుపిఎస్‌సి మాజీ సభ్యుడు,ప్రొఫెసర్ కెఎస్ చలం పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు రక్షణకు సిపిఎం ఉత్తరాంధ్ర జిల్లాల కార్యదర్శులు 24 గంటల దీక్షా శిబిరంముగింపు సభకు ఆయన విచ్చేసి ప్రసంగించారు. ముందుగా దీక్షా శిబిరంలో పాల్గొన్న కె.లోకనాధం, ఎన్.జగ్గునాయుడు,పి.అప్పలనరస, పి.సూర్యనారాయణ,డి.గోవిందరావు, వెంకటరమణలకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క విశాఖలోనే సుమారు 50 వేల ఎకరాలు ప్రభుత్వ సంస్థల భూములున్నాయన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ సంస్థల భూములను సుందర విశాఖ తీరాన్ని స్వాహా చేయడానికి కుట్ర జరుగుతుందన్నారు. శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అదానీకోస్ట్‌గా మారుస్తున్నారన్నారు. వ్యాపారులే ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగి కోట్లుసంపాదించుకుంటున్నారని ఆరోపించారు.కోట్ల ధనం సంపాదించిఎన్నికల్లో వెచ్చించి చట్టసభల్లో అనుకూలంగా చట్టాలుచేసుకుని అవినీతికి అడ్డాగా మారే ర్చసారన్నారు.రాజ్యాంగంలో ఆర్టికల్ 38 ప్రకారం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఆయా ప్రభుత్వాల చేతిలోనే ఉండాలని ఉందని, కానీ కేంద్రప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టడం ప్రైవేటు వ్యక్తులకు దోచిపెట్టడమేనని విమర్శించారు. దీక్షకు సంఘీభావంగా ఎఐటియుసి, టిఎన్‌టియుసి, సిఎఫ్‌టియుసి, ఐఎన్‌టియుసి, హెచ్ఎంఎస్, ఎంసిసిఐ నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లాకార్యవర్గ సభ్యుడు ఆర్‌కెఎస్‌వి కుమార్, జిల్లాకార్యవర్గ సభ్యుడు టి.రమణారావు, డి.పద్మ, డి.జగన్, డి.అప్పలరాజు, పబ్లిక్ సెక్టార్ కోఆర్డినేషన్‌సభ్యుడు ఎస్.జోతీశ్వరరావు, పీపుల్‌ఫర్ ఇండియానాయకులు బిఎల్. నారాయణ, షీలానగర్ గ్రామ అసోసియేసన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించిన వైవి సుబ్బారెడ్డి,ఎమ్మెల్యే నాగిరెడ్డి



అగనంపూడి, జూలై 8, ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతిని బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పూర్ణానంద శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మూడు జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి,నాగిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా వైయస్‌విగ్రహానికి పూలదండలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైయస్‌రాజశేఖర్‌రెడ్డి ప్రతి పేదవాడు ఉన్నత చదువులు చదవాలని, ఫీజు రియంబర్స్‌మెంట్ తెచ్చిన ఘనత ఆయనదేనన్నారు. ఉచిత వైద్యం ఎందకు ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టారన్నారు. అనేక సంక్షేమ పథకాలు, ప్రవేశపెట్టారని తెలిపారు. ఎమ్మెల్యేనాగిరెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి హయాంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంలో ఆయకు ఆయనే సాటి అని కొనియాడారు. గాజువాక ఇన్‌చార్జి దేవన్‌రెడ్డి మాట్లాడుతూ నేడు వైయస్ ఆశయాలు జగన్మోహన్‌రెడ్డి తీరుస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వరలక్ష్మీప్రసాదు, ఎలమంచిలి అప్పారావు,జెర్రిపోతుల సోమినాయుడు, ఎదురురాజేష్,గుర్రంశ్రీను, కరణంశ్రీను, దానబాల అప్పలనాయుడు, మామిడిశ్రీఉ, కొయ్యరమణారెడ్డి, వ్యాస్‌శర్మ, గిద్దాడ సత్యవతి, కర్రిరమణమ్మ, అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

**రోగులకు పండ్లు పంపిణి చేసిన కార్పొరేటర్:**

85వ వార్డు కార్పొరేటర్ ఎల్లపు వరలక్ష్మిప్రసాద్ వైయస్సార్ జన్మదిన సందర్భంగా అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రులు రోగులకు గాజువాక వైఎస్సార్సీపి ఇన్‌చార్జి దేవాన్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణి చేసారు. ఈకార్యక్రమంలో దానబాల అప్పలనాయుడు, గుర్రంశ్రీను, సమర తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన డిప్యూటీ సిఎం బూడి కలెక్టర్ రవి పటాన్ శెట్టి

మాడుగుల, జూలై 8, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల దేవరపల్లి మండలంలోని పలు గ్రామాలలో నిర్మించిన అభివృద్ధి కార్యక్రమాలను శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు కలెక్టర్ రవి పటాన్ శెట్టితో కలసి ప్రారంభించారు. వీటిలో భాగంగా మండలంలోని ముషిడిపల్లి గ్రామంలో రూ.40 లక్షలతో ఏర్పాటు చేసిన నూతన సచివాలయ భవనాన్ని, కాశీపురం గ్రామంలో రూ.20.80 లక్షలతో నిర్మించిన నూతన వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, 20.80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ (గ్రామీణ ఆసుపత్రి) భవనాన్ని ప్రారంభించారు. అలాగే తెనుగుపూడి గ్రామం లో నూతన గ్రామ సచివాలయ భవనం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ (గ్రామీణ ఆసుపత్రి) భవనాలు ప్రారంభించారు. ఆసుపత్రిలో అందిస్తున్న అరోగ్య సేవలపై, అందుబాటులో ఉంచవలసిన మందులపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. అభివృద్ధి భవనాలు ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు అందుబాటలోకి తీసుకుని వస్తున్నామని గ్రామస్తులతో మాట్లాడుతూ మంత్రి ముత్యాల నాయుడు చెప్పారు. దివంగత నేత రాష్ట్ర వైఎస్ రాజశేఖర్ రెడ్డి నూతన విగ్రహన్ని ఆవిష్కరించిన తదుపరి జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొని కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు అనురాధ, నాలుగు మండలాల నాయకులు ప్రజా ప్రతినిధులు, మండల గ్రామ స్థాయి అధికారులు, పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి పాలనలో సంక్షోభంలో పంచాయతీలు: బుద్ద నాగజగదీష్

అనకాపల్లి, జూలై 8, ప్రభాతవార్త



వాలంటరీ వ్యవస్థలను ప్రోత్సహించడానికి పంచాయతీలను వైసిపి ప్రభుత్వం అనకాపల్లి జిల్లాలో 640 గ్రామ పంచాయతీలను సంక్షోభంలో ముంచిందని తెలుగుదేశంపార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీశాసనమండలి సభ్యులు బుద్దనాగజగదీశ్వరరావు జగన్‌రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అనకాపల్లి జిల్లాలో 640 పంచాయతీలకు 21,22,15వ ఆర్థిక సంవత్సర నిధులు 16,72,51,824 ప్రభుత్వం కేటాయిస్తూ విద్యుత్‌చార్జీలకు పంచాయతీ బకాయిలను వసూలు చేసుకోవడానికి ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ప్రజల చేత ఎను ్నకోబడిన సర్పంచులు వార్డు సభ్యులను వైసిపి ప్రభుత్వం బిచ్చగాళ్ళును చేసిందన్నారు. పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వలేక ఇలా ప్రజల నుండి చేతులు చాచి బిచ్చం ఎత్తుకుని వారికి జీతాలు ఇస్తున్నారని, ఇటువటి పరిస్థితుల్లో గ్రామాల అభివృద్ధి చేయలేక, సర్పంచులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారని నాగజగదీష్ అన్నారు. అలాగే 2022-23 15వ ఆర్థిక సంఘం నిధులు 988 కోట్లు కేంద్రం విడుదల చేయగా 250కోట్లుకోతల విధించి 738 కోట్లను విడుదల చేస్తామని పంచాయతీల విద్యుత్ బకాయిలకు జమ చేసుకోమని విద్యుత్ శాఖకు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఈ నిధులు గురించి వైసిపి సర్పంఉలు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడించడంతో నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు నిధులను కరెంటు చార్జీలను జమ చేసుకోమని చెప్పడం జగన్‌రెడ్డి పంచాయతీలను నిర్వీర్యం చేస్తున్నారని, 73,74 రాజ్యాంగసవరణల ద్వారా స్థానిక సంస్థల అభివృద్ధి నిమిత్తం కేంద్రప్రభుత్వం 14,15 ఆర్థిక సంవత్సరానికి కేంద్రప్రభుత్వం విడుదలచేసే నిధులన్నింటిని జగన్‌రెడ్డి తన స్వలాభంకోసవ నిధులను దారి మళ్ళించిపంచాయతీల అభివృద్ధిని కుంటుపరిచారని న్నారు. లక్షల ఖర్చుపెట్టి ఎన్నికల్లో గెలిచి గ్రామాలు అభివృద్ధి చేసి మంచి పేరు సంపాదించుకోఆలని యువతరానికి నిరాశపరిచారని, తమగ్రామాల్లోకనీసం బ్లీచింగ్ చల్లడానికి కూడా నిధులు లేక రోడ్లమీద అడుక్కోవాల్సి న పరిస్ ్థితి ఏర్పడిందన్నారు. పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందికి వేతనాలు ఇచ్చే పరిస్ ్థితి లేక సర్పంచి లే ఇంటింటికి తిరిగి చెత్త సేకరించే పరిస్ ్థతులు జగన్‌రెడ్డి తీసుకొచ్చారని నాగజగదీస్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీలకు ప్రభుత్వం చెల్లించాల్సిన పదివేల కోట్లు పంచాయతీ ఖాతాలకు జమ చేయకుండా వైసిపి ప్రభుత్వం కాజేసిందని, పంచాయతీలకు చెందిన నిధులను దేనికి ఖర్చు చేసారని దానిపై నేటి వరకు ఎటువంటి వివరణ ప్రభుత్వం ఇవ్వలేదని, అలాగే ఉపాధి హామీ పథకానికికేంద్రం ఇచ్చే నిధుల్లో కూడా రాష్ట్రప్రభుత్వం కక్కుర్తిపడి ఆ నిధులను కూడా దారి మళ్ళించారన్నారు. ఇంటింటికి మంచినీరు ఇవ్వాలని కేంద్రం నిధులు ఇస్తే దానికి మా ్యచింగ్ ఫండ్స్ విడుదల చేయడంలో కేంద్రం ఇచ్చే నిధులను సద్వినియోగంచేసుకోవడంలో జగన్‌రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని నాగజగష్ విమర్శించారు. గాంధీజి కలలు కన్న గ్రామస్వరాజ్యానికి తూట్లుపొడిచారని అభివృద్ధి నిరోధకులుగా చరిత్రలో మిగిలిపోతారని రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికిసిద్ధంగా ఉన్నారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పంచాయతీ సర్పంచులు చౌడువాడ సర్పంచ్‌దాడిఎరికినాయుడు, వెదురుపత్తి సర్పంచ్ కొయ్యశ్రీనివాస్, ఆవరాజ్యం సర్పంచ్ వియ్యపు నానాజీ పోతిరెడ్డిపాలెం సర్పంచ్ ఇతనిశెట్టి సన్యాసినాయుడు, జంపాల సర్పంచ్ దేవకినాయుడు, చోడవరం మండలంరాయపు రాజుపేట సర్పంచ్ బొడ్డేడ రామునాయుడు, రాంబిల్లి సర్పంచ్ యనమరెడ్డిశ్రీనివాసరావు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు డాక్టర్ వైఎస్ఆర్

జగదాంబ, జూలై 8, ప్రభాతవార్త

దివంగత నేత వైయస్సార్ చేసిన రాష్ట్రసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించారని 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, వైసిపి సీనియర్ నాయకులు కోడిగుడ్ల శ్రీధర్ అన్నారు. నగర వైసిపి పార్టీ కార్యాలయంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం విశాఖదక్షిణ నియోజకవర్గ శాసనసభ సభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 41వ వార్డ వైసిపి సైన్యంతో కలిసి రక్తదానం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదేకోవలో తండ్రికిమించిన తనయుడిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చరిత్రలో నిలిచిపోయే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందిస్తూఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారనిఅన్నారు. వచ్చేఎన్నికల్లో మళ్ళీ వైసిపి ప్రభుత్వం అఖండ మెజార్టీతో అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. రక్తదాన శిబిరంలో అత్యధికంగా 41వ వార్డు తరుపున అధిక సంఖ్యలో యువకులు రక్తదానం చేసారని వారిని ప్రోత్సహించిన 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్లపూర్ణిమ , శ్రీధర్‌కి వైఎస్సార్సీపిపార్టీ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు అభినందించి జ్ఞాపిక అందచేసారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార ్యక్రమంలో వైసిపి 41వ వార్డు నాయకులు వేలంగినిరావు, కుమార్,చిన్ని, ప్రభాత్, రమేష్, చరణ్, మనోజ్, గోవింద్, శ్రీను మహిళా కార్యకర్తలు అన్నపూర్ణ, దేవి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ జయంతి..రాష్ట్ర రైతుల కళ్లల్లో'కాంతి

## మండలంలో ఘనంగా వైఎస్ఆర్ 74వ జయంతి వేడుకలు

కొయ్యూరు, జూలై8, ప్రభాతవార్త

రాష్ట్రంలో రైతుసంక్షేమంకోసం తొలిత ప్రత్యేకకార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం దివంగత వైఎస్ఆర్‌నాయకత్వంలో ప్రభుత్వమేనని, వైఎస్ఆర్ రైతుసంక్షేమంకోసం కార్యాచరణచేసేరు. దానిని ఇప్పుడు అతని తనయుడు సిఎంజగన్ అమలుపరుస్తున్నారని ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటీసి వారాణశారాజు, వైసిపి మండలఅధ్యక్షుడు జల్లిబాబులు, వైఎస్ఎంపిపి అప్పనవెంకటరమణ, చింతపల్లి ఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ తదితరులు అన్నారు. దివంగతనేత డా.వైఎస్ఆర్ 74వ జయంతి వేడుకలను శనివారం మండలంలోని నల్లగొండ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపినేతలు మాట్లాడుతూ–వైఎస్ఆర్ జయంతి అంటే రైతుజయంతిగా అభివర్ణించారు. అతని ఆశయాలను తనయుడు జగన్ రైతుభరోసా, 90శాతం సబ్సిడీపై విత్తనాల పంపిణీ, తదితర అనేక కార్యక్రమాలద్వారా అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బిసిడైరెక్టర్ గాడినాగమణి, సీనియర్‌నేత గాడిసత్యనారాయణ, డౌనూరు ఎంపిటిసి బిడిజనప్పారావు, సర్పంచులసంఘం అధ్యక్షుడు ముసిలినాయుడు, మాజీఎంపిటిసి ధోనిబాబ్జీ, సిలాపురుషోత్తం, పాటిసింగ్‌దొరెడ్, వనబాలు, తదితర సర్పంచులు, ఎంపిటిసీలు, అభిమానులు పాల్గొని దివంగత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



మొరకముడిదాం, జూలై 8, ప్రభాతవార్త

దివంగతనేత రాజశేఖర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం మెరకముడిదాం మండలంలో జడ్పీటీసీ మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి జడ్పీచైర్మన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర ్భం గా ఆయన మాట్లాడుతూ మరణం లేని వ్యక్తి ప్రతి పేద బడుగు బలహీన వర్గాల గుండెల్లో గుడి కట్టుకున్న టువంటి వ్యక్తి రాజశేఖర్‌రెడ్డేనన్నారు. రాజశేఖర్‌రెడ్డి ఒకడుగు ముందుకేస్తే తనయుడు జగన్మోహన్‌రెడ్డి మరో రెండు అడుగులు ముందుకు వేసి పేద బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సాఆర్‌సిపి పార్టీ అధ్యక్షుటు టి.వేణుగోపాల్‌రావు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిరివూరి రమణరాజు, మాజీ జడ్పీటీసీ కె.వెంకటరావు, మండల జెఎసీ కన్వీనర్ రాము, మండల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సిపి అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మన పార్లమెంటు పుస్తకావిష్కరణ



విజయనగరం టౌన్, జూలై 8, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మకమైన భారత పార్లమెంటు విశేషాలపైన, లోక్‌సభ, రాజ్యసభలపై ఇప్పటి వరకు జరిగిన లోక్‌సభ ఎన్నికలపైన తెలుగు భాసా పరిరక్షణ సమితి అధ్యక్షులు, ప్రముఖ రచయిత సముద్రాల గురుప్రసాద్ రాసిన మన పార్లెమెంటు అనే పుస్తకాన్ని శనివారం ఉదయం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. 1921 అప్పటి పార్లమెంటు శంకుస్థాపన నుంచి 2023మే 28వ తేదీప్రస్తుత పార్లమెంటు ఆవిర్భావం వరకు గల అనేక విశేషాలతో పుస్తకం బాగుంటుందని మంత్రి అభినందించారు. భారతీయ జనత పార్టీ రాష్ట్ర నాయకు లు భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బూర జగ్గారావు, రచయిత గురుప్రసాద్ పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడికి రూ.25వేలు సాయం



విజయనగరం రూరల్, జూలై 8, ప్రభాతవార్త

విజయనగరం మండలం జొన్నవలస చెందిన కిడ్నీ బాధితుడు అట్టాడ రవితేజకు ఆ గ్రామ వైసిపి నాయకులు రూ.25 వేలు సాయం అందించారు. జడ్పీటీసీ కెల్ల శ్రీనివాసరావు, సర్పంచ్ కంది రమాదేవి, గ్రామ వైసిపి పార్టీ అధ్యక్షుడు కంది గణపతి, వార్డు సభ్యులు, కార్యకర్తలు శనివారం ఆ మొత్తాన్ని బాధితుడు కుటుంబ సభ్యులకు అందజేశారు.

## గడపగడపకు జనసేన కార్యక్రమం



భోగాపురం (పూసపాటిరేగ), జూలై 8, ప్రభాతవార్త

పూసపాటిరేగ మండలంలో కొత్త కొప్పర్ల పంచాయతీలో లోకం మాధవి గడపగడపకు జనసేన కార్యక్రమంలో భాగంగా, ప్రతి ఇంటికి వెళ్ళి, ప్రస్తుత ప్రభుత్వ దుష్టపాలనను అంతమొందించి ప్రజా పాలనకు నాంది పలికే జనసేన పార్టీకి వచ్చే ఎన్నికల్లో పట్టం కట్టాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్య క్రమంలో కొత్తకొప్పెర్ల పంచాయతీకి చెందిన మహిళలు లోకం మాధవి జననీరాజనాలు పలికారు. ఆ గ్రామంలో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటున్న మాధవి ముఖ్యంగా అన్ని అర్హతలు ఉన్న గాని వారికి సొంత ఇల్లు కల్పించకపోవడం అలాగే తమ సొంత సొమ్ముతో ఇంటికలను సాకారం చేసుకోవాలనే వారికి ఇంటి బిల్లులు మంజూరు కాకపోవడం, వితంతవుకి పెన్షన్ తీసివేయడం మాధవి దృష్టికి వచ్చాయి. ఈ సందర ంగా లోకం మాధవి మాట్లాడుతూ ఈ సమస్యలపైన తాము తప్పక సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జలపారి శివదొర, ఉత్తరాంధ్ర మహిళా రీజనల్ కోఆర్డినేటర్ తమ్మి లక్ష్మిరాజు, మత్స్యకార విభాగ కార్యదర్శి కారి అప్పలరాజు, బూర్లె విజయశంకర్, దిండి రామారావు, జమ్మిరాజు, నారాయణరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నువ్వుల పంటపై అవగాహన



లక్కవరపుకోట, జూలై 8, ప్రభాతవార్త

మార్లాపల్లి గ్రామంలో శనివారం చిరుధాన్యాల చెల్లెలకు స్వూర్తి క్లస్టర్ ఉపయోగాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య రీసోర్స్ పర్సన్‌గా సభల కార్యదర్శి సరస్వతి పాల్గొని మాట్లాడుతూ స్వూర్తి క్లస్టర్ ద్వారా ఎల్.కోట మండలంతో పాటు వేపాడ, జామి మండలాల్లో కూడా నువ్వులు పండించే రైతులకు మేలు కలిగించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని నువ్వులు ప్రొసెసింగ్ సంబంధించి పెద్దరెడ్లపాలెం గ్రామంలో ఒక ప్రొసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నామని ఆ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా చుట్టుపక్కల గ్రామాల్లో పండించే నువ్వులు పంటని కొనుగోలు చేసి తద్వారా రైతులకు మేలు కలిగించాలని దీంతో పాటుగా ఎల .కోట జై కిసాన్ ఎఫ్ఈఓ సభ్యత్వం పొందినటువంటి ప్రతి ఒక్క సభ్యుడు వాటాదారుడికి ఈ నువ్వులు ప్రొసెసింగ్ ద్వారా వచ్చే లాభాలను అందించాలని ఈ ప్రొపెసింగ్ ద్వారా ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ డెవలప్‌మెంటు ఎగ్జిక్యూటివ్ కృష్ణారావు మాట్లాడుతూ స్వూర్తి క్లస్టర్ ద్వారా దాదాపు 50 గ్రామాల్లో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తద్వారా నువ్వులు ప్రొసెసింగ్ చేయడం ద్వారా రైతులకు కలిగే మేలుతో పాటు ఆహారానిన మారు ్చకుని ఆహారంలో ఆరోగ్యాన్ని పెంచుకోవడానికి ఒక అవకాశం కలుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్లపల్లి, పెద్దిరెడ్డిలపాలెం గ్రామంలోగల రైతులు జెడ్‌బిఎన్‌ఎఫ్ ఉద్యోగినులు లక్ష్మి, రమలు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



దత్తిరాజేరు, జూలై 8, ప్రభాతవార్త

పేదల జీవితంలో వెలుగులు నింపిన మహానేత ప్రజలు గుండెల్లో స్థిరస్థాయిలో నిలిచిన మహానేత దివంగత రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంఓలని రాజులరామచంద్రపురం గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి ఎంపిపి సింహాద్రపులనాయుడు, పార్టీ కన్వీనర్ కడుబండి రమేష్ నాయుడు, వై.ఎస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు, వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా రాజశేఖర్‌రెడ్డి హయాంలో జరిగిన పనులు సంక్షేమ పథకాలు ఇతర కార్యక్రమాలను ఎంపిపి వివరించారు. వైఎస్సార్ పాలన మాదిరిగానే పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కూడా కృషి చేస్తోందన్నారు. మాట తప్పని మడం తిప్పని నైజం అని కితాబునిచ్చారు. ఆయన పాలన భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. జిల్లా డీసీసెబీ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ పుట్టినరోజు వేడుకలు



మెంటాడ, జూలై 8, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తండ్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను మండలంలో ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర ్భంగా ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అలాగే కేక్ కట్ చేసి పంచిపెట్టారు. రాజకీయ నాయకులకు ఆయన ఆదర్శప్రాయుడని ఆయన పాలనలో రాష్ట్రం స్వర్ణయుగమును తలపించిందని, కనివిని ఎరగని రీతిలో అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి ప్రజలలో మమేకమైన గొప్పనాయకుడని ఆయనను కొనియాడారు. తండ్రి కలలో కన్న సువర పాల నను కుమారుడు జగన్మోహన్‌రెడ్డి నేడు చేసి చూపించారని రాజకీయ నాయకులు వైఎస్సార్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి రాజప్పలనాయుడు, సచివాలయ కన్వీనర్ కనిమెరక త్రినాథ్, జడ్పీటీసీ ప్రతినిధి రత్నాకర్, గ్రామ సర్పంచ్ కావరపు రెడ్డపునాయుడు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ ల్యాబ్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



కురుపాం, జూలై 8, ప్రభాతవార్త

రైతులకు అగ్రికల్చర్ ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కురుపాం ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి అన్నారు. శనివారం స్థానిక వ్యవ సాయ మార్కెట్ కమిటీలో రూ.92 లక్షలతో నిర్మించిన అగ్రికల్చర్ ల్యాబ్ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియో జకవర్గ పరిధిలోనే నిర్మించిన ఈ ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరావు, ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, కురుపాం సర్పంచ్ గార సుజాత, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు కోటేశ్వరరావు, ఎంపిటీసీలు బంగారునాయుడు, సంతోష్‌గౌడ్, వైస్ సర్పంచ్ ఆదిల్, తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతంపై దృష్టి సారించండి



మక్కువ, జూలై 8, ప్రభాతవార్త

సాలూరు నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ బలోపేతం దిశగా కష్టపడి పని చేయాలని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారని మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు పెంట తిరుపతిరావు అన్నారు. అమరావతిలో పార్టీ కార్యాలయంలో చంద్రబాబునాయుడును కలిసి మాట్లాడారు. ప్రస్తుతం సాలూరు నియోజకవర్గ పరిస్థితిపై వివరించినట్లు తెలిపారు. ఇన్‌చార్జి గుమ్మడి సంధ్యారాణి ఏకపక్ష నిర్ణయాలతో సీనియర్ నాయకులు, కార్యకర్తలతో పాటు మాజీ ఎమ్మెల్యే బంజ్‌దేవ్ సైతం బాధని దిగమింగుకుని ఉంటున్నారన్నారు. ఇకపై పార్టీ బలోపేతం దిశగా అందరూ కలిసికట్టుగా పని చేసే వైసీపీ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు తెలిపారు. అనంతరం బీసీ సెల్ రాష్ట్ర ఎస్.టి మోర్చ కార్యదర్శి, పాలకొండ బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి నాయుడు తిరుపతిరావు సమక్షంలో పార్టీలోకి చేరారు.



అవర భోగిరుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పేద, బడుగుల ఆర్థిక ప్రగతి కోసం పరితపించిన గొప్ప మానవతావాది, ఆ మహనీయుని జయంతిని ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ రైతు దినోత్సవం గా జరుపుతున్న సందర్భంగా గిరిజన సహకార సంస్థ చైర్మన్ డా.శోభా స్వాతిరాణి, గుడివాడ దంపతుల ఆధ్వర్యంలో 200 మంది మహిళా రైతులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది.

## పాడి అభివృద్ధికి పాటుపడాలి : ఎమ్మెల్యే



గజపతినగరం, జూలై 8, ప్రభాతవార్త

గ్రామ పశువైద్య సహాయకులు పాడి రైతులకు అందుబాటులో ఉండి పశువైద్య సేవలు అందించడం ద్వారా పాడి అభివృద్ధికి పాడుపడాలని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. స్థానిక ఏరియా పశువైద్య కేంద్రం వద్ద నియో జకవర్గస్థాయి పశువ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని శనివారం ఉదయం ఆయన ప్రారంభించారు. సహాయకులు వైద్య సేవలకు నిరంతరం గ్రామాల్లో అందుబాటులో ఉండి పాడి అభివృద్ధికి దోహదపడాలని ఆయన కోరారు. సంచార పశువైద్య సేవలను పాడి రైతులు వినియోగించుకోవాలని కోరారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశుగ్రాస వారోత్సవాలను రైతులు వినియోగించుకుని రాయితీపై పశు గ్రాస విత్తనాలను పొంది పాడి అభివృద్ధికి పాటుపడాలన్నారు. పశుగ్రాస విత్తనాల వినియోగం వల్ల కలిగే లాభాలు పాడి రైతులకు విజయనగరం సహాయ సంచాలకులు వై.వి.రమణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకులు చంద్రశేఖర్, రాంప్రసాద్, గజపతినగరం పశువైద్యాధికారులు రాంప్రసాద్, జడ్పీటీసీ గార తవుడు, మాజీ జడ్పీటీసీ మక్కువ శ్రీదర్, మంత్రి అప్పల నాయుడు, వైఎస్సార్ పినాయకులు ప్రభూజీరాజు, బూడి వెంకటరావు, బెల్లాన త్రినాథరావు, పిఎసిఎస్ ధ్యక్షులు కరణం ఆదినారాయణ, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివంగత నేత వైఎస్సార్ జయంతి

భోగాపురం, జూలై 8, ప్రభాతవార్త

దివంగత నేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా భోగాపురం మండలంలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశచరిత్రలో నిలిచిపోయేలా, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయాంబర్స్‌మెంటు, రైతులకు ఉచిత కరెంటు వంటి పథకాలు తీసుకొచ్చిన ఘనత మహానేత డాక్టర్ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిదేనని పేర్కొన్నారు. నాడు తండ్రి నేడు కొడుకు సువర్ణ పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. ఎంపిప్పిరతినిధి ఉప్పాడ సూర్యనారాయణ, జడ్పీటీసీ పడాల భానుప్రకాష్, వైస్ ఎంపిపి రావాడ బాబు, కందుల రఘు బాబు, సుందర హరీష్, పడాల శ్రీను, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు, సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ

విజయనగరం కార్పొరేషన్, జూలై 8, ప్రభాతవార్త

రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశామని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఎప్పుడు ఏ కష్టం వచ్చిన అన్నదాతకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నామని చెప్పారు. రైతులకు అన్ని రకాల సేవలు అందించేందుకు రైతుభరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చామని, సరికొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టామని ఆయన ఉద్ఘాటించారు. రైతుదినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో వ్యవసాయ అనుబంధశాఖలు శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి బొత్స సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతపురం జిల్లా కల్యాణ దుర్గం సభ నుంచి ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం జిల్లాకు చెందిన 324 మంది రైతులకు 50,14,290 రూపాయల విలువగల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. వ్యవసాయ రంగంలో నూతన అధ్యయనంగా పేర్కొనే రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు వెలకట్టలేనంత సేవలను అందిస్తున్నామని తెలిపారు. రైతు పెట్టేవాడిగా ఉండాలే గాని.. చేయి పట్టేవాడిగా ఉండకూడదని దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అంటుండేవారని మంత్రి బొత్స గుర్తు చేశారు. తండ్రి మాటలను స్ఫూర్తిగా తీసుకున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆ దిశగా పరిపాలన అందిస్తున్నారని, రైతుల సంక్షేమం కోసం వివిధ పథకాలను అందుబాటులోకి తీసుకొచ్చారని చెప్పారు. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్ఫలితాలు సాధిస్తున్నామన్నారు. విజయనగరం జిల్లాకు సంబంధించి వ్యవసాయ రంగంలో ఇక్కడ తీసుకున్న చర్యల వల్ల మంచి ఫలితాలు వచ్చాయని తెలిపారు. ధాన్యం, మొక్కజొన్న ఉత్పత్తులు అనూహ్యమైన పెరుగుదల కనిపించిందని రైతులకు ఆర్థికపరమైన ప్రయోజనాలు చేకూరాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ సురేష్‌బాబు, రఘురాజు, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిసిఎంఎస్ చైర్మన్ అవనాపు భావన, డీసీసీబీ అధ్యక్షుడు వేచలపు వెంకట చినరామునాయుడు, జిల్లా వ్యవసాయాధికారి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రూ.10.15 కోట్లతో 116 అభివృద్ధి పనులకు అంకురార్పణ

### పూర్తిస్థాయిలో పట్టణీకరణవైపు పరుగులు

విజయనగరం కార్పొరేషన్, జూలై 8, ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాలుగేళ్లపాలనలో విజయనగరం జిల్లా కేంద్రం రూపురేఖలు మారిపోయాయని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. గతంలో ఎవరూ చేయలేనన్ని పనులు చేపట్టి నగరానికి నూతన శోభ తీసుకొచ్చామన్నారు. అనేక అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిస్థాయి పట్టణీకరణకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. 10.15 కోట్ల రూపాయల అంచనాతో నగరంలో చేపట్టబోయే 116 పనులకు సంబంధించిన మాసోత్సవ శంకుస్థాపన కార్యక్రమాన్ని శనివారం ఆయన అట్టహాసంగా ప్రారంభించారు. ఎం.ఆర్.కళాశాల కూడలి వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి, పాలకవర్గ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర ్భంగా మంత్రి బొత్స మీడియాతో మాట్లాడుతూ నగరంలో గత నాలుగేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనుల కోసం వివరించారు. తాజాగా 10.105 కోట్లతో నగరంలో 116 అభివృద్ధిపనులకు శ్రీకారం చుట్టామని, నిరంతర ప్రక్రియ విధానంలో నెలరోజుల పాటు నిరంతర ప్రక్రియ పనులు కొనసాగతాయన్నారు. గడపగడపకు మనప్రభుత్వ కార్యక్రమంలో ప్రతిపాదించిన పనులు తొమ్మిది ఉన్నాయని వాటికి 29.20 లక్షలు కేటాయించామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు 50 లక్షలు వెచ్చించి రెండు పనులు చేపడుతున్నామన్నారు. సాదారణ నిధులు 5.06 కోట్ల రూపాయలతో మరో 55 పనులు పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఇప్పటివరకు జరిగిన పనులకు ఇవి తోడైతే విజయనగరం రూపురేకలు మరింత మారిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎమ్మెల్సీలు రఘురాజు, సురేష్‌బాబు, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావని, ముచ్చులయ, నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు : ఎమ్మెల్సీ



శృంగవరపుకోట, జూలై 8, ప్రభాతవార్త

దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. శనివారం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా ఎస్.కోట దేవిబొమ్మ జంక్షన్ వద్ద ఉన్న వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్సీ రఘురాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా మంచి పుపరిపాలన అందించారని అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ఆయన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి వైస్ ఎంపిపి సుధారాజు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అలాగే అనాథ ఆశ్రమంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, మాజీ ఎంపిపి ఒంటి అప్పారావు, సర్పంచ్‌లు సంతోషికుమార్, సుంకర ఈశ్వర రావు, యాళ్ల రమణ, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



తెర్లాం, జూలై 8, ప్రభాతవార్త

దివంగత నేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు తెర్లాంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర ్భంగా తెర్లాం రాజయ్యపేట గొలుగువలస తదితర గ్రామాల్లో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే పలు చోట్ల రోగులకు పండ్లు, పాలు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎస్.ఉమాలక్ష్మి మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఎన్నో మంచి పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు అందుకున్న మహానీయుడు అని అభివర్ణించారు. అదేవిధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఎన్నో లక్షల మందికి ప్రాణదానం చేసి మహాత్ముడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వైసిపి నాయకులు ఎస్.బాబ్జిరావు, సత్యనారాయణ, అప్పలనాయుడు, తెంటు సత్యం, ఆర్.జగేశ్వరరావు పలు గ్రామాల నుంచి వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వంగరలో ఉచిత వైద్య శిబిరం



గుమ్మలక్ష్మీపురం, జూలై 8, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల గిరిశిఖరం గ్రామమైన వంగర పంచాయతీ కేంద్రంలో శనివారం మధుశ్రీ హెల్త్‌కేర్-పారా పౌండేషన్ సంయుక్తంగా దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర ్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధుశ్రీహెల్త్ కేర్ వైద్యులు రవికుమార్ సుమారు వంద మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని స్థానిక ఎంపిపి కె.దీనమయ్య, జడ్పీటీసీ రాధిక, వైస్ ఎంపిపి శేఖర్, ఏపి రజక బి.సి కార్పొరేషన్ డైరెక్టర్ జి.గిరిబాబు, గుమ్మలక్ష్మీపురం మాజీ సర్పంచ్ పాలక ప్రేమానంద్ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎ.చిన్నారావు సందర్శించారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించిన మధు శ్రీ హెల్త్ కేర్ వైద్యులు రవికుమార్‌కు రాపా పౌండేషన్ ప్రతినిదులు జి.పెంటయ్య శోభన్‌బాబును అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

వేపాడ, జూలై 8, ప్రభాతవార్త

బానాది గ్రామ శ్రీమరిడిమాం అమ్మవారి గుడి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు శనివారం సాయంత్రం విలేకర్లకు వల్లంపూడి ఎస్.ఐ కె.రాజేష్ తెలిపారు. వేపాడ మండలంలోని వీలుపర్తి గ్రామానికి చెందిన నక్కరాజు సురేష్ (32) బైకుపై బల్లంకి గ్రామం నుంచి బానాది వైపు వస్తుం డగా అదే సమయంలో బల్లంకి గ్రామానికి చెందిన కణితి అప్పారావు స్కూటీపై బానాది నుంచి బల్లంకి వెళుతుండగా గుమ్మడి బంద గట్టుపై శుక్రవారం బలంగా ఢీ కున్నాయి. నక్కరాజు సురేష్ కు తీవ్ర గాయాలు కాగా 108 అంబులెన్స్‌లో విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం 1 గంటల సమయంలో సురేష్ మృతి చెందగా, ఆ మేరకు కేజీహెచ్‌లో పోస్టుమార్టం నిర్వహించినట్టు వల్లంపూడి ఎస్.ఐ తెలిపారు.

## పగటి వేషగాళ్ల మాదిరిగా మాట్లాడకండి!



### అశోక్ గజపతిరాజును ఉద్దేశించి జిల్లా మంత్రి బొత్స పరోక్ష విమర్శలు

విజయనగరం కార్పొరేషన్, జూలై 8, ప్రభాతవార్త

పగటి వేషగాళ్ల మాదిరిగా మాట్లాడకండి... నిజం తెలుసుకుని మాట్లాడండి... పెద్దరికం కాపాడుకోండి.. హుందాతనం పాటించండి అంటూ కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజును ఉద్దేశించి రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ పరోక్షంగా పలు విమర్శలు చేశారు. 25 ఏళ్ల ఎమ్మెల్యేగా, కేంద్రమంత్రిగా, రాష్ట్ర మంత్రిగా ఈ నగరానికి ఏమి చేశారని నిలదీశారు. నగరంలోని ఎం.ఆర్.కళాశాల కూడలి వద్ద మీడియాతో శనివారం ఆయన మాట్లాడుతూ మైకు పట్టుకుని విమర్శలు చేయడం, ఎగతాళిగా, వెటకారంగా మాట్లాడటం తగదన్నారు. ఓట్లు రాజకీయం చేయడమే తప్పు, నగరానికి ఏమి చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. ఎన్నికలు వస్తున్నాయని బస్సు యాత్ర చేస్తున్నారని విమర్శించారు. ఓట్లు రాజకీయం చేయడం, సెల్ఫీలు దిగడం మినహా చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. మీ రాజరికానికి, మీ పెద్దరికానికి గౌరవిస్తున్నామని ఇష్టారాజ్యంగా మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. విజయనగరంలో ఏ అభివృద్ధి జరిగిన మా హయాంలో జరిగిందని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఈ నగరానికి కళాశాలలను గాని, మెడికల్ కళాశాలని గాని తీసుకొచ్చారా అని నిలదీశారు. సంక్షేమ కార్యక్రమాలు ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ కోలగట్ల శ్రావణి పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జన్మదిన వేడుకలు



పాచిపెంట, జూలై 8, ప్రభాతవార్త

దివంగత నేత వైఎస్సార్ రాజశేఖర్‌రెడ్డి 74వ జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. పాచిపెంట గ్రామంలో వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి డోల బాబ్జి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పేదల పెన్నిది, జనహృదయ నేత రాజశేఖర్‌రెడ్డి కన్న కలలను తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నెరవేర్చారని కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలు అభిమానులు, ప్రజలతో ఆయన మాట్లాడారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి ప్రమీల, ఎంపిపి ప్రతినిధి వీరం నాయుడు తదితరులు వైఎస్సార్ జన్మదిన వేడుకలు జరిపారు. అలాగే కొటికి పెంట పంచాయతీ పరిధిలో సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు, వైఎస్సార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ముసలి వారికి చీరలు, గొడుగులు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ గొప్పతనం గురించి అప్పలనాయుడు ప్రజలకు తెలియజేస్తూ కొనియాడారు. పై కార్యక్రమానికి పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైఎస్సార్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో విత్తనాల పండుగ



సీతంపేట, జూలై 8, ప్రభాతవార్త

రైతు దినోత్సవం సందర్భంగా మండలంలోని రోలుగుడ్డి గిరిజన గ్రామంలో విత్తనాల పండగను ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు.శనివారం రోలుగుడ్డి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు మాట్లాడుతు ఆదివాసీ ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంద న్నారు. అటవీహక్కుల చట్టం అమలు చేయించడం,రహదారి సౌకర్యం వంటివి దివంగత నేల వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జరిగాయన్నారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడారు. అలాగే గత 30ఏళ్లుగా ఆర్ట్స్ సంస్థ ఆదివాసీ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి గిరిజనులను చైతన్యపరచడం జరిగిందన్నారు.విత్తనాలు పండుగ ద్వారా ఆదివాసీ సాంప్రదాయాల పరిరక్షణకు అందరూ కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవనశాఖాధికారి పేడాడ జయశ్రీ మాట్లాడుతు ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఆదివాసీ ప్రాంతాల్లో చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింహాచలం,రైతు ఉత్పత్తుల కంపెనీల సిఈఓ బి శంకర్రావు,రవీంద్రనాదజ్,ఏ గణేష్ రైతులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిక



సీతంపేట, జూలై 8, ప్రభాతవార్త

బిజెపి పార్టీని మన్యం ప్రాంతంలో బలోపేతం చేసి తనకుంటు ఓ గుర్తింపు సాధించుకున్న బిజెపి రాష్ట్ర సెక్రటరీ హెచ్ ప్రసాదరావు టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం విజయవాడలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో పార్టీలో చేరారు.తెదేపా పార్టీ విధివిధానాలు నచ్చే తాను బిజేపికి రాజీనామ చేసి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ఆయన విలేఖరులకు తెలిపారు.తెదేపా బలోపేతానికి తన శక్తివంచన లేకుండా కృషిచేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రసాదరావుతో పాటు అజయ్‌కుమార్ తదితరులు తెదేపాలో చేరారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



బలిజిపేట, జూలై 8, ప్రభాతవార్త

దివంగత నేత, రైతు బాంధవుడు డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి ఉత్సవాలు మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా పార్టీ కార్యకర్తలు నిర్వహించారు. మండంలోని పెదపెంకి గ్రామంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు గుడివాడ నాగమని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ కార్యకర్తలతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు.

## టీడీపీతో రాష్ట్ర భవిష్యత్‌కు గ్యారంటీ : మాజీ ఎమ్మెల్యే



కొత్తవలస, జూలై 8, ప్రభాతవార్త

మండల పరిధిలో ఉన్న అర్థన్నపాలెం, గొల్లపేట గ్రామాల్లో పెదిరెడ్డి వీరభద్రుడు, చిన పాత్రుడు, లంక లక్ష్మణరావు, కర్రి దేముడు, పెదిరెడ్ల కనకమహాలక్ష్మి, పెదిరెడ్ల అప్పలరాజు, పెదిరెడ్ల శ్రీను, పెదిరెడ్ల నగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కోళ్ల లలితకుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పలరాంప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆ గ్రామ మహిళలు హారతులిస్తూ, బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ పార్టీ మ్యానోఫెస్టోలో ప్రకటించిన వరాలు పార్టీ విజయానికి సోపానాలుగా కావాలని ప్రజలకు వివరించాలని హితవు పలికారు. రానున్న ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తయారు చేసిన మ్యానోఫెస్టోను కార్యకర్తలు ప్రతి ఒక్క ఓటరుకు వివరించి ఓటరు పార్టీ వైపు మళ్లించాలని తద్వారా రాష్ట్రంలో పార్టీ విజయం సాధించేలా సైనికులా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మహానాడు వేదికగా మహిళలకు మహాశక్తిలో భాగంగా మ్యానోఫెస్టో 18 నుంచి 59 సంవత్సరాలోపు ఇంట్లో ఎంత మంది మహిళలు ఉంటే అందరికీ 1599 రూపాయలు చొప్పున ఇస్తామనడం జిల్లాలో ప్రతి మమిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం అందించడం, ఒక ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామనడం, ప్రతీ యేటా తల్లికి వందనంలో భాగంగా కుటుంబంలో ఎంత మంది పిల్లలు బడికి వెళితే అందరికీ 15 వేలు చొప్పు మహిళల ఖాతాల్లో జమ చేస్తామని భరోను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికారి ప్రతినిధి కోళ్ళ వెంకటరమణ, కొత్తవలస మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎల్లపు సూరిబాబు, కొత్తవలస మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కనకల శివ, టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి మాకిన సీతారామ పాత్రుడు, టీడీపీ రాష్ట్ర అయ్యాక సాధికార కన్వీనర్ బంగారు రమేష్, వీరభద్రపురం మాజీ సర్పంచ్ పొట్నూరు వెంకటరత్నాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ రూపకర్త, ప్రజా మనిషి వైఎస్ రాజశేఖర్ రెడ్డి

పార్వతీపురం, జూలై 8, ప్రభాతవార్త

వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా నియోజకవర్గ జిల్లా పార్వతీపుంరలో ఆయన విగ్రహాన్ని పండుగ వాతారణాన్ని తలపిస్తూ స్థానిక ఎమ్మెల్యే జోగారావు ఆధ్వర్యంలో వైసిపి నాయకులు కార్యకర్తలు ఆవిష్కరించారు. ఈ సందర ్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ వర్గ విఏదాలకు తావులేకుండా తమ మన ఏదం లేకుండా అందరిని అక్కున చేర్చుకుని సామాన్య ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ముందుకు పోయి దేశంలోనే మొదటిసారి ఆరోగ్యశ్రీ పథకాన్ని అందుబాటులోకి తెచ్చి పేదలకు కూడా కార్పొరేట్ వైద్యం దరి చేర్చిన ఘనత దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. పేదలు విద్యకు దూరం కాకుండా ఉన్నత విద్య అవకాశాలనువారి దరి చేర్చేందకు వీలుగా ఫీజు రీయాంబర్స్‌మెంటు పథకాన్ని తీసుకొచ్చి దేశంలోనే రాష్ట్రంలో నూతన వరుడికి శ్రీకారం చుట్టిన మహానీయుడని కొనియాడారు. రైతులు పక్షపాతి ఖ్యాతి పొంది రాష్ట్ర రైతాంగం మదిలో సుస్థిర స్థానాన్ని సంపాదించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే జోగారావు సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసారవు ఆవిష్కరించారు. ముందుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, ఉమ్మడి జిల్లా పరిసత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అధ్యఓఉలు పరీక్షత్‌రాజు, ఎమ్మెల్యే అలజంగి జోగరావు, తదితరులు వైఎస్సార్ విగ్రహంపై పూలమాలను వేసి సత్కరించి ఘనంగా నివాళులు అరి ంచారు. ఈ కార్యక్రమంలో పలువరు నాయకులు పారీ కార్యకరలు పాలొనా్నరు.

**CHANGE OF NAME**

I, Chalumuri Murthy (Old name), Resident: LIGH-216, Alkananda Colony, Cantonment, Vizianagaram, Andhra Pradesh changing my name from Chalumuri Murthy to **Chalumuri Murty** (new name) shall henceforth I will be called **Chalumuri Murty** (new name).

## దశమంతపురం సర్పంచ్ ఔదార్యం ... సొంత నిధులతో వీల్‌చైర్లు పంపిణీ



వీరఘట్టం, జూలై 8, ప్రభాతవార్త

మండలంలోని దశమంత పురం సర్పంచ్ వావిలపల్లి ఉషారాణి ఆమె భర్త హరిబాబులు కలిసి గ్రామంలో ఉన్న ఇద్దరు రోగులకు తన సొంత నిధులతో సుమారు 20వేలు రూపాయలు వెచ్చించి రెండు వీల్‌చైర్లు కొనుగోలు చేసి వారికి అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. గ్రామంలోని పైల కౌసల్యదేవి నారాయణపురం విజయ్‌కుమార్‌లు గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్ జయంతి సందర్భంగా శనివారం వారిరువురు గ్రామ ప్రజల సమక్షంలో వాటిని అందజేశారు. వీరి ఔదర్యాన్ని గ్రామ ప్రజలతో పాటు మండల ప్రజలు కూడా కొనియాడారు.

## తప్పిన పెనుప్రమాదం

వీరఘట్టం, జూలై 8, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని టీబీ చర్చి ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ నుంచి శుక్రవారం అర్ధరాత్రి మంటలు చెలరేగడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ట్రాన్స్‌ఫార్మర్ తరచుగా మరమ్మతులు గురి కావడంతో వీటిపై కనెక్షన్ ఉన్న వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంటలు రావడంతో ట్రాన్స్‌కో సిబ్బందికి సమాచారం అందించి మరమ్మతులు చేయవల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బీసీ కాలనీలో ఫ్యామిలీ డాక్టర్

వీరఘట్టం, జూలై 8, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బీసీ కాలనీలో శనివారం 104 ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వైద్యాధికారి పి.ఉమామహేశ్వరి, గర్భిణీలు, జ్వరపీడితులు, రక్తపోటు, మధుమేహ, రక్తహీనత తదితర వ్యాధులకు తనిఖీలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఓ.శాంతి కుమారి, వైద్యసిబ్బంది, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



సంతకవిటి, జూలై 8, ప్రభాతవార్త

మండలంలో శనివారం ఆటో డ్రైవర్లందరికీ సంతకవిటి ఎస్సై బుడుమూరు లోకేష్ ట్రాఫిక్ నిబంధనల గురించి చప్పడం జరిగింది. ప్రతి ఆటో డ్రైవర్ ఆటో వెనుక సిటింగ్ వేయకూడదని, అలాగే నిలబడి ఉండకూడదని, అలా కాకుండా ట్రాఫిక్ రూల్స్‌ని వ్యతిరేకిస్తే చర్యలు తప్పవని సూచించారు. ప్రతి ఆటో డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలని యూనిఫారం ధరించాలని సూచించారు.

## ప్రతీ పేదవాడి గుండెల్లో కొలువై ఉన్న వైఎస్సార్



గుర్ల, జూలై 8, ప్రభాతవార్త

సంక్షేమ పథకాల సృష్టికర్త, వైఎస్సార్ రాజశేఖర్‌రెడ్డి ప్రతి పేదవాడి గుండెల్లో కొలువైన ఉన్నారని జిల్లా పరిషత్ చైర్మన్ చిన శ్రీను అన్నారు. వైఎస్సార్ 75వ జయంతి వేడుకలను శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గుర్లలో ఘనంగా జరిపారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ అడుగుజాడల్లో మనమంతా నడుస్తూ తండ్రికి తగ్గ తనయుడుగా సుపరిపాలన అందిస్తున్న వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి అండగా మనందరం నిలుస్తూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిని చేసి వైఎస్సార్ రుణం తీర్చుకుందామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రదాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు శీర అప్పలనాయుడు, ఎంపిపి ప్రతినిధి పొట్నూరు. సన్యాసినాయుడు, వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, మాజీ ఎంపిపి అట్లాడ రామకృష్ణ, జమ్ముస్వామినాయుడు, రెడ్డి అప్పలనర్సయ్య వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాంకేతికతకు అనుగుణంగా విద్యాబోధన చేయాలి



గరివిడి, జూలై 8, ప్రభాతవార్త

మానవ జీవితంలో సాంకేతికత నిత్యకృత్యమైనదని ప్రతీ ఉపాధ్యా యుడు సాంకేతికతకు అందిపుచ్చు కుని విద్యబోధనలో టెక్నాలజీని వినియోగించాలని మండల విద్యాశాకాధికారి పి.రామారావు కోరారు. ఇంటారాక్టికల్ ఫ్లాట్ ప్యానల్స్ పై ఉపాధ్యాయులకు స్థానిక అవంతీస్ సెయింట్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో గత వారం రోజులుగా జరిగిన శిక్షణ శనివారం ముగిసింది. శిక్షణకు ముగింపు కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించిన రామారావు ప్రతీ ఉపాధ్యాయుడు ప్రభుత్వం నిర్దేశించిన అంశాలను అవగతం చేసుకుని విద్యార్థులకు భోదన చేయాలన్నారు. టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులకు చదువుచెప్పి మెరికల్లా తీర్చిదిద్దాలన్నారు. 1200 మంది టీచర్లకు డిజిటల్ భోదన, బైజూస్ ట్యాబ్‌లపైన ఇంటర్‌నెట్‌తో డేటా బదిలీ, స్క్రీన్ రికార్డింగ్ వంటి ఆధునాతన అంశాలపై శిక్షణ ఇచ్చారు. కోర్సు కోఆర్డినేటర్‌గా డి. అప్పన్న వ్యవహరించగా, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువ జయప్రసాద్ రీసోర్స్ పర్సన్స్ అనిత, కృష్ణవేణి, పెసిలీడెటర్లు ఎస్. బాలకృష్ణ, బి.సోమేశ్వరరావు తదితరులు పాల్గొని ఉపాధ్యాయ బృందానికి పలు సూచనలు చేశారు. టెక్నాలజీకి సంబంధించి దిశా నిర్దేశం చేశారు.

## రిటైర్డు ప్రిన్సిపాల్ డా.బంగారు నాయుడు కన్నుమూత

### జరజాపుపేటలో తీవ్ర విషాదం



నెల్లిమర్ల, జూలై 8, ప్రభాతవార్త

నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత, జూనియర్ కళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ డాక్టర్ బోని బంగారునాయుడు (77) శనివారం ఉదయం మృతి చెందారు. ఈయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివాంం ఉదయం తుది శ్వాస విడిచారు.ఆయనకు భార్య సత్యవతి, కుమారుడు శ్రీనవాసరావు, ఇద్దరు కుమార్తెలు జయ, వెంకటేశ్వరి ఉన్నారు. అంత్య క్రియలు ఆదివారం ఉదయం స్వగ్రామం జరజాపుపేటలో నిర్వహించనున్నటు కుటుంబీకులు తెలిపారు. కుమారుడు బోని శ్రీనివాసరావు తోటపల్లి ప్రోజెక్టులో డిఇ స్థాయి అధికారిగా పనిచేస్తున్నారు. కుమార్తెలు ఇద్దరు వివాహితలు. ప్రముఖ రాజకీయ నాయకుడు, పెనుమత్స సాంబశివరాజు సమకాలికుడు అయిన నల్లి అప్పలసూర్యనారాయణ (సూరిబాబు)కు డాక్టర్ బంగారునాయుడు స్వయానా అల్లుడు. జరజాపుపేటలో విధ్యాధికుడుగా తొలి ప్రభుత్వ లెక్చిరర్‌గా, తొలి ప్రిన్సిపాల్‌గా ఆయన కీర్తి ప్రతిష్టలు గడించారు. వందలాది మంది శిష్యులకు ఆయన బోధన చేసి ఉన్నత స్థితిలో ఉంచేందుకు తోడ్పడ్డారు. బంగారునాయుడు మాస్టారు గ్రామంలో యువజన సంఘాల స్థాపన లోనూ, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లోనూ కీలక పాత్ర పోషించారు. ఎంతో మందికి దిశానిర్ధేశం చేశారు. డాక్టర్ బంగారు నాయుడు మృతి చెందిన వార్తతో జరజాపుపేట గ్రామం విషాదంలో మునిగిపోయింది. మంచి వ్యక్తిని గ్రామం కోల్పోయిందని విచారం వ్యక్తం చేస్తున్నారు. వైసిపి నాయకులు సముద్రపు రామారావు, మద్దిల వాసు,నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి,ఎంఎం నాయుడు, నల్లి శేఖర్, తుమ్ము వెంకటరమణ, మన్యపురి మోహనరావు, టిడిపి నాయకులు అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, కాళ్ల రాజశేఖర్, సిపిఐ నాయకుడు తాలాడ సన్నిబాబు, సిపిఎం నాయకుడు కిల్లంపల్లి రామా రావు, గ్రామంలోని ఉపాధ్యాయులు బంగారునాయుడు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## ఐక్యంతో హక్కులు సాధించుకుందాం

### బహుజన ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు రమణ




రణస్థలం, జూలై 8, ప్రభాతవార్త

దళితులంతా ఐక్యంగా హక్కులు సాధించుకుందామని మండల కేంద్రం జెఆర్‌పురం పంచాయతీ సర్పంచ్, బహుజన ఐక్యవేధిక గౌరవ అధ్యక్షులు బవిరి రమణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో దళిత, బీసీ, మైనార్టీ సంఘాల ఆద్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత, బీసీ, మైనార్టీల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేసి సాధించుకోవాలన్నారు. బహుజన ఐక్యవేధిక దళిత, బీసీ, మైనార్టీలకు అండగా ఉండేలా ఈ సంఘం సభ్యులంతా ఈ వేధికను నిబద్ధతతో ముందుకు తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు పల్ల నీలయ్య, దుక్క ఆదినారాయణ, సాకేటి పోతయ్య, కుప్పిలి సీతప్పడు, యజ్జల సోములు, బవిరి ప్రదీప్, మైనార్టీ సంఘం సభ్యులు ఖానాసాహెబ్, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆద్యుడు స్వర్గీయ వైఎస్సార్

### డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు



నెల్లిమర్ల, జూలై 8, ప్రభాతవార్త

సంక్షేమ పథకాలకు ఆద్యుడు స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి అని డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ అన్నారు. రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు శనివారం నెల్లిమర్లలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చనమల్లు వెంకటరమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలకు, అభివృద్ధి కి ఆయన కృషి చేశారని అన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన పీజు రియంబర్స్‌మెంటు, 108 తదితర పథకాలు పేదలకు మంచిని చేకూర్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గదల సన్యాసినాయుడు, నగర పంచాయితీ వైసిపి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు,.రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు,జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, కౌన్సిలర్లు చిక్కాల సంతోష్ ,మైపాడ ప్రసాద్, మొయిద శ్రీనివాసరావు,పార్టీ నాయకులు బూర సత్తిబాబు, పైల మురళీ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల సారధి డా.వైఎస్సార్



కవిటి, జూలై 8, ప్రభాతవార్త

సంక్షేమ పథకాల సారధి డాక్టర్ వైఎస్సార్ అంటూ ఇచ్చాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌తో పాటు ఎమ్మెల్సీ నర్తు రామారావు అలానే మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా అన్నారు. శనివారం స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి జయంతి ఉత్సవాలను మండల కేంద్రంలో ఘనంగా చేపట్టారు. సాయిరాజ్, నర్తు రామారావు, నరేష్‌కుమార్ అగర్వాలా, కడియాల ప్రకాష్, పూడి నీలాచం, దువ్వ కృష్ణారెడ్డి, దేవరాజుసాహు, పలువురు నేతలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వందలాది మంది వైసీపీ నేతలు, కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు రాజశేఖర్‌రెడ్డికి జోహార్లు అర్పించారు. సాయిరాజ్, రామారావులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రతి పేద వాడికి రాజకీయాలకు అతీతంగా అందించిన ఘనత రాజశేఖర్‌రెడ్డికే చెల్లిందని అదే బాటలో కుమారుడు జగన్మోహన్‌రెడ్డి పయనిస్తూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి విద్య, వైద్యం, వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నారని ఘంటాపదంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పూడి నీలాచలం, దుద్ది ధర్మారావు, బెందాళం రమణమూర్తి, బర్ల నాగభూషణం, మొగిలిపురి నాగేశ్వరరావు, ఆర్‌బికె చైర్మన్ దువ్వ కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు ఎస్‌పి నారాయణస్వామి, బద్రి ప్రకాష్, ఎంపిటీసీ బడ్డాయి మురళితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

**బొరివంకలో..........**

దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ జయంతి ఉత్సవాలను బొరివంకలో ఘనంగా నిర్వహించారు. అలానే కొత్తపుట్టుగ గ్రామంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, పిరియా సాయిరాజ్, ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెందాళం శ్రీరాంప్రసాద్, ఎంపీటీసీ దుద్ది సతీష్, పలువురు నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా మాతృమూర్తి యువజన సంఘం



కవిటి, జూలై 8, ప్రభాతవార్త

పేదలకు అండగా కుసుంపురం గ్రామానికి చెందిన మాతృమూర్తి యువజన సంఘం నిలుస్తుంది. అందులో భాగంగా శనివారం నాడు సోంపేట గ్రామానికి చెందిన పండి జగదీష్, అర్చన ఆర్థిక సహాయంతో మాతృమూర్తి యువజన సంఘం ఆధ్వర్యంలో బొరివంక గ్రామానికి చెందిన కొంతరు బిసాయి, కంచిలి మండలం లండపుట్టుగ గ్రామానికి చెందిన నీలా బిసాయిలకు అన్నపూర్ణ అమృత హస్తం పేరిట రెండు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులను అందించారు. సీతయ్య ఫౌండేషన్‌లో గల 30 మంది వృద్ధులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో చలపతి, మోహనరావు, ప్రదీప్, రవి, ఖగేశ్వరరావు, కూర్మారావు, నాగేష్, ఈశ్వర్‌తో పాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## వైఎస్ జయంతి సందర్భంగా దుప్పట్ల పంపిణీ

హిరమండలం, జూలై 8, ప్రభాతవార్త

దివంగత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను తూర్పుకాపు చైర్మన్, వైఎస్సార్‌సీపీ నాయకుడు మామిడి శ్రీకాంత్ ఆధ్వర్యంలో హిరమండలంలోని సుభలయ ఆర్‌అండ్‌ఆర్ కమ్యూనిటీ హాల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో వృద్ధులతో కేక్ కట్ చేసి సభను ప్రారంభించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పెద్దకోరాడలోని వృద్ధాశ్రమంలో ఆశ్రమవాసులతో కలిసి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డినే గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి శ్రీకాంత్ అభిమానులు, వైఎస్సార్ సీపీ నాయకులు గోగుల వరప్రసాదరావు, వంగపల్ల ఎర్రంనాయుడు, పతివాడ రమణ, బి.పాపారావు, సాయిరామ్, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## సాగునీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే శాంతి



హిరమండలం, జూలై 8, ప్రభాతవార్త

వంశధార సాగునీటిని శనివారం ఉదయం పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, వంశధార సీనియర్ ఇంజనీర్ దోల తిరుమలరావు గొట్టా బ్యారేజ్ వద్ద విడుదల చేశారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే రెడ్డి శాంతి మండలంలోని గొట్టా బ్యారేజ్ నందు జిల్లా వ్యాప్తంగా 2.30లక్షల ఎకరాల వ్యవసాయ భూములను సస్యశ్యామలం చేయుటకు శనివారం సాగునీరు విడుదల చేశారు. కుడి ప్రధాన కాలువ ద్వారా 400 క్యూసెక్కుల నీటిని, ఎడమ ప్రధాన కాలువ ద్వారా500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వంశధార అధికారులు డీఈ అనిల్‌కుమార్, జెఈలు శ్రావణి, సత్యన్నారాయణ, మండల వైఎస్సార్ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు అందవరం వెంకట్ సురేష్, వ్యవసాయ మండల అధ్యక్షులు గోళ్ల నాగేశ్వరరావు, సర్పంచ్ డి.సుందరమ్మ, మీసాల శంకర్, వైస్ ఎంపీపీ ప్రతినిధి వంగపల్ల చిన్నారావు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి



పాతపట్నం, జూలై 8, ప్రభాతవార్త

జనహృదయనేత, రైతు బాంధవుడు,స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ నాయకులు, సిరిపురం తేజేశ్వరరావు తన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయనతో పాటు సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, వైసీపీ మండల పరిషత్ సలహాదారు ముర్రి గణపతిరావు (ఎక్స్ ఎంఈఓ),పైల భాస్కరరావు, పడాల తిరుపతిరావు, పడాల రాజారావు, మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో కొలువైన నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి



పాతపట్నం, జూలై 8, ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి పేదవారి గుండెల్లో కొలువై ఉన్నాడని పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. అతని అడుగుజాడల్లో నడుస్తూ నిజమైన వారసత్వపు రాజకీయాలు చేస్తూ పరిపాలన సాగిస్తున్న తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్థానిక పిహెచ్‌సిలో ఎమ్మెల్యేరెడ్డి శాంతి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదే విధంగా స్థానిక నవజీవన అనాథ అశ్రమంలో పండ్లు, బిస్కెట్లు, చాపలను పిల్లలకు పంపిణీ చేశారు.

## వైఎస్సార్ జయంతి సందర్భంగా ఉద్యోగ మేళ




జలుమూరు, జూలై 8, ప్రభాతవార్త

మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా నరసన్నపేట నియోజకవర్గంకు సంబంధించి ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు తెలిపారు. ఈ జాబ్ మేళాకు 13 ప్రైవేటు సంస్థల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని యువత సద్వినియోగపర్చుకోవాలని ఉద్యోగాల్లో స్థిరపడి వారి తల్లిదండ్రులకు జిల్లాకు మంచిపేరు తేవాలని కోరారు. అదే విధంగా నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ యువత సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుని మంచి ఉద్యోగ అవకాశాలను పొందాలని సూచించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పిబి సాయిశ్రీనువాసు ఇంటర్వ్యూకు హాజరై ఎంపిక అవ్వని వారు స్కిల్ హబ్ శిక్షణలో చేరి వారి నైపుణ్యాలను పెంచుకుని ఉపాధి సంపాదించుకోవాలన్నారు. పోలాకి జెడ్పీటీసీ యువకులు ధర్మాన కృష్ణచైతన్య గంగాధరపేట, కొమనాపల్లి జంక్షన్‌లో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వాన గోపి, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, చల్లవానిపేట పిఎసిఎస్ అధ్యక్షులు పాగోటి రాజప్పలనాయుడు, బుక్కా లక్ష్మణరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు దాము మన్మధరావు, సెట్‌శ్రీ సిఇఓ ప్రసాదరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దొంపాక వేణుగోపాలరావు, ఎంపీటీసీ ప్రతినిధి విజయ భారతి, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం చేపట్టిన ఎమ్మెల్సీ సురేష్ బాబు

నెల్లిమర్ల, జూలై 8, ప్రభాతవార్త

సంక్షేమ పాలన దార్శనికుడు స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్య నారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు. రాజశేఖరరెడ్డి జయంతిని పుర స్కరించుకుని శనివారం ఆయన విజయనగరంలోని వెలుగు వృద్దాశ్రమంలోని వృద్దులకు నిత్యావసర సరుకులు అందజేశారు. అలాగే శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహక కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.





తగ్గుతుంది. కావాల్సిన సమాచారం వెంటనే గుర్తురాక ఇబ్బంది పడతాం. అందుకే ఒకే పని పూర్తి శ్రద్ధ పెట్టాలి.

**నిపుణుల సలహా..** మనం నేర్చుకోవాలనుకుంటున్న నైపుణ్యాలపై నిపుణుల సలహాలు, సూచనలు తీసుకుంటే మంచిది.

**విరామమూ ముఖ్యమే..** ఎంతసేపు పని చేశామనే దానికన్నా ఎంత ఉత్పాదకత అందించామన్నదే ముఖ్యం. అందుకోసం పని మధ్యలో కొంత విరామం తీసుకోవాలి. కాసేపు ఇష్టమైన సంగీతం వినొచ్చు. కాసేపు అలా నడకకూ వెళ్లొచ్చు. దీంతో మెదడుకు కాసేపు విశ్రాంతి దొరికి మరింత ఉల్లాసంగా పనిచేస్తాం.

**పునశ్చరణతో..** నేర్చుకున్న విషయాలు పదేపదే నెమరు వేసుకుంటుంటే ఎక్కువ కాలం గుర్తుంటాయి. ఎన్నిసార్లు

# వేగంగా నైపుణ్యాలు పెంచుకోవాలంటే..

ఏ వృత్తిలో అయినా సరే మనం నిలదొక్కుకోవాలంటే కొత్త నైపుణ్యాలు నేర్చుకోవాల్సిందే. వాటిని అందిపుచ్చుకోవాలంటే ఈ సత్రాలను పాటించేయండి..

**మల్టీటాస్కింగ్ వద్దు..** ఒకే సమయంలో రెండు మూడు పనులు చేయడం వల్ల దేనిపై నా ఏకాగ్రత నిలపలేరు. తద్వారా పనిలో ఉత్పాదకత

పునశ్చరణ చేసుకుంటే మెదడులో అంత బలంగా విషయాలు నాటుకుంటాయి. అంతేకాకుండా గతంలో పొందిన నైపుణ్యాలను ఇప్పుడు నేర్చుకునే విషయాలతో అనుసంధానం చేసుకొంటే మేలు. ❏



కళ్లు చిన్నవైనా, పెద్దవైనా కనుబొమలు మాత్రం ఒత్తుగా ఉండాలని భావిస్తారు. అవే మోమును అందంగా కనిపించేలా చేస్తాయని నమ్ముతారు. వీటిని పెన్సిల్‌తో తీర్చిదిద్దుకుని మురిసిపోతారు. మరి అవి సహజంగా పెరగాలంటే..

- కనుబొమలు నల్లగా, ఒత్తుగా పెరిగేలా చేయడంలో ఆముదానికి మించిందేమీ లేదు. సహజంగా దొరికే ఈ తైలంలో విటమిన్ ఎ,ఇ ఉంటాయి. రోజూ రాత్రి నిద్రపోయే ముందు రెండు చుక్కలు రాసుకుని ఓ ఐదారు నిమిషాలు మృదువుగా మర్దన చేయండి చాలు. క్రమంగా మార్పు కనిపిస్తుంది.
- అందరికీ అందుబాటులో ఉండే కొబ్బరినూనె వెంట్రుకల పెరుగుదలకు చక్కగా పనిచేస్తుంది. దీన్ని వేడి చేసి గోరువెచ్చగా ఉన్నప్పుడు తీసుకుని రాసి రుద్దాలి. ఇలా కనీసం ఓ పావుగంటైనా రోజూ చేస్తుంటే ఇందులోని పోషకాలు కనుబొమల్ని ఒత్తుగా మారుస్తాయి.
- ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదంటారు. దీనిలో ఉండే సల్ఫర్ కనుబొమలు ఒత్తుగా పెరిగేటట్లు చేస్తుంది. ఉల్లిరసాన్ని కొద్దిగా తీసుకుని ఓ పదినిమిషాలు రాసి ఆరనివ్వండి ఆపై చల్లటి నీళ్లతో కడిగేయండి. ఇలా తరచూ చేస్తుంటే ఫలితం ఉంటుంది. ❏

# ఒత్తయిన కనుబొమలు సహజంగా..

# శరణార్థ మహిళలకు ఉపాధి..



**చదువు నిమిత్తం విదేశం నుంచి భారతదేశాని కొచ్చారావిడ. వస్త్రపరిశ్రమల వద్ద మిగిలిపోయే వృథాను ఓ మంచి పనికి వినియోగించాలను కున్నారామె. ఆ ఆలోచనే నేడు శరణార్థ మహిళలకు ఉపాధిని కల్పిస్తోంది. వందలమంది గ్రామీణ మహిళలకూ ఆర్థిక స్వేచ్ఛను అందించేందుకు ఈమె కృషి చేస్తు న్నారు. వారి సృజనాత్మకతను ప్రపంచదేశాలకు పరిచయం చేసి, మహిళా సాధికారత కోసం పాటుపడు తున్న ఐరిన్ స్ట్రిల్ స్ఫూర్తి కథనమిది.**

భారతదేశంలో డిజైన్ వర్క్‌కు సంబంధించిన కోర్సు చేయడానికి ఐరిన్ స్ట్రిల్ ఫ్రాన్స్ నుంచి వచ్చారు. తన కోర్సుతోపాటు ఇక్కడి మారుమూల గ్రామీణ ప్రాంత మహిళల్లో దాగున్న సృజనాత్మకతను గుర్తించి వాటిని వినియోగించు కోవడంలో వారికి శిక్షణ నిచ్చేవారీమె. సంప్రదాయ కళలను అభివృద్ధి చేసుకోవడం నుంచి పలు రకాల ఉత్పత్తుల తయారీలోకి అడుగుపెట్టేలా ప్రోత్సహించే వారు. మార్కెటింగ్ నేర్పించేవారు. దీని కోసం వర్క్‌షాపులు నిర్వహిస్తున్నప్పుడు వారందరూ ఆర్థికస్వేచ్ఛ అందుకోవడానికి తనవంతు సాయంచేయాలనుకొనేవారు. తన ప్రాజెక్ట్‌కు సంబంధించి ఫ్యాక్టరీలకు వెళ్లేటప్పుడు టన్నుల కొద్దీ వస్త్రం వృథా అవడం చూసిన ప్రతిసారీ, దీన్ని పునర్వినియోగించి ఉపయోగపడేలా చేయాలనే ఆలోచన వచ్చేదామెకు. దీన్ని మహిళలకు ఉపాధిగా మార్చితే ఎలా ఉంటుందను కొన్నారు. అదే ఐరిన్‌ను 2019లో ఢిల్లీలో 'సిలైవాలీ' సంస్థను ప్రారంభించేలా చేసింది.

**శరణార్థ మహిళలకు...**

గ్రామీణ మహిళలకు హస్తకళలపై శిక్షణ ఇప్పించడానికి వర్క్ షాపులు నిర్వహిస్తున్న సమయంలో ఓసారి 70మంది శరణార్థులను కలుసుకొన్నారు ఐరిన్. 'యునైటెడ్ నేషన్స్ హైకమిషనర్ ఫర్ రెఫ్యూజీస్' సెంటర్‌లో వర్క్‌షాపు నిర్వహించే అవకాశం దొరి కింది. అక్కడ ఆఫ్ఘాన్ శరణార్థ మహిళలకు చూశా. వీరికి ఉపాధిని కల్పించాలనిపించింది. అంతకు ముందు గ్రామీణ ప్రాంతాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినప్పుడు కలుసుకున్న 150 మంది మహిళలనూ ఈ ఉపాధి కల్పన ఆలోచనకు జోడించా. ఇదంతా పర్యావరణ పరిరక్షణ దిశగానే చేద్దామనిపించింది. వస్త్ర పరిశ్రమల వద్ద మిగులు తోన్న వృథా వస్త్రంతోనే బొమ్మలు, గృహాలంకరణ ఉత్పత్తుల తయారీపై అందరికీ శిక్షణనిచ్చా. వాటిని మార్కెటింగ్ చేయడం కూడా నేర్పించాం. ఆన్‌లైన్‌లో సిలైవాలీ ఉత్పత్తులను చూసియూనిక్లో సంస్థ మాతో చేయి కలిపింది. వృథా వస్త్రం ఉత్పత్తుల గురించి తెలుసుకొన్ని న్యూయార్క్ సంస్థ 'ఉల్లా జాన్సన్' మొదటి సారిగా 150 ఏనుగు బొమ్మలకు ఆర్డరిచ్చి, మా ఖాతాదారూ మారింది. ఆయా సంస్థల ఆర్డర్ల మేరకు తయారీ చేసిస్తున్నాం. దాంతో భారతదేశంలోనే కాకుండా 'సారా బ్యాగు' వంటి విదేశీ సంస్థల నుంచి ఆర్డలు పెరిగాయి. ప్రతిష్ఠాత్మక 'ఖ్లోయే



ఫ్యాషన్‌హైస్' మాతో కలిసి పనిచేయడానికి ముందుకొచ్చింది. ఆ సంస్థ కోసం రెండు రకాల బొమ్మలను తయారు చేసి ఇస్తున్నాం. హ్యాండ్‌మేడ్ 'సిలైవాలీ' బొమ్మలు మార్కెట్లో మంచి గుర్తింపు పొందాయి. ఆయా సంప్రదాయాలు, దేశాలకు తగినట్లుగా సహజంగా ఉండేలా వస్త్రం ఎంపికలో జాగ్రత్తలు తీసుకొంటాం. దీంతో ఈ ఉత్పత్తులన్నీ 'డాల్-వుమెన్ ఆఫ్ ద వరల్డ్'గా నిలిచాయి. దాదాపు 135 రకాల ఈ ఉత్పత్తుల తయారీ ద్వారా ప్రస్తుతం 400 మందికిపైగా మహిళలు ఉపాధి పొందుతున్నారు. ఈ డాల్స్ వరల్డ్ ఫెయిల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ సర్టిఫికేషన్‌నూ పొందాయని' సంతోషంగా వివరించారామె. ఈ బొమ్మలిప్పుడు పేపర్ బోట్, వాయు,జైపూర్ మెదర్న్, సారాబ్యాగు వంటి విదేశీసంస్థల తరపున 100కు పైగా లైఫ్‌స్టైల్ స్టోర్స్‌లోనే కాకుండా వెబ్‌సైట్ సహాఢిల్లీలో సొంత దుకాణాల్లోనూ లభ్యమవుతున్నాయి. భవిష్యత్తులో మరిన్ని వందల మంది మహిళలకు ఉపాధి కల్పించాలనే ఆశయంతో ఐరిన్ ముందడుగు వేస్తున్నారు. ❏

# ఆ చిట్కాలే పిల్లలకూ చెప్పండి..



**టీనేజీ అమ్మాయిలు సౌందర్య పోషణ మీద ఎక్కువగా దృష్టి పెడతారు. చిన్నవాటినే భూతద్దంలో చూస్తుంటారు. ఒత్తిడికి గురవుతారు. ఇలాంటి సమయంలో తల్లి తన అనుభవాలు పంచుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు.**


యుక్త వయసులో ఉన్నప్పుడు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంది, ఏ పరిష్కార మార్గాలను అనుసరించిందీ వివరిస్తే పిల్లలకు సాంత్వన కలుగు తుందంటున్నారు.

- ఈ వయసులో అమ్మాయిలు ఎక్కువగా మొటిమలు, మెడ వెనుక భాగం నల్లగా మారడం, అవాంచిత రోమాలు, జుట్టురాలడం వంటి సమస్యలతో బాధ పడుతుంటారు. వాటిని చూసి భయపడుతుంటారు. ఏవేవో క్రీములను, నూనెలు ప్రయత్నిస్తూంటారు. సఫలమైతే ఫర్లేదు. విఫలమైతే తమలో ఏదో లోపం ఉందని భావిస్తుంటారు. అలాంటి సమయాల్లో తల్లి తనకూ ఇలానే జరిగిందని కొన్ని ఉదాహరణలు చెప్పే వారి మనసు కాస్త కుదుటపడుతుంది.
- వాటిలోకొన్ని వారసత్వంగా కొన్ని హార్మోన్ల మార్పుల వల్ల వస్తాయని వివరించండి. కొద్ది రోజుల తర్వాత వాటంతట అవే పోతాయని తెలపండి. వయసులో ఉన్నప్పుడు మీరు పాటించిన చిట్కాలను వారికి చెప్పండి. విశ్వాసం కలుగుతుంది.
- పక్కనున్న పిల్లలతో పోల్చుకుంటూ తాము అలా లేమని బాధ పడుతుంటారు. బరువు, ఎత్తు, శరీరాకృతి విషయాల్లో వారికి వారే బాడీ షేమింగ్ చేసుకోకుండా జాగ్రత్త పడండి.

4. ఆరోగ్యకరమైన జీవనశైలిని పరిచయం చేయండి. నీళ్లు, ఆహారం, వ్యాయామం వంటి విషయాల్లో మంచి అలవాట్లు చేయండి. దీనివల్ల మీ బంధం కూడా బలపడు తుంది. సమస్య మరీ తీవ్రంగా ఉంటే నిపుణుల సాయం తీసుకోండి. ❏

# కీడుకు ప్రతికీడు

**'యెహోవా** నా బలమా, నేను నిన్ను ప్రేమించుచున్నాను. యెహోవా నా శైలము నా కోట, నన్ను రక్షించువాడు. నా కెడము, నా రక్షణ శృంగము, నా ఉన్నత దుర్గము, నేను ఆశ్రయించియున్న నా దుర్గము, కీర్తనీయుడైన యెహోవాకు నేను మొఱ్ఱపెట్టగా ఆయన నా శత్రువుల చేతిలోనుండి నన్ను రక్షించును' (కీర్తన 18:1-3). దావీదును అతని శత్రువుల చేతిలో నుండి సౌలు చేతిలో నుండి దేవుడు రక్షించడం బట్టి దావీదు ఈ కీర్తనతో దేవుడిని ఆరాధించాడు.



మనచుట్టూ కూడా శత్రువులు నిత్యం మనల్ని ఇబ్బంది పెట్టేందుకు, మనల్ని కిందకు పడద్రోసేందుకు ప్రయత్నిస్తుంటారు. అయినా ఎవరికీ మనం ఎలాంటి కీడుకానీ, హానికాని తలపెట్టకూడదు. నిజంగా దావీదు మహారాజులో అనేక మంచిగుణాలు, మనకు ఆదర్శమైన లక్షణాలు చాలానే ఉన్నాయి. ప్రత్యేకించి శత్రువులు దావీదును చుట్టుముట్టినప్పుడు వారిని ఎదుర్కోవచ్చు. ఎందుకంటే దావీదు గొప్ప యుద్ధశాలి, యుద్ధప్రవీణుడు. శత్రువులను ఓడించడం అతడికి చాలా తేలిక. అయినా పోరాటం చేసేందుకు ఇష్టపడలేదుకానీ, వారి నుంచి తనను రక్షించమని దేవుడిని వేడుకునేవాడు. దావీదుకు ఎన్నో అవకాశాలు వచ్చినప్పటికీ శత్రువులపైకానీ, సౌలుపై కానీ ప్రతీకారచర్యలకు పూనుకోలేదు. కోపోద్రేకుడై తన శత్రువులను హతమార్చేందుకు ప్రయత్నించలేదు. అయితే దేవుడిపై విశ్వాసాన్ని, నమ్మకాని ఉంచి, ప్రార్థించేవాడు. నిజంగా దేవుడు దావీదుకు తోడై ఉండడం బట్టి శత్రువులు సులభంగా ఓడిపోయేలా దేవుడే దావీదుపక్షంగా యుద్ధాలను చేశాడు. మనం భౌతికంగా దావీదులా శత్రువులతో యుద్ధాలు చేసేపరిస్థితులు లేవు. అయితే మానసికంగా మనతో పోరాడేవారు ఎంతోమంది ఉన్నారు. మనల్ని ద్వేషించేవారు, మన లోపాలను ఎత్తిచూపేవారు, మన బలహీనతలు, పతనాల గురించి హీనంగా మాట్లాడుకుంటూ, హేళన చేసేవారు మనచుట్టూ ఉన్నారు. ఇలాంటివారిపై మనం ఏవిధంగా పగతీర్చుకోకూడదు. అలాగని వారిని ద్వేషించడం కూడా తగదు. ప్రేమతో మెలుగుతూనే వారి రక్షణ గురించి ప్రార్థించాలి. ఇదే కదా దేవుడు మనకు నేర్పిస్తున్న ఆధ్యాత్మిక పాఠం. అసలు విశ్వాసులకే శ్రమలు, శోధనలు ఎక్కువ. వీటిని భరించేందుకు ఎప్పుడైతే మనం పోరాడుతామో అప్పుడే దేవుడిలో మనం బలపడగలం. మన విశ్వాసం, భక్తి స్థిరంగా ఉంటుంది. ప్రస్తుతం గర్వం, అపార్థాలు మనచుట్టూ ఎంతో ఎక్కువగా ప్రవహిస్తోంది. అయినా పర్వలేదు, మనల్ని మనం తగ్గించుకుని, దీనమనస్సుతో దేవుడిపై ఆధారపడడం నేర్చుకుందాం. అపార్థాలు ఒకరోజు మబ్బుల్లా తొలగిపోతాయి. కాబట్టి ఓర్పు, విశ్వాసం, ప్రేమతో దేవుడిని వెంబడిద్దాం. 'కీడుకు ప్రతి కీడెవనికిని చేయవద్దు' (రోమా 12:17).

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# బోనాల సందడి రుచులు

బోనాల సందడి నడుస్తోంది.. అంటే ఇంట్లోనూ వంటల ఘుమఘుమల జోరు మొదలయినట్టే ఈ రోజుల్లో చేసే స్పెషల్ వంటకాలని ఇలా ప్రయత్నించి చూడండి.

## నాటు కోడి కూర

**కావాల్సినవి :** నాటుకోడి-కిలో, నూనె-మూడు చెంచాలు, కారం-చెంచా, పసుపు-అరచెంచా, కరివేపాకు-ఒక రెబ్బ, పచ్చిమిర్చి-ఆరు, ఉల్లిపాయలు-పావుకిలో, మసాలా పేస్ట్‌కోసం: ధనియాలు-చెంచా, గసగసాలు-రెండు చెంచాలు, యాలకులు-5,



కొబ్బరిపొడి-రెండుచెంచాలు, ఎండు మిరపకాయలు-ఐదు, కారం-చెంచా, పసుపు-తగినంత, దాల్చినచెక్కలు-రెండు, వెల్లుల్లి-12 రెబ్బలు, లవంగాలు- ఆరు, అల్లంముక్కలు-అంగుళం సైజువి ఆరు, ఉప్పు-తగినంత, కొత్తిమీర-కొద్దిగా.

**తయారీ :** ధనియాలు, యాలకులు, లవంగాలు వేయించుకున్న గసగసాలు, కొబ్బరిపొడి, మిరపకాయలు, పసుపు వెల్లుల్లి, అల్లం, ఉప్పు వేసి తగినన్ని నీళ్లతో మెత్తగా గ్రైండ్ చేసి పక్కనపెట్టుకోవాలి. మరోపక్క కుక్కర్‌లో చికెన్‌కి తగినంత ఉప్పు, కారం, నూనె పట్టించి కొద్దిగా నీళ్లు పోసి ఐదు విజిల్స్ వచ్చేంతవరకూ ఉడికించుకోవాలి. కడాయిలో నూనెవేసి పచ్చిమిరి , కరివేపాకు, ఉల్లిపాయముక్కలు వేసి వాటిని గోధుమరంగులో వచ్చేంతవరకూ వేయించుకోవాలి. ఇప్పుడు ప్రెషర్‌కుక్కర్‌లో ఉడికిచి పెట్టుకున్న చికెన్ వేసి ఆ తర్వాత సిద్ధం చేసి పెట్టుకున మసాలాని కూడా వేయాలి. నాలుగు నిమిషాల తర్వాత గరంమసాలా, ఉప్పుకూడి వేసి మరో ఐదు నిమిషాలు ఉడకనివ్వాలి. చివరిగా కొత్తిమీర వేసి దింపేయండి.

## బోటీ మసాలా ఫ్రై



**కావాల్సినవి :** బోటీ-కేజీ, అల్లం వెల్లుల్లి పేస్ట్-చెంచా, ఉల్లి పాయలు-పావుకిలో, పచ్చిమిర్చి-ఆరు, కారం-చెంచా, పసుపు-తగినంత, గరం మసాలాపొడి-చెంచా, మిరియాలపొడి-అరచెంచా, కరివేపాకు-రెమ్మ, పుదీనా, తరిగిన కొత్తిమీర-రెండు చెంచాలు, నూనె-నాలుగు చెంచాలు, షాజీరా-చిన్నచెంచా, ఉప్పు-తగినంత.

**తయారీ :** ముందుగా బోటీని మంచి నీటిలో శుభ్రం చేసుకుని కుక్కర్‌లో లీటరున్నర నీళ్లు పోసుకుని నాలుగు విజిల్స్ వచ్చేంతవరకూ ఉడికించు కోవాలి. ఆ తర్వాత నీళ్లు వడకట్టేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఒక కడాయిలో నూనె పోసుకుని అందులో షాజీరా, ఉల్లిపాయముక్కలు వేసుకుని అవి మంచి రంగులోకి వచ్చేంతవరకూ వేయించుకోవాల. ఆ తర్వాత అందులో వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చివాసన పోయేంతవరకూ వేయిం చుకుని, ముందే ఉడకబెట్టి ఉంచిన బోటీ ముక్కలు వేయాలి. రెండు నిమి షాలు పెద్దమంటపైన వేయించుకోవాలి. అప్పుడు గరంమసాలా, ధనియాలపొడి మిరియాలపొడి, కారం, ఉప్పు, కరివేపాకు వేసి ఐదు నిమిషాల పాటు సన్నమంటమీద ఉంచాలి. దించేటప్పుడు కొత్తమీర, పుదీనా చల్లుకుంటే సరిపోతుంది.

## మటన్ మసాలా

**కావాల్సినవి :** మటన్-కేజి, నూనె-నాలుగు చెంచాలు, ఉల్లిపాయ-ఒకటి పెద్దది, పసుపు- పావుచెంచా, అల్లంవెల్లుల్లి పేస్ట్-రెండు చెంచాలు, కారం-రెండు చెంచాలు, ధనియాపొడి-చెంచా, గరంమసాలాపొడి-చెంచా, పెరుగు-కప్పు, ఉప్పు-తగినంత, కొబ్బరిపొడి-నాలుగుచెంచాలు, గసగసాలు-రెండు చెంచాలు, నీళ్లు-రెండు కప్పులు, కొత్తిమీర -కొద్దిగా.

**తయారీ :** గసగసాలు, కొబ్బరిపొడిని కొద్దిగా వేయించుకుని మిక్సీలో ముద్దగా చేసుకుని పక్కన పెట్టుకోవాలి. కుక్కర్‌లో నూనె వేడి చేసుకుని అందులో తరిగిన ఉల్లిపాయముక్కలు వేసుకుని బంగారు రంగులోకి వచ్చేంతవరకూ దోరగా వేయించుకోవాలి. ఆ తర్వాత పసుపు, అల్లంవెల్లుల్లి ముద్ద వేసి పచ్చివాసన పోయేంతవరకూ వేయించుకోవాలి. ఇప్పుడు కడిగి శుభ్రం చేసిన



మటన్ ముక్కలు వేసుకోవాలి. ఆ తర్వాతే కారం, ధనియాపొడి, ఉప్పు వేసుకోవాలి. ఇప్పుడు కడిగి శుభ్రం చేసిన మటన్ ముక్కలు వేసుకోవాలి. ఆ తర్వాతే కారం, ధనియాపొడి, ఉప్పు వేసుకోవాలి. మంటని సన్న సెగమీద ఉంచి పది నిమిషాలపాటు ఉడికించుకోవాలి. ఇప్పుడు ముందుగా సిద్ధం ఏసి పెట్టుకున్న కొబ్బరిపేస్ట్, పెరుగు, గరంమసాలా వేసుకోవాలి. బాగా కలిపి.. మూడు నిమిషాలు ఉంచి తర్వాత నీళ్లుపోసి కుక్కర్ మూతపెట్టేయాలి. మాంసం మెత్తబడే వరకూ ఉంచి దించిన తర్వాత కొత్తిమీరతో గార్నిష్ చేస్తే సరిపోతుంది.

## తలకాయ కూర

కావాల్సినవి: తలకాయ మాంసం-కేజి, అల్లంవెల్లుల్లిపేస్ట్-చెంచా, కారం-రెండు చెంచాలు, ధనియాలపొడి-చెంచా, పసుపు, ఉప్పు-తగినంత, గరంమసాలాపొడి-చెంచా, పచ్చిమిర్చి-ఆరు, పుదీనా-మూడు రెబ్బలు, కొత్తిమీర-కొద్దిగా, ఉల్లిపాయ-పావుకిలో, షాజీర-చెంచా, నూనె-నాలుగు చెంచాలు, టమాటాలు-100గ్రా.



తయారీ : ముందుగా వేడినీటిలో కొద్దిగా ఉప్పు, పసుపువేసి తలకాయమాంసాన్ని శుభ్రం చేసి పెట్టుకోవాలి. ఒక కడాయిలో నూనె వేసుకుని వేడెక్కాక షాజీరా, ఉల్లిపాయముక్కలు, పచ్చిమిర్చి వేసి నాలుగు నిమిషాల పాటు దోరగా వేయించాలి. అవి మగ్గిన తర్వాత టమాటా ముక్కలు,ఉప్పు వేసి మరో మూడు నిమిషాల పాటు వేగనివ్వాలి. అప్పుడు తలకాయ మాంసం, అల్లంవెల్లుల్లి పేస్ట్, పసుపు వేసి బాగా కలిపి పదినిమిషాలుంచితే నీరంతా పోతుంది. ఆ తర్వాత కారం, ధనియాలపొడి, గరంమసాలాపొడి, జీలకర్రపొడి, పుదీనా వేసి ఐదునిమిషాల పాటు వేయించి తగినంత నీరుపోసి మీడియం మంటపైన నలభై నిమిషాలపాటు ఉడికించుకోవాలి. చివరిగా కొత్తిమీర చల్లుకుని దించుకోవడమే.

## కార్జం ఫ్రై



**కావాల్సినవి :** కార్జం ముక్కలు-కేజి, అల్లంవెల్లుల్లి పేస్ట్-చెంచా, కారం-చెంచా, ధనియాలపొడి-చెంచాన్నర, పసుపు-అరచెంచా, మిరియాపొడి-చెంచా, ఉప్పు తగినంత, గరంమసాలా-చెంచా, నూనె-నాలుగు చెంచాలు. పుదీనాతరుగు-మూడుచెంచాలు, కొత్తిమీర తరుగు-చెంచా, మెంతి ఆకులు-రెండు చెంచాలు, ఉల్లిగడ్డలు-రెండు.

**తయారీ :** కార్జాన్ని శుభ్రం చేసి పెట్టుకోవాలి. వాటికి కారం, ధనియాలపొడి, తరంమసాలాపొడి, మిరియాల పొడి, పసుపు, తగినంత ఉప్పు, పుదీనా ఆకులు వేసి ఓ అరగంటపాటు పక్కనపెట్టుకోవాలి. ఇప్పుడు కడాయిలో నూనె పోసుకుని అందులో ఉల్లిపాయముక్కలు, మెంతి ఆకులు వేసుకుని దోరగా వేయించుకోవాలి. మగ్గిన తర్వాత అందులో పచ్చిమిర్చి, మిరినేట్ చేసి పెట్టుకున్న కార్జం వేసుకుని బాగా ఉడకనివ్వాలి. దగ్గరు వచ్చాక దింపుకొని కొత్తిమీర చల్లుకోవడమే. ❏

## చెలి చిట్కా

దుస్తులపై పడే పరిమళాల మరకల్ని తొలగించాలంటే.. ఆ ప్రాంతంపై వెనిగర్, నీళ్ల కలిపి చల్లండి. కాసేప య్యాక రుద్ది ఉత్తికితే సరిపోతుంది. ❏

## మజ్జితో మెరిసే చర్మం

అట్టా
ఓ

పల్చని బట్టతీసు కొని రెండు మడతలుగా చేసి దాన్ని మజ్జిగలో ముంచి తీసి ముఖం మీద పెట్టుకొని పది నిమిషాలు ఉంచుకోండి మళ్లీ మరోసారి మజ్జిగలో ముంచి పది నిమిషాలు మీద పెట్టుకొని తీసేయాలి. ఆ తర్వాత నీళ్లతో కగడకూడదు. మరో పల్చని బట్ట వేడినీళ్లల్లో మడతముంచి, దానితో ముఖాన్ని మెత్తగా అద్దు కోవాలి. రాత్రి పడుకొనేముందు ఇలా చేసి పడు కోండి.-చిన్నగిన్నె పెరుగులో బియ్యప్పిండి కలిపి పేస్టులాగా చేసి, ఈ పేస్టును మెడకి, చేతు లకు, కాళ్లకు, ముఖానికి రుద్దిపదిహేను నిమిషాలు తర్వాత స్నూత్తుగా స్నానం చేయాలి.పెరుగుతింటే కేన్సర్‌గాని, గుండె జబ్బుగాని మనదరిదాపులకు రావు. ❏

## పురుషోత్తపురం ఎంవిఐ చెక్‌పోస్టుపై ఏసిబి తనిఖీలు



ఇచ్ఛాపురం, జూలై 8, ప్రభాతవార్త

పురుషోత్తపురం మోటార్ వాహనాల ఇన్‌స్పెక్టర్ తనిఖీ కేంద్రంపై ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శ్రీకాకుళం ఏసిబి డీఎస్పీ బివిఎస్ఎస్ రమణమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత తనిఖీలు చేపట్టారు. వచ్చి పోయే వాహనదారుల నుంచి అధిక మొత్తం వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై వచ్చిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. తనిఖీల సమయంలో ఎంవిఐ గోపీకృష్ణ, అసిస్టెంట్ ఎంవిఐలు ఉష, అప్పన్న విధుల్లో ఉన్నారని మరో ఎంవిఐ తీవ్ర అనారోగ్యంతో ఉన్నారని చెప్పారు. తనిఖీల్లో 24వేల రూపాయలు నగదు గుర్తించినట్లు చెప్పారు. ఇంకా కొద్ది మొత్తంలో నగదు దొరికినప్పటికి అది చలానా రూపంలో వసూలు చేసిన నగదుగా గుర్తిస్తున్నట్లు నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని చెప్పారు. ఈ దాడుల్లో ఏసిబి సిఐలు భాస్కరరావు, హరి, ఎస్సైలు మీసాల చిన్నంనాయుడు, సత్యారావులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఐదుగురు అరెస్ట్



ఇచ్ఛాపురం, జూలై 8, ప్రభాతవార్త

ఇచ్ఛాపురం పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయిని తరలిస్తున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు కాశీబుగ్గ డిఎస్పీ జి.నాగేశ్వరరెడ్డి చెప్పారు. సర్కిల్ కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పురుషోత్తపురం మోడల్ స్కూల్ వద్ద గంజాయిని తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు డిఐజి ఆదేశాలతో ఎస్పీ పర్యవేక్షణలో సిఐ ఆర్.ఈశ్వర్‌ప్రసాద్, టౌన్ ఎస్సై కె.గోవిందరావులు తనిఖీలు నిర్వహించగా ఐదుగురు వద్ద నుంచి 27.710 కిలోల గంజాయి పట్టుబడినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి నాలుగు మొబైల్‌ఫోన్లు స్వాధీన పర్చుకున్నట్లు తెలిపారు. పురుషోత్తపురంనకు చెందిన బుగ్గ సావిత్రి, ఒరిస్సా కె.సువానికి చెందిన భీమా బెహరా, పురుషోత్తపురంనకు చెందిన దనపాన కృష్ణ, బుగ్గ చిరంజీవి మరియు రెయ్యి త్రినాథలను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరికి గంజాయి సరఫరా చేస్తున్న ఒరిస్సాకుచెందిన మరో వ్యక్తిని అరెస్ట్ చేయాల్సి ఉందని చెప్పారు.పట్టుబడిన గంజాయి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని చెప్పారు. పట్టుబడిన వారిలో దనపాన కృష్ణ, రెయ్యి త్రినాధ్‌లు గతంలో కూడా గంజాయి కేసులో పట్టుబడ్డారని చెప్పారు. అంతర్రాష్ట్ర సరిహద్దు కావడంతో పెద్దమొత్తంలో గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహిస్తున్నట్లు, కొద్దికాలంలో ఐదు కేసులు నమోదు చేశామని, గంజాయి కారణంగా క్రైమ్ రేటు పెరుగుతుందని, యువత మత్తుకు బానిస అవుతున్నారని చెప్పారు. గంజాయి గురించి ఎటువంటి సమాచారం ఉన్నా తెలియజేయాలని కోరారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



ఇచ్ఛాపురం, జూలై 8, ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్‌లో గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్కలోకేశ్వరరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ చల్ల సుగుణ దేవరాజ్, ఎంపిపి బోర పుష్ప, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, ఎఎంసి చైర్మన్ ఎన్.బాబూరావు, వైస్ ఎంపిపి దున్న గురుమూర్తి, మాజీ ఎంపిపి కారంగి మోహనరావు, చాట్ల తులసీదాస్‌రెడ్డి, పిలకసంతు, తదితరులు పాల్గొన్నారు. లొద్దపుట్టి వైఎస్సార్ విగ్రహం వద్ద జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, ఎంపిపి బోర పుష్ప, తదితరులు పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశి దాలయ్యరెడ్డి, ఆశి సులోచన, పిట్ట మామయ్య, లోపింటి దుర్యోధన,తిప్పన ధనుంజయరెడ్డి, కారంగి మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు



ఇచ్ఛాపురం, జూలై 8, ప్రభాతవార్త

జిల్లా వైఎస్సార్ క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ప్రత్తి అవినాష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్ సీపీ పబ్లిసిటీ సెల్ అధ్యక్షులు మరియు 20వవార్డు కౌన్సిలర్ తాడి ఆదిరెడ్డి, పుల్లెల నాగేశ్వరరావు, ఇచ్ఛాపురం, కవిటి ఫాస్టర్స్ ఫెలోషిప్ సుందరరావు, ఏలియా, శ్రీకాంత్, ప్రభుదాస్, ప్రకాశరావు, జాన్సన్,తదితరులు పాల్గొన్నారు.

## గోగుల ఆధ్వర్యంలో ఘనంగా జననేత డా.వైఎస్సార్ జయంతి వేడుకలు



కొత్తూరు, జూలై 8, ప్రభాతవార్త

కొత్తూరులో స్థానిక వైకాపా నేతలు గోగుల వరప్రసాదరావు నాయుడు, పడాల లక్ష్మణరావుల ఆధ్వర్యంలో శనివారం జననేత స్వర్గీయ డాక్టర్ వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ జయంతి వేడుకలకు పాతపట్నం నియోజకవర్గ వైఎస్సార్ నేత తూర్పుకాపు రాష్ట్ర అధ్యక్షులు మామిడి శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మామిడి శ్రీకాంత్ జననేత స్వర్గీయ డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల పాలిట దేవుడుగా కీర్తిప్రతిష్టలు పొందారన్నారు. అనునిత్యం ఆయన రాష్ట్రాభివృద్ధికి తపన పడేవారన్నారు. ఆయన లేని లోటు రాష్ట్రానికి తీరనిదన్నారు. పలువురు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోగుల వరప్రసాదరావునాయుడు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు,కొత్తూరు పిఎసిఎస్ డైరెక్టర్ కుంచాల నూకరాజు, లోతుగెడ్డ జనార్ధనరావు, పిన్నింటి రామారావునాయుడు, యడ్ల గోవిందరావు, జె.రామకృష్ణ, జగదీశ్వరరావులతో పాటు పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి ఉత్సవాలు



ఆముదాలవలస, జూలై 8, ప్రభాతవార్త

రైతు బాంధవుడు స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి మరియు రైతు దినోత్సవం సందర్భంగా శనివారం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ విగ్రహం వద్ద రైతులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం జగనన్న ప్రజా సేవా కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని రైతు దినోత్సవంగా జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. వైఎస్సార్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ ఆధ్వర్యం లో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తన కార్యాలయంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తన కార్యాలయంలో కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా సువ్వారి గాంధీ మాట్లాడుతూ వైఎస్ ప్రవేశ పెట్టిన పేదవాడికి ఉచిత వైద్యసేవలు 104, 108 సర్వీసులు చిరస్థాయిగా నిలిచాయన్నారు.



అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు కోట గోవిందరావు వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ దేశ చరిత్రలో వైఎస్సార్ పేరు సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందన్నారు. పేద ప్రజల కోసం పరితపించిన గొప్ప వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు. సువ్వారి సత్యన్నారాయణ (ఢిల్లీ), గురుగుబెల్లి రాజశేఖర్, కోట జశ్వంత్‌కుమార్, పేడాడ వైకుంతరావు, అన్నెపు కృష్ణ, నేతాజీ, వైఎస్సార్ కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి రాజన్న



కోటబొమ్మాళి, జూలై 8, ప్రభాతవార్త

పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చి పేదలకు ఆదుకున్న మహానేత దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకటరావులు అన్నారు. అందుకే ఆయన పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన 75వ జయంతిని పురస్కరించు కుని స్థానిక ఎంఈఓ కార్యాలయం పక్కన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు రేషన్‌కార్డులు, పక్కాగృహాలు, పింఛను, ఆరోగ్యశ్రీ తదితర సంక్షేమాలు అందించి చరిత్రలో నిలిచిపోయారన్నారు. కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందర రాజు, సీనియర్ వైసీపీ నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, రామేశ్వరం సర్పంచ్ బి.మహేష్, కొత్తపల్లి సర్పంచ్ ప్రతినిధి బి.రాము, యలమంచిలి ఎంపీటీసీ హనుమంతు గోవిందరావు, పట్టుపురం సర్పంచ్ ప్రతినిధి మెట్ట సింహాచలం, మాజీ సర్పంచ్ ఎస్.వినోద్, తదితరులు పాల్గొన్నారు.

**పేదల పెన్నిధి దివంగత రాజశేఖర్‌రెడ్డి...**

తన ముఖ్యమంత్రి పాలనలో పేదల కోసం ఎన్నో సంక్షేమాలు అందించిన దివంగత నేత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని పిఏసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి అన్నారు. శనివారం ఆయన 75వ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఎంఈఓ కార్యాలయం పక్కన ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ గద్దవలస నాగభూషణరావు, స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు, బలగ సూర్యారావు, హనుమంతు లక్ష్మణరావు, అక్కురాడ సురేష్, దుంగ సిమ్మన్న, అక్కయ్యవలస సర్పంచ్ ప్రతినిధి ఎస్.జనార్ధనరావు,శివారెడ్డి తదితరులు ఉన్నారు.

## రైతు బాంధవుడు నిరుపేదల పెన్నిధి డా.వైఎస్సార్



కొత్తూరు, జూలై 8, ప్రభాతవార్త

రైతు బాంధవుడు, నిరుపేదల పెన్నిధి అపర భగీరథుడు జలయజ్ఞ ప్రధాత మన స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. మండల కేంద్రమైన కొత్తూరు రెల్లివీధిలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద కొత్తూరు వైకాపా నేతలు ఏర్పాటు చేసిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ రాష్ట్రాభివృద్ధికి చేసిన అభివృద్ధి, పేదల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలు, రైతుల కోసం చేపట్టిన అనేక కార్యక్రమాలు గురించి ఎమ్మెల్యే రెడ్డి శాంతి గుర్తు చేశారు. అంతకంటే ముందు డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు.పలువురు నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సుమారు రెండువేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు ఎస్.ప్రసాదరావు, కొత్తూరు పిఏసిఎస్ అధ్యక్షులు సిహెచ్ సూర్యనారాయణ, మండల వైకాపా ఉపాధ్యక్షులు జి.ఆనందరావు, సర్పంచ్ పి.కృష్ణవేణి, పారాపురం ఎంపీటిసీ వి.లక్ష్మినారాయణ, పిఏసిఎస్ డైరెక్టర్ కె.నూకరాజు, సర్పంచ్‌లు, సర్పంచ్ ప్రతినిధులు వై.ధర్మారావు, వైకుంతరావు, కె.రత్నం, ఎన్.బాలకృష్ణ, జి.నాగేంద్ర, వై.సంతోష్‌కుమార్, వి.సూర్య నారాయణ, వైకాపా నేతలు బూర్లె శ్రీనివాసరావు, కె.త్రినాధరావు, ఎల్.తిరుపతిరావు, పంకజ్‌దాస్, వరహాలింగం, మాజీ సర్పంచ్‌లు బి.రామకృష్ణ, టి.కృష్ణమోహన్, వైకాపా నేతలు, కార్యకర్తలు, పార్టీ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఎస్సై మురపాక గోవింద సిబ్బందితో సహా హాజరయ్యారు.

## బేతాళపురంలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



మందస, జూలై 8, ప్రభాతవార్త

దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా బేతాళపురం పంచాయతీలో వైసీపీ నాయకులు, సర్పంచ్ సింహాద్రి ఆధ్వర్యంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎంపీపీ డొక్కరి దానయ్యచే పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్‌రాజశేఖర్‌రెడ్డి 2004లో ముఖ్యమంత్రి అయిన తర్వాత రెండు రాష్ట్రాల ప్రజల హృదయాల్లో నిలిచే విధంగా అనేక సంక్షేమ పథకాలు పెట్టారని అన్నారు. ఆయన పెట్టే ప్రతి సంక్షేమ పథకంలో కూడా అది కొనసాగే విధంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో హామీ ప్రకారం ఈ నాలుగు సంవత్సరాలు కాలంలో ఈ రాష్ట్రంలో ఐదు కోట్ల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దానయ్య, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్శిటీ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్, సర్పంచ్ సింహాద్రి, పిఏసిఎస్ చైర్మన్ సొర్ర ఢిల్లీశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు లీలాకుమారి, జిల్లా యువజన కార్యదర్శి సభ్యులు రాపాక శేషగిరిరావు, తదితర ముఖ్య వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ హోంగార్డుకు సన్మానం



నందిగాం, జూలై 8, ప్రభాతవార్త

నందిగాం పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా పని చేస్తూ పదవీ విరమణ చేసిన లకినాన కృష్ణమూర్తిని పలువురు ఘనంగా సన్మానంచారు. శనివారం నందిగాంలో జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి, పిఏసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, పలువురు ప్రజ్వాతినిధులు కృష్ణమూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతినిధి ఆర్.కూర్మారావు, సర్పంచ్‌లు బొమ్మాళి గున్నయ్య, మడపాల సంజీవరావు, కణితి నారాయణమూర్తి, కవిటి ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వైఎస్సార్



నందిగాం, జూలై 8, ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. శనివారం వైఎస్సార్ జయంతి సందర్భంగా మర్లపాడులో సర్పంచ్ దట్టి తనూజ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ దివంగత వైఎస్సార్ ప్రజల హృదయాల్లో దేవుడుగా వెలుగొందుతున్నారని అన్నారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి, పిఏసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, పలువురు ప్రజాప్రతినిధులు దివంగత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, సర్లాన బైరాగి, వస్ ఎంపీపీ ప్రతినిధి ఆర్.కూర్మారావు, ఎంపీటీసీలు కణితి రామచంద్రుడు, లువనిపల్లి ధనరాజ్, అంబోడి విష్ణు, రోణంకి ధర్మారావు, సర్పంచ్‌లు మండపాల సంజీవరావు, బొమ్మాళి గున్నయ్య, కవిటి ఎర్రన్న, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం సిబ్బంది వాలంటీర్లు బాధ్యతతో మెలగాలి : తిలక్



నందిగాం, జూలై 8, ప్రభాతవార్త

సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు బాధ్యతతో మెలిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేద లబ్ధిదారులందరికీ అందేలా చూడాలని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. శనివారం నందిగాం మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి అధ్యక్షతన నౌగాం, రదజనబొడ్డపాడు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతోజగనన్న సురక్షపై జరిగిన సమావేశంలో తిలక్ పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సచివాలయం సిబ్బంది, వాలంటీర్లనే పూర్తిగా నమ్ముకున్నారని సంక్షేమ పథకాలన్నీ ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందని ఇంకా ఎక్కడైనా అర్హులు ఉంటే వారికి పూర్తిస్థాయిలో పథకాలు అందేలా చూడాలని కోరారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సమస్యలు గుర్తించడంతో పాటు సర్టిఫికేట్లు పంపిణీ విషయంలో లబ్ధిదారులను చైతన్యపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివప్రసాద్, పిఏసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, వైస్ ఎంపిపి ప్రతినిధి ఆర్.కూర్మారావు, సర్పంచ్‌లు పుష్య సత్యం, బొడ్డపాటి తిరుపతిరావు, మండపాల సంజీవరావు, బొమ్మాళి గున్నయ్య, కవిటి ఎర్రన్న, కణితి నారాయణమూర్తి, బర్నాన బాబూరావు, ఎంపీటీసీ సభ్యులు బర్నాన బాలకృష్ణ, కణితి రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.


## రైతు బాంధవుడు రాజన్న... ఆర్‌బికెలో ఘనంగా రైతు దినోత్సవం



సంతబొమ్మాళి, జూలై 8, ప్రభాతవార్త

దివంగత నేత, మాజీముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతు బాంధవుడని, అటువంటి నాయకుని జయంతిని రైతు దినోత్సవంగా ప్రకటించడం రైతులకు ఇచ్చిన గౌరమని సంతబొమ్మాళి మండల వైసీపీ నాయకులు అన్నారు. మండలంలో ప్రతి రైతు భరోసా కేంద్రంలో వైఎస్సార్ జయంతి ఘనంగా నిర్వహించారు. హెచ్ఎన్‌పేటలో పార్టీ కార్యాలయంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించి సంతబొమ్మాళి పిహెచ్‌సిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జగన్నాధపురంరైతు భరోసా కేంద్రంలో అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్) ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డా.వైఎస్సార్ అక్వా అండ్ అగ్రికల్చర్ ప్రయోగశాల ప్రారంభోత్సవం



పలాస, జూలై 8, ప్రభాతవార్త

రైతు దినోత్సవం సందర్భంగా పలాసలో మట్టి, నీరు, నాణ్యత తనిఖీ మరియు వ్యాధుల నిర్ధారణ కోసం నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అక్వా అండ్ అగ్రికల్చర్ ప్రయోగశాలను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రారంభించారు. రైతులకు వ్యవసాయానికి సంబధించిన అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, మట్టి, నీరు నాణ్యతతో పాటు వ్యాధుల నిర్ధారణ కోసం ఏర్పాటు చేసిన భవనాలను రాష్ట్ర మంతా ఒకేసారి ప్రారంభిస్తున్నట్లు మంత్రి అప్పలరాజు తెలిపారు. రైతు దినోత్సవం సందర్భంగా పలాసలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అప్పలరాజు రైతులకు ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్లును అందజేసి ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించారు. ఇందులో భాగంగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ట్రాక్టర్ నడుపుతూ అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏపీలో జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన ఫ్రీక్రాప్ ఇన్సూరెన్స్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ మోడల్‌గా తీసుకున్నారని తెలిపారు.

## ఘనంగా రైతు దినోత్సవం వేడుకలు



మెళియాపుట్టి, జూలై 8, ప్రభాతవార్త

మండలంలో అన్ని రైతు భరోసా కేంద్రాల్లో డాక్టర్ వైఎస్సార్ రైతు దినోత్సవం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసా యాధికారి దానకర్ణుడు తెలిపారు. రైతు బాంధవుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతాంగానికి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అనతి జయంతి రోజున రైతు దినోత్సవంగా ప్రకటిం చిందని ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్‌కుమార్ అన్నారు. తహశీల్దార్ సరోజిని మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలు విత్తనం నుంచివిక్రయం వరకు అందిస్తున్న సేవలు ప్రతి ఒక్క రైతు వినియోగించు కోవాలని కోరారు. రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి మాత్రమే చెందుతుందని అతను అందరికీ ఆదర్శప్రాయుడని జెడ్పీటీసీ సభ్యులు గూడ ఎండయ్య తెలిపారు. తహ శీల్దార్ సరోజిని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాధవరావు, రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ ప్రతినిధి సుభాష్, స్థానిక సర్పంచ్ ప్రతినిధి వాసు, ఎంపీటీసీ ప్రతినిధి జయముని, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఆముదాలవలస నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం



ఆముదాలవలస, జూలై 8, ప్రభాతవార్త

ఆముదాలవలస నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో నియోజకవర్గ కన్వీనర్ పేడాడ సురపనాయుడు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్‌చార్జ్ ఎస్.విజయానందరెడ్డి హాజరయ్యారు. కార్యకర్తలను ఉద్దేశించి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ తొమిది సంవత్సరాల్లో ప్రవేశపెట్టిన అనేక పథకాలను విజయవంతంగా పూర్తి చేసిన ప్రాజెక్టులు రోడ్డు మార్గాలు, సంక్షేమపథకాలను గ్రామ గ్రామాన ఇంటింటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు సూచించారు. భూస్థాయిలో కమిటీలు వేయాలని 2024లో జరిగే ఎన్నికల్లో విజయం సాధించే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం, జిల్లా అధ్యక్షులు బిల్లంగి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, నాలుగు మండలాల అధ్యక్షులు చింతాడ అప్పారావు, పి.ఏకాంబేశ్వరరావు, వి.గోవిందరావు, ఎస్.జగన్, జిల్లా ఉపాధ్యక్షులు పాతనిగడ్డయ్య, రాష్ట్ర ఆర్‌టిఐ కోకన్వీనర్ కిల్లి శ్రీరామ్మూర్తి, జిల్లా కార్యదర్శి గాంధీ, సోషల్ మీడియా కోకన్వీనర్ చిగుళ్లపల్లి రాజేష్, సాదు కిరణ్, బి.చిన్నబాబు, జి.వెంకటరావు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి : టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష



పలాస, జూలై 8, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే ప్రణాళిక రచించాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. పలాస టీడీపీ కార్యాలయంలో శనివారం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని, ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు అవగాహన కల్పించి రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసే విధంగా కృషి చేయాలన్నారు. నాయకులందరూ ఒకే తాటిపైకి వచ్చి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని, ఎవరు దేనికి భయపడాల్సిన అవసరం లేదని, కార్యకర్తలకు అండగా ఎల్లప్పుడూ టీడీపీ అండగా ఉంటుందన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు యార్లగడ్డ వెంకన్న చౌదరి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, టీడీపీ రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాల తరలింపు అన్యాయం..

### విద్యార్థులకు మోసం చేసిన స్పీకర్ : మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్



బూర్జ, జూలై 8, ప్రభాతవార్త

బూర్జ మండలం విత్తనాభివృద్ధి క్షేత్రంలో ఏర్పాటు చేయవల్సిన వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాలను తొగరాం గ్రామానికి తరలించి ఈ ప్రాంత ప్రజలను, విద్యార్థులను తీవ్రంగా మోసం చేసిన ఘనత రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాంకే దక్కిందని మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్ ఘాటుగా విమర్శించారు. శనివారం తన స్వగృహంలో ఆయన విలేకర్లుతో మాట్లాడారు.ఎమ్మెల్సీగా తాను ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి మండలంలో పెద్దపేట విత్తన అభివృద్ధి క్షేత్రంలో వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాల ఏర్పాటు చేయడం కోసం ప్రతిపాదనలను చేసినట్లు తెలిపారు. సుమారు 120 ఎకరాల విస్తీర్ణం ఉన్న విత్తన క్షేత్రంలో ఈ పాలిటెక్నికల్ కళాశాల ఏర్పాటు చేసినట్లయితే బూర్జ, పాలకొండ, ఆముదాలవలస మండలాలతో పాటు అటు సంతకవిటి, రేగిడి, వీరఘట్టం, సీతంపేట, భామిని తదితర మండలాల విద్యార్థులకు కూడా అనువుగా ఉంటుందని తాను సూచించానని తెలిపారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తన ప్రతిపాదనలను ఆమోదం తెలిపిందని, అప్పటి తెలుగుదేశం నాయకులు కూడా ప్రోత్సహించారని అన్నారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వ నేతలు తమ స్వార్థ బుద్ధితో కళాశాలను ఇక్కడ ఏర్పాటు చేయకుండా తన ఇష్టారాజ్యంగా తొగరాం గ్రామంలో ఏర్పాటుచేస్తున్నారని ఆరోపించారు. అక్కడ కళాశాల ఆవసరమైన స్థలం కూడా లేదని ఇది కేవలం దురుద్దేశ్యంతోనే గాని ఎటువంటి ప్రయోజనం చేకూరదని అన్నారు. ఈ విషయాన్ని అన్ని వర్గాల ప్రజలు విద్యార్థులు గమనించి ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు. అలాగే అన్ని పార్టీల వారిని ప్రజలను ఒక తాటిపై తీసుకు వచ్చి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు స్పష్టం చేశారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



మెళియాపుట్టి, జూలై 8, ప్రభాతవార్త

దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి ఉత్సవాలు మెళియాపుట్టి మండలంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంనకు పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డి శాంతి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆయన చేసినటువంటి సంక్షేమ కార్యక్రమాలుతెలియజేస్తూ చరిత్రలో రైతు పక్షపాతి సంక్షేమ కార్యక్రమాలు ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, మొదలైన సంక్షేమం గురించి తెలియజేస్తూ ఆయన తనయుడు జగన్మోహన్‌రెడ్డి ప్రస్తుత ముఖ్యమంత్రి అటువంటి సంక్షేమం నడిపిస్తూ తండ్రికి మించిన తనయుడుగా పేరు తెచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్‌కుమార్, జెడ్పీటీసీ గూడ ఎండయ్య, మండల తహశీల్దార్ సరోజిని, ఎంపీడీఓ చంద్రకుమారి, ఎఓ దానకర్ణుడు, ఏపిఎం లలిత, పిఏసిఎస్ చైర్మన్ బాలరాజు, మండల వ్యవసాయ మండలి అధ్యక్షులు అలికాన మాధవరావు, మండల వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షులు కర్ణం శశిభూషణ్‌రెడ్డి, ఎంపీటీసీ ప్రతినిధి జయముని యోగేశ్వరరెడ్డి, వివిధ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజలు పాల్గొన్నారు.

## దేవాంస్ వైద్యానికి ఆర్థిక సహాయం



కోటబొమ్మాళి, జూలై 8, ప్రభాతవార్త

మండలంలోని తర్లిపేట పంచాయతీ చలమయ్యపేట గ్రామానికి చెందిన 18 నెలల దేవాన్స్‌కి లివర్ ట్రాన్సప్లాంట్ చేయాల్సి రావడంతో కుటుంబ సభ్యులు దాతల సాయం కోరారు. ఈ మేరకు గేదెల రామారావు, గంగవేణి దంపతుల పెద్దకుమారుడు పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, రెండో కుమారుడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్,చిన్న కుమారుడు పోలీస్ కానిస్టేబుల్ 2,50,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయగా గ్రామానికి చెందిన వారు, ఇతరులు మరో 2లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. అయితే దేవాన్స్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మొత్తాన్ని సర్పంచ్ అంగ గున్నయ్య, బెవర ఆనందరావు, గ్రామపెద్దలు జి.వీరన్నస్వామి, పి.యర్రయ్య, జి.చంద్రరావు, యూత్‌పెంటయ్య, వినోద్, కార్తీక్, తదితరులు వితరణ చేసి దేవాంస్ అక్కలిద్దరికి సుకన్య సమృద్ధి ఖాతా తెరుచుటకు చర్యలు చేపట్టారు.

## పేదవాడి ఆకలి తీర్చడమే ధ్యేయం



కోటబొమ్మాళి, జూలై 8, ప్రభాతవార్త

పేదవాడి ఆకలి తీర్చడమే ధ్యేయంగా ఏర్పడిన తెలుగుదేశం పార్టీ నిర్ణయంలో భాగంగా స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ 23వ రోజు కొనసాగింది. టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మరియు టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం సహాయ సహకారం, టెక్కలి నియోజకవర్గం టీడీపీ సానుభూతిపరులు, దాతలు సహాయంతో ప్రతిరోజు పేదలకు రుచికరమైన భోజనం అందజేస్తున్నారు. శనివారం టెక్కలికి చెందిన కోరాడ ప్రేమ్‌సాయి జన్మదినం సందర్భంగా అన్నాక్యాంటీన్‌కు కావల్సిన సామాగ్రిలో భాగంగా 10వేల రూపాయలు విరాళంగా టీడీపీ కార్యాలయంకు అందజేశారు.

## వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమంలో మామిడి శ్రీకాంత్




మెళియాపుట్టి, జూలై 8, ప్రభాతవార్త

దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి ఉత్సవాలలో తూర్పు కాపు చైర్మన్ మామిడి శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో మొట్టమెదటి సారి రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని తెలిపారు. రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని 600 మందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించి వారికి బహుమతులు ప్రధానంచేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆదినాయుడు, వైస్ ఎంపీపీ ప్రతినిధి అప్పారావు, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ అనపాన రాజశేఖర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు జన్నపురెడ్డి కన్నబాబు, వివిధ సర్పంచ్‌లు, ఎంపీటీసీ, ప్రజలు పాల్గొన్నారు.

# గంభీర్‌పై లక్నోఫ్రాంఛైజీ ఓనర్స్ గుస్సా

**న్యూఢిల్లీ:** లక్నోసూపర్‌జెయింట్స్ తమ టీమ్ మెంటార్‌గా కొనసాగుతున్న టీమిండియా మాజీఓపెనర్ బిజెపి ఎంపి గౌతమ్ గంభీర్‌పై వేటువేసేందుకు సిద్ధం అవుతోంది. రెండుసీజన్లలో టీమ్ టైటిల్ అందుకోలేపోవడంతోపాటు అనవసర గొడవలతో టీమ్‌ప్రతిష్టను దెబ్బతీస్తున్నాడని మేనేజ్‌మెంట్ గంభీర్‌పై ఆగ్రహంతో ఉంది. ఐపిఎల్ 2023 సీజన్ సందర్భంగా ఆర్సీబీ అభిమానులతోపాటు స్టార్‌ప్లేయర్ కోహ్లీతోగంభీర్ గొడవకు దిగడంపై లక్నో మేనేజ్‌మెంట్ కోపంగా ఉంది. గొడవ కారణంగా లక్నో ఫ్రాంఛైజీ అభిమానించేవారికంటే ద్వేషించేవారే ఎక్కువయ్యారు. జట్టుకు ఈ సంఘటన తీరని నష్టం కలిగించిందని యాజమా



న్యం ఆగ్రహంతో ఉంది. ఇప్పటికే సోషల్‌మీడియా ప్రతినిధిని మార్చారు. గంభీర్‌పై వేటు వేయడంపై ఆలోచనచేస్తున్నారు.ఇదే విషయమై గంభీర్‌ను కూడా వివరణ కోరనున్నారు ఐపిఎల్ 2024 మినీవేలం వరకూ తుదినిర్ణయం తీసుకుంటారని అంచనా. ఇతర జట్లకంటే ఐపిఎల్‌లో ఎల్ఎస్జీకి ఫ్యాన్స్ బేస్ చాలా తక్కువగా ఉందని కెప్టెన్ రాహుల్‌కూడా తడబడుతుండటంతో ఫ్యాన్స్ పెరగడంలేదని టీమ్ ఓనర్స్ గుర్తించారు. ఐపిఎల్‌లాంటి లీగ్స్‌కు ఫ్యాన్‌బేస్ చాలా అవసరమని గుర్తించిన ఎల్ఎస్జీ ఫ్రాంఛైజీ ఆదిశగా కూడా యోచనచేస్తోంది. మరోవైపు గంభీర్‌కూడా సార్వత్రిక ఎన్నికలు ఉండటంతో ఐపిఎల్ 2024కు దూరంగా ఉండాలనుకుంటున్నట్లు సమాచారం. ప్రస్తుతంఎంపిగా ఉన్న గంభీర్ మళ్లీ సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసేందుకు యత్నిస్తున్నాడు. ఇదేక్రమంలో ఆతడు మెంటార్‌గా ఉండేందుకు సుముఖంగా లేనట్లు తెలుస్తోంది.

# పాక్ టీమ్ పర్యటన కోసం
# భారత్‌కు ప్రత్యేక బృందం



**కరాచి:** భారత్ వేదికగా ఈ ఏడాదిచివరిలో జరిగే వన్డే వరల్డ్‌కప్ షెడ్యూల్ వచ్చేసింది. మెగా టోర్నీలో ఎలా ఆడాలో ఎలాంటి టీమ్‌ను ఎంపికచేయాలనే అంశాలపై అన్ని జట్లు ఇప్పటినుంచే వ్యూహాల్లో ఉన్నాయిదాయాది పాకిస్తాన్ మాత్రం ఈ టోర్నీలో పాల్గొనే విషయమై ఇప్పటివరకూ స్పష్టత ఇవ్వలేదు. అటు పాకిస్తాన్‌క్రికెట్‌బోర్డుకూడా భారత్‌లోపర్యటించేందుకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని తేల్చింది. దీనితో పాక్‌ప్రధాని షెహబాజ్‌షరీఫ్ ఒక అత్యున్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసారు. విదేశాంగమంత్రి బిలావల్‌భుట్టో నేతృత్వంలోని కమిటీ ప్రపంచకప్‌కోసం భారత్‌లో పాక్ పర్యటించే విషయమై నిర్ణయించాల్సి ఉంటుంది. భారత్ పాకిస్తాన్‌కుసంబంధించిన అన్ని అంశాలపై ఈకమిటీ చర్చించి తుది నివేదికను ప్రధానికి అందించనుంది. పిసిబిలోపాక్‌ప్రధానికి పేట్రన్ ఇన్‌ఛీఫ్ హోదా ఉంది. ఈ కమిటీలో పాక్‌క్రీడల శాఖమంత్రి అహసాన్ మజారి, మరియు బెరిండాదిక్, అసద్ మహమూద్, ఖమర్‌జమాన్‌కైరా, మాజీ దౌత్యాధికారి తారిక్ ఫాత్మీలు ఉన్నారు. భారత్‌కు ఒక ఉన్నతస్థాయి బృందాన్ని పంపి పాక్ మ్యాచ్‌లు ఆడే వేదికల్లో భద్రతపై పరిశీలించాలని మంత్రులు ఇప్పటికే పిసిబికి సూచించారు. పిసిబి తాత్కాలిక ఛీఫ్ జకా అష్రాఫ్ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సల్మాన్ నసీర్ డర్బన్‌లోని ఐసిసి సమావేశంలోపాల్గొనేందుకు శనివారం వెళ్లనున్నారు. భద్రతా కారణాలుచూపించి పాకిస్తాన్‌లో పర్యటించేందుకు భారత్ పదేపదే విముఖత వ్యక్తంచేస్తున్న విషయాన్ని వారు సమావేశంలో ప్రస్తావించనున్నారు. ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలు ఉన్న కారణంగా భారత్ పాక్‌లు ఐసిసి, ఆసియాకప్‌లలో మాత్రమే తలపడుతున్నాయి. అక్టోబరు 15న భారత్‌పాక్ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని మోడీ స్టేడియంలోజరుగుతుంది.




## కోహ్లీ, సచిన్‌లను మించిన బిలియనీర్ క్రికెటర్

**వడోదర:** క్రికెట్‌లో బిలియనీర్లు ఎవరంటే ముందుగా వచ్చేపేర్లు విరాట్‌కోహ్లీ, మహేంద్రసింగ్ ధోనీ, రోహిత్‌శర్మ ఇలా రకరకాల పేర్లు వస్తాయి. కోహ్లీ నికర ఆస్తి వెయ్యికోట్లు దాటిపోయాయి. మాజీ దిగ్గజం సచిన్ టెండూల్కర్ నికర ఆస్తులు 1250 కోట్లు, ఎంఎస్‌ధోని ఆస్తివిలువ 1040 కోట్లు ఉంటుందన్న అంచనాలు జోరుగా ఉంటాయి. వీరందరికీ మించిన బిలియనీర్‌క్రికెటర్ మరొకరు వెలుగులోకి వచ్చారు. క్రికెట్‌లో సుదీర్ఘ అనుభవం ఎంతమాత్రం లేని ఆతనిపేరు సమర్‌జిత్ రంజిత్ సింగ్ గైక్వాడ్. ఆయన ఆస్తి విలువ సుమారు 20 వేలకోట్లకుపైమాటే. గైక్వాడ్‌కు ఇంత ఆస్తి రావడానికి కారణం ఆయన కుటుంబ నేపథ్యమే. వడోదర మహరాజు రంజిత్‌సింహ్‌ప్రతాప్‌గైక్వాడ్, శుభంగినీరాజేల ఏకైక కుమారుడే సమర్‌జిత్‌సింగ్ గైక్వాడ్. 2012లో తన తండ్రి మరణానంతరం సమర్‌జిత్‌కు మహారాజుగా పట్టాభిషేకం జరిగింది. అతిపెద్దప్రైవేటు నివాసం అయిన లక్ష్మీవిలాస్‌ప్యాలెస్, మోతీబాగ్‌స్టేడియం, మహారాజ ఫతేసింగ్‌మ్యూజియంలకు ఇతడే యజమాని. 600ఎకరాలకుపైగా రియల్‌ఎస్టేటుఉన్నాయి. గుజరాత్, వారణాసిలలో 17 దేవాలయాలు, ట్రస్ట్‌లను కూడా నిర్వహిస్తున్నారు. 2002లో వంకనేర్‌రాష్ట్రకుటుంబానికి చెందిన రాధికా రాజేని వివాహంచేసుకున్నారు. ఇద్దరు కుమార్తెలు 2014లో నవంబరులోభారతీయ జనతాపార్టీలోచేరారు. అయితేక్రియాశీల రాజకీయాలకు ఆయన దూరం. క్రికెట్‌విషయానికొస్తే బరోడా తరపున 1987-89 మధ్య రంజీట్రోఫీలో ఆరుమ్యాచ్‌లు ఆడి 119 పరుగులుచేసాడు. అత్యధిక స్కోరు 65, మూడు క్యాచ్‌లు అందుకున్నాడు. బరోడా క్రికెట్ అసోసియేషన్‌కు అధ్యక్షుడుగా కూడా పనిచేసారు.

## లీడ్స్ గ్రౌండ్‌లోని మెక్‌కల్లమ్‌కు నోఎంట్రీ

### హెడ్‌కోచ్‌తో సెక్యూరిటీగార్డు వాగ్వాదం

**లీడ్స్:** యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్, ఆసీస్‌లమధ్య జరుగుతున్న మూడో టెస్టు ఆసక్తిగా సాగుతోంది. రెండోరోజు ఆటలో మొత్తం 11 వికెట్లు పడటంతో మ్యాచ్ మలుపులు తిరుగుతూ సాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో 26 పరుగుల స్వల్ప ఆధిక్యం సంపాదించిన ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో తడబడుతోంది. శుక్రవారం ఆటముగిసే సమయానికి 116/4తో నిలిచిన కంగారూ జట్టు 142 పరుగుల ఆధిక్యంలో ఉంది.ప్రస్తుతానికైతే ఆ జట్టుదే కాస్త పైచేయిగా కనిపిస్తోంది. మూడో టెస్టుప్రారంభానికి ముందు హెడ్డింగ్లీ స్టేడియం ప్రవేశ ద్వారం వద్ద ఎంట్రీపాస్‌లేదని ఇంగ్లండ్‌ప్రధాన కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్‌ను లోపలికి అనుమతించలేదు. ఇంగ్లండ్ మీడియాలో ఈ నిలిపివేతపై భారీ కథనాలు వచ్చాయి. సరైన ఎంట్రీపాస్ లేకపోవడంతో మెక్‌కల్లమ్‌ను భద్రతా సిబ్బంది గేటువద్ద ఆపేసారు. డ్యూటీలో ఉన్న సెక్యూరిటీ గార్డ్ మెక్‌కల్లమ్‌ను గుర్తుపట్టలేదు. అంతేకాకుండా ఆతడితో వాగ్వాదానికి దిగాడు. దీనితో అక్కడగందరగోళ పరిస్థితి ఏర్పడటంతో సెక్యూరిటీ గార్డ్ తన ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడటానికి ప్రయత్నించారు. ఈక్రమంలో సహనం కోల్పోయిన మెక్‌కల్లమ్ తీవ్రపరిణామాలను ఎదుర్కొనాల్సి ఉంటుందనిభద్రతా సిబ్బందిని హెచ్చరించి అక్కడినుంచి ముందుకువెళ్లిపోయాడు.



## వింబుల్డన్‌లో అల్కరాజ్ హల్‌చల్

### ప్రీక్వార్టర్స్‌కు జెస్సికా, అజరెంకా

**వింబుల్డన్:** వరల్డ్ నంబర్‌వన్ టాప్‌సీడ్‌ప్లేయర్ కార్లోస్ అల్కరాజ్ వింబుల్డన్‌లో దుమ్మురేపాడు. వరుసగా రెండో ఏడాది ఈ స్పెయిన్ యువకెరటం మూడోరౌండ్‌లోకి వచ్చాడు. పురుషుల సింగిల్స్‌లో రెండోరౌండ్ మ్యాచ్‌లో టాప్‌సీడ్ అల్కరాజ్ 6:4, 7:6, 6-3తో ఫ్రాన్స్‌కు చెందిన ముల్లర్‌ను ఓడించాడు.రెండున్నర గంటలపాటు సాగిన ఈమ్యాచ్‌లోప్రత్యర్థినుంచి ప్రతిఘటన ఎదురయినా ఆద్భుత ఆటతీరుతో అల్కరాజ్‌మూడు సెట్లలోనే మ్యాచ్‌ను ముగించాడు. ఈ మ్యాచ్‌లో ఐదు ఏస్‌లు సంధించిన అల్కరాజ్ 32 విన్నర్లుకూడా కొట్టాడు. మూడో రౌండ్ మ్యాచ్‌ల్లో ఎనిమిదవ సీడ్ ఇటలీకి చెందిన సిన్నర్ 3-6, 6-2, 6-3, 6-4తో ఫ్రాన్స్‌కు చెందిన హాలిస్‌పై విజయం సాధించారు. పోలెండ్‌కు చెందిన హుర్కాజ్ 7-6, 6-4, 6-4తో 14వ సీడ్ ఇటలీకి చెందిన ముసేటిని కంగుతినిపించాడు.మరోమ్యాచ్‌లో కజకిస్థాన్‌కు చెందిన బబ్లిక్ జర్మనీకి చెందిన మార్టెరర్‌పై నెగ్గి ప్రీక్వార్టర్స్‌లోకి ప్రవేశించాడు. అయితో సీడ్ గ్రీస్‌కు చెందిన సిట్సిపాస్ కష్టంగా రెండో రౌండ్ దాటాడు. హోరాహోరీపోరులో మాజీ ఛాంపియన్ బ్రిటన్‌కు చెందిన ఆండ్రీ ముర్రేపై గెలిచాడు. మహిళల సింగిల్స్‌లో బెలారస్ స్టార్ విక్టోరియా అజరెంకా తన జోరు కొనసాగిస్తోంది. ప్రీక్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. మూడోరౌండ్ మ్యాచ్‌లో అజరెంకా రష్యాకు చెందిన కసకీనాను ఓడించింది. ఈమ్యాచ్‌లో 5సార్లు ప్రత్యర్థి సర్వీస్‌బ్రేక్‌చేసిన అజరెంకా18 విన్నర్లు సాధించింది. వింబుల్డన్‌లో మొదటిరెండురోజులు వర్షంరావడంతో తొలిరౌండ్‌మ్యాచ్‌లు మూడోరోజుకూడా కొనసాగాయి.

## గంగూలీ ఆన్‌లైన్ కోచింగ్

### 'సౌరభ్‌గంగూలీ మాస్టర్‌క్లాస్' యాప్ షురూ!



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ బిసిసిఐ మాజీ చీఫ్ సౌరభ్ గంగూలీకి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అయితే తన 51వ పుట్టినరోజు సందర్భంగా గంగూలీ కీలకప్రకటనచేసారు.సౌరభ్ గంగూలీ మాస్టర్‌క్లాస్‌పేరుతో యాప్‌ను అందుబాటులోకి తెచ్చి నాయకత్వ లక్షణాలపై ఆన్‌లైన్‌కోర్సు ప్రవేశపెడుతున్నట్లు ట్వీట్‌చేసాడు. 16 ఏళ్ల అంతర్జాతీయ క్రికెట్, పెద్దసంఖ్యలోమ్యాచ్‌లు ఆడిన అనుబశంతో నా 51వ పుట్టినరోజున కీలక నిర్ణయం తీసుకున్నా. నేను నేర్చుకున్న అంశాలను మీకోసం తీసుకొస్తున్నా సౌరభ్‌గంగూలీ మాస్టర్‌క్లాస్ అనే యాప్‌ద్వారా మొదటిసారినాయకతక్వంపై ఆన్‌లైన్‌కోర్సును అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించాడు. ఇందుకోసం కృషిచేసిన క్లాస్‌ప్లస్ ఎడ్‌టెక్ స్టార్టప్‌కు ధన్యవాదాలని చెప్పాడు. గంగూలీ నిర్ణయానికి మాజీ క్రికెటర్లు బిసిసిఐ ప్రధాన కార్యదర్శి జైషా అభినందిస్తూనే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జైషాతోపాటు సురేష్‌రైనా, యువరాజ్‌సింగ్, వసీమ్ జాఫర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. భారత్‌క్రికెట్‌కు నువ్వుధరించిన జెర్సీ, నువ్వాడిన కాలం ఎంతోప్రత్యేకం. టీమిండియాను ఉన్నతశిఖరాలకు చేర్చిన ఘనత సాధించిన కెప్టెన్‌గా చరిత్రలో నిలిచిపోతామని వసీమ్‌జాఫర్ అన్నాడు. సురేష్‌రైనా మాట్లాడుతూ మైదానంలోనూ, బయటా కూడా నువ్వు నిజమైన లెజెండ్ అని కొనియాడాడు.

# వాణిజ్యం

## పెప్సికోకు ఢిల్లీ హైకోర్టు షాక్

**న్యూఢిల్లీ, జూలై 8:** న్యూయార్క్‌కు చెందిన ప్రముఖ కంపెనీ పెప్సికో ఇంక్ ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కంపెనీ లేస్ పొటాటో చిప్‌ల కోసం ప్రత్యేకంగా పండించిన బంగాళ దుంప రకానికి సంబంధించిన పేటెంట్‌ను రద్దు చేసిన ఆర్డర్‌పై పెప్సికో ఇంక్ చేసిన అప్పీల్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. మొక్కల రకాలు, రైతుల హక్కుల పరిరక్షణ అథారిటీ 2021లో పెప్సికో ఎఫ్‌సి5 బంగాళాదుంప రకానికి మంజూరు చేసిన మేధో రక్షణను ఉపసంహరించుకుంది. భారతదేశ నియమాలు విత్తన రకాలపై పేటెంట్‌ను అనుమతించడం లేదని పేర్కొంది. విత్తన రకంపై కంపెనీ పేటెంట్‌ను క్లెయిమ్ చేయలేమని రైతుల హక్కుల కార్యకర్త కవిత కురుగంటి వాదించడంతో పెప్సికో పేటెంట్ కవర్‌ను అథారిటీ తొలగించింది. పేటెంట్ కవర్ రద్దుపై పెప్సికో ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేసింది. అధికారిక నిర్ణయంపై పెప్సికో చేసిన అప్పీల్‌ను ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నవీన్ చావ్లా జూలై 5 నాటి ఉత్తర్వుల్లో తోసిపుచ్చారు. 'మాకు ఆర్డర్ గురించి తెలుసు, దానిని సమీక్షించే ప్రక్రియలో ఉన్నాము' అని పెప్సికో ఇండియా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. 1989లో భారతదేశంలో మొట్టమొదటి పొటాటో చిప్ ప్లాంట్‌ను ఏర్పాటుచేసిన యుఎస్ స్నాక్స్, డ్రింక్స్ తయారీదారు పెప్సికో, ఎఫ్‌సి5 సీడ్ రకాన్ని రైతులకు సరఫరా చేసింది. దీనికి ప్రతిగా వారు తమ ఉత్పత్తులను కంపెనీకి స్థిర ధరకు కంపెనీకి విక్రయిస్తారు. పెప్సికో ఎఫ్‌సి5 రకాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేసిందని కంపెనీపేర్కొంది. ఎఫ్‌సి5 రకం బంగాళాదుంప చిప్స్ వంటి స్నాక్స్ చేయడానికి అవసరమైన తేమను తక్కువగా కలిగి ఉంటుందని చెప్పింది. సాగుదారులు దాని పేటెంట్‌ను ఉల్లంఘించారని ఆరోపించింది. పేటెంట్ ఉల్లంఘనకు పాల్పడినందుకు కంపెనీ ఒక్కొక్కరి నుంచి 10 మిలియన్ రూపాయల కంటే ఎక్కువ పరిహారాన్ని డిమాండ్ చేసింది. నెలరోజుల్లోనే పెప్సికో రైతులపై దావాలను ఉపసంహరించుకుంది. పెప్సికో భారతదేశంలో పేటెంట్ ఉల్లంఘన సమస్యలను ఎదుర్కొంటున్న రెండవ అతిపెద్ద కంపెనీగా ఉంది.




## క్యాష్‌బ్యాక్స్, రివార్డ్స్‌పై జీఎస్టీ వడ్డింపు

**న్యూఢిల్లీ, జూలై 8:** క్రెడిట్ కార్డు వినియోగదారుల్లో దీని వినియోగంపై పలు అనుమానాలు ఉన్నాయి. కార్డు వినియోగించడం వల్ల వచ్చే రివార్డు పాయింట్లు, క్యాష్‌బ్యాక్స్‌పై ఆదాయపు పన్ను ఉంటుందా అని అనుమానాలు ఉన్నాయి. చాలా ఫైనాన్స్ సంస్థలు వినియోగదారులను ఆకర్షించేందుకు కొనుగోళ్లపై తక్షణ తగ్గింపులు, రివార్డ్ పాయింట్లు, క్యాష్‌బ్యాక్‌లు, ఉచిత మెంబర్‌షిప్స్ వంటి ప్రయోజనాలను అందిస్తున్నాయి. అయితే క్రెడిట్ కార్డ్ వినియోగం ద్వారా పొందే రివార్డులపై పన్ను విధించబడుతుందని కస్టమర్లు గమనించాలి. వాటిని ఇన్‌కమ్ ఫ్రమ్ అదర్ సోర్సెస్ కింద వర్గీకరించబడతాయని గుర్తుంచుకోవాలి. ఎవరైనా కార్డుహోల్డర్ ఒక ఆర్థిక సంవత్సరంలో మొత్తం క్యాష్‌బ్యాక్ రూ.50వేలు దాటి పొందినట్లయితే అది పన్ను పరిధిలోకి వస్తుందని పన్ను నిపుణులు చెబుతున్నారు. క్రెడిట్‌కార్డు కంపెనీలు సాధారణంగా ఒక ఆర్థిక సంవత్సరంలో రివార్డులు లేదా రూ.5వేల కంటే ఎక్కువ క్యాష్‌బ్యాక్‌లపై 10శాతం చొప్పున టిసిఎస్‌ని మినహాయించు కుంటాయి. ఆదాయపు పన్ను చట్టంలోని వివిధ సెక్షన్ల కింద తగ్గింపులు, మినహాయింపులను క్లెయిమ్ చేయడం ద్వారా క్రెడిట్‌కార్డ్ రివార్డ్‌లపై పన్ను బాధ్యతను తగ్గించుకోవచ్చు. రానున్న కాలంలో క్రెడిట్ కార్డ్ ద్వారా చేసే కొనుగోళ్ల ద్వారా పొందే క్యాష్‌బ్యాక్‌పై ప్రభుత్వం కత్తెర వేసేందుకు జిఎస్‌టిని తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తోందని తెలుస్తోంది. గతంలో కార్డు ఛార్జీలు, ఫీజుపై మాత్రమే జిఎస్‌టి ఉండేది. చెల్లించాల్సిన మొత్తంపై మాత్రం వర్తించేది కాదు. కానీ ప్రస్తుతం క్యాష్‌బ్యాక్ ఆఫర్లను మార్కెటింగ్ బ్రాండింగ్ సర్వీస్‌పరిధిలోకి తీసుకురావాలని కూడా చూస్తోంది. దీనికి అనుగుణంగా జిఎస్‌టి పరిధిని విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. కానీ దీనిపై ఇప్పటి వరకు అధికారిక ప్రకటన వెలువడలేదు.



## హిందుస్థాన్ జింక్ మధ్యంతర డివిడెండ్

**ముంబై, జూలై 8:** హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి డివిడెండ్‌ను ప్రకటించింది. ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.7 మధ్యంతర డివిడెండ్‌ను ఇవ్వడానికి ఇటీవల జరిగిన బోర్డు మీటింగ్‌లో నిర్ణయించారు. కంపెనీ ఎక్చేంజ్ ఫైలింగ్‌లో పేర్కొన్న దాని ప్రకారం, మధ్యంతర డివిడెండ్ చెల్లింపు తేదీ జూలై 15, 2023గా పేర్కొంది. ఈ చెల్లింపు కారణంగా కంపెనీ మొత్తం రూ.2,957.72 కోట్లను తన షేర్‌హోల్డర్లకు చెల్లింపులు చేయనుంది. ఇంతకుముందు హిందుస్థాన్ జింక్ 2023 ఆర్థిక సంవత్సరంలో రూ.75.5 డివిడెండ్ ప్రకటించింది. గతమూడేళ్లలో కంపెనీ చేసిన అతితక్కువ మధ్యంతర డివిడెండ్ ప్రకటన కూడా ఇదే. హిందుస్థాన్ జింక్ లిమిటెడ్‌లో వేదాంత లిమిటెడ్ 64.92 శాతం వాటా కలిగి ఉంది. దీని ప్రకారం, వేదాంతలిమిటెడ్‌కు డివిడెండ్ రూపంలో రూ.1,920 కోట్లు లభిస్తాయి. హిందుస్థాన్ జింక్ షేర్లు ఈ యేడాది 4.7 శాతం పెరగ్గా, వేదాంత షేర్లు 11.1 శాతం పడిపోయాయి.




## యుపిఐతో ఇ-రూపీ జోడీకి ఆర్‌బిఐ కసరత్తు!

**న్యూఢిల్లీ, జూలై 8:** యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ)తో సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీ (సిబిడిసి) కలిసి పరస్పరం సహకారం పొందేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంకు ప్రయత్నిస్తోంది. దీనికి సంబంధించి ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ రవి శంకర్ ఓ సమావేశంలో వివరించారు. సిబిడిసి (ఇ-రూపీ) విస్తరణ కోసం యూపిఐతో కలిసి పనిచేసే అంశాన్ని పరిశీలిస్తున్నాం. ప్రస్తుతం దేశవ్యాప్తంగా చాలా మంది వద్ద క్యూఆర్ కోడ్‌లు ఉన్నాయి. ఇదే సమయంలో ప్రజల వద్ద, వ్యాపారుల వద్ద సిబిడిసి వంటి డిజిటల్ కరెన్సీ ఉంటే క్యూఆర్ కోడ్ ద్వారా నగదు లావాదేవీలు నిర్వహించవచ్చు. ఇప్పటికే 9 బ్యాంకులు ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. రానున్న రోజుల్లో మరో మూడు-నాలుగు బ్యాంకులు కూడా ఆ దిశగా ప్రయత్నిస్తున్నా యని అన్నారు. సిబిడిసి అనేది నగదు కావడం మూలంగా ఆర్‌బిఐ యుపిఐ విధానం తరహాలో ఈ ప్రక్రియను వేగవంతం చేయకూడదని భావిస్తోంది. దీనివల్ల బ్యాంకుల్లో డిపాజిట్లపై ప్రభావం ఏర్పడుతుంది. తద్వారా వినియోగదారులు వినియోగం తగ్గిస్తారని రవి శంకరన్ తెలిపారు. ఆర్‌బిఐ గతేడాది డిసెంబర్ నుంచి డిజిటల్ రూపాయి సిబిడిసిని ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. దశలవారీగా రిటైల్ విభాగంలోనూ దీన్ని అందుబాటులోకి తెచ్చిన ఇ-రూపీని ఎస్‌బిఐతో ఐసిఐసిఐ వంటి దిగ్గజ బ్యాంకులు కూడా అందుబాటులోకి తెచ్చాయి.

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వడ్డీరేట్ల పెంపు

**ముంబై, జూలై 8:** దేశంలోని అతి పెద్ద ప్రైవేట్ బ్యాంకు అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రుణాలపై వడ్డీరేట్లను పెంచింది. బ్యాంకు నిర్ణయంతో రుణగ్రహీతలు ఇఎంఐని పెంచాల్సి వస్తోంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఎంసిఎల్‌ఆర్‌ని 15 బేసిస్ పాయింట్లు పెంచింది. ఓవర్‌నైట్ ఎంసిఎల్‌ఆర్ 15 బేసిస్ పాయింట్లు పెరిగి 8.25శాతానికి చేరుకుంది. అంతకుముందు 8.10 శాతంగా ఉంది. ఒక నెల ఎంసిఎల్‌ఆర్ 10 బేసిస్ పాయింట్ల పెంపుతో 8.20 శాతం నుంచి 8.30 శాతానికి పెరిగింది. మూడు నెలల రేటును 10 బేసిస్ పాయింట్లు పెంచి 8.60శాతానికి చేర్చింది. ఆరు నెలల రేటును 5 బేసిస్ పాయింట్లు పెంచి 80.90 శాతానికి పెంచింది. ఒక సంవత్సరం పైబడిన రుణాల ఎంసిఎల్‌ఆర్‌లో ఎటువంటి మార్పులేదు. యేడాది కాలపరిమితి కలిగిన ఎంసిఎల్‌ఆర్ ప్రస్తుతం 9.05శాతంగా ఉంది. ఎంసిఎల్‌ఆర్‌ను పెంచుతూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తీసుకున్న నిర్ణయం గృహ రుణ వడ్డీరేట్లను ప్రభావితం చేయదని బ్యాంకు తెలిపింది. ఎంసిఎల్ ఆర్ ఆధారంగా పాత వ్యక్తిగత రుణాలు, ఫ్లోటింగ్ ఆటో రుణాలు మాత్రమే వడ్డీరేటుపై ప్రభావం చూపుతాయి. బ్యాంకుల గృహ రుణాల రెపోరేటుతో అనుసంధానించి ఉంటాయి. ఎంసిఎల్ ఆర్‌ను పెంచుతూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నిర్ణయం తీసుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఎందుకంటే గత రెండు మానిటరీ పాలసీ కమిటీ సమావేశాల్లోఆర్‌బిఐ పాలసీ రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు.




## ఇకపై మొబైల్‌తోనే క్యాష్ విత్‌డ్రా

**న్యూఢిల్లీ, జూలై 8:** డెబిట్ కార్డు మర్చిపోయినా, మొబైల్ ఉంటే చాలు ఏటిఎంలో డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు. మొబైల్ ఫోన్ సాయంతో డబ్బు తీసుకొనే సదుపాయాన్ని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తీసుకొచ్చింది. యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ ద్వారా అన్ని ఏటిఎంలలో కార్డు రహిత నగదు ఉపసంహరణను ప్రవేశపెట్టింది. దీంతో ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్స్ ద్వారా డెబిట్ కార్డు లేకపోయినా డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు. ఫోన్ పే, గూగుల్‌పే వంటి యుపిఐ యాప్స్‌తో పాటు ఆయా బ్యాంకు యాప్స్‌ను కూడా వినియోగించొచ్చు. ఎస్‌బిఐ వినియోగదారులైతే, యోనో, ఐసిఐసిఐ బ్యాంకు హోల్డర్లయితే ఐమొబైల్ యాప్‌ను వినియోగించొచ్చు. ముందుగా సదరు ఏటిఎం యుపిఐ సదుపాయం పనిచేస్తుందో లేదో చూసుకోవాలి. మన ఫోన్‌లో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులో ఉందో లేదో చెక్ చేసుకోవాలి. తర్వాత ఏటిఎం స్క్రీన్‌పై విత్‌డ్రా సెక్షన్‌లో 'క్యూఆర్ క్యాష్ ఆప్షన్' ఎంచుకోవాలి. అప్పుడు తాత్కాలిక క్యూఆర్ కోడ్ జనరేట్ అవుతుంది. దీన్ని కేవలం ఒకసారి మాత్రమే వినియోగించుకొనేందుకు వీలుంటుంది. ఆ తర్వాత మీ యాప్‌లో ఉన్న క్యూఆర్ కోడ్ స్కానర్ ఆప్షన్ ఉపయోగించి ఏటిఎం స్క్రీన్‌పై ఉన్న క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేయాలి. ఆ తర్వాత యుపిఐ పిన్ ఎంటర్ చేయడం ద్వారా లావాదేవీ పూర్తి చేయొచ్చు. నెలకు రూ.లక్ష వరకు యుపిఐ ఆధారంగా ఏటిఎంలో డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చని ఆర్‌బిఐ మార్గదర్శకాలను జారీచేసింది. బ్యాంకుల నియమ నిబంధనల ఆధారంగా రోజువారీ విత్‌డ్రా పరిమితులు ఉంటాయి. ఈ విత్‌డ్రా సమయంలో ఏదైనా అంతరాయం ఎదురై డబ్బు రాకున్నా వెంటనే దగ్గర్లో ఉన్న బ్యాంకులో తెలియచేయాలి. దీంతో కొద్దిరోజుల్లోనే ఆ డబ్బు తిరిగి మీ అకౌంట్‌లో జమ అవుతుంది.



## 2025 నాటికి దేశవ్యాప్తంగా ఇథనాల్ కలిపిన పెట్రోల్ పంపులు

**న్యూఢిల్లీ, జూలై 8:** దేశవ్యాప్తంగా ఇ20 పెట్రోల్‌ను విక్రయించే ఇంధన పంపుల సంఖ్యను పెంచే చర్యలు చేపడుతున్నట్లు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి అన్నారు. పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్‌ను కలిపి విక్రయించే పెట్రోల్‌ను ఇ20గా పరిగణిస్తారు. 2025 నాటికి దేశవ్యాప్తంగా ఇ20 పంపులను అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తెలిపారు. ఈ యేడాది ఫిబ్రవరి మొదటి వారం నుంచి ఇ20 పెట్రోల్ పంపులను ప్రారంభించామని, ఇప్పటి వరకు మొత్తం 600 అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మరో రెండేళ్లలో దేశంలోని అన్ని ప్రాంతాల్లో వీటిని విస్తరిస్తామని స్పష్టం చేశారు. 2013-14 సమయంలో పెట్రోల్‌లో ఇథనాల్ వాటా 1,53 శాతం నుంచి ఈ యేడాది మార్చి నాటికి 11.5 శాతానికి పెరిగింది. పరిమాణంపరంగా ఇథనాల్ కలిపిన పెట్రోల్ 38 కోట్ల లీటర్ల నుంచి 202-22 నాటికి 433.65 కోట్లకు చేరింది. బయో ఫ్యూయెల్ ఇంధనాన్ని విక్రయించే పెట్రోల్ పంపుల సంఖ్య 2016లో 29,890 నుంచి ఏకంగా 67,640కి పెరిగాయని మంత్రి పేర్కొన్నారు. కాగా 2025 నాటికి 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ విక్రయించాలని కేంద్రం లక్ష్యంగా ఉన్న విషయం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.